సూర్యనారాయణరాజు, జనపనీని

భట్ట రాజపుత్రసూర్యోదయము

పాలకొల్లు, 1928

Record no. 808

Sūryanārāyaṇarāju, Janapanīni

Bhaṭṭa Rājaputrasūryōdayamu

Pālakollu, 1928

Record no. 808

సూర్యనారాయణరాజు, జనపనీని.
భట్ట రాజపుత్రసూర్యోదయము / జనపనీని సూర్యనారాయణరాజు గారిచే రచియింపంబడినది.- 1. కూర్పు.- పాలకొల్లు : భట్టమగుటూరు భప్పరాజపుత్ర సమాజము, 1928.

211, 2 p. ;21 cm.
Record no. 808

Sūryanārāyaṇarāju, Janapanīni.
Bhaṭṭa Rājaputrasūryōdayamu / Janapanīni Sūryanārāyaṇarāju gāricē raciyimpambaḍinadi.- 1. kūrpu.- Pālakollu : Bhaṭṭamaguṭūru Bhapparājaputra Samājamu, 1928.

211, 2 p. ;21 cm.
Record no. 808

భట్టు రాజపుత్రుల సూర్యవంశము

చరిత్ర

615
11973

808

ఓం.

భట్టరాజపుత్రసూర్యోదయము

విద్యాశేఖర జినపనీని సూర్యనారాయణ రాజుగారిచే
రచియింపబడినది.

[illegible]


భట్టనుగుటూరు భట్టరాజ పుత్ర సమాజము వారి ద్రవ్య
సహాయమున.

మొదటి కూర్పు 1,000.

పాలకొల్లు:

భవానీ ముద్రాక్షరశాల యందు ముద్రింపించబడెను.

 1928 వెల. 1-0-0.



విద్యాశేఖర:
జినపనీని సూర్యనారాయణరాజు

బ్రాహ్మణులు శూద్రుల కన్యాయము చేసిరా?

అను గ్రంథమున, ౧వ పుట.

" శూద్రుల పాండిత్యమును కవిత్వమును "

తొల్లింటి మనరాజులకాలములో శూద్రులు బాగుగా నున్నతవిద్యను జదువుకొని చక్కని కవిత్వమునుగూడ జెప్పెడివారు. కృష్ణదేవరాయల యనంతరము మనదేశమును బరిపాలించిన తిరుమలదేవరాయని కాలమున రామరాజభూషణుడను శూద్ర కవిశిఖామణి యొకడుండెడివాడు. ఈత డాంధ్రగీర్వాణములయందు ఘనపాండిత్యము కలవాడు. గానవిద్యయందుగూడ నీత డసమానుడు. ఈతడు తన్నుంగూర్చి యిట్లు చెప్పుకొనియున్నాడు :—

మ॥ నను శ్రీరామపదారవింద భజనానందున్ జగత్ప్రాణనం
దన కారుణ్యకటాక్ష లబ్ధ కవితాధారాసుధారాశి సం
జనితైకైక దినప్రబంధఘటికా సద్యశ్శతగ్రంథక
ల్పను సంగీతకళారహస్యనిధి బిల్వంబంచి సల్పెన్ గృపన్.

అని తనప్రజ్ఞను వర్ణించుకొనియున్నాడు. ఇట్టి విద్యావిశేషమును గవితాతిశయమును సంపాదించినందులకు బూర్వులీతని బాధించి యుండలేదు. రాజీతని ప్రజ్ఞకు మెచ్చి యీతనిని దన యాస్థానకవిగా దీసుకొనియున్నాడు. ఈతని కీవిద్యనేర్పినవాడు బ్రాహ్మణుడు. అత డల్లసాని పెద్దనకవి. సోమనాథకవి, కృష్ణమూర్తికవి మున్నగు బ్రాహ్మణు లీతని మహాకావ్యములకు వ్యాఖ్యానములు వ్రాసి వానికి వ్యాప్తిని గలిగించిరి. మరియును మనపూర్వు లాంధ్రభాషను నేర్చుకొను విద్యార్థులకు బఠనీయగ్రంథములుగా పంచకావ్యముల నేర్పాటు చేసిరి. వానిలో నీశూద్రకవి వ్రాసిన వసుచరిత్ర యొక్కటి

ఇంచుమించుగా నీకాలమున వేమూర్తి యను శూద్ర కవితల్లజు డొకడు కలడు. ఈతడును సమస్తవిధముల రామరాజభూషణునిబోలినవాడె. ఆంధ్రమునందును గీర్వాణమునందును గూడ నసమానమగు ప్రజ్ఞకలవాడు. ఈతడు నరసభూపాలీయ మను నలంకారశాస్త్రమును విరచించెను. ఈతడు నరసరాజుకడ నాస్థానకవి. మా పూర్వు లీగ్రంథమును గావ్యముల్లదివిన విద్యార్థులకు పఠనీయశాస్త్రముగా నియమించినారు. ఈతడు తన్నుగూర్చి సకలభాషావిశేష నిరుపమానధావిశారధామూర్తి. అని వ్రాసికొని యున్నాడు. శ్రీనాథుడుగారు ఒకహూణవిద్యలో మాత్రమే శారదామూర్తులై యున్నారు గాని యీతడన్ననో సకలభాషలయందును శారదామూర్తియై విరాజిల్లినాడు. ఇట సకలభాషలనగా నప్పటికి మనదేశమందున్న భాష లన్నియునని యర్థము.

బహిరంగలేఖ

బ్రహ్మశ్రీ కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారికి జంపనీని సూర్యనారాయణరాజు నమస్కారములు:—

అయ్యా! తమచే రచియింపబడిన ,, బ్రాహ్మణులు సూద్రుల న్యాయము చేసిరా? ” అను గ్రంథమున 7వ పుటలో రామరాజభూషణుడను శూద్రకవి యొకడుండెడినాడు. అని వ్రాసినారు. రామరాజభూషణుడు క్షత్రియ తెగలలో భట్టశబ్దము బిరుదముగల క్షత్రియవంశజుడు. నరసభూపాలీయ గ్రంథకర్తయగు మూర్తిరాజని వసుచరిత్రాది గ్రంథకర్తయగు రామరాజభూషణుని క్షత్రియ కవిశిఖామణులనుట విడచి శూద్రకవిశిఖామణులనుట ఆశ్చర్యముగా నున్నది. వీరు కులస్థులు ఆంధ్రదేశమున గలరు. వీరికి బ్రాహ్మణులు గురువులుగానున్నారు. వీరు గృహములయందు కలుగు వివాహాదివేదోక్తకర్మముల గురువులే నడుపు చున్నారు. బ్రాహ్మణులను జూచిన నమస్కరింతురు. బ్రాహ్మణులచేతను తదితరులచేతను ,, ఏమండి, రాజు

గారూ ” అను సగౌరవవాక్యములతో నేటికిని గౌరవింపబడుట అందరెరింగిన విషయమేకదా. భట్టశబ్దము బ్రాహ్మణులమని చెప్పుకొను వారిలో నిరుతెగలవారికని క్షత్రియులమని చెప్పుకొనువారిలో నీతెగవారికి బిరుదమైనట్లును, ఆభట్టశబ్దము బ్రాహ్మణులకు యేకాలము నుండి బిరుదముగా వచ్చుచున్నదో ఈతెగవారి కా కాలమునుండి బిరుదముగా వచ్చుచుండునట్లు అందరెరింగిన విషయమే. క్షత్రియులలో నీతెగవారు కలియుగమున బహుబీదతనము నన్నింటనొందియున్నారు. ఇట్టితెగ గురువులగు బ్రాహ్మణులు వేదోక్తమార్గమున నడిపించి యిహపరసౌఖ్యముల నిచ్చుట వారి ధర్మమైయున్నది.

పురుషసూక్తము:— బ్రాహ్మణోస్య ముఖమాసీత్ బాహూరాజన్యకృతః— అని యున్నది. బ్రాహ్మణులు ముఖమువలనను, రాజులు బాహువులువలనను పుట్టిరి. వేదావేదపురుషునకు ఆయాఅవయవరూపములైరి. వేదములోనున్నట్లు లోకవ్యవహారము కలదా? అనగా వీరు క్షత్రియులయినట్లు శాస్త్రము నీలోకము వీరిని బ్రాహ్మణులు కోమటులు శూద్రులు భట్టరాజుగారనియు, రాజుగారనియు ఈతెగకు జెందిన యంతబీదవారినైన సగౌరవముగా పిలుచుట అందరెరింగిన విషయమే. కోర్టులలోను దస్తావేజు మొదలగు వ్యవహారముల భట్రాజులనిగాని క్షత్రియులనిగాని చెప్పుటయు ఆవిధముగా వీరిని కోర్టు మునసబు మొదలగువారు జాతి అనెడిచోట వ్రాయుటయు సహజమైయున్నది. శాస్త్రమును లోకమును ఇట్లొప్పుకొనుటకన్న ఆధారమే మికావలయును ఇట్లుండతమరు వీరిని శూద్రు లనినంత భట్రాజుశబ్దము వీరిని విడుచునే నరాధారముగా రామరాజభూషణుని మూర్తిరాజని శూద్రులని ప్రస్తుతము మీరును యిదివరకు యికముందు మీబోటులును వ్రాయుట సాహసకార్యము. మీరు వైదికులు వైదికులు బ్రాహ్మణులైనట్లు మీగ్రంథమున ప్రథమపుటలో, ఋగ్వే 10 మండ 4, 9 లసూక్తం:— బ్రాహ్మణోస్య ముఖమాశీతు—

బ్రాహ్మణులు ముఖము వలనపుట్టిరి. అనగా వైదికులేముఖరూపమైరి అని వ్రాసి పూర్తిజేసిరి. ఈశాస్త్రాధారముచే వైధికులు

బ్రాహ్మణులైనచో ఆవేద ఆమండల ఆసూక్తమున దానిక్రింద బాహూరాజన్యక్కృతః, బాహువులనుండి రాజులు పుట్టిరి. లేక అవయవరూపములైరి. పై సాక్ష్యముతో వైదికులు బ్రాహ్మణులైనప్పుడు క్రింద శాస్త్రముచే రాజన్యులు భట్టరాజులు కాకమానరు. పుట్టుకవలనగాని గుణకర్మవాదమునగాని రామరాజభూషణుడు మూర్తిరాజు శూద్రులుకారు. గాని క్షత్రియులగుదురు. మీరును మూలాబోబలను యితి సహించనియెడల హిందూదేశములో యేవేదమున యేధర్మశాస్త్రమున యేపురాణమున ఋషికృతమగు యేస్మృతియందున భట్టరాజులు శూద్రులైనట్లుగలదో అదివ్రాసిన బాగుండెడిది. సాధారణముగా అట్లువ్రాయుట శక్తిచాలక భట్టరాజులు శూద్రులని యనుకరు రాజులు శూద్రులనియుకరు కోమట్లు వైశ్యులనియుకరు కాపులు క్షత్రియులనియుకరు చండాలురు బలిజలనియు యీవిధముగా నొకజాతి వారిని ఒక జాతివారినివ్రాయుచుండెడి విద్వాంసులు చాలమందిగలరు. మేమీ జాతివారమని చెప్పుకొనుచు పురాతనమునుండియు రాజు, కోమటి, కాపు మొదలైన నామములు వచ్చుచున్నట్లు తెలిసియు వారిని యొకజాతి వారిని యొకజాతిగా వ్రాయుచున్నారుగాని ఆవ్రాయు విద్వాంసులు తమజాతియెట్టిదో యేవిధముగా పుట్టినదో, నిర్ణయముచేసి యితర జాతులు యెట్టివని నిర్ణయముచేయగల మహాత్ముండింతవరకు నాకంట బడకుండుటచే సందేహనివృత్తికి యీక్రింది ప్రశ్నల నడుగవలసి వచ్చినది.

తమరన్న ఆంధ్రదేశమున వైదికపండితశిఖామణులు తమరే సమర్థించి తగు సమాధానము వ్రాయగలరని నానమ్మకము. రాజులను శూద్రులని చిలుకూరి వీరభద్రరావుగారు వ్రాయుచు తన జాతి నిర్ణయము చేయలేదు. వసుచరిత్ర విమర్శనమున రామరాజభూషణుడు తనది ఉత్కృష్టకులమైనట్లుం దెక్కడను వ్రాయలేదని వర్షుల చిన సీతారామస్వామి శాస్త్రిలవారు వ్రాసి తన ఉత్కృష్టకుల మాగ్రంథమున నిర్ణయించలేదు, ఇట్లు మరికొందరు గలరు. వీరలేగాక తమరన్ననో తమజాతి యేనాడు పుట్టెనో యెట్లుపుట్టెనో పుట్టినవారి

పేర్లేమో, వారి కేయేపేర్లవారుపుట్టిరో వారి కేయే పేర్లు యేయే పేర్ల వారు పుట్టిరో, ఆపేర్లవారిలో యేపేర్లవారికి మీకుటుంబ మూలపురుషుడు జనించెనో తర్వాతవారి పేర్లేమో, యిట్లు తమవరకు గల తమ కుటుంబచరిత్రము వ్రాయగల సమర్థు లయియుండియు బ్రాహ్మణులు శూద్రుల కన్యాయముజేసిరా ? అను గ్రంథమున మీరు బ్రాహ్మణో స్యముఖమాసీతు బ్రాహ్మణులు ముఖమువలన పుట్టిరి లేక అవయవ రూపమైరి అని పూర్తిచేయుట, ఆశ్చర్యముగా నున్నది. ఆ గ్రంథములో బ్రాహ్మణులు శూద్రుల కపకారము చేయలేదని వ్రాసిరి. అట్లు మీరు వ్రాసిన రామరాజభూషణుని మూర్తిరాజు చరిత్రగూడ యట్లు పేర్లతో పూర్వకాలమునుండి రామరాజభూషణునివరకు వారు క్షత్రియులని వాదించెడివారు వ్రాయవలసివచ్చును. తమజాతి యెట్టిదని నిర్ణయించి యితరజాతిని నిర్ణయించుట శక్తివంతుని లక్షణము. భట్టరాజులు రాజులనుటకు మీకుసందేహమైనయెడల మీరు వైదికకులము నకు జెందినవారుకదా మీరుమాత్రము మునగా వైదికులు మాత్రము బ్రాహ్మణు లెట్లయిరి.

—♦ విష్ణుసృష్టి. ♦—

ఋగ్వేదము 10 మండ, 90 సూక్తము :— బ్రాహ్మణోస్య ముఖమాసీత్, బాహూరాజన్యక్కృతః —అని యున్నది. ఇందు బ్రాహ్మణశబ్దము కలదు గాని వైదిక శబ్దములేదు. రాజన్యశబ్దము కలదు గాని భట్టరాజపదములేదు. వైదికులు బ్రాహ్మణులుగా యీశాస్త్రముచేనైన రాజన్యులు భట్టరాజులు కారు. ఒకజాతి ననుసరించియే రెండవజాతికూడ నిలుచునని తెలిసికొనుట సమంజసము. ఒకటి లేని యెడల రెన్నవికూడ లేవని తెలియబడుచున్నది.

—♦ బ్రహ్మసృష్టి ♦—

హారితస్మృతి, యజ్ఞసిద్ధ్యర్థమనఘ్యా బ్రాహ్మణోముఖతోసృజతు యిందు బ్రాహ్మణులను సృజించునట్లు కలదుగాని వైదికులు సృజించు నట్లులేదు.

బ్రహ్మ మానసోత్పన్న సృష్టి

దేవీభాగవతము:— బ్రహ్మమనస్సుచే ఋషులు సృజింపబడె. ఆఋషులవల్ల బ్రాహ్మణ క్షత్రియాదులు పుట్టినట్టు కలదు. దత్తాత్రేయాది బ్రాహ్మణులును సూర్యవంశ చంద్రవంశజులగు క్షత్రియులును యీసృష్టిలోనివారు. ఇచ్చోటను బ్రాహ్మణశబ్దమే కలదుగాని వైదికశబ్దము లేదు

కృత్స్న మధుచ్ఛంద రాజర్షి సృష్టి.

హరివంశము:— పూర్వభాగము, 52వ పుట. సీసపద్యము.

సీ. అనుహూతకు నొగి ♦ నాత్మజు లుదయించి
రా కృత్స్నమధునకు ననఘ కార్ష్ణ్య
మధులను బరగు బ్రాహ్మణులును క్షత్రియ వైశ్యులుకలిగి యివ్వసుధబరగి అనియున్నది.

ఇందు బ్రాహ్మణులు కలరుగాని వైదికులు లేరు.

మను సృష్టి

భారతము:— ఆదిపర్వము, 3వ అశ్వాసము 1వ వచనము, అదితికశ్యపులకు వివస్వంతుండను అతనికి వైవస్వతమనువు. ఆమనువువలన బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులు పుట్టినట్లు గలదుగాని వైదికులు పుట్టినట్లు లేదు.

విశ్వామిత్రి సృష్టి.

హరివంశము:— చంద్రవంశజుడగు యీ విశ్వామిత్రునకు దేవరాత్రప్రముఖు లనేకులు గలిగి బ్రహ్మ క్షత్రి గోత్రకర్తలైరి. ఇందు బ్రహ్మపదమేకాని వైదికశబ్దములేదు.

చిత్ర సృష్టి.

భారతము అనుశాసనము 40వ పుట వచనము:— విశేషించి మునిసత్తములు యుత్తమ తపోజ్ఞాన విద్యాప్రభావములంజేసి, తదీతబీజసంజాతుల యోని యదిమైనను బ్రాహ్మణు లగుదురు. ద్రోణుడు, కృపుడు అగస్త్యుడు, వ్యాసుడు, ఉద్భవించిన భంగులు విందుముకాదే యని యున్నది. ఇందును వైదికశబ్దము లేదు.

భార్గవ వృష సూరా మహర్షి సృష్టి.

హరివంశము భార్గవునివల్ల ననేకులు గలిగిరి. వారు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర గోత్రకర్తలైరి. ఇందు బ్రహ్మశబ్దముగాని వైదికశబ్దము లేదు.

భృగుమహర్షి సృష్టి.

ఆధ్యాత్మరామాయణమున, బ్రహ్మాండపురాణాది గ్రంథముల అనులోమధ్వజులగు భృగుమహర్ష్యాది సంతతిలోనగువారు ఋచీక, జమదగ్ని, పరశురామాదులు బ్రాహ్మణులుగా పరిగణింపబడిరిగాని వైదికు లనబడలేదు. ఇన్ని విధములుగా తొల్లి బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులు జనించిరి. వైదికులందు జేరలేదు. ఒకవేళ వైదికులే బ్రాహ్మణులుగా మీరు జేరిరన్నచో ఈసృష్టులలో యేసృష్టిలో యేపేర్లవారికి యేపేర్లవారు పుట్టిరో ఈసృష్టి మొదలు నేడు తమకుటుంబ మూలపురుషుని వఱకు యేయే పేర్లవారో తర్వాత తమవరకును యేయే పేర్లవారు మీ కుటుంబమున జనించిరో అట్టి వంశవృక్షము యేవేదముల యే పురాణముల యే ధర్మశాస్త్రముల గలదో దయయుంచి తెలుపుమా భట్టరాజకులమున జనించిన రామరాజభూషణుడు శూద్రుడని తమరు వ్రాసినారు గనుక పై సృష్టులలో యేశూద్రునకు యేయే పేర్లవారు పుట్టిరో ఆసృష్టి మొదలు రామరాజభూషణుడు మూర్తిరాజువరకు గలపేర్లతో గల వంశవృక్షము భూలోకమున యేవేదమున యేపురాణమున యే ఇతిహాసమున గలదో వ్రాసి మీరు వెల్లడించినచో వైదికులు బ్రాహ్మణులుగాను రామరాజభూషణుడు మూర్తిరాజు శూద్రులుగాను నిర్ణయింపబడుదురు గాని వైదికులగు మీరు బ్రాహ్మణులని నిర్ణయించిననాడు భట్టరాజులగు రామరాజు మూర్తిరాజు క్షత్రియులుగా నిర్ణయింపబడకపోరు. వైదికులు లోకములో బ్రాహ్మణులుగా బిలువబడుచున్నారని మీరన్నచో భట్టరాజులు లోకములో రాజులుగా బిలువబడుచుండుటలేదా? ఇంతకన్న నెక్కుడు శాస్త్రలక్ష్యములతో వైదికులు బ్రాహ్మణులని తమ కుటుంబ వంశవృక్షములు చూపిన రామరాజభూషణుడు మూర్తిరాజు క్షత్రియులని తమవలెనే శాస్త్రలక్ష్యముల

తో వంశవృక్షములు చూపుటకు ఆధారము లుండకపోవు.

భట్లరాజులు, రాజులు.

ఉభయ తెగలకు క్షత్రియనామము ఉపనామము.

ప్రస్తుతము బ్రాహ్మణులమని చెప్పుకొనువారిలో నియోగులు వైదికులను తెగలెట్లు భేదముగానున్నవో (బ్రాహ్మణులమని వాదించు ననేక తెగలుగలవు) అటులే క్షత్రియులలో రాజులనియు భట్టరాజులనియు యిరుతెగలవారు చాలాకాలమునుండి భేదముగా వ్యవహరింపబడుచున్నారు. క్షత్రియులమని వాదించు తెగలు భారతదేశమున ననేకము కలవు. రాజు అనుపదము రాజులకు భట్టరాజులకు ప్రతివాని పేరతుదనుండును. రాజశబ్దము నియోగులు కోమట్లు మరితర తెగలవారి కున్నను వారి తాత ముత్తాతలనుండి వరుసగా వచ్చుచుండుట లేదు,

పరాశరస్మృతి :- క్షత్రియోదాన్వశేహేన, అను ధర్మప్రకారము రాజులును భట్టరాజులును పన్నెండు రోజులలో మైలశుద్ధిపొందుచున్నారు, ప్రస్తుతమిట్లు వైశ్యశూద్రులలో లేదు. ఉభయ తెగలవారికి ఉపనయనములు చేయించుకొనుట గలదు. ఉభయ తెగలవారికి యజ్ఞోపవీతముల ధరింతురు. ఉభయ తెగలవారి పురోహితులు వారివారి వేదోక్తకార్యముల పేరు తుదను వర్మపదముంచి చేయుదురు. చంద్రవంశజుడగు విశ్వామిత్రమునిచే సృజింపబడిన గాయత్రీమంత్రమును శ్రద్ధాభక్తులతో జపించువారు యుభయతెగలలో కలియుటచేసచ్చుటచ్చుట గలరు. ఉభయ తెగలవారికి ఋషిగోత్రములు గలవు. అవి ఆచార్యులగు వారిగోత్రములు నుంచబడినవి అని పురాణప్రసిద్ధము. పురాణములలో చంద్రసూర్యవంశములు కలియుగాంతమువరకు యుందురుగాని బహుబలహీనులై యుందురని యున్నది. అట్లె యుభయ తెగలు మొత్తమున ధనవిద్యా తపోధనాదుల బహుబలహీనముగ నున్నవనక తప్పదు.

నూటపదహారులు బహుమాన మొసంగుట.

పైన నేనుజూపిన సృష్టులలోగాని ఋషికృతములను పూర్వకా

లమునుండి నేటివరకు ప్రచారములో నున్న గ్రంథము జెప్పబడిన సృష్టులతోగాని యేపేర్లవారికి యేపేర్లవారు అట్లు వరుసగా ఆసృష్టి నోటినుండి తమపేరువరకుగల తమ కుటుంబ వంశవృక్షమును జూపుచు వైదికులు బ్రాహ్మణులని నిర్ణయించి యొక గ్రంథము ప్రకటించినచో లేక పత్రికాముఖమున దెలిపినచో అది శాస్త్రీయమని మీవైదికపండితులకును మాకును నిశ్చయమనితోచిన మీవైదిక పండితులను పశ్చిమ గోదావరిజిల్లాలో నెచ్చటైనను నొకసభగావించి ఆవైదికపండిత సభామధ్యమున తమ పాదకట్నముగా నూటపదహార్లు యొసంగగలవాడ.

ఇట్లు విధేయుడు,

విద్యాశేఖర్:— జినపసీని సూర్యనారాయణరాజు.

భట్టమగుటూరు, తణుకు తా॥

ప॥ గో॥ జిల్లా.

అంతరంగలేఖ

—:o:—

రామరాజభూషణుని కులప్రశంస.

(కర్త :— శ్రీ కోటమర్తి చినరఘుపతిరావుగారు.)

పండితవరులగు బ్రహ్మశ్రీ కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిలవారు బ్రాహ్మణులు శూద్రుల కన్యాయము చేసిరా అను పొత్తమున నరసభూపాలీయ కర్తయగు మూర్తికవిని వసుచరిత్ర హరిశ్చంద్ర నలోపాఖ్యానముల విరచించిన రామరాజభూషణుని శూద్రకవులని వ్రాసినందులకై శ్రీ జనపనీని సూర్యనారాయణ రాజుగారు శ్రీ శాస్త్రిలవారి కొక బహిరంగలేఖను వ్రాసి "హిందూముస్లిము" అను పత్రికారాజములో ప్రచురించి వారిని వారికులమును నెగతాళి జేసియుండిరి.

శ్రీ సూర్యనారాయణరాజుగారును నేను గూడ భారతమాతృపుత్రులమే కాన, నుభయులమును నాంధ్రులమే కాన నొకరికొక రాప్తులమై యున్నందునను వారి యశస్సునుకోరి యీవిషయమై యీ యంతరంగలేఖను వ్రాసి ప్రచురించుచున్నాడను. పత్రికలలో ప్రచురింపబడిన వ్యాసముల కెవ్వరు సమాధానమిచ్చినను నీయవచ్చును. బ్రహ్మయ్యశాస్త్రిగారు హిందూసంఘాభివృద్ధి నభిలషించి బ్రాహ్మణులు శూద్రుల కన్యాయము చేసిరాయను గ్రంథరాజమును విరచించి ప్రచురించిరి. చాతుర్వర్ణ్యమునందును లేనిపోని యపోహల మూలముగ అంతఃకలహము లిక్కాలమున బ్రబలి సంఘమునకు జాల హానిని గలిగించుచున్నవి. అందుచే నట్టి దురూహల సప్రమాణముగ ఖండించి వయిచి తొల్లింటి యైకమత్యమును సంఘమున నెలకొల్పి దేశక్షేమము గూర్చుటకై యీపుస్తకము శాస్త్రిలవారిచే వ్రాయబడినది. అందు సర్వవర్ణములును పవిత్రములని తెలుపబడినదేగాని యేకులమును న్యూనతపాలు చేయబడి యుండలేదు. దాని యుద్దేశాదికమును సరిగ గ్రహించుకొనక విషయమునంతను బాగుగ బరియాలోచింపక తొందరపడి సూర్యనారాయణరాజుగారు బహిరంగలేఖ బ్రచురించియున్నారు. ఆత్మగౌరవము గలిగి స్వకుల గౌరవమును గాపాడుకొననెంచుట శ్లాఘనీయమేకాని యట్లొనర్చిన నయ్యది ప్రకాశించునో యట్లొనర్చిననే లాభముండును కాని దూరమాలోచింపక యితరుల నిందించిన మాత్రమున స్వకులగౌరవము కాపాడబడనేరదు, ఈ సంగతి నాలోచింపక మన బట్టురాజుగా

రు స్వకుల ఘనతను దెలుపు నంశముల నంతగా వ్రాసికొనక వృథాగా పండితతిరస్కారమునకు గోపోద్రేకపూరితులై దొరకొనిరి. ఇట్టిపని యెవరికిని లాభదాయకము కానేరదు. బ్రహ్మయ్య శాస్త్రిగారి వ్యాసముపై విమర్శనము వ్రాసినందులకై నేనిట్లు లిఖించుచుంటినని భ్రమపడవలదు, విమర్శనీయములగు నంశములున్నప్పు డెంతటి పండితుడు వ్రాసిన విషయమునైనను సత్యనిర్ధారణార్థమై తప్పక విమర్శింపదగినదే. కాని వీరు సందర్భాసందర్భముల సరిగజూచుకొనక వృథా కోపావేశమును దెచ్చికొని తమవ్యాసమును వ్రాసియుండుటచే నందు లోకము గ్రహించుకొనదగిన యంశములు లేక యయ్యది వట్టికోపోక్తులతో నిండియున్నది. వీరింత కోపోద్రేకముపాలైనందులకు గారణము సరియైనది కానరాదు. శూద్రులుకాని రామరాజభూషణాదుల శూద్రులని శాస్త్రిలవారు వ్రాసిరి కావున వారియం దాగ్రహము వహించి ముట్టడించిరి యందురా నిజముగా శూద్రేతరులగు రామరాజభూషణాదులందు దుర్వృత్తితో బ్రహ్మయ్యశాస్త్రిలుగారు శూద్రత్వము నారోపించి యున్నయెడల బట్టురాజుగారే కాదు, శాస్త్రిలవారి నందరును నప్పుడు ముట్టడింపదగినదే. కాని శ్రీ శాస్త్రిలవారు రామరాజభూషణాదులందు శూద్రత్వమును గొత్తగ నారోపింపలేదు. భూషణాదుల శూద్రత్వము మొదటినుండి నేటివరకు ప్రసిద్ధమై యున్నది.

రామరాజభూషణాదుల శూద్రత్వము.

నిష్పక్షపాతబుద్ధితో బరికించి చూచిన మన గ్రంథాదికమును బండితమండలియు రామరాజభూషణుని మూర్తికవిని శూద్రులనియే చెప్పుచున్నసంగతి విశదము కాగలదు.

లోకప్రతీతి.

రామరాజభూషణుడును మూర్తికవియును చాలపూర్వులు, అట్టివారి కులాదికమును దెలిసికొనవలెనని లిఖితరూపముగను బరంపరాగతముగను నున్న లోకప్రతీతి యాధారమయి యుండుననుసంగతి సర్వవిదితము. కాన వీరియెడ నది యెట్లున్నదో కనుగొందము,

రామరాజభూషణాదులు శూద్రులను ప్రసిద్ధి వారికాలము నాటినుండియును గూడ గలదు, ఈసంగతి బ్రాహ్మణేతరులచే బ్రచురింపబడు "సమదర్శిని" యను పత్రికవలన దెటపడగలదు. ఈక్రిందివాక్యము లాపత్రికయందు గలవు. "అప్పటికి గూడ తెనాలి రామకృష్ణుడీయనను గూర్చి,

క. చీపరపాపర తీగల ♦ చేపలబుట్టల్లినట్టు చెప్పెదు నీయీ
కాపుకవిత్వపు మాటలు ♦ బాపన కవివరుని చెవికి బ్రిమదంబిడునే,

యని యుల్లసమాడినట్లు పరంపరాగతముగా జెప్పబడుచున్నది'' పైపద్యము రామరాజభూషణునితో సమకాలికుడగు తెనాలి రామకృష్ణకవిచే జెప్పబడె ననియు నీవృత్తాంతము పరంపరాగతమనియు సమదర్శినివలననే తెలియవచ్చుచున్నది. ఈ పద్యమునందలి ,,నీ కాపు కవిత్వపుమాటలు'' అను పదములు భూషణుని శూద్రత్వమును వెల్లడించుచున్నవి. సమదర్శినీ విలేఖకులును నీతడు శూద్రుడని యీక్రింది రీతిని లిఖించిరి:—

,,మూచితరా బ్రాహ్మణగురువు శూద్రశిష్యునికి రాజసభయందొనర్చిన యాదరణ. ఈయుదాహరణము శూద్రులకు బ్రాహ్మణులపకారము నొనర్చిరని సాధించుటకే యక్కరకు వచ్చునదిగాని యుపకార మొనర్చిరని సాధించుట కెంతమాత్రము నుపయోగపడదని రామరాజ భూషణునియొక్క శేషచరిత్రమునుండి యిందుదాహరింపబడు నంశములవలనను చదువరులకు శుత్రితపడగలదు.''

పైదానివలన భూషణుడు శూద్రుడనువాడుక యాతని జీవితకాలమునుండియు గూడ గలదని బ్రాహ్మణేతరులే యంగీకరించినట్లు కాన్పించుచున్నది.

శ్రీ కందుకూరి వీరేశలింగంపంతులుగారు.

పైగాధనుగూర్చి కందుకూరి వీరేశలింగము పంతులుగారు తమకవుల చరిత్రములో నీక్రిందిరీతిని లిఖించిరి. ,,ఇతడు రామరాజభూషణుని కవిత్వము నాక్షేపించుచు క. చీపరపాపర... బ్రమదంబిడునే చెప్పెనట. ఇది నిజము రామకృష్ణకవియే చెప్పినయెడల నీర్ష్యచేతనే చెప్పిన దనవచ్చును,'' పంతులవారు నమ్మతగినయంశ మెచ్చినప్పుడు యిది నమ్మతగదని వ్రాయుచువచ్చిరి. ఇచట నట్లు వ్రాయలేదు. ఈపద్యము రామకృష్ణునదగునా కాదాయను శంకనొకింత కావించుకొనిరేకాని ఈపద్య మాకాలము నాటిదై యుండలేదని వ్రాసియుండలేదు. కావున నెవరిదైననేమి యాదినుండియు నీపద్యము కలదని కవుల చరిత్రకారులును నంగీకరించిరని తేలుచున్నది.

బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు.

ఈవిషయమై బ్ర॥ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు తమ చాటుపద్యమణిమంజరిలో నిట్లు పొందుపఱచిరి

,,భట్టుమూర్తికిని రామలింగనికిని ఘోరవైరము. ఆభట్టు కవితనుగూర్చి రామలింగకవి యిట్లధిక్షేపించెను.

రాజనిగాని, చెప్పబడిన వారెవరో వారే బట్టురాజులగుదురని తేలుచున్నది. ఇట్టివాడుక భూషణాదుల విషయమై కలదేమో కనుగొందము.

రామరాజభూషణుడు వసుచరిత్రము, హరిశ్చంద్ర నలోపాఖ్యానము నను కావ్యద్వయమును విరచించి యందు తన వంశప్రశంస గావించుకొనియె. అట్లే మూర్తికవియును నరసభూపాలీయ మొనర్చి యందుఁ దనవంశమును వర్ణించుకొనియె. కావ్యములం దెచ్చటను దాము రాజులైనట్లుగాని భట్టురాజులైనట్లుగాని కొండరాజులైనట్లుగాని, బురదరాజులైనట్లుగాని వారు సూచించియైన నుండలేదు. అట్టి స్థితిలో వారిని బట్టురాజులట్లుగా భావించు టెట్లుపాసగును? ఎంతమాత్రమును పొసగనేరదు.

కావున సూర్యనారాయణరాజుగారు వారియం దారోపించు బట్టరాజత్వమే సందర్భశూన్యమై యున్నది, ,,రాజు'' అను పదము రాజులకు భట్టరాజులకు ప్రతివాని పేర తుదనుండును. అని సూర్యనారాయణరాజుగారు లిఖించియున్నారు. వీరిచ్చిన యీసూత్రమును బట్టి చూచినను భూషణాదులు రాజులగుట దుర్ఘటమగుచున్నది. ఏమన మూర్తి భూషణులు తమవంశస్థుల నార్వురదగ గ్రంధములలో చేర్కొని యున్నారు. సూర్యనారాయణ రాజుగారికిని చదువరులకును బోధపడుటకై యావంశవృక్షమును నీక్రింద నిచ్చుచున్నాడను.

సింగరాజు
|
తిమ్మరాజు
|
- సూరప్ప
  - రామరాజభూషణుడు [వసుచరిత్రకర్త]
- వేంకటరాయభూషణుడు
  - మూర్తి [నరసభూపాలీయకారుడు]

ఈ యార్వురలో మొదటి యిద్దరుమాత్రమే, రాజపదము నామాంతరమున గలిగియున్నారు. తక్కిన నలుగురును నవగా 1, సూరప్ప, 2, వేంకటరాయభూషణుడు, 3, రామరాజభూషణుడు, 4, మూర్తియనువారు రాజోపపదరహితులైయున్నారు. ఒక వంశములో నొకరిద్దరి నామముల కంతమున రాజోపపదముండుట బ్రాహ్మణులందును వైశ్యులందును శూద్రులందును గూడ గలదు. మన యీకవుల వంశస్థుల నామముల పరికించి చూడ వీరు చెప్పినట్లుగా రాజశబ్దము ప్రతివానిపేర తుద నుండకుండుటయేగాక బహుపురుషుల

నామాంతమునం దజ లేకుండుటయు నిద్దఱు పురుషుల నామాంతమునందు మాత్రమే యది యుండుటయు లక్షించుచున్నది, కావున నీసూత్రమును బట్టిచూచిన భూషణాదులు రాజులుగాని, బట్టురాజులుగాని, కొండరాజులుగాని, బురదరాజులుగాని కారనియే చెప్పవలసి వచ్చుచున్నది.

బట్టురాజులు ఋషిగోత్రములు గలవారని వీరువ్రాసినారు. అదియే నిజమగుచో భూషణుడుగాని మూర్తికవిగాని తమగద్యలలో గోత్రఋషులనేల పేర్కొనలేదు. ఈప్రశ్న యిదివరకు శ్రీ వర్ఘుల చినసీతారామశాస్త్రిగారిచే వేయబడి ప్రకటితమై యున్నది. దానికి వీరేల సమాధాన మిచ్చియుండలేదు. భూషణాదులు తమ గోత్రసూత్రాదుల తెలుపుకొనకుండుటచే వీరు శూద్రులని యిదివరకు పండితులు వ్రాసినది తగియేయున్నది, నరసభూపాలీయకవి బట్టుమూర్తి యను పేరు కలవాడు కాబట్టి యా నామమునం గల బట్టుశబ్దమే వారు మాభట్టు రాజులని తెలుపుచున్నదని వీరందురా? అట్లనుటకును వలనుపడదు. ఏమన బట్టుమూర్తి యనుపదము లోకప్రతీతి యందున్నది. గాని భూషణుడును మూర్తికవియును వ్రాసిన గ్రంథము లందులేదు. నరసభూపాలీయకారుడు తాను మూర్తికవినని వ్రాసికొనెనేగాని బట్టుమూర్తినని వ్రాసికొనియుండలేదు. కావున మూర్త్యాదుల భట్టరాజులనుటకు వీరికి నాధారమేదియును లేదు.

గృహనామ విషయము.

భూషణాదుల వ్రాతలనుబట్టి వారు ప్రబంధాంకము వారను నింటిపేరు కలవారనుట తేలుచున్నది. ఈఇంటిపేరు కలవారు బట్టురాజులందును గలరట. అందుచే భూషణాదుల బట్టులందుమని కొందరందురు కాని యదియును సరికాదు. వ్యతిరేకభావమును దెలుపు నితరాంశము లున్నప్పుడు కేవల గృహనామసామ్యము నాధారముగా చేసికొని కులగోత్రాదినిర్ణయము చేయబోవుట మహాసాహసము. ఏమన అనేక వర్ణములవారి కొక్కటే గృహనామముండుట గలదు. శ్రీపాదమువారు బాపలందును గలరు. కాపులందును గలరు. పూసపాటివారు క్షత్రియులందును గలరు. శూద్రులందును గలరు. ఉప్పలపాటివారు క్షత్రియులందును గలరు. వైశ్యులందును గలరు. ఇట్లనేకములు గలవు. ప్రబంధాంకమువారనునది పౌరుషనామ మనుచున్నారు. ప్రబంధరచనముం బట్టివచ్చిన యింటిపేరట, అట్లయిన నిట్టి యింటిపేరు శూద్రులందును నుండవచ్చును. వారిలో ప్రబంధములు రచించినవారనేకులు గలరు. కావున తద్రీతిగా ప్రబంధాంకము వారను యింటిపేరు సంపాదించుకొనినవారు శూద్రులందును నుండవచ్చును. అది యటులుండ బట్టురాజులంగల ప్రబంధాంకమువారు కాశ్యపగోత్రులట నిజముగా వీరి ఋషిగోత్రమువారే భూషణుడును మూర్తియును నగుచో వారిలోనొ

క్కరయిన తద్గోత్రప్రశంసను కావించియుండకపోరు. అట్టి యుద్ఘాటనమును వారు చేసికొని యుండకపోవుటచే శ్రీ వర్ఘుల చినసీతారామశాస్త్రులవారు చెప్పినట్లుగా ఋషిగోత్రవిరహితులగు నీప్రబంధాంకమువారు శూద్రులనియు ఋషిగోత్ర సహితులగు ప్రబంధాంకమువారితో సంబంధము లేనివారనియు మనము గ్రహించుకొనవలసి యున్నది.

బట్టురాజుల వందిమాగధత్వము.

బట్టుకులజులలో ప్రాజ్ఞులై కవులైనవారలు తమ కావ్యములలో తాము వందిమాగధకులులమనియె వ్రాసికొనిరి.

అప్పప్పకవి.

శశిరేఖాపరిణయము రచించిన రత్నాకరము అప్పప్పకవి తన వందికులతను నీరీతిగా వర్ణించుకొనినాడు.

“వందిబృందంబులో వర్ణింపదగుధీరు
లవనిలో రత్నాకరంబువారు.”

కాసుల పురుషోత్తమకవి.

కాసుల పురుషోత్తమకవి తన ఆంధ్రనాయక శతకములో బట్టుతనము కలవాడనని లిఖించుకొని యున్నాడు.

“రట్టుజేసెద మాడునా బట్టుతనము.”

ఇది కులప్రశంస. ఈవిషయమై శతకకవుల చరిత్రములో నిట్లున్నది. “శతకమునందు కవి తన కులమును గ్రంథ మధ్యమున వివరించియున్నాడు,” ఇట్టి నీసాంప్రదాయంబు గుట్టుబెట్టి రట్టుసేయుదు గనుము నాబట్టుతనము. చిత్ర, 42 “ఇతడు బట్టువంశమువాడని పలుకు నెరుగుదురు.”

ముప్పదియిద్దరు మంత్రులచరిత్ర.

ఇయ్యది మోదుకూరు కాపరస్థుడు భట్టకులుడు నగు పల్లం . అమ్మిరాజుకవిచే వ్రాయబడినట్టు బట్టురాజులు గలంచుచున్నారు. ఈగ్రంథమునందు బలుతావుల బట్టురాజులు వందిమాగధు లయినట్లుగా వ్రాయబడియున్నది. అందుండి కొన్ని యుదాహరణముల నిచ్చుచున్నాడను.

“వందికులుండగు లోలభట్టు హనుమంతరాజను నొకబట్టుం బనిచి యేరీతి నైన తిట్టుపద్యంబులు నుడివిరమ్మని నియమించిన” అని యొకతావునను,

"ఇట్లుండ నొకనాడు మాగధకుల సంభవుండగు మలయమారుతము కృష్ణమరాజను కవీంద్రుండు వినుకొండకుం జని భాస్కరమంత్రి......రాయని బాచనితోడనె బోయెగదా కీర్తికాంత" అని భట్టు చదివిన విని"

అని యొకచోటను,

"మాగధవంశజు డేనుగుధాటి సుబ్బరాజు" అని యొకప్రదేశమునను,

"ఒక బట్టును పెంచి విద్యాధికుం జేసి పోషించుచుండెను. ఆవందికులుండు"

అని యొకస్థలమునను అందు లిఖింపబడియున్నది. ఇట్టి ప్రశంస పలుతావులకలదు. ఈగ్రంథమునందే ప్రబంధాంకము భట్టుమూర్తిని గురించియు రామరాజభూషణుని గూర్చియుం బ్రశంశ యచ్చటచ్చట వచ్చినదికాని యెచ్చటను వీరు వందికులులనిగాని మాగధకులులనిగాని బట్టులనిగాని యితర బట్టులం గూర్చి దెలిపినరీతిగాం దెల్పబడియుండలేదు. మూర్తికవియును 'రామరాజభూషణుడును దమకావ్యములందు వేనియందును బట్టుకులజులు తమకులమును దెలుపుకొన్నరీతి ననుసరించి తాము వందికులుల మనిగాని మాగధవంశజుల మనిగాని బట్టులమనిగాని చెప్పుకొనియుండలేదు. కాబట్టి ఈమహాకవిద్వయమును బట్టురాజులనుగా దలంచుటకు కేవిధమగు నవకాశమును జిక్కుటలేదు. వారికాలము నందే పుట్టిన్న పద్యాదికములు వారు శూద్రులని తెలుపుచున్నవి. కావున బ్రహ్మశ్రీ బ్రహ్మయ్యశాస్త్రులవారు మూర్తికవిని భూషణుని ప్రబలమగు లోకప్రసిద్ధినిబట్టి శూద్రులని వ్రాయుటచే బట్టురాజులను శాస్త్రులవారు శూద్రులనిగని వీరు భావింపబోవుట గొప్పతప్పు వీరినీడను వీరు త్రొక్కుకొని బ్రమసి వీరిశాఖను బ్రహ్మయ్యశాస్త్రులవారు శూద్రులనుగా దెలిపిరను భ్రాంతిని బొంది వృథాకోపావేశమును దెచ్చుకొని నిష్కారణముగా బ్రహ్మయ్యశాస్త్రులవారిని వారి వైదికశాఖను వీరు దూలనాడియున్నారు. కోపపరవశత్వముచే వీరుచేసిన వైదికనిందయందు సారమేదియును లేదు. దానికి సమాధానమిచ్చుట యనవసరము. మొత్తముమీద వీరి బహిరంగలేఖ వీరి నిస్సారతను మూంగోపితనమును వెల్లడించుచున్నది. ఇందులకై పెద్ద బహిరంగలేఖను వ్రాసి పత్రికాతల్లజములో ప్రకటించి పెద్ద యట్టహాస మొనర్చిరి, తుదకు శాస్త్రులవారు వీరియెడ నొనరించిన దోషమేదియును లేదు. వారు తమ బట్టురాజకుల ప్రశంశ చేయనేలేదు. కావున వీరి కాంతరంగికుడనగు నేను వీరికి మరల బహిరంగలేఖను వ్రాయక యీఅంతరంలేఖను వ్రాసితిని. మిత్రులలో నేదైన తగవుకలిగిన తమలోదాము పరిష్కరించుకొనుట మంచిదికాని బహిరంగకలహమునకు దిగదగదుగదా. దీనిని బాగుగ

జూచుకొని శాంతచిత్తముతో నాలోచించుకొని తమ బహిరంగలేఖయొక్క యసంగతత్వమును బట్టురాజుగారు తెలిసికొందురుగాక !

బట్టురాజులు శూద్రులని విశ్వబ్రాహ్మణులగు శ్రీ మృత్యుంజయకవిగారు వీరి బట్టురాజులతో వాదించియున్నారు. శ్రీ సూర్యనారాయణ రాజుగారికి వాదముచేయుటయందు సామర్థ్యమును అభిలాషయు నున్నయెడల వారితో నావిషయమై వాదముసలిపి విజయము నందుదురుగాక. ఇంకను వీరికి ఋషిగోత్రములు లేవని కవిరాజ శ్రీ వత్సవాయి వేంకటనీలాద్రి రాజుగారును కేవలీరు డాక్టరు మ. రా. శ్రీ బుర్రా శేషగిరిరావు యం, ఏ. గారును "ఆంధ్రరాష్ట్ర"మను క్షత్రియపత్రికాశేఖరములో వ్రాసియున్నారు. కొందరు బట్టురాజులు దానిని ప్రతిఘటించుచున్నారు. శక్తియున్నయెడల వీరును వారితో నావిషయమై సంవాదము సలుపుదురుగాక ! తమ ప్రశంస నెత్తనివారిపైకి దీకొనిన ప్రయోజనమేమి ? తమ యసంగత ప్రసంగములును తమ పణములును పండితులచే కలహమునకు గాలుద్రవ్వంప గలిగియుండునని వీరు తలంపరాదు.

వైదికులు తమ బ్రాహ్మణత్వమును ఋజువు చేసికొనుటకై వంశవృక్షాదుల వేదకాలమునుండియు దీసికొని రాగలరాయని వీరు ప్రశ్నించియున్నారు. ఇది యప్రస్తుత ప్రశంస వీరు వంశవృక్షాదుల ప్రశంస నెత్తిరి గావున వీరి విషయమున నీక్రింది వాక్యములు వ్రాయవలసివచ్చె. రామరాజభూషణుడు తమ బట్టుకులజుడనిగదా వీరియూహ. దానిని వీరు అతనికాలమునుండి నేటివరకును గల వంశవృక్షమును సప్రమాణముగా నిచ్చి ఋజువు చేసికొనగలరా ? కొందరు బట్టురాజులు భూషణుడు తమకులస్థుడని కవిజీవితకారునితో జెప్పిరట కాని, తమకును భట్టుమూర్తికిని ఎందరు పురుషులు మధ్యగలరో ఆవృత్తాంతముగాని వంశవృక్షముంగాని చూపలేక పోయిరట. ఈసంగతి కవిజీవితములో వ్రాయబడియున్నది. [చూ. పు. 378] వీరాసంబంధము నంతను తెలుపగలరా ? మొన్నటి రామరాజభూషణుని నాటినుండి తమవరకును గల వంశవృక్షమునే తెలుపలేని బట్టురాజులు పరుల వేదకాలము నుండిగల వంశవృక్షముల దెమ్మనుట వింతకాదా ? పాపము ! మన బట్టురాజుగారు కోపావేశముచే వైదికులు బ్రాహ్మణు లగుదురా ? యని శంకించరేకాని వారి హృదయములో నట్టియూహ యుండికాదు! యేమన భట్టరాజీయములో శ్రీ జినపనీని వెంకట్రామరాజ కవిగారీవిషయమై యిట్లువ్రాసిరి,

"ఇప్పుడు ఈకలియుగమున కొందరుమందబుద్ధులు భట్టురాజులనొకరు కొండరాజులన నొకరు రాజులన నొకరు బురదరాజుల నొకరు ఊహింపుచుండిరి

ఈయూహ సరికాదు. ఏమన ప్రథమశాఖలో వైదికులని కొందరు వైష్ణవులని కొందరు, నియోగులని కొందరు యింకా యీప్రకారముండిరి. యిందులో కొందరు బ్రాహ్మణులును కొందరు మరికొందరును గారు. అందరు బ్రాహ్మణులే గనుకనే పురుషసూక్తమను వేదమందు „బ్రాహ్మణోస్య ముఖ మాసీత్'' అని యున్నది. గాని, వైదికోస్య ముఖమాసీతు, వైష్ణవోస్య ముఖమాసీతు. నియోగస్య ముఖమాసీతు అని లేదుగనుక యిట్టుల లేకుండుటచే ముఖమందు యెవ్వరు పుట్టలేదు. బ్రాహ్మణులు వేరేవున్నారనుట న్యాయముకాదు. ఈవైదికాదిజాతకము లన్నిటికి బ్రాహ్మణశబ్దము సమూహశబ్దము గనుక సదరు శబ్దమును వేదమందు ప్రయోగించినారు. గనుక వీరందరు ముఖోద్భవులే అందరు బ్రాహ్మణులే. ఈసూక్తముననే „బాహూరాజన్యకృతః'' అని యున్నదిగాని బాహూ భట్టరాట్కృతః బాహూరాట్కృతః అని లేదు గనుక వీరెవ్వరు రాజన్యులుకారు. రాజన్యులు వేరేయున్నారు. అనుట విరుద్ధము. ఈ రాడ్భేదము లన్నిటికిని రాజన్య శబ్దము సమూహశబ్దము గనుక సదరు శబ్దముననే వేదమందు ప్రయోగించినారు. గనుక వీరందరు రాజన్యులే. అందరు బాహువులందే పుట్టిరి.

మనబట్టురాజుగారికి ఆత్మకులగౌరవాభిమానముగలిగి దానిని స్థిరపరచుకొను నభిప్రాయము కలిగినందులకు చాల సంతోషముగా నున్నది. వీరుసరసముగా నాలోచించి చక్కని వ్యాసముల వ్రాసి దానిని స్థాపించుకొందురుగాక. ఈశ్వరుడు వీరికి సర్వవిధముల తోడుపడునుగాక! ఇది మిత్ర భావముతో వ్రాసిన అంతరంగలేఖ,

(సత్యమేవ జయతి నానృతమ్.) [త్రిలిఙ్గ.]

ఓమ్ గణపతియేనమః.

భట్ట
రాజపుత్రసూర్యోదయము.

మానవజాతికి గురువులగు ఆచార్యోత్తమ పాదపద్మముల కనేక సాష్టాంగ నమస్కారములుచేసి మానవజాతికి వేదోక్తాది కర్మమార్గము నడుపు పురోహితోత్తమ పాదపద్మములకు అనేక వందనము లాచరించి మానవజాతికి సన్మిత్రులై యోగ్యాభివృద్ధిచేయు నియోగపుంగవుల పాదముల కనేక నమస్కారములుచేసి „పండిత రాజపుత్రసూర్యోదయ'' మను యీగ్రంథము వ్రాయబూనినాడ. ఇయ్యది గ్రంథరూపమైనను రఘుపతిరావుగారి అంతరంగలేఖకు సమాధానముచెప్పు సన్మిత్రలేఖ,

బ్రహ్మశ్రీ వేదమూర్తులైన శ్రీ కోటమర్తి చినరఘుపతిరావుగార్కి నమస్కరించి జనపనీని సూర్యనారాయణరాజు వ్రాయునది.

తమచే వచింపబడు అంతరంగలేఖ అనువ్యాసమును త్రిలింగపత్రికలో 1927వ సం॥రం అక్టోబరు 1, 15 తేదీలను చూచి మహానందము నొందగలిగితి గాని అందుల భట్టరాజులు శూద్రులనియు వైదికులు బ్రాహ్మణులనియు నేగ్రంథమందుగలదో పండిత శేఖరులగు బ్రహ్మయ్యశాస్త్రిగారిని ప్రశ్నించుట హేళనాక్షేపమనిరి. గాని సత్యము విమర్శింపరైరి. వైదికులు బ్రాహ్మణులైనప్పుడు భట్టరాజులు క్షత్రియులు గాకపోరని తమరు యూహించి అందుల భట్టరాజులను శాస్త్రీగా రేమనలేదనియు యితరులు కొందరుమాత్రము భట్టరాజులను శూద్రులని వ్రాసిరనియు వ్రాసినారు. నరసభూపాలీయ గ్రంథకర్తయగు మూర్తిరాజు వసుచరిత్రాది గ్రంథకర్త రామరాజభూషణుడు మాత్ర

ము శూద్రులని వ్రాయుటకలదని వ్రాసినారే! తమరు వ్రాసినవారిలో కొందరు మూర్తిరాజు రామరాజభూషణుల భట్టరాజులనియు వారు శూద్రులనియు వ్రాసినట్లుగలదు. బ్రాహ్మణులమని చెప్పువారిలోను క్షత్రియ వైశ్య శూద్రాదులలోను మూర్తిరాజు రామరాజభూషణులు భట్టరాజకులజులైనట్లు చాలకాలమునుండి పండితులు పామరులు చెప్పకొనుచున్నదుక విడువవలసినదేనా? ఎవ్వరో నలుగురైదుగురు మూర్తిరాజు రామరాజుల శూద్రులని వ్రాసినంత మాత్రమున అది గొప్ప ఆధారమేనా? అసూయత యని తమరు గ్రహింపకపోవుట ఆశ్చర్యముగా నున్నది. తమరు లోకప్రతీతిని నమ్మెడువారు గదా?

లోకప్రతీతి.

సర్వకులముల వారిలో పండితుల, కవుల, పామరులను మూర్తిరాజు రామరాజులు భట్టరాజులా? లేక శూద్రులా? అని అడిగి చూడుడు. భట్టరాజులనియే పెక్కుమంది చెప్పుదురు. ఎవ్వరో కొందరసూయత గలవారు మాత్రము భట్టరాజు లనువారు శూద్రులందురు జాతి యెట్లుకలిగినదో యెరుగని విచిత్రపండితులును అసూయతయే ప్రధానముగలవారు మాత్రము రామరాజు మూర్తిరాజు శూద్రులని వ్రాసిరి. అట్టివ్రాతలు మీబోటులు నమ్మరాదు రామరాజు మూర్తిరాజులు భట్టరాజులని యెక్కువ జనాంగీకారమైనట్టు లోకప్రతీతిగలదు గాన దానిని నమ్ముట యుత్తమమో? లేక అసూయతగలవారా? నలుగురయిదుగురు వ్రాసినవ్రాత నమ్ముట వుత్తమమో? మీరును లోకములోని సర్వజాతులలోని పండితులు కవు లూహింతురుగాక!

మూర్తిరాజు రామరాజులు బట్టరాచకొలమువారు గాదా?

మూర్తిరాజు రామరాజులు భట్ట శబ్దము బిరుదముగల రాచకొలము వారని నేను యిదివరకు వ్రాసియుంటిని. యీ భట్టశబ్దము బ్రాహ్మణులనును వారిలో నిరుతెగల వారికిని పండితుడను తెల్పుబిరుదమైనట్టి వ్రాసియున్నాడను. భట్ట బ్రాహ్మణుడు, భట్టరాజు లేక బ్రాహ్మణ భట్టర్ క్షత్రియభట్టర్ బ్రాహ్మణులమని చెప్పకొనువారిలోను

పండితులకు మాత్రమే యీబట్టశబ్దము బిరుదముగాగలదు. ఉ॥ సన్నయభట్టు వాక్యాంతాశ్రయభట్టర్ భట్ట శ్రీహర్షుడు మొదలగు వారు రాజులలో యీభట్టశబ్దము బిరుద మొకతెగవారి కందరకు గలదు. వారేభట్టరాజులు. మరియు ఈభట్టరాజులలో పండితు లగువారి పేర్లతుదను మొదట బ్రాహ్మణుల మనువారిలో పండితులకువలెను గలదు. ఉ॥ భట్టమూర్తిరాజు, మొగసాటి వెంకటరాజబట్టర్, లోలబట్టు అ ఎంరాజు బట్టు మొదలగువారు.

పూర్వము బ్రాహ్మణులు, రాజులు గలరు. వారే వేదాదిశాస్త్రజ్ఞులై మంచి [illegible] గలవారైనచో బ్రహ్మర్షులు, రాజర్షులు, అని పిల్వబడుచున్నారు. నేడు బ్రాహ్మణుల మనువారిలో రాజులమనువారిలో యీభట్టశబ్దము బిరుదుగా గొన్నవారు వేదవేదాంగాదులందు ప్రవీణులని తెల్పబడు గుర్తుగాని వేరొండుగాదు. ఆగుర్తు తొల్లి ఋషిశబ్దము బ్రాహ్మణులు రాజులు వేదాది శాస్త్రపాండిత్యమున మంచి నడవడిచే సంపాదించ గలిగినట్లులే, నేడు బ్రాహ్మణులమనువారు, రాజులమనువారును, వేదాది శాస్త్రపాండిత్య శక్తివల్ల సంపాదింప బడినది గాని జాతి పుట్టుకలోనే యీభట్టశబ్దము బిరుదముగా రాలేదు. పుట్టుక వారసులుగాని గుణకర్మవాదములు చూసి వారు బ్రాహ్మణులమని చెప్పకొందురు. వీరు రాజులమని చెప్పుదురు. బ్రాహ్మణులు రాజులు పుట్టిన ట్లనేక స్మృతులుగలవు. అందులో నెవరేస్మృతిలోనివారైనది గ్రహించి చెప్పుట చాలాకష్టము.

రామరాజభూషణుని కులప్రశంస. లోకప్రతీతి.

రామరాజభూషణుడు, మూర్తిరాజులు భట్టరాజులైనట్టు లోకమున విశేషప్రతీతి గలదు. మరియు ముప్పైయిద్దరు మంత్రులచరిత్రలో మాకరాజు మల్లపరాజు సరస్వతి రామరాజుమహాకవి, మలయమారుతము కృష్ణంరాజు, రామరాజు, మొగసాటి రామభద్రరాజుమహాకవి, మొదలగువారు మేము బట్టరాజులమని చెప్పకొనిరా? అట్లు పద్యములు గలవా? లేవు. లేకపోయినను ఆగ్రంథముచూచి వారిని భట్టరాజు లయినట్టు వారియింటిపేర్లు ప్రస్తుతము బట్టరాజులలో నుండుటంబట్టియు బట్ట అనుటను వారిపేర్లతుద రాజు అని శబ్దముండుట

ను మీరుగాంచి వారిని భట్టురాజులని నమ్మి పత్రికలలో వ్రాసినను భట్టరాజులైనట్లు వ్రాసినారు. లోకప్రతీతిగూడ నట్లేగలదు. వారు భట్టరాజులు గాదనువారు కొందరున్నను అదిగణనకు లెక్కలోనిదిగాదు. అట్లే రామరాజు మూర్తిరాజులు భట్టరాజులమని చెప్పుకొనలేదుగాని సోమనాథుడ రాజపదమును బట్టియు ప్రబంధాంకములవారు భట్టరాజులలో నుండుటంబట్టియు వసుచరిత్ర విమర్శ అనుగ్రంథము మూర్తి చెప్పిన పద్యములమాలికలో గట్టుడి భట్టుమూర్తి కవిరాయని మూర్ఖను రుంగజెప్పితిన్ అని భట్టశబ్ద ప్రయోగించుటంబట్టియు రామరాజు భట్టశబ్దప్రయోగము లేకపోయినను మూర్తిరాజు తాతముత్తాతలు, రామరాజు తాతముత్తాతలు ఒకరగుటను చూచియు వారుభయులు, భట్టరాజ **కవులని** లోకప్రతీతి వినుచుండియు వీరు భట్టరాజులు కారని తమరు వ్రాయుట వ్రాతచూచిన పండిత పామరులకు ఆశ్చర్యము కలిగించక మానదు.

శశిరేఖాపరిణయ మను గ్రంథకర్తయగు రత్నాకరం అప్పప్పకవియు తాను భట్టరాజునని చెప్పుకొనలేదుగాని వారిని బట్టకులజుడని తమరునమ్మి పత్రికలో వ్రాసినారు. రత్నాకరమువారు బట్టరాజులలో గలరు. అప్పప్పకవియని జనప్రతీతి గలదు. లోకాధారముచే అప్పప్పకవిని బట్టరాజని నమ్మి లోకాధారముచే రామరాజ మూర్తిరాజులు బట్టరాజులని నమ్మకపోవుట మహాద్భుతము.... మీరు బట్టరాజని నమ్మిన అప్పప్పకవి బట్టమూర్తికి సరియగు బరగువాడు అని శశిరేఖాపరిణయములో తన వంశవర్ణనలో హెన్నూరురాజుగారిని వర్ణించినట్టుగలదు. భట్టమూర్తిరాజు తనజాతివాడుగనుకనే హెన్నూరురాజని అతనితో పుపమ చెప్పినాడు. అప్పప్పకవి కాలమునాటికేగాదు. ఇప్పటికి భట్టరాజులలో మహాకవి పండితుడగువానిని సయితము భట్టమూర్తియనియు భట్టమూర్తి అంతటివాడనియు చెప్పుకొనుట పిల్చుట వాడుకగలదు. మరియు శతకవుల చరిత్రలో వంగూరు సుబ్బారావుగారు, పూడిమాడి సూర్పరాజు బట్టుమూర్తిని స్తవముచేయుట తన జాతివాడని సూర్పరాజుగారు వ్రాసియున్నారు. సూర్పరాజుగారు బట్టురాజుగారు రామచంద్రపురం తాలూకా జన్నవాడ కాపరస్తులు యిట్లు

చాలాలక్ష్యములు గలవు.

రామరాజభూషణుని కులప్రశంస, లోకప్రతీతి.

రామరాజు మూర్తిరాజులు బట్టురాజులు. వీరలు శూద్రులనుటకు శాస్త్రాధారము లేనియు గానరాకపోవుటచే పట్టుదలతో యీబట్టురాజుల నెట్లు శూద్రులజేతుమా యని తమరు చాలకాల మాలోచించి చీపరపాపర పద్యము నొకదానిని గొప్ప ఆధారముగాగొని వీరలను శూద్రులని ఇదివరకే వ్రాసినారని తమరు చూపించినారు. యీపద్యము నొకమహాకవి రచించిన గ్రంథములోనిదిగాదు. యెవరు చెప్పిరో తెలియదు. యెవరు చెప్పినారనిన వారికే యీచాటుధారపద్యము సరిపోవుచుండును. యిట్టి చాటుపద్యములు అనేకములు అసూయత గలవారిప్పుడయినను కల్పింపవచ్చును. యిట్టి చాటుగా చెప్పబడిన పద్యములో మహాకవులును బట్టురాచకొల్లమువారగు రామరాజ మూర్తిరాజుల శూద్రులని తమరు నమ్మి వ్రాయుట మంచిదా. అది యీజాతిపై అసూయత గలవారికని శాస్త్రవిచారణ లేనివానికనితగును

కం॥ చీపరపాపర తీగెల
చేరల బుట్టలినట్లు చెప్పెడి స్త్రీయా
కాపుల నెవ్వపు మాటలు
బాపన కవివరుని చెవికి బ్రమదంబిసునే॥

అను చాటుపద్య సమాధానము కలదని మీరువ్రాయుట ఆశ్చర్యము. మీవలనే వీరేశలింగము పంతులుగారు మొదలగువారందరు వ్రాసిరి. ఇట్టిచాటుపద్యములలో నే జాతులు మార్చెడి పండితులున్నచో సర్వజాతులను మార్చుటకు చెప్పిన చాటుపద్యములు వెదకినచో దొరకకపోవు. యిట్టి చాటుపద్యములతో జాతులమార్చుట శక్తివంతము గాదు. గుణకర్మములచే జాతినిమార్చుట శక్తివంతము. వీరేశలింగముగారు శూద్రులని వ్రాయలేదు. గాని వేటూరి ప్రభాకరశాస్త్రిగారు చాటుపద్యమణిమంజరిలో బ్రాహ్మణుల మనువారికి విశ్వబ్రాహ్మణుల మనువారికి వాదప్రతివాదములు గలవు. అందుచే చీపరపాపర పద్యము రామరాజుగారిపై ఒక విశ్వబ్రాహ్మణుడు చెప్పెనని మరల రామరాజభూషణుడు చెప్పినట్లు తామనియో లేక యెవరిచేనయిన

నల్లించియో లేక పూర్వము నెవరైన నల్లియున్నదియో శూద్రప్రజ్ఞలు విప్రసత్కవి వచస్స్ఫూర్తిన్ విడంబించునే అను చాటుపద్యము నొకదానిని చేర్చినారు. భట్టరాజులు విశ్వబ్రాహ్మణులు మీరు శూద్రులు మీరు శూద్రులు అని పూర్వమనుకొన్నట్లు యీపద్యములు సాక్ష్యములుగా చూపించిరి. విశ్వబ్రాహ్మణులకు భట్టరాజులకు విరోధము దీనిచే కల్గునని వీరి అభిప్రాయము. చాటుపద్య మణిమంజరి యీగ్రంథములోనున్న చాటుపద్యములు ప్రబంధాదులయందెందును వెల్లడిగాని పద్యములు.

చాటుపద్యము అనగా గ్రంథములయందెందును గానరాక నెవరుచెప్పినదో తెలియబోక ఎవరు చెప్పినారనిన వారికే సరిపోవుచు దాగియుండు పద్యము. అట్టిపద్యములు కొన్ని శాస్త్రిగారు గతమున నితరులు అసూయతచేగాని హితముచే చెప్పుకొన్న పద్యములలోగాని లేక నేడల్లినవో కొన్ని సంపాదించి తమయిచ్చవచ్చినట్లు నేకవిపై తమ కసూయతగలదో ఆకవిపై యీకవిచెప్పిన పద్యమిదియని యీకవిపై ఆకవిచెప్పిన పద్యము లివియని కొన్నిపద్యములు చేర్చి చాటుపద్యమణిమంజరియని పేరిడి అచ్చువేయించిరి. యీగ్రంథ మాధారముగా గొనుట పండితులగువారికి శ్రేయోదాయకముగాదు. ప్రభాకరశాస్త్రి గారు భట్టుమూర్తిరాజుకె రామలింగనికి విరోధమనిరి. కాని ఆకాలములో తెనాల రామలింగం కలడనియు యీరామలింగమే పాండురంగమహాత్మ్యము రచించినాడందురు. అది అబద్ధము. తెనాల రామకృష్ణకవి కలడు. ఆయన భట్టుమూర్తికి సమకాలీకుడో కాదో? యిక్కడ నిర్ణయింపబడదు కాని ఆపాండురంగ మహాత్మ్య మను యోగ్య గ్రంథమును రచించి ప్రసిద్ధికెక్కెను, ఆకాలముననే రామభద్రకవి కలడు కాని రామలింగకవి యున్నట్లు అతడు గ్రంథకర్త అయినట్టు నేను చదువలేదు. చీపరపాపర పద్యమును, నీశూద్రప్రజ్ఞలు అను పద్యము యెవరో యిద్దరు శూద్రులు చెప్పిన పద్యములయి యుండవచ్చును. వారిలో వారిని హేళనచేసికొన్నట్లు గాన్పించుచున్నవి. అందుల నీకవిత్వము బాపన చెవుల కింపుగాదనియు నీశూద్రప్రజ్ఞలు బ్రాహ్మణకవి వాక్కులవలె నుండలేదనియు ఒకరి నొకరు ఆక్షేపించుకొనిరి.

ఆంధ్ర బ్రహ్మాండపురాణము రచించిన,

జనమంచి శేషాద్రిశర్మగారు.

4వ పుట. సీ॥ ఘటికాశతగ్రంథ కల్పనాహ్వయు రామరాజభూషణ కవిరాజునెన్ని, అని స్తుతించినాడు. వసుచరిత్ర విమర్శనము. వఝుల చినసీతారామస్వామి శాస్త్రిగారు (విజయనగరము) సంస్కృతకళాశాల పండితుడు:—

ఉ॥ తేనియలొల్కు మాటలను దీసినతీగెల పోనికూర్పులన్
వీనులవిందుచేసెడు నవీనమృణాళ మృదూక్తివైఖరుల్
తో నరుదెంచు వ్యంగములతో నలరారెడు నైజభాషణల్
పూనికకూర్చు రామనృపభూషణ నైపుణమెన్న శక్యమే॥

అని స్తుతించినారు. యిట్లు అనేక లక్షలు కోట్లు బ్రాహ్మణులమని చెప్పుకొని వారి చెవుల కింపగునట్లు చెప్పినవియు పండితులచే, కవులచే స్తుతిపాత్రమైనట్టియు వసుచరిత్రాదులు నేటికిని ప్రబలసాక్ష్యములుగానుండ బాపనచెవుల కింపుగాదను ఆపద్యములు శూద్రకవిత్వమేగాని భట్టరాజుల కవిత్వముగాదు. మరియు విశ్వబ్రాహ్మణుడనయిత మెట్లు శూద్రుడని వాక్రుచ్చెనూ? విశ్వబ్రాహ్మణులలో శ్రౌతాదులు చదువుట పూర్వమునుండి కలదు. అట్లు వాక్రుచ్చుటాక యేశ్రుతి యేస్మృతి యేపురాణలక్ష్యములతో నన్నాడూ? యేమీలేదు. ఈ ద్వేషముతో నన్నాడనిన యేమిలాభము?

శాస్త్రవిహీనమై యీర్ష్యనన్న వాక్యములు గ్రాహ్యములా? విశ్వబ్రాహ్మణ, బ్రాహ్మణ బట్టురాజకవు లుచెప్పిన పద్యములే యీ రెండునుగావు. ఒకజాతికి, ఒకజాతికి వైరము వృద్ధిచేయుటకు నెవరో అల్పజ్ఞులు, దుష్టులు, వ్రాసిన పద్యములని పండితులకు తెలియకపోదు గాన యిట్టివి ప్రమాణములుగా సత్కవులు గణింపరు. వాటిని లక్ష్యలు గొనుట మిథ్యాబోటులునూ విడుచుట మంచిది.

—♦ వైదికము, లౌకికము, నేదిప్రమాణము. ♦—

తర్కసంగ్రహము. వాక్యంద్వివిధం। వైదికం, లౌకికంచ

వైదికమిాశ్వరోక్తత్వాత్సర్వమేవ ప్రమాణం, లౌకికత్వాప్తోక్తం ప్రమాణం, అన్యదప్రమాణం, (వాక్యార్థజ్ఞానం, శబ్దజ్ఞానం తత్కరణం శబ్దః).

వైదికము, లౌకికము, అని వాక్యములు రెండుతెరగులు. అందు వైదికము భగవంతునిద్వారా చెప్పబడిన వాక్యములు. అనగా వేదవాక్యములు. అంతటను ప్రమాణము. లౌకికమన, ఆప్తవాక్యము. ఆప్తుడన సత్యవంతుడు. లేక రాగద్వేషాదిశూన్యుడు. విద్వాంసుడు. భ్రమాదిరహితుడని అర్థముగలదు. గాన, అట్టియోగ్యుని వాక్యము ప్రమాణముగా గొనదగును. యితరము లప్రమాణములుగాను పైచీసరపావర సింహాద్రప్రజ్ఞలు అను పద్యములలో నిద్దరు శాస్త్రవిహీనముగాను అసత్యముగాను, ఎవరో ఒకరి నొకరు నీవుశూద్రుడవన్న నీవేశూద్రుడవనిరి. అందు యదార్థములేదు. ఎవరన్నది తెలియదు. పేర్లులేవు, యీర్ష్య కనబడుచున్నది. ప్రస్తుతకాలమువారి యూహయే దానికి ప్రధానమైయున్నది. గాన ఆచాటుపద్యములో భట్టరాజకులజుడగు మూర్తిరాజుని శూద్రుడని నిశ్చయించుట నిరాధారమని పండితు లూహించకపోరు.

తర్కకౌముది. కించిదేవ లౌకికం వాక్యం ప్రమాణం, యథాప్తోక్తం వేదవాక్యంతు సర్వమపిప్రమాణం, లౌకికము ప్రమాణము. వేదవాక్యలంతట ప్రమాణమనియే వేదాది శాస్త్రలక్ష్యము లుభయకవులు చూపించలేదు. రామరాజభూషణు డట్టి వాదములనట్ల వేదోపవేదాదిలక్ష్యములు చూపక నిరాధారముగ పల్కడని అతనిచే రచింపబడిన గ్రంథములే ఆయన పాండిత్యమును వెల్లడిచేయును. రామలింగకవి విశ్వబ్రాహ్మణు డనిరి. రామలింగకవి విశ్వబ్రాహ్మణుడౌటయే నిజమైనచో శాస్త్రవిహీనవాక్యములు పల్కడు.

తెనాలి రామకృష్ణకవి యిట్లనే యన్నచో ఆయనయు శాస్త్రవిహీనపు వాక్యములు పల్కడని ఆయచే రచింపబడిన పాండురంగ మహాత్మ్యమను గ్రంథమే వెల్లడి చేయున్నది. వైదికమన శృతి స్మృతిపురాణముల కర్థము.

న్యాయబోధిని:— వైదికంవేద యిత్యర్థః । ఇదముపలక్షణం వేదమూల స్మృత్యాదీన్యపి గ్రాహ్యాణి ॥ అని చెప్పినాడు. గాన పైవారు శృతి స్మృతిపురాణేతిహాస లక్ష్యముల చూపించలేరు.

మరియు రామరాజభూషణుడు శూద్రుడనని చెప్పకొన్నాడా? లేదు. రాజశబ్దము తనకు తన తండ్రికి, తాతకు ముత్తాతకు చేర్చియున్నాడు. గాన రాజగును. లేక భట్టరాజగును. మొదటినుండి భట్టరాజ కవులు వసుచరిత్రాదుల్లు చెప్పినట్లు గొప్ప వాడుకకలదు. నేడు ప్రబంధాంకమువారు గుంటూరుజిల్లా పల్నాడుతాలూకాలో భట్టరాజులపురమున గలరు. యింకను కొన్నిచోట్లగలరు. వసుచరిత్రాదులు రాజులు రచించిరని మీరు వాదించిన కొంతవరకైనా బాగుండెడిది గాని వసుచరిత్రాదులు శూద్రుడు రచించెనని కొందరన్నారని మీరు వ్రాయుట యోగ్యముగా లేదు. కొందరనుటయేగాని మీరు అనలేముగదా! మీరు వసుచరిత్రాదులు రచించిన కవి శూద్రుడయినట్టు అంగీకరించినట్లు ఆపత్రికలో గానరాదు.

రామరాజభూషణుడు, మూర్తిరాజుగార్లు భట్టరాజులుగారా?

బ్రహ్మశ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారు వారిద్దరిని శూద్రులనలేదు. తెనాలితాలూకా మోదుకూరనియు లేక గుంటూరుజిల్లాలోని గ్రామమువారి నివాసమని కొందరందురనిరి. రెండుగ్రామముల మూర్తిరాజులు పండితకవులై యున్నారు. మోదుకూరులో ఘొగసాటి మూర్తిరాజుగారు యీయన విద్వత్కవి. కుక్కలగుంటలో రాళ్ళబండి పట్టాభిరామరాజు వజ్రపంజరశతకము మున్నగు గ్రంథములువ్రాసి ప్రసిద్ధికెక్కినవాడు. యీయన కుమార్డు మూర్తిరాజు యీయనయు విద్వత్కవి. యీమూర్తిరాజు లుభయులు భట్టరాజులే. గాన పంతులుగారి అభిప్రాయము నర్సభూపాలీయ కర్తయగు మూర్తిరాజు భట్టరాజు అని నమ్మినవారగుటచే భట్టరాజ కులస్థులగు ఘొగసాటి మూర్తిరాజు రాళ్ళబండి మూర్తిరాజుపై అనుమానము పడిరి. గాన వీరేశలింగంగారి అభిప్రాయము రామరాజభూషణుడు

భట్టరాజు అనియే గ్రహింప వీలగుచున్నది.

పూండ్ల రామకృష్ణయ్యగారు.

మూర్తిరాజు లిద్దరు గ్రంథకర్తలయిరి. అందుచే యిద్దరు ఒకటియని కొంతమంది వాదించి 'కాకమానురాయ నీకుతగురా' యను పద్యము చదివి బట్టుమూర్తిరాజుకు నీవున తామరున్నది గాన చెట్టును రుద్దువాడు అని అర్థము పామరపండితులు చెప్పుచుందురు. యిది వాదుకగా కొంతకాలమునకు పెద్దవిచారణ ఆయెను. పాంచాలీపరిణయము రాజవాహనవిజయమును వ్రాసిన మూర్తిరాజు కౌండిన్యసగోత్రుడయిన బ్రాహ్మణుడనిరి. అప్పుడు 'కాకమానురాయ నీకుతగురా' అను చాటుపద్యమునకు కాకమాను దేశమునకు మణివంటి వాడవగు మూర్తిరాజా నీకేతగునని అర్థము చెప్పసాగిరి. మూర్తిరాజుల భేదవిమర్శనము చేయుటలో రామకృష్ణయ్యగారు యెక్కువ పాటుపడిరి. మరియు బట్టువంశజుడయిన బట్టుమూర్తి శూద్రుడని రామకృష్ణయ్యగారు వ్రాసిరంటిరి. అట్లు మూర్తిరాజు శూద్రుడని వ్రాసికొనెనా? లేక భట్టరాజు లెవరయిన కృష్ణయ్యగారితో మేము శూద్రులమని చెప్పిరా? కృష్ణయ్యగారు భట్టరాజ కులస్థులు శూద్రులా? లేక క్షత్రియులా? అను జాతీయచర్చ చేసిరా? లేదు. గ్రంథములు వ్రాయుట పాండితశక్తి. మూర్తిరాజుల భేదమును వ్రాసిరి. గాక భట్టరాజులు శూద్రులని వారంతట వారూహించి గ్రంథమున వ్రాసిరి గాన అది రామకృష్ణయ్యగారి అసూయత అని గ్రహించుడు.

గురజాడ రామమూర్తిగారు.

కాకమాన మూర్తి బ్రాహ్మణుడు, బట్టుమూర్తి శూద్రుడని వ్రాసినారంటిరి. వీరు మూర్తిరాజు వేరు, రామరాజభూషణుడు వేరని వాదము చేసియున్నారు గాని, వీరి జాతియేదని రామకృష్ణయ్యగారి వలెనే వాదము చేయలేదు. గాన వీరివ్రాత అసూయతలో గూడియున్నదని జాతీయవాదముల గ్రహించుడు. భట్టమూర్తిరాజు జాతియేదని పూర్వము వీరు వాదించియున్నచో దానిని లక్ష్యముగా గొన

దగును. వారి జ్ఞానమును సమదృష్టిని కొనియాడదగియున్నది. నేటికిని వసుచరిత్రాది గ్రంథములు వ్రాసిన మూర్తిరాజు రామరాజభూషణుడు భట్టరాజకులజులని బ్రాహ్మణులమని చెప్పుకొనువారిలోను యితరకులస్థులు ఘంటాపదముగా చెప్పుకవులు పండితులు సన్మార్గులెక్కువగగలరు. యేకొలదిమందియో అసూయచే అజ్ఞానముచే భట్టరాజులు శూద్రులని అడ్డముగా వాదించిన వాదించవచ్చును. అదియొక లెక్కలోనిది కాదు.

వఝల చినసీతారామస్వామిశాస్త్రిగారు.

వసుచరిత్ర విమర్శనమువ్రాయుచు అందు వసుచరిత్రాదుల కవిత్వమును నెక్కుడుగా కొనియాడి మూర్తిరాజు రామరాజభూషణుడొక్కటియే యని వాదించిరి గాని, కులవిషయమై కొద్ది చర్చచేసిరి. 63వ పుట. కవి యుత్కృష్టకులజుడు గాకుండుట గావలయును. తన కులాధిక్యము నెచ్చోటను జెప్పకపోవుటచే దనియు 53వ పుటలో, బట్టుమొదలయిన పదములు వేనిని చేర్చినను అది కులనామములలో బిరుదనామములో అయియుండునని వ్రాసిరి. బట్టు అనునది కులనామమా? బిరుదమా? అని అనుమానపడిరి. మొదట శాస్త్రిగారు తన కులనిర్ణయమేదియో నిర్ణయించి వ్రాసి గదా యెదుటివాని కులనిర్ణయము చేయుట వారి వసుచరిత్ర విమర్శనమున హరిశ్చంద్రనలోపాఖ్యాన గ్రంథపీఠికయందు తన యుత్కృష్టకులమేదియో అయ్యది యేశాస్త్రముచే నయినదో? తనకుల మేస్పృష్టిలో జనించినదో? అట్టి వంశవృక్షమెచ్చోటగలదో? అట్టి వంశవృక్షమునకు ప్రస్తుతము తమ వంశవృక్షమునకు సంబంధమెట్టిదో అట్టివి యేవియును ఆరెంటను విమర్శనముల వ్రాయలేదు గాన వారి వాక్యములచే మూర్తిరాజు కులనిర్ణయము చేయబడజాలదు. భట్టమూర్తిరాజు మాత్రము భట్రాజని భట్టువాడని వీరి ప్రయోగములబట్టి బట్టువాడన్న బట్రాజని వీరియూహ. భట్టరాజ, సంస్కృతపదమునకు తెలుగు బట్టువాడు కాదు. బట్టురాచవాడని యుండును. సంస్కృతమునుండి తెలుగిట్లగుననుట ఆంధ్రపండితులకు తెలియనిదికాదు. రాజ, సంస్కృతము. రాచవాడు, తెనుగు.

గాన భట్టరాజ, సంస్కృతము. దానిపై తెలుగు బట్టురాచవాడని యేల రాదో పండితు లూహింతురుగాక! ఆవిచారణ విడచి బట్టు అంటేనే బట్రాజని వీరు గుర్తించుట వీరి అసూయను వెల్లడించుచున్నది. భట్టు అనగా పండితుడు అని అర్థము. అది తెలుగు బట్టు అయినది. గాన బట్టు అనిన బ్రాహ్మణాదులలో నెవరు పండితులయిన వారికే చెల్లును మరియు బట్టుశబ్దమునకు హీనార్థములుండిన నుండవచ్చును. బట్టుశబ్దము వీరికులనామమో బిరుదమో అని అనుమానపడిరి. కాని వీరి సందేహవాదమును లక్ష్యముగా గొనదగునేమో అది పండితులకే విడుచుచున్నాను. మరియు భట్టమూర్తిరాజు జాతి విమర్శించుటల్ల వీరు సందేహము పడినట్టు వారివ్రాతవల్ల తెలియుచున్నది. గాన వారి సందేహవాక్యములలో బట్టుమూర్తిరాజు కులనిర్ణయము చేయబడజాలదు. వసుచరిత్రవిమర్శన విమర్శనమని నాచే మూర్తిరాజు రామరాజభూషణులు వేరని వ్రాయబడినది కొలదికాలములో ప్రింటుఅయి బయటబడును.

శ్రీ వెన్నేటి రామచంద్రరావు పంతులు గారు.

వీరు మను వసుచరిత్రవిమర్శనలో రామరాజభూషణుని శూద్రుడన్నాడంటిరి. పైగా వీరు భట్టరాజులు. శూద్రుల వాకిటముందర శూద్రాన్నము భుజింతురనియు కావున రామరాజభూషణుడు వీరి కులస్థుడేగనుక భట్టరాజులు శూద్రులని తేల్చియుండిరని తమరు పత్రికలో వ్రాసియున్నారు. బ్రాహ్మణుల మనువారు మెడ్రాస్ మొదలగు పట్టణములయందు క్రిస్టియన్ కాలేజీలలోను, హైస్కూళ్ళయందు స్కూళ్ళయందు క్రిస్టియానాదుల నంటికొనుచు కూర్చుండుటలేదా? వేదాది శాస్త్రమార్గమున నడచుట విడచి ఆస్కూళ్ళలో నుపాధ్యాయులుగా నుండుటలేదా? రైల్వే రిఫ్రెష్‌మెంటు ర్యూములయందు కొన్నిసభలలోను క్రిస్టియనులతో కలిసి ఆహారము గైకొనుటలేదా? కాకినాడలో జరిగిన కాంగ్రెసులోను యేలూరు తణుకు మొదలగు చోట్ల జరిగిన సభలలోను బ్రాహ్మణుల మనువార్లు క్షత్రియ వైశ్య

శూద్రులతో యేకపంక్తిని భుజించుటలేదా? యింక నెన్నిచోట్ల ఇట్లు జరుగుటలేదు. యిట్లు వ్రాసినంత బ్రాహ్మణ క్షత్రియులందరు శూద్రులన్నమువారిలో నేకపంక్తిని భుజించుచున్నారనదగునా? కొందరు మాత్రమే భుజించుచున్నారనదగును అట్లే భట్టరాజులు శూద్రాన్నము తింటారని పంతులుగారన్న వేదాంతజ్ఞులగు భట్టరాజులు యేకొలదిమందియో సర్వజాతి సఖ్యముకై ప్రస్తుత కాంగ్రెస్ పార్టీవారివలెనే తినుచున్నారనదగినది యున్నది. గాని బట్టరాజు లందరు శూద్రాన్నము తినుచున్నారనుట సర్వాబద్ధము. బ్రాహ్మణుల మనువారిలో హీనాచారులు యోగ్యాచారు లున్నట్లే బట్టరాజులలోను హీనాచారులు యోగ్యాచారులు కలిగియే యుందురు. రాజుల మనువారియన్నము వైశ్య శూద్రాన్నము భుజింపని బట్టరాజు లనేకులు ఆంధ్రదేశమున గలరని నొక్కిచెప్పుచున్నాను. ఎవ్వరిండ్ల భుజింపక స్వయముగా వంటచేసుకుని భుజించు బట్టరాజులును గలరు.

అమెరికాది దేశములకు బ్రాహ్మణుల మనువారు యెక్కడేగి చదివియున్నారు. చదువుచున్నారు. అవి మ్లేచ్ఛదేశములని భారత ధర్మశాస్త్రములు చెప్పుచున్నవి. మ్లేచ్ఛులతో కలసి తిరుగుచున్న వారతో కలసి ఆహారాదుల గొనుట బ్రాహ్మణుల మనువారికితగునా? బ్రాహ్మణులమనువారు కూరేశు భుజించినను బ్రాహ్మణులమనియే చెప్పుచుందురు. అట్లు భుజించినందున పాపమున్న అనుభవింతురుగాని యితర జాతివ్యారబడుటలేదు. అట్లే బట్టరాజులలో శూద్రాన్నములు తినువారున్న తినుటవలన పాపమున్న అనుభవింతురుగాని యితరజాతినామము వహింపబడరు. "ఎంచకురా పంచుకునేవు" అని తెలుగుసామెత రామచంద్రరావు గారికి తెలిసియున్న యెదుటవారిని యెంచియుడరు. భోజనములో నేజాతి మారునని పంతులుగారనిన బ్రాహ్మణ రాజ బట్టరాజ వైశ్యులలో అట్లు భుజించువారికి వేరొకజాతి నామము పంతులుగారు వహింపజేసి ఆజాతికి తగిన గుణకర్మము లాచరింప చేయుదురుగాక!

—: భారత ధర్మశాస్త్రములు :—

శూద్రాన్నము యితరులు తినదగునా? పరాశరస్మృతి, న అ॥

శ్లో॥ శూద్రాన్నం సూతకాన్నంచ, అభోజ్యస్యాన్నమేవచ, శంకితం ప్రతిషిద్ధాన్నం, పూర్వోచ్ఛిష్టం తథైవచ, యదిభుక్తంతు విప్రేణ అజ్ఞానదాపదోపివా, జ్ఞాత్వాసమాచరేత్ కృచ్ఛ్రం బ్రహ్మకూర్చేన పావనం॥ బ్రాహ్మణు డెరుగకగాని, ఆపత్తునగాని శూద్రాన్నము సూతకాన్నము తినగూడనివారి యన్నము శంకించబడిన యన్నము శాస్త్రదూష్యాన్నము. మునుపట యెంగిలిగొన్న యన్నము తినినచో తెలిసికొని కృచ్ఛ్రముచేసి బ్రహ్మకూర్చముచే శుద్ధుడగునని యున్నది.

అమరము, వైశ్యవర్గు, శ్లో॥ భిస్సాస్త్రీభక్తమంధోన్న మోదనోస్త్రీసదీదివిః, భిస్సా భక్తం అంధః అన్నం ఓదనః యివివంటకము పేళ్ళు పైదానిని బట్టిచూడ అన్నమన వండినదానికే అర్థముగనుకనే తినినచో కృచ్ఛ్రాదులు చేయుమనియె. బియ్యము వగయిరా వండనవి తీసుకొని తినదగునని ఆరుషి క్రింద శ్లోకములలో చెప్పెనుగాని దానికి ప్రాయశ్చిత్తము చెప్పలేదుగాన అన్నమన వండినదానికేఅర్థము.

ఆంధ్రనామసంగ్రహము:— ,,గీ॥ బువ్వవంటకంబు బోనంబు మెతుకుకూడోగిర ముపసాదమో రెమనగ నన్నమొప్పు” అన్నమను సంస్కృతశబ్దమునకు కూడు, మెతుకు బువ్వ అని తెనుగు శబ్దములు సమానార్థములుగా వాడినారు. గాన అన్నమన వుడికినదానికే యర్థము.

ఆంధ్రభాషార్ణవము:— వైశ్యవర్గు. బియ్యమనగ జాత్యేకవచనమై యలరు తండులముదనెరు నార్ద్రతండుల మ్మమరు నానబాలు. అని బియ్యమునకు తడిబియ్యమునకు తండుల్ల ఆర్ద్రతండుల మను సంస్కృత శబ్దములు ప్రయోగించెను గాని అన్నమన బియ్యమని తడిబియ్యమని చెప్పలేదు.

సీ॥ అన్నంబు వెలయుచుండును బువ్వయోమటి కూడు బోనము వంటకంబోరెమోగెరణ నొప్పుచుండు చలిదినాసీతాన్నం సంజ్ఞదనరు. గీ॥ జిమిడికయనంగ లగడునా, జెలగుచుండు అధికపక్వాన్న మలరు. అని అన్నమన వుడికినదానికే పేరు చెప్పెను. కూడు బువ్వ యీరెండు శబ్దములు యెక్కుడుగా ఆంధ్రజనము వుడికిన అన్నమునకే వాడుచుం

దురు. చలిదికూటికి సీతాన్నమనెను. చిమిడికకు అధికపక్వాన్నమనెను. యిట్లనేకములు గలవు గాన అన్నమన వుడికి దానికే తెలుగుకవులు వాడిరి. పరాశరస్మృతిలో శూద్రసూతకాన్నాదుల తినరాదనిన ఆపరాశరుడే.

పరాశరస్మృతి:— అధ్యా. 12 శ్లో॥ క్షత్రియశ్చాపి వైశ్యశ్చ క్రియావంతౌ శుచివ్రతౌ తద్గృహేషు ద్విజైర్భోజ్యం హవ్యకవ్యేషు నిత్యశః॥ శుచివంతులు క్రియావంతులుఅగు క్షత్రియులయిండ్ల కోమటిండ్ల దేవపితృకర్మలయందు ద్విజులనగా బ్రాహ్మణులును క్షత్రియ వైశ్యులును తినదగినది ఆపత్కాలమందునయితను శూద్రాన్నము తినుటయందు దోషముచెప్పిన పరాశరుడే శూద్రులలో కొందరియన్నము బ్రాహ్మణులు సర్వదా సంశయములేక తినదగినదనెను.

పరాశరస్మృతి:—అధ్యా. శ్లో॥ దాసనాపిత గోపాల కులమిత్రార్థశీలినః ఏతేశూద్రేషు భోజ్యాన్న యశ్చాత్మానం నివేదయేత॥ దాసుడు నాపితుడు గోపాలాదుల యిండ్ల బ్రాహ్మణులు సంశయము లేక తినదగినదనెను. శ్లో॥ క్షత్రియచ్ఛూద్రకన్యాయాం సుతోత్పాదయేత్తనా మతః సగోపాల ఇతిజ్ఞేయో భోజ్యోవిప్రైర్నసంశయః, శూద్రకన్యా సముద్భూతో బ్రాహ్మణేనతుసంస్కృతః సంస్కారాత్ భవేద్దాస అసంస్కారాత్ నాపితః। క్షత్రియుడు శూద్రకన్యయందు కన్నకొడుకు గోపాలుడు వీని యన్నమును బ్రాహ్మణులు సంశయము లేక తినదగినదనెను. అట్లే బ్రాహ్మణుడు కోమటికన్యయందు కన్నవారియింటను కులమిత్రునియింట ఆత్మనివేదకుని యింట బ్రాహ్మణులు సంశయము లేక తినదగుననెను. శూద్రకన్యయందు బ్రాహ్మణుడు కన్నకొడుకు సంస్కారవంతుడయిన దాసుడనియు సంస్కారములేనివాడయిన నాపితుడనబడును. వారియిండ్ల బ్రాహ్మణులు సంశయము లేక తినదగినదనెను. మరియు బ్రాహ్మణు డాపద వచ్చినప్పుడు శూద్రునియింట భుజించిన మనస్తాపముచేతను ద్రుపదాదివ ఋక్కునూరుసార్లు జపించుటను పవిత్రుడగునని చెప్పిన పరాశరుడు గోపాలాదుల యిండ్ల బ్రా

హ్మణులు తినినచో మెట్టి ప్రాయశ్చిత్తము చెప్పకపోవుట దోషములేదని యెల్లరకు తెలియుచున్నది. కలియుగమున పరాశర వాక్యముగ్రాహ్యమని యున్నది.

వ్యాసస్మృతి:— నాపితాన్వయ మిత్రార్ధసీరిణో దాసగోపకా శూద్రాణామప్యమీషాంతు భుక్త్వాన్నం నైవదుష్యతి। దాసగోపకాదుల అన్నముతినిన దోషములేదని వ్యాసుడు చెప్పెను.

ఔశనస్మృతి:— శూద్రాదేవతు శూద్రాయాం జాతః శూద్ర ఇతిస్మృతః ద్విజశుశ్రూషణపరః పాకయజ్ఞ పరాన్వితః సచ్ఛూద్రంతం విజానీయ దసచ్ఛూద్రస్త్వతోన్యథా॥ శూద్రునకు శూద్రయందు జనించినవాడు శూద్రుడు. అతడే ద్విజశుశ్రూషగలవాడై పాకయజ్ఞము చేయువాడైన సచ్ఛూద్రుడు కానివాడు అసచ్ఛూద్రుడు అనెను.

బృహత్ పరాశరస్మృతి:— విశుద్ధాన్వయ సంభూతో నివృత్తో మద్యమాంసతః ద్విజభక్తో వణిక్ వృత్తిః సచ్ఛూద్రః ప్రకీర్తితః॥ యోగ్యమగు శూద్రవంశమున బుట్టినవాడు మద్యమాంస వర్జితుడు ద్విజులయందు అనురాగము గలవాడు వైశ్యవృత్తిగలశూద్రుడే సచ్ఛూద్రుడనిపించుకొనును. పైన ద్విజసేవ చేయవలయుననుట అనగా బ్రాహ్మణులకు యజ్ఞాదుల చేయుటలోను కష్టకాలములయందు సహాయము చేయుట రాజులకు మంత్రి మొదలగు పదవులు అనగా పరిస్తుతోద్యోగములవంటి పదవులు గైకొని సహాయముచేయుట యుద్ధసమయముల సహాయముచేయుట కోమటులకు వ్యాపారములయందు వ్యవసాయాదికర్మముల సహాయముచేయుటగాని వారికాళ్ళు పట్టుకొని పిసుకుచుండుటకాదు. అట్లయినచో,

విష్ణుస్మృతి:— కుర్యాచ్ఛూద్రస్తు శుశ్రూషాం బ్రాహ్మ క్షత్రవిశాం క్రమాత్ కుర్యాదుత్తరయోః వైశ్యః క్షత్రియో బ్రాహ్మణస్యతు॥ అని యున్నది. శూద్రుడు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు

వైశ్యుడు క్షత్రియ బ్రాహ్మణులకు క్షత్రియుడు బ్రాహ్మణునకు శుశ్రూష అనగ పరిచర్య చేయదగునని యున్నది. లేక శుశ్రూషార్థము కాళ్లు పట్టుటనే అర్థము చెప్పినచో శూద్రులు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యుల పదములు వైశ్యులు క్షత్రియ బ్రాహ్మణుల పదముల క్షత్రియులు బ్రాహ్మణులపాదము పట్టి పిసుకుచు కాలము గడపవలసివచ్చును గాన ఒకజాతి కొకజాతి సహాయము చేయదగునని ఋషుల అభిప్రాయము గాని కాళ్ళుపట్టి గొంతుకపట్టి పిసుకుటకాదు. అట్లయినచో ఒకశూద్రుని లనేల వైశ్యులు క్షత్రియులును పనులు విడచి బ్రాహ్మణునకు వూడిగము చేయదగియుండెనా ?

మనుస్మృతి:— నాద్యాచ్ఛూద్రస్య పక్వాన్నం విద్వానశ్రాద్ధినో ద్విజః॥ శ్రాద్ధికాని శూద్రుని పక్వాన్నము ద్విజుడు తినరాదు.

విష్ణుస్మృతి:— శూద్రోపి ద్వివిధోజ్ఞేయః శ్రాద్ధీచైవేతర స్తథా శ్రాద్ధీ భోజ్య స్తయోర్యోహ్యభోజ్య స్త్వితరో మతః ప్రాణానర్థం స్తథా దారాః బ్రాహ్మణార్థం నివేదయేత్ సశూద్రజాతిర్భోజ్యస్యాదభోజ్యం శేషఉచ్యతే॥

పై మనుస్మృతిలో శ్రాద్ధి అయినచో ఆశూద్రుని పక్వాన్నం ద్విజులు అనగా బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు తినదగుననెను. దాని ననుసరించియే విష్ణుస్మృతి నిట్లు చెప్పుచున్నది. శూద్రులు రెండువిధములు శ్రాద్ధి, అశ్రాద్ధి శ్రాద్ధియింట భుజింపదగినది. ఇతరునింట భుజింపరాదు. మరియు యేశూద్రజాతి ప్రాణధనము, భార్యల బ్రాహ్మణునికై యొసగుదురో ఆశూద్రజాతివా రందరి యిండ్లవద్ద ద్విజులు భుజింపదగినది. యితరు యిండ్ల భుజింపరాదు.

యిందు బ్రాహ్మణునకు ప్రాణము, ద్రవ్యము యిమ్మనుట మంచిమాటయే కాని శూద్రుల భార్యలను కూడా బ్రాహ్మణున కర్పించమని ఋషివ్రాయుట వ్యభిచారమునకుగాదు.

తమ పిల్లలను బ్రాహ్మణులకు భార్యలచేయు శూద్రజాతి అని యర్థము. శూద్రుని కన్యల బ్రాహ్మణుడు పెండ్లాడదగునని ధర్మము గలదు. అట్లయినచో ప్రాణము ధనము అల్లుడను అభిమానముచే అర్పించుటను సిద్ధముగా నుండుట తటస్థించునని గ్రహింపదగును. అందుననే శ్రాద్ధియమునవారి ఒక్కనింటనే భుజింపదగినదనియు క్రింద ప్రాణాదులొసగు శూద్రజాతివారందరియిండ్ల భుజింపదగినదని ఋషి ప్రయోగించుట చూడ నెంతటి పామరునకైన తెలియక మానదు. మరి యింకొక యభిప్రాయము బ్రాహ్మణునకు ప్రాణము ద్రవ్యము నొసగుట స్వర్గమోక్షము లొసగుట హేతువేకాని భార్యల నర్పింప నని వ్రాయుటకు కారణము లేకపోలేదు. దుష్టులగు బ్రాహ్మణనామధారకుల కేనియర్పించినను నరకహేతువగును. అవమానము నిశ్చయముగ గలుగును. వజ్రసూచికము మొదలగు ఉపనిషత్తుల ధర్మశాస్త్రముల చెప్పిన నడవడి గల్గిన ఉత్తమ బ్రాహ్మణునికై అర్పించినచో ఆమహా పురుషుడగు బ్రాహ్మణునికి పైమాటయందు అనురాగమేయుండదు. శూద్రుని గతజన్మ పుణ్యవశమున ఆమహనీయబ్రాహ్మణుడు గైకొన్నచో శూద్రుని ద్రవ్యము యజ్ఞాద్యుత్తమకార్యములకై వినియోగించును. భార్యను తనకు సేవచేయుట అనగా కాళ్లుపిసుకుటకుగాను యజ్ఞాదులాచరించుటకు కావలసిన ద్రవ్యము తెచ్చి లేక తెప్పించి యిచ్చుట మొదలగు మంచి పనులు చేయించుటకు నియమించును గాని దుష్టకృత్యము లాచరించుటకా? ఉత్తమబ్రాహ్మణుడు నియోగించడు. ఇందులకే భార్యనర్పింపుమని ఋషివ్రాయుట శూద్రుడు ప్రాణమర్పించుటనగా అట్టి మహాపురుషునకు యెవరు లోకమున అపకారమే చేయరు. ఒకవేళ దుర్మార్గు లెవరయిన అపకారము చేయుతరి తనప్రాణమర్పించి ఉత్తమ బ్రాహ్మణుని రక్షించుటకై ప్రాణము ధారవోయుట యీవిధముగా శూద్రుడు తన ప్రాణమర్పించుటచేతను తనద్రవ్యము యజ్ఞాది సత్క్రియలకింద వ్యయమై దేవతాప్రీతి కల్గిజేసినవాడగుటచేతను శూద్రుడు పవిత్రుడై స్వర్గమో లేక మోక్షమో జెందుట నిశ్చయము.

శూద్రుని భార్య పైవిధమున యోగ్యుడగు బ్రాహ్మణునికి సహాయము చేయుటచే పరిశుద్ధురాలును జ్ఞానియునై స్వర్గమో మోక్షమో నొంద నర్హురాలని చెప్పదనియున్నది. ఈయర్థమైనను సరిగానే యున్నది. అంతియేకాని ఒకశబ్దమునకు మంచి యర్థము దుష్టఅర్థము వున్ననాడు దుష్టులు దుష్టార్థమును సజ్జనులు యోగ్యార్థమును గ్రహింతురు గాని యీర్ష్యావాదుల మాటల లెక్కపెట్టరాదు. న్యాయవిమర్శకుల వాక్యముల కొందరు దుష్టు లంగీకరించక పోయినను లోకప్రచారము కాకమానవు. మరియు యోగ్యుడగు ఋషి శూద్రుని భార్యను వ్యభిచారమునకై బ్రాహ్మణుని కర్పింపమనినా డనుట బహు పాతకమునకు హేతువు. మన పూర్వఋషులు పరదారాగమనము సర్వజాతి పురుషులకు దూష్యమని వ్రాసిరి.

ఆపస్తంభస్మృతి:— శ్లో॥ మాతృవత్ పరదారాంశ్చ, పరద్రవ్యాణి లోష్టవత్ ఆత్మవత్సర్వభూతాని యఃపశ్యతి సపశ్యతి॥ తల్లివలె పరుల భార్యలను బెడ్డముక్కవలె యితరుల ద్రవ్యములను తనవలె సర్వభూతముల చూచువాడే చూచువాడు. యితరుడు కాడు. అని యిట్లనేక ధర్మశాస్త్రలక్ష్యములు గలవుగాన పై విష్ణుస్మృతిలో. దారాన్ ప్రయోగముచే పరదారలగు శూద్రదారల బ్రాహ్మణుడు పొందదగునని కాదు. సర్వజాతులవారు యింద్రియ నిగ్రహులుగానుండ నుండదగునని ఋషులు వచించియున్నారుగాన శూద్రులు బ్రాహ్మణులకు తమకన్యల భార్యలగా జేయదగుననుట శాస్త్రవిరుద్ధము కాదు. లేక యోగ్యుడగు బ్రాహ్మణునికి తానును, తనభార్యయు సత్కర్మలయందు సహాయము చేయుటయు దోషముగాదు. కాని వ్యభిచారము సర్వజాతులయందు దూష్యముగా చెప్పబడెను. గాన యిచ్చోట దుష్టార్థము చేయరాదు. తొల్లి బ్రాహ్మణులకు కన్యాదానము చేసినట్టియు సహాయము చేసినట్టియు శూద్రులు కలరుగాని. వ్యభిచారమునకై బ్రాహ్మణులకు భార్యలనిడెడి శూద్రజాతి యున్నట్లున్న అట్లు గ్రహించిన బ్రాహ్మణజాతి యున్నట్లును యేపురాణేతిహాసములను గానము.

శంఖస్మృతి:— క్షమాసత్యం దమః శౌచంసర్వేషా మవిశేషతః

దమ, మంగా బాహ్యేంద్రియ నిగ్రహము అందరికి క్షమాదులతోపాటు చెప్పబడినది.

భారతము, శాం॥ ప॥ పుట 167 ఆ 4.

తే॥ సర్వవర్ణాశ్రమములకు శమము దమము
గలిగి యునికి విశిష్టప్రకార మగుట,
బ్రాహ్మణులకు విశేషించి, రాజవర్య
దమసమాహిత వృత్తి దద్దయునువలయు॥

దమంబు సద్గుణంబులరాశి అది యెయ్యది అంటేని,

సీ॥ శౌచమక్రోధంబు ♦ సంతోషమార్జన
మనసూయ విగత ♦ దైన్యత్వవృత్తి
అప్రమాదంబు ♦ దురభిమానరాహిత్య
మతివాదవర్జన ♦ మఖిలభూత
దయ గురుపూజ ♦ నిందాస్తుతి ప్రవణతా
త్యాగంబ ♦ పైశునత్వంబు సాధు
జన సంగమంబ ♦ మృషాభాషణంబు
నిస్పృహత యహింస ♦ సుశీలభావ

తే॥ మింద్రియ గ్రామజయ ♦ మివి యెల్లదమము
నాకృతులు వీనిగల ♦ పుణ్యుడభయుడై హి
కములవలనను ♦ నాముష్మికముల వలన
శాంతిమంగళ నిధి ♦ బోధ సౌమ్యమూర్తి॥

అని దమాధిక్యత వర్ణించె.
శాంతిపర్వము. 5 ఆశ్వా॥

తే॥ వేదసారంబు సత్యంబువినుడు సత్యసారమూర్తి దమము దమసార మనఘులార మోక్ష మీపరిపాటి గారవమున నాదరించు జనంబుల కందుముక్తి॥ శంఖఋషి, దమ, మన్నిజాతులవారి కుండదగుననెను. దమమువలననే మోక్షము కలుగునని వ్యాసుడనెను. మరియు బ్రాహ్మణులకు ముఖ్యముగా అన్నిజాతులవారి కంటె దమయుతవృత్తి ఎక్కు

వగా నుండదగునని వ్యాసుడు వ్రాసెను. బ్రాహ్మణు డెట్టివాడన,—
శాం॥ ప॥ 5 ఆశ్వా॥

కం. పాణి యుపస్థం బుదరము, వాణియనగ మోయరాని వాకిళ్ళి విగీర్వాణులకు వీనిబుధుడు పురాణపురుష రక్షకై తిరంబుగ మూయున్॥

తే॥ పుచ్చుకొనడు మున్దట బైడిపోకయున్న, నటుకవోడమియు బొంకు వను నడువడగ, డట్టి నైష్ఠికుని చేత నడగకున్న, పాణియనియెడు వాకిలి బంధురముగ॥

కం॥ యేవిధము కాంతనయినన్, దావిరహాణముకు నెపుడు దార్పడు దనయం, దావిష్టము భార్యావ్రత, మావెరవడ్డం బుపస్థమను వాకిటికిన్॥

కం॥ తనుయాత్రికగానశనము, గొను పూర్ణముగా గొనండు గోరడు లౌల్యం, బునరాని దాని నమ్మెయి, మునియుదరద్వారము నోమి మూసినగాదె॥

కం॥ కలుక డసత్యము దూరం, బలుకడు బెట్టిదముగాగ బలుకడు వాదం బులకుజొరడు వాణియనం గలవాకిలి అట్టిబుధుడుగ్రప్పన్ జాలున్॥

తే॥ ద్వారములు నాల్గు మూయంగల దక్షుడైన, వాడేమావె బ్రాహ్మణుడు॥" అనియున్నది. యిందు భార్యావ్రతమేగాని వ్యభిచారము చేయరాదని పండిత పామరుల కందరికిని తెలియుచునే యున్నది. యిట్టి బ్రాహ్మణునికి శూద్రుడు తన కుమార్తైను భార్యగాచేసినను లేక తానును భార్యయు యజ్ఞాదులందు సహాయముచేసినను ఇహపరసుఖముల పొందుట నిశ్చయము. గనుకనే ఋషి అట్లుచెప్పెను. దుష్ట బ్రాహ్మణునకు యేది యిడినను సర్వవిధములు అసౌఖ్యంబు కలుగక మానవు.

శారీరకోపనిషత్తు:- శ్రోత్రాదివి జ్ఞానేంద్రియాణి,॥ చెవులు, చర్మము కన్నులు నాలుక ముక్కు జ్ఞానేంద్రియములు. వాక్పాణిపాద పాయుపస్థాఖ్యాని కర్మేంద్రియాణి, వాక్కు, చేయి, కాలు, గుదము వుపస్థము యివికర్మేంద్రియములు, యీయింద్రియ నిగ్రహము అని

జాతులవారికిని శుభమొసంగును. వ్యభిచారము సర్వత్రిదూష్యము, నరకహేతువు గాన బ్రాహ్మణులు వ్యభిచారము చేయువారనిగాని, వక శూద్రజాతివారు తమ భార్యల బ్రాహ్మణులకు వ్యభిచారముకై నొసగువారనిగాని యర్థముచెప్పినచో వాడు నిశ్చయముగా పండితాధముడు, రాక్షసుడుగా, లోకమున వాడబడకమానడు.

భార|| ఉ|| ప|| శూద్రుడగు విదురుని యన్నము బ్రాహ్మణులు ముందుగా భుజించిరి. తర్వాత చంద్రవంశ క్షత్రియులగు కృష్ణుడు సాత్యకియు తన పరివారమువా రందరును, ఒకచోట నేకపంక్తిని భుజించినట్లు గలదు. యిట్లు శూద్రాన్నము బ్రాహ్మణాదులు తిన్న ట్లనేక కథలు గలవు. గనుకనే నేడును కొందరు బ్రాహ్మణ క్షత్రియాదులు శూద్రాన్నము తినుచున్నారు.

శూద్రుడు యజ్ఞములు చేయ నర్హుడా?

విష్ణుస్మృతి :— పంచయజ్ఞ విధానంతు శూద్రస్యాపివిధీయతే|| పంచయజ్ఞములు చేయుట శూద్రునికినీ విధించబడినది. పంచయజ్ఞములుమాత్రము శూద్రుడు చేయదగును. యితర యజ్ఞములు చేయరాదు. ప్రస్తుతము వకటవ తరగతి చదువు బాలు డెంత తెలివిగానుండునో అంత తెలివిగలవానిగా పూర్వము శూద్రునెన్ని యితరయజ్ఞములు చేయక పంచయజ్ఞములు మాత్రము చేయదగుననిరి. విద్వాంసులయి చదువుటలోగాని అర్థము చెప్పుటలోగాని సమర్థులగుట బ్రాహ్మణులు సర్వయజ్ఞములు చేయుటకు చేయించుటకు దగుననిరి. పంచయజ్ఞములు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు ఆచరింపదగునని ఋషులువ్రాయుచు అట్లే నిత్యము చేయబడు పంచయజ్ఞములు శూద్రులును చేయదగుననిరి. యిచ్చట పంచయజ్ఞములు చేయిటకు దగిన వేదముమాత్రము శూద్రుడు చదువదగునని విష్ణుఋషి అభిప్రాయము.

శంఖస్మృతి :— స్వాధ్యాయో బ్రహ్మయజ్ఞశ్చ|| స్వాధ్యాయము బ్రహ్మయజ్ఞ మనబడును. అయితే పరాశరస్మృతిలో శ్లో|| వేదాక్షర

విచారేణ శూద్రః పతితతత్క్షణాత్|| అన వేదాక్షరవిచారణ చేసినందున శూద్రుడు తత్క్షణము పాపముచెందును. వేదాక్షరము యొక్క విచారణమనగా యిది యెందుకు పుట్టినది దీనిఅర్థమేమి అని వేదాక్షరతత్వనిర్ణయము శూద్రుడు చేయరాదు. ప్రస్తుతము ఒకటవ తరగతి చదువువాడు భారతవిచారణ చేయగలడా? చేసినచో తప్పుమార్గముగోనడా? అట్లే నాల్గుజాతులలోను శూద్రు డజ్ఞానుడనదగును గాన పంచయజ్ఞములు చేయరాదని పరాశరుడు చెప్పలేదు గాని తానుపఠింపదగిన వేదాక్షరముయొక్క తత్వనిర్ణయము చేయరాదని చెప్పినాడనుట శ్రేయము

భాగవతము:— 7 స్కం|| శూద్రస్య సన్నతిశ్శౌచం సేవాంస్వామిన్య మాయయా అమంత్ర యజ్ఞాహ్యస్తేయః సత్యం గోవిప్రరక్షణం|| ఇందు శూద్రుడు మంత్రరహితములైన యజ్ఞములు సేయవచ్చుననియే దీనికి పోతన తెనుగు భాగవతము :— మంత్రరహితములైన పంచయజ్ఞములని చెప్పినాడు మొత్తమున పంచయజ్ఞములు శూద్రుడు సేయవచ్చును.

వ్యాసస్మృతి :—శ్రుతిస్మృతిపురాణానాం విరోధోయత్ర దృశ్యతే తత్రశ్రౌతం ప్రమాణంతు తయోర్ద్వైదే స్మృతిర్వరా|| ఒక విషయములో వేదస్మృతిపురాణములకు విరోధమైన అప్పుడు వేదవాక్యము ప్రమాణము పురాణమునకు ధర్మశాస్త్రమునకు విరోధమైన ధర్మశాస్త్ర వాక్యమే ప్రమాణమనియు పురాణవాక్యము గొనరాదని వ్యాసుని అభిప్రాయము. తాను పురాణకర్తయైనను అభిమానము విడిచి స్మృతివాక్యమే తన పురాణవాక్యముకన్న అధికమని చెప్పుట వ్యాసుని యెంతటి మహనీయుడనియన్న అనదగును. గాన పంచయజ్ఞములు వేదోక్తముగా శూద్రుడు చేయగూడదనియు మంత్రరహితములుగా చేయదగుననియు యే వేదమందున్నను అంగీకరింపదగునుగాని లేనిచో విష్ణుస్మృతిప్రకారము పంచయజ్ఞములు మట్టుకు వేదోక్తముగా శూద్రుడు చేయదగుననియు భాగవతమును బట్టి మంత్రరహితములయిన యితర

యజ్ఞముల శూద్రుడు చేయదగునని చెప్పవచ్చును. బమ్మెర పోతరాజుగారు పంచయజ్ఞములను తెనిగించుటచే యేయజ్ఞములు చేయరాదు పంచయజ్ఞములు మాత్రమే మంత్రరహితములుగా శూద్రుడు చేయదగునని కొందరన్నదో వ్యాసస్మృతిచే వ్యాసరచిత భాగవతవాక్యము ఖండింపబడి విష్ణుస్మృతి వాక్యము నిలుచును.

ఋషులు యజ్ఞాది సత్క్రియలయందు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులకు ఒకరికన్న నొకరికితక్కువగా సత్క్రియల చేయుట యేర్పరచిరి. షష్ఠఫారము చదువువాడు స్కూలుఫైనలు వానితో సరిగా చదువగలడా? ఇతడు వానితో చదివి అర్థముచెప్పగలడా? ఇతడు యమ్. ఎ. వానితో సరిగా చదివి యర్థము చెప్పగలడా? ఇట్లే వేదాదివిద్యలు చదువుటయందు శూద్రుని తక్కువ తరగతివానిగా చేసిరి గాని స్వర్గహేతువు మోక్షహేతువగు పంచయజ్ఞములను పాకయజ్ఞము చేయుట మానమనలేదు. విద్యలో నిట్టిభేదము కల్గజేసి గాని అన్నములో నట్టు చేయజేదు. వీరు ద్విజాన్నము తినదగుననిరి. ద్విజులు వీరిలో యోగ్యులగు వారి అన్నము తినదగుననిరి.

రాజులు శూద్రాన్నము తినదగునా? బ్రాహ్మణులు క్షత్రియ శూద్రాన్నములు తినదగునా?

భా॥ వుద్యో॥ కృష్ణుడు దుర్యోధనాదుల చూచి మీయందరి యన్నంబులు దుష్టాన్నంబులు విదురుం డొక్కని యన్నము భోక్తవ్యమనియె. కృష్ణుడు విదురుని గృహంబునకుపోయి,

సీ॥ సంభ్రమ స్నేహ నిశ్చలభక్తియుక్తి, పవిత్రమజ్జనము గావించి విదురు డెల్లవంటకములు నేర్పడ బోనాలువేర్పింప నెంతయు బ్రీతిముంద, రోజమై బ్రాహ్మణభోజనంబొనరించి సపరివారముగ విశాలరమ్య, పూత స్థలంబున పుండరీకాక్షుండు, దమ్ముండు దాను నుత్సవమెలర్ప సరసరంజక మహనీయ సంప్రయోగ, మగుచతుర్విధ హృద్యాన్న మారగించె॥" నని కలదు. యిందు క్షత్రియభోజనములకు ముందు విదురుం డొనరించిన అన్నములచే బ్రాహ్మణ భోజనములు చేయించి

తర్వాత చంద్రవంశజుడగు కృష్ణుడు తానొక్కడేగాక తమ్ముడు సాత్యకి తన పరివారము నందరును శూద్రుడగు విదురునింట భుజించెననికలదు. ధర్మశాస్త్రప్రకారము బ్రాహ్మణులు క్షత్రియును శూద్రాన్నముతినుట ఆచరణలో నుండెడిది.

విరాట్పర్వము॥ 1 ఆశ్వాసము:— శా॥ దేవా నాలవజాతివాడని నుమర్థిన్ గొల్వగావచ్చితిన్, సేవాదక్షతనుండు మైనెరుగ నీచిత్తంబు నన్ మెచ్చున, ట్లొనండంగడునేర్తు." అనియున్నది.

కం॥ పేరువలలుండు కూషున్, జీరము నిడి సాతకంబు సేసినజాలున్, గోరిన వంటకములు నా, నేరిమి దగనొరపి కొలతునిశ్చలభక్తిన్॥

చం॥ అనవుడు మత్స్యభూరమణు డాతనికిట్లను నెట్లు శూద్రగానిను దలంగవచ్చు, ధరణీభరణక్షమమూర్తి వీవు॥ అని విరాటుడు గౌరవింపగా, ఉ॥ నాకవియెల్లనేల నరనాథులకున్ బ్రియమందునట్లుగా, పాకమునేయనేర్తు॥ అన్నియున్నది.

పై జైనస్మృతిలో పాకయజ్ఞ పరాన్వితులు సచ్ఛూద్రులనియె. ఆకాలమున ద్విజులకు సచ్ఛూద్రులు పాకముచేయుట గలిగియున్నట్లు యీకథనుండి తెలియుచున్నది. మరియు గురువులగు బ్రాహ్మణు లంగీకరించినందుననే శిష్యులగు క్షత్రియు లంగీకరించి పూర్వకాలమునను ఇప్పుడు కాకినాడాది కాంగ్రెసులలోను బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రు లేకపంక్తిని భుజించిరి. భుజించుచున్నారు. భుజింపగలరు. మరియు,

భారతము॥ ఆదిపర్వము, 6 ఆశ్వా॥ 166 పుట. వచనం.

కృష్ణచతుర్దశినాడు కుంతీదేవి వప్పురంబునంగల బ్రాహ్మణపుణ్యాంగనా జనంబులనెల్ల నిత్యాన్నపానదానంబులన్ దుష్టిజేసి దేవిపూజ గావించి అనియున్నది.

సభాపర్వము॥ 7 ఆశ్వాసం॥ 2 పుట॥ కుంతి భైక్షాన్నము కొనుచు లిడగా కుంతిద్రౌపదిని పిలిచి, ॥ఆ॥ బలివిధానములకు బ్రాహ్మణాతిథులకు నన్నకాంక్షులైన యర్థ్వగులకు నగ్రమందు బుచ్చి, అనికలదు.

యిందు బ్రాహ్మణాతిథులకు అన్నము ద్రౌపతినిడమని కుంతి చెప్పి ట్లు గలదు.

అరణ్యపర్వము :— 1 అశ్వాసము. 6పుట.

చం॥ అడరగ ధర్మనందను డహర్పతిచేత వరంబు పేర్మితోబడసి
మహీసురోత్తముల భవ్యుల బల్వుర నుద్ధరించె
నప్పుడు ద్రుపదాది రాజసుత ప్రొల్పుగవండిన శాకమూలముల్
గమరుచి నిష్టభోజనసుఖంబుల దృప్తుల జేయుచుండగా॥

వ॥ యిట్లనేక సహస్రమహీసురవరుల ననుదినంబును భిమతభోజ నంబులన్ దనిపి అనియున్నది.

గతమున నిట్లున్నది గనుకనే బ్రాహ్మణ క్షత్రియులు సభలలో నేకపంక్తిని నేడు గైకొనుచున్నారు. శూద్రులతో నేకపంక్తిని భుజించు బ్రాహ్మణ క్షత్రియులను రామచంద్రరావు పంతులుగారు దర్శించి యిది దోషము గతకాలములో గలదు. ఆయుగము వేరు ఈయుగము వేరు గాన అట్లు శూద్రునితో నేకపంక్తిని తినరాదని అడిగినచో వారే మందురన మన భారతధర్మ గ్రంథములు తమరు చూడలేదు. పరాశర స్మృతి కలియుగమునకు చెప్పినదిగాదా? ద్వాపరయుగము 5000 సంవత్సరముల క్రిందటిదిగాదా? వ్యాసాదిఋషులు శూద్రాన్నము ద్విజులు తినవచ్చుననుట ప్రజలకు పాపము కల్గించుటకేనా తమమాత్ర ము ఆఋషులకు తెలియదా? దీనిచే గొప్ప సఖ్యత యేర్పడును. గాన భారతధర్మశాస్త్రములు శ్రద్ధతో చదువుడు. పరులను హేళనచే యకుడు. అని అందురు. అప్పుడు రామచంద్రరావుగారు ఆకాశమువం కజూచి జ్ఞానమువచ్చినదని అయితే ఏమందురో? ఆధర్మశాస్త్రము యి ప్పుడు ఆచరణలో లేవందురు. లేనిచో ధర్మశాస్త్ర వ్యతిరేకమయినది గాన పంతులుగారు తమపల్కులు అధర్మశాస్త్ర యుక్తమందురు. ధర్మశాస్త్రప్రకారము నడచువారము మేముగాన ధర్మమార్గస్థుల మని యు అధర్మశాస్త్రప్రకారము నడచువారు తమరేగాన తమనడవడియు తమ కృత్యములు అధర్మమార్గమును చేయుచున్నవని అన్నిజాతులతో

నేకపంక్తిని భుజించు బ్రాహ్మణ క్షత్రియులు సమాధానము చెప్ప అది విని రామచంద్రరావుగారు యేమందురో పండితు లూహింతురు గాక!

బ్రాహ్మణాన్నము తినదగునా? అట్లే క్షత్రియవైశ్యాన్నం తినదగునా?

పరాశరస్మృతి:— బ్రాహ్మణునకు అధికగౌరవ మొసంగియు, శ్లో॥ దుశ్శీలోపి ద్విజపూజ్యో॥ దుశ్శీలుడయిన్ను ద్విజుడుకూడ పూజింప నర్హుడనియు వ్రాసి, 12 అధ్యా॥ శ్లో॥ దురాచారస్య విప్రస్య నిషిద్ధా చరణస్య అన్నభుక్త్వా ద్విజకుర్యాద్దిన మేకమభోజనం॥ దురాచారుడు నిషిద్ధాచరణుడు అగు బ్రాహ్మణుని లేక క్షత్రియ వైశ్యుల అన్నము తినినచో ద్విజుడు అనగా బ్రాహ్మణుడుగాని క్షత్రియుడుగాని వైశ్యు డుగాని, ఒకరోజున ఉపవసింపవలెనని యున్నది. ప్రస్తుతము కలియుగ ముచే అనిషిద్ధాచరణులు సన్మార్గులగు ద్విజులు తక్కువగానుందురు. గాన వారి యన్నము తినిన దోషములేదు. బ్రాహ్మణ క్షత్రియ వై శ్యనామధారకుల అన్నము తినరాదు. తినుటవల్ల తప్పక పాపము వచ్చును.

వ్యాసస్మృతి:— అమృతం బ్రాహ్మణాన్నేన దారిద్ర్యం క్షత్రియ స్యచ వైశ్యాన్నేనతు శూద్రత్వం శూద్రాన్నం నరకం ధ్రువం॥ యో గ్యాచారులగు బ్రాహ్మణాన్నము అమృతముగాన తినదగునది. క్షత్రి యాన్నము తినిన దరిద్రము గల్గును. వైశ్యాన్నము తినిన శూద్రత్వ ము కల్గును. శూద్రాన్నము తినిన నరకముగల్గును.

అపస్తంభస్మృతి :— రాజాన్న మోజ ఆదత్తే శూద్రాన్నం బ్ర హ్మవర్చసం అసంస్కృతంతు యోభుంక్తే సభుక్తే పృథివీమలం॥ రాజు లఅన్నము తినిన ఓజస్సు నశింపజేయును. శూద్రాన్నం బ్రహ్మవర్చస్సు నశింపజేయును. అసంస్కృతాన్నము తినువాడు మలము తినువాడని యున్నది.

అంగీరసస్మృతి :— రాజాన్నం హరతేతేజః శూద్రాన్నం బ్రహ్మ వర్చసం సూతకేషుచ యోభుంక్తే సభుక్తే పృథివీమలం॥ రాజుల అన్న

ము తినిన తేజస్సు నశింపజేయును. శూద్రాన్నము బ్రహ్మవర్చస్సు పోగొట్టును. మైల వచ్చినవారి అన్నము తినువాడు మలము తినువాడని యున్నది.

ఆంగీరసస్మృతి:— బ్రాహ్మణాన్నం దారిద్ర్యంచ క్షత్రియాన్నం పశుస్తథా వైశ్యాన్నేన తు శూద్రత్వం శూద్రాన్నే నరకం ధ్రువం॥ బ్రాహ్మణాన్నము దిన్న దారిద్ర్యము క్షత్రియాన్నము దిన్న పశుత్వము వైశ్యాన్నము తిన్న శూద్రత్వము శూద్రాన్నము దిన్న నరకము గలుగును. మరియు, డిటా స్మృతి:- శ్లో॥ దుష్కృతం హి మనుష్యాణా మన్నమాశ్రిత్య తిష్ఠతి యో యస్యాన్నం సమశ్నాతి స తస్యాశ్నాతి కిల్బిషమ్॥ నాలుగు జాతులలోను పాపుల అన్నమున పాపముండును గావున వారి యన్నము తినినవారు పాపులగుదురు.

బ్రాహ్మణ క్షత్రియ వైశ్యాన్నము తినగూడదా?

ఆంగీరసస్మృతి:— బ్రాహ్మణస్య సదా భుక్తే క్షత్రియస్య స పర్వసు వైశ్యస్యాపత్సు భుంజీత॥ బ్రాహ్మణాన్నము యెప్పుడూ తినదగినది. క్షత్రియాన్నము పర్వముల తినదగినది. వైశ్యాన్నము ఆపత్తుల తినదగినది. శ్లో॥ అమృతం బ్రాహ్మణస్యాన్నం క్షత్రియాన్నం పయః స్మృతః వైశ్యస్య చాన్నమేవాన్నం శూద్రాన్నం రుధిరం ధ్రువం॥ బ్రాహ్మణాన్నము అమృతము. క్షత్రియాన్నము పాలు వైశ్యాన్నం అన్నము శూద్రాన్నము రక్తమని యున్నది.

పరాశరస్మృతి:— శ్లో॥ క్షత్రియాశ్చాపి వైశ్యశ్చ క్రియావంతౌ శుచివ్రతౌ తద్గృహేషు ద్విజైర్భోజ్యం హవ్యకవ్యేషు నిత్యశః॥ సత్కర్మాచరణులు యోగ్యవ్రతములుగల క్షత్రియులయిండ్ల వైశ్యులయిండ్ల దేవయజ్ఞ పితృయజ్ఞముల యెల్లపుడు ద్విజుడనగా బ్రాహ్మణుడుగాని రాజుగాని వైశ్యుడుగాని భుజింపదగినది.

ఆపస్తంభస్మృతి:— బ్రాహ్మణాన్నం సదా భుక్తే క్షత్రియస్య తు పర్వణి వైశ్యస్య యజ్ఞదీక్షాయాం శూద్రస్య న కదాచన॥ బ్రాహ్మణాన్నము యెప్పుడూ తినదగినది. క్షత్రియాన్నము పర్వములందు వైశ్యాన్నము యజ్ఞముల తినదగినది. శూద్రాన్నం యెప్పుడు తినరాదు.

ఆపస్తంభస్మృతి:— వైశ్వదేవేన హోమేన దేవతాభ్యర్చనైః జపైః అమృతం తేన విప్రాన్నం ఋగ్యజుః సామసంస్కృతం॥ వైశ్వదేవహోమదేవార్చన జపఋగ్యజుస్సామ మంత్రములచే పవిత్రమయ్యినదగుటచే బ్రాహ్మణాన్నం అమృతమనబడినది. ప్రస్తుత బ్రాహ్మణనామధారకుల యన్నము, పూటకూళ్ళన్నము అమృతమనదగునా? అట్లుచేసిన ఆబ్రాహ్మణ ఆపూటకూళ్ళయన్నము తినదగును. శ్లో॥ వ్యవహారానురూపేణా ధర్మేణచ్ఛలవర్జితం క్షత్రియస్యాపయస్తేన భూతానాం యచ్చపాలనం॥ వ్యవహారానుకూలముగా ధర్మము విడువక భూతహితముగా చరించు క్షత్రియుని అన్నము పాలని చెప్పబడియె. శ్లో॥ సుకర్మణాచ వృషభైరసంస్కృత్యాద్యశక్తితః ఖలయజ్ఞాతిథిత్వేన వైశ్యాన్నం తేన సంస్కృతః॥ తన శక్త్యానుసారముగా గోరక్షణ ఖలయజ్ఞము చేయుట. అతిథిసత్కారము చేయు వైశ్యుని అన్నము అన్నమని చెప్పబడియెను.

శ్లో॥ అజ్ఞానం తిమిరాంధస్య మద్యపానరతస్య చ రుధిరం తేన శూద్రాన్నం విధిమంత్ర వివర్జితం॥ అజ్ఞానము చీకటిచే కల్లుత్రాగుచు తమజాతికి విధించిన మంత్రముల అనగా పంచయజ్ఞములు సేయుటకు విధించబడిన వేదమంత్రములు గాని లేక శివనారాయణ మంత్రములుగాని విడిచిన్న శూద్రుని అన్నము మాత్రము రక్తమని చెప్పబడియె. సచ్ఛూద్రలక్షణముగల శూద్రుని అన్నము మాత్రము రక్తము గాదు. గాన తినదగునని పరాశరాది ఋషులు రచించిరె.

వృద్ధపరాశరస్మృతి.

శ్లో॥ బ్రాహ్మణాదిషు శూద్రస్య పచనాది పరిక్రియాకర్తానోక్తంతు సూరిభిః॥ బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు కలిలో శూద్రులచే వంటమొదలగు శుశ్రూషలు చేయించుకొనరాదని చెప్పబడినది. గాని అన్నము తినరాదనిగాని తినవచ్చుననిగాని చెప్పలేదు.

పరాశరస్మృతి:— శ్లో॥ ద్విజశుశ్రూషణ రతాన్ మద్యమాంస వివర్జితాన్ స్వకర్మనిరతాన్ నిత్యంతాం శూద్రాన్న త్యజేద్ద్విజః॥ యే శూద్రులు కల్లుమాంసము తినక ద్విజులకు ప్రేమచే సహాయముచేయువారై విధింపబడిన కర్మములు చేయుదురో ఆశూద్రులను ద్విజులనగా బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు విడువరాదు. అనగా సర్వవిధ సఖ్యములతో ఆశూద్రులతో ద్విజులు మెలగుచుండవలయునని ఋషి అభిప్రాయము. పయి ఆపస్తంభస్మృతిలో శూద్రాన్నము రక్తమనియె. అట్టి దుర్నడతలేని శూద్రుల ద్విజుల విడువరాదని పరాశరుడనియె. మరియు పై పరాశరస్మృతిలో శూద్రులలో దాసనాపిత గోపాలాదులన్నము,

విష్ణుస్మృతి:—శ్రాద్ధియగు శూద్రుని అన్నము తమపిల్లల భార్యగాచేయుచు ప్రాణార్థములు విడచు శూద్రునాతి అన్నము. మనుస్మృ శ్రాద్ధి అయిన్న శూద్రాన్నము బ్రాహ్మణాదులు తినదగునని యున్నది.

బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రుల అన్నము తినవచ్చునా?

నాల్గుజాతులలోను సద్బ్రాహ్మణ సుక్షత్రియ సద్వైశ్య సచ్ఛూద్రుల అన్నము తినదగును. దుష్టబ్రాహ్మణ దుష్టక్షత్రియ దుష్టవైశ్య దుష్టశూద్రుల అన్నము తినరాదు. తొల్లి ఋషులు జనులను బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులుగా విభజించి అన్నము భుజించు వివాహములు చేసికొనుట ఒకరి కొకరికి కల్గజేసి జనసఖ్యత యేర్పరచిరి. ఇందుచే సర్వజనైక్యత గల్గి భారతదేశము పరరాజులపాలు గాదనియు చోరాది భయములుండవనియు, ఆలోచించి అట్లు స్మృతులు లిఖించి

ఆప్రకారము రాజ్యమున అమలులోపెట్టి పూర్వము భారతదేశమును మహదైశ్వర్యమున స్వర్గముతో సమముగా తులతూగించినారు. ప్రస్తుతము పై నాల్గింటికి నాల్గు బయలుదేరినవి, కాంగ్రెసుపార్టీ స్వరాజ్యపార్టీ స్వతంత్ర్యపార్టీ జస్టిసుపార్టీ వీటికి సంస్కృతశబ్ద బ్రాహ్మణాదికుల పార్టీలవలె పునాదికట్టు దిట్టములులేక నడచుచున్నవి. ఈనవీనపార్టీలలో జనైక్యతలేదు. పూర్వపు పార్టీలలో జనైక్యత గల్గినట్లు పండితులకు తెలియనిసంగతి కాదు. బ్రాహ్మణపార్టీవారు సన్మార్గముబోధించుట క్షత్రియపార్టీవారు పరరాజ చోరాదిభయములు ప్రజలకు గల్గనీయక కాపాడుచు సన్మార్గము ప్రజలాచరించునట్లు చేయుట వైశ్యులు వర్తకాదులచేయుట శూద్రులు వ్యవసాయాదులు చేయుట. వ్యవసాయాదులు లేనిచో వర్తకాదులు లేవు, వ్యవసాయవర్తకాదులు లేనిచో రాజ్యము సాగదు. రాజు వర్తకాదులు లేనిచో సన్మార్గము జనులచే ఆచరింపబడదు. ఇట్లు వకపార్టీపోయిన్న అన్నిపార్టీలకు మోసమువచ్చునని తలంచి మనఋషులు నాల్గింటికి సఖ్యతగల్గజేసిరి. గాన మనదేశ ప్రస్తుత నవీనాచారములకన్న పూర్వాచారములే బలవత్తరముగా నున్నవి. అమెరికా జర్మన్ ఫ్రాన్సు మొదలగువారి పూర్వాచారములకన్న నవీనాచారములే బలవత్తరములు. అవి మన పూర్వాచారమువలె నున్నవిగాన పూర్వము మన భారతదేశము మహదైశ్వర్యముతో తులతూగినట్లు నేడా దేశములు మహదైశ్వర్యముతో తులతూగుచున్నవి. మనఋషులు కులవిభాగములందు రాజకీయమునందు స్వర్గమార్గమునందు కర్మములు మాత్రము వేరుజేసి ఒకరి కొకరు సహాయులుగా నుండజేసి సర్వోత్కృష్టమగు మోక్షమందరు చెందెడు త్రోవలు జూపిరి. సర్వజనులకు ఇహపర సౌఖ్యముగోరి వ్రాసినవి స్మృతులుగాన వాటిప్రకారము జనులు నడిచిన సౌఖ్యము జెందక మానరు.

కర్మములచే వర్ణము మారునా?

భారతము. అనుశాసనికపర్వము. పంచమాశ్వాసము.

కం॥ ఎంతెంత మేలుచేసిన, నంతంతయు కులము నెక్కుడై సమకూరుఁ॥ శుభకర్మ మెంత యెక్కుడాచరించినచో, బి. ఏ. నుంచి యమ్. ఏ. కిపోవునట్లు తనకులము విడిచి మరియొకకులము చెందునని యున్నది.

పరాశరస్మృతి:— 12 అధ్యా. శ్లో॥ అగ్నికార్య పరిభ్రష్టాస్సంధ్యోపాసన వర్జితాః వేదంచైవ నధీయానా సర్వేతేవృషలాస్స్మృతాః॥ అగ్నికార్యము విడిచినవారు సంధ్యోపాసన లేనివారు వేదాధ్యయనము లేనివారందరు శూద్రులని చెప్పబడుదురు. శ్లో॥ తస్మాత్ వృషిభీతేన బ్రాహ్మణేన విశేషతః అధ్యేతవ్యోప్యేకదేశో యదిసర్వం నశక్యతే॥ కావున శూద్రత్వమునకు వెరచి బ్రాహ్మణుడు కొంతవేదమైన చదువ దగును. నేడు వేదమన నేమిటో తెలియని బ్రాహ్మణుల మనువా రెందరున్నారు.

శంఖలిఖితస్మృతి:— వైశ్వదేవేనయే హీనా ఆతిథ్యేన వివర్జితాః సర్వేతేవృషలాజ్ఞేయా ప్రాప్తవేదా అపిద్విజా॥ వైశ్వదేవము చేయని వారు అతిథిపూజలేని వారెవరో వారు వేదవిదులైన బ్రాహ్మణులైన క్షత్రియులైన వైశ్యులయిన శూద్రులని తెలియతగది. ప్రస్తుతము వైశ్యదేవమన నెట్టిదో యెరుగనివారు బ్రాహ్మణాదుల మనువారిలో చాలమంది గలరు.

అత్రిస్మృతి:— దేవోమునిర్ద్విజో రాజా వైశ్య శూద్రో నిషాదకః పశుర్మ్లేచ్ఛాపి చండాలో విప్రాదశ విధాస్స్మృతాః॥ దేవుడు ముని ద్విజుడు, రాజు, వైశ్యుడు, శూద్రుడు, నిషాదకుడు, పశువు, మ్లేచ్ఛుడు, చండాలుడని బ్రాహ్మణులు 10 విధములని అత్రిమహర్షి పూర్వమందే విడదీసెను. ఇందు దేవ ముని ద్విజులుమాత్రము బ్రాహ్మణకర్మ గల

వారు ఇతరులు పరులైరి. శూద్ర నిషాద మ్లేచ్ఛ చండాలురు బ్రాహ్మణులలో పూర్వమున్నట్లు చెప్పుచున్నది. మరియు ప్రస్తుతము పరాశరస్మృతి ప్రకారము వేదమన నేమి నెరుంగనివారు శంఖలిఖితస్మృతి ప్రకారము వైశ్యదేవమన నేమిటియని యడుగువారు బ్రాహ్మణాదుల మనువారిలో చాలమంది గలరు. వారందరు యీ ధర్మశాస్త్రములరీత్యా శూద్రులు. ఇట్టి శూద్రులేమివ్రాసినను యితరులు గణింపరాదు. వారి ననుమానింపరాదు. వారిని యితరజాతులలోని పండితులు తమ ప్రస్తుతనడవడినిజూచి శూద్రులని వ్రాతురని భయముచే ముందుగా భట్టరాజులను తదాశ్రిత రాజులను శూద్రులని చతుర్థకులజులని వ్రాసినారు. పండితరాజులు లేక భట్టరాజులు శూద్రాన్నము వేదాంతజ్ఞులగువా రేలాదిమందిరో తినుటచే వారి నందరిని శూద్రులనుట భావ్యమా? అదికూడదని తప్పైన అగ్రవర్ణములవారు బోధించి మాన్పదగును. సచ్ఛూద్రాన్నము ద్విజులు తినదగునని స్మృతులగలదు. దానిచే శూద్రత్వము జెందరని యున్నదిగాని వేదము చదువక అగ్నికార్యములేక వైశ్యదేవము విడిచి వారు బ్రాహ్మణులుగా పరిగణింపబడదగునని యేస్మృతియందులేదు. బ్రాహ్మణుల మనువారిలో శూద్రులు బోయలు పశువులు మ్లేచ్ఛులు చండాలు గనదగినవారే. సర్వజాతులకు సఖ్యము చెడగొట్టి వైరములు పెంచుచు దుర్మార్గముల చరింతురు గాన వారి వ్రాతలు మాటలు దేవముని ద్విజులనబడు బ్రాహ్మణోత్తములును క్షత్రియాదులు నమ్మరాదు. యిట్టి వ్రాతల నుంచి యోగ్యులకు బ్రాహ్మణులకు చిక్కు గల్గుచున్నది. ప్రస్తుతము శూద్రపార్టి వ్యవసాయాదులు చేయుటలో వృచ్ఛస్థితి నొందియున్నది. వైశ్యపార్టీ వేదము చదువుటయందు తక్క వర్తకాదులు చేయుటలో వృచ్ఛస్థితి నొందియున్నది. గాని క్షత్రియపార్టి బ్రాహ్మణపార్టీ తమతమ కర్మముల విడిచి తారుమారుగా నున్నవి గాన బ్రాహ్మణుల

మనువారిలో వృత్తములు లేకపోలేదు. వారు బ్రాహ్మణుల మను వారిని తమతమ స్వకర్మముల నుండుమని బోధించుచు నట్లుచేయించు చు తమకు శిష్యులును సహాయులుగా నుండదగినట్లు క్షత్రియ తెగలను నిరాబిరా స్వకర్మలనుండుడని బోధించుచు అట్లు చేయించుచున్న ఈ అజ్ఞానజాతీయచర్చలు దుష్టమార్గములు కొలది కాలములో నశించును. యిందుక్క దశవిధబ్రాహ్మణులలో దేవుడు ముని యనబడువారు మాత్రము తగుదురు వారివల్ల దేశము స్వపాట్రీ పరజాతులు పవిత్రములగును. ప్రస్తుతము బ్రాహ్మణుల మనువారు క్షత్రియులమనువారు ఆపద్ధర్మముల నందియున్నారు. గాన త్వరలో క్షత్రియులు యుద్ధ కాంక్ష నొక్కటివిడచి తక్కిన పూర్వధర్మములు పొందినచో నాల్గుపార్టీలు సమముగా వుచ్ఛస్థితినొంది భారతదేశమును స్వర్గసమముగా చేయగలవు. వేదము చదువకపోవుటను చదివినను వైశ్వదేవము చేయకపోవుటను ద్విజులు శూద్రులగుదురుగదా. అట్టిశూద్రులు చరిత్రలయందు పీఠికలను పత్రికలను గ్రంథములను యుకరులను శూద్రులనియు సంకరులనియు వ్రాసినవారు వ్రాయుచున్నారు. వ్రాయగలరు. గాన యీరెండు తెగలవారు బ్రాహ్మణోత్తముల నాశ్రయించియో లేక తమతెగలలో యుత్తముల నాశ్రయించియో పూర్వర్షి ధర్మము లాచరణకు మెంతత్వరగా తీసికొనివచ్చి అంత త్వరగా నీరెండు తెగలు పూర్వమువలె ప్రకాశించును.

భట్టశబ్ద బిరుదముగల రాజులు శూద్రులా ?

విచారణలేక యే గురుజాడ రామమూర్తిగారు. పూండ్ల రామకృష్ణయ్యగారు భట్టరాజుపుత్రకులజుడగు భట్టుమూర్తిని శూద్రుడనిరి. ఇంతమాత్రమువారి వ్రాతచే పండితరాజులు శూద్రులుకారు.

భట్టరాజులనేగాక బ్రాహ్మణులమనువారు ప్రస్తుతము రాజులను తెగవారిని చతుర్థకులులని వ్రాసిరాలేదా ?

ఆంధ్రక్షత్రియులు.

(యీగ్రంథము, వంగూరి సుబ్బారావుగారిచే ప్రకటితమైనది.)

1వ పుట.— రాచకొలనువారు ఆంధ్రదేశమున క్షత్రియులమనియు రాజపుత్రుల మనియు వ్యవహరింప బడుచున్న రాచవారు. బలిజ, కమ్మ, వెలమ, రెడ్డి, తెగలలో నుండియే యేర్పడిన యొకప్రత్యేకకులమని బోధపడగలదని చిలుకూరి వీరభద్రరావుగారు వ్రాసినలేఖ యందు గలదు. పైగా వుత్తరదేశరాజపుత్రులు వీరివలెనే చతుర్థకులమునుండి వచ్చినవారు గాన ఈయాంధ్రదేశపు రాచవారు వర్ణముందు తాము తక్కువవారమనియు వుత్తరదేశపురాజులెక్కువవారనియు చింతింపనక్కరలేదనియు ననిరి. గుణకర్మములచే వర్ణవిభాగమేర్పడినదిగాని వర్ణాశ్రమ ధర్మము లేర్పడుటకు యిందు నందరు సమానులే యని వ్రాసియున్నారు.

ఆగ్రంథము:— 21 పుట.— రాచవారికి యజ్ఞోపవీతము లెట్లు గలిగినవని సుబ్బారావుగారన్నదానికి సమాధానము.

వీరభద్రరావుగారిట్లు వ్రాసిరి. యజ్ఞోపవీతధారణ కాళింగుల కెట్లువచ్చినది. వడ్డిల కెట్లువచ్చినది? యీధారణ మెన్ని తెగలకులేదు. యిందేమి వింతగలదు. ఎందరెందరో మెడలకు తగిలించుకొను దారపుపోగులు యజ్ఞోపవీతము లనిపించుకొనునా ? వర్మయని పేరు చివర చేర్చుకొన్నంతమాత్రమున అన్యక్షత్రియులగుదురా? అనివ్రాసిరి. వీరభద్రరావుగారు చరిత్రవ్రాయుటయందు నేర్పరులనక తప్పదు. గాని కొన్నికొన్నిచోట్ల శాసనములకు సరియగు నర్థములు వ్రాసినారుకాదు మరియు గుణకర్మములచే జాతులు విభాగమయ్యెననిరి. మంచిత్రోవనే త్రొక్కిరిగాని పూర్వము యేగుణకర్మములు వహించుటచేత తమ జాతినామము గలిగినదో యిప్పుడు తమరేగుణకర్మముల నాశ్రయించుటచే నే డేజాతివారనదగియున్నారో ప్రస్తుతము తమజాతి గుణకర్మము

ములబట్టి యేజాతియని నిర్ణయము చేయదగియుండునో అభిమానము విడిచి వ్రాసియున్నను అయ్యది పండిత పామరులచే నొప్పించియున్న లోకమునకు ప్రస్తుతము ఒకక్రొత్తదారి త్రొక్కినవారై యుందురు. అట్లు యింతవరకు వ్రాయలేదు. మరియు ఆర్యక్షత్రియుల ధర్మములేవియో, లక్షణములేవియో వ్రాసియుండలేదు. ప్రస్తుతము రాచవారు ధరించు దారపుపోగులు యజ్ఞోపవీతము లగునాయనిరి. యజ్ఞోపవీతలక్షణము దానిని ధరించుటెట్లో వ్రాయరయిరి. అందుచే యీర్ష చేనిట్లు వ్రాసినారని కొందరు పండితు లూహించుచున్నారు. కొందరు రావుగారివ్రాత నిజమేగాన రాచవారు చతుర్థకులజు లనుచున్నారు. రాచవా రాశాసనములకు సరియగు నర్థములవి కావని వాదించుచున్నారు,

వజ్రాయుధము, జూలై 1925 సంచిక 7.

సంపాదకులు కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రీగారు. సన్మార్గవర్తనుడును మాతృభాషాభిమానియునగు ఈవిద్వత్కవిరాజుగా రీవ్యాసము వ్రాసి యట్లొక సంచికయందు గానరాదు. మరియొక పండితుడు వ్రాసియుండవచ్చును. ఆమూసపత్రిక 33 పుట.

జాతులు మతములు.

రాజులలో సూర్య చంద్రవంశ రాజులు కాకతీయ వంశరాజులు కలరు రెడ్డిరాజులని మరియొక తెగవారుగలరు గాని మున్ను చతుర్థజాతులలో పరిగణింపబడినారు. శ్రీవత్సవాయి తిమ్మ జగపతిమహారాజుగారు పెద్దాపురసంస్థాన మేలుచుండునపుడు తన పండితునొకని రెడ్డిపోలవరమునకుం బుచ్చెననియు నాపండితుడక్కడిరాజును దర్శించినప్పుడు ఆయన సాయంసంధ్యావందనము చేసికొనుచు పండితుని బిలచి ఒకమంత్రములోని అక్షరముల బేర్కొని యిది ద్వితీయవర్ణమా చతుర్థవర్ణమా అని అడిగెనట. అప్పుడాపండితుడు వ

ర్ణము మాత్రము చతుర్థవర్ణమేగాని ద్వితీయవర్ణముగా వ్యవహరించుచున్నారని చెప్పెనట, రాజు ఆసంగతి గ్రహించి శిక్షింపనెంచెనని కింవదంతిగలదు. (మరియు యిప్పుడు రెడ్డివారు కమ్మవారు, పల్లెవారు చగిడ్తివారు పెరికివారు బోసగువారు క్షత్రియులమని చెప్పకొనుచున్నారు.

కొందరు యజ్ఞోపవీతములు ధరించుచున్నారు. వీరి రాజత్వము పరిభుత్వమును బట్టి వచ్చినదియో వారికేదేని శాస్త్రప్రమాణములు దొరకెనో నిర్ణయించుట శక్యముగాదు) రాజపుత్రస్థానమందు కొందరు రాజులు శూద్రాచారముల నవలంభించినట్లు వినుచున్నాము. అని యున్నది. ఇట్లే బ్రాహ్మణులమనువారు రాజులను చతుర్థకులజులనియు భట్టరాజుల శూద్రులని అక్కడక్కడ వ్రాసియున్నారు.

సూర్యచంద్రవంశములు,

ఘోరించి శ్వాతంత్ర్యవిజయము 92 యిది అయ్యదేవర కాళేశ్వరరావుగారి విరచితము క్రీస్తుశకమునకు ఆరవ శతాబ్దములో మధ్య ఆశ్యానుండి హూనులను జాతివారు దండెత్తి వచ్చి ఘూర్జరరాష్ట్రములలోను మధ్యహిందూదేశములోను రాజ్యములను స్థాపించగా వారినందరిని హిందూమతములోనికి చేర్చుకుని రాజపుత్రులుగా జేసిరి. వీరు సూర్యవంశమునుండియు, చంద్రవంశమునుండియు పుట్టినట్టు కట్టుకధలనుగూడా నల్లిరి. యిప్పుడు రాజపుత్రస్థానమునేలు రాజపుత్రులగు కొందరి పూర్వులు వీరే. అని వ్రాయబడియున్నది.

పరాశరస్మృతి:— చత్వారో వాత్రయోవాపియం బ్రూయుర్వేదపారగా సధర్మ ఇతిజ్ఞేయో నేతరస్తు సహస్రశః॥ నల్గురుగాని ముగ్గురుగాని వేదపారగులు యేకముగా చెప్పినది ధర్మము. యితరులు వేలకొలది ఐక్యముగా చెప్పినను ధర్మముగాదు. గాన బ్రాహ్మణులమనువారు కొందరు భట్టశబ్దము బిరుదముగల రాజులను శూద్రులనియు

రాజులను కొందరు చతుర్థకులనియు వ్రాసినారు. గాన నప్పుడుందురా? యని తమరెచ్చో భట్టరాజులపై వ్రాసినవారు కవిత్వము చెప్పువారు చరిత్రలు వ్రాయువారు వెనుకనుండి దరియక పత్రికలను వ్యాసములు వ్రాయువారు తమ జాతి యేదియని చెప్పుకొందురో ఆజాతి ధర్మములు తమయందిసుమంతయు లేనివారు నై యున్నారు. రాజులపై వ్రాసినవారు శాసనజ్ఞులయిన్న చరిత్రకారులు పత్రికల కంపువారు తమ జాతిధర్మములు తమయందిసుమంతయు లేనివారునై యున్నారు. పూర్వ సూర్యచంద్రవంశములు కలిలో లేవని వ్రాసినవారు రాజకీయభాషను బి. యె. బి. యల్. చదివినవారును భారతశ్రుతి స్మృతిపురాణేతిహాసముల అంతశ్శ్రద్ధతో చదివియుండనివారు తానేజాతికి చెందితిమని చెప్పుకొనుచున్నారో ఆజాతిధర్మములు సంపూర్ణముగా ఆచరింపనివారై యున్నారు. గాన వీరల వాక్యములు వ్రాతలు యోగ్యులు నమ్ముటకు వీలుకనుపడదు. తాము నోటను మేమీ జాతివారమని చెప్పుటయే గాని యేసృష్టిలో తాముచెప్పిన తమజాతి పుట్టినదో ఆకాలమును పుట్టిన ఆజాతికి నేడు తమకు సంబంధమేమిటో యని అడిగిన పైవారిలో నొక్కరును తిరిగి సమాధానము చెప్పలేక ఆకాశమువంక చూచువారునై యున్నారు. ఎగుట జాతివారిని నూతనము మీరు శూద్రులు మీరు వైశ్యులు మీరు రాజులు అని తమ యిచ్చవచ్చినట్లు నిర్ణయింపగలరు. గాన వీరివ్రాతలు సరియైనవో కావో విమర్శించుటకు పండితులకే వదలుచున్నాను.

కలిలో చంద్రసూర్య వంశములు లేవా ?

బ్రహ్మాండపురాణము:— 773 పుట. కలియుగమున క్షీణించిన రాజవంశంబులు మరల కృతయుగంబునందు క్షత్రియవంశంబులకు బీజభూతంబులై యుండు ఇక్ష్వాకువంశంబులు కల్పాంతంబునందును పుడమి నేలయుచు మన్వంతరక్షయంబు వరకు యుగసంబంధమున నుం

డుగాన చంద్రసూర్య రాజవంశంబులు క్షీణించునని కలదుగాని మొదలంట నశించునని లేదు. గాన హాను లనువారు మాత్రం రాజపుత్రులుగారు కాని నిజమైన రాజపుత్రులీదేశమం దున్నారని తెల్పుచున్నది.

772 పుట. యిక్ష్వాకువంశంబు సుమిత్రాంతంబు నేలయు యిలనంశంబు క్షేమకాంతంబు గాదనరారు. యిందుచే సుమిత్రునివరకు క్షేమకునివరకు ఐలేక్ష్వాకురాజులు భారతభూమి పాలింపగలరనియు తర్వాత వారు భూమిపాలనలేక రాజ్యమేలుటకన్న గొప్పదియగు కర్మయోగము ననో ఆపద్ధర్మములనందియో కృతయుగంబువరకు రాజవంశంబులు బీజభూతముగా నుండునని యీపురాణమునం దుండుటచే చంద్ర సూర్యవంశములు లేవనువారి వ్రాత నమ్మనెట్లు గల్గునో పండితు లూహింతురుగాక !

పైపరాశరస్మృతి:— చత్వారో వాత్రయోవాపియం బ్రూయుర్వేదపారగాః॥ అనియున్నది. వేదపారగులన,

వ్యాసస్మృతి:— మీమాంసతేచయో వేదాన్ షడ్భిరంగైః సవిస్తరైః యితిహాస పురాణాని సభవేద్వేదపారగాః॥ విస్తారసహితముగా ఆరుఅంగములు వేదోపవేదములు పురాణాదులు చదివినవారు వేదపారగు డనబడును. యిట్టివారు పైవారందరు కారు గనుక భట్టరాజులు శూద్రులనుటకు రాజులు చతుర్థకులజు లనుట కంగీకరింపరు.

ఒకసభచేసి దానియందు భట్రాజులుశూద్రులని వాదించి వప్పించ్నిమీరుఅంగీకరింతురా:—ఆసభయం దుండువారు మొదట వారికుల మేసృష్టిలోపుట్టినదో పూర్వపుసృష్టి బ్రాహ్మణవంశ వృక్షమునకు ప్రస్తుతము తమవంశవృక్షమునకు యెట్టిసంబంధము గలదో విశ్వామిత్రాది రాజఋషుల గోత్రములు వీరికెట్లు గల్గెనో గ్రంథమువ్రాసి వెల్లడించవలయును. ఆవ్రాత శ్రుతిస్మృతి పురాణేతిహాస హితముగా నుండవలెను.

అట్టివారిత వ్రాయగలవారు మాత్రము యెదుటివారి కులనిర్ణయము చేయచాలుదురు. వెన్నేటి రామచంద్రరావుగారు గురుజాడ రామమూర్తిగారు మొదలగువారిట్లు తమ జాతివిషయమై విమర్శించుకొనక యెదుటవారి జాతినిర్ణయముచేసిరి. యెదుట వారికి స్వగుణకర్మములు సరిగా వుండవలెనా? తమరకక్కరలేదా? గాన యిట్టివారివ్రాతలచే యెదుటవారి కులనిర్ణయము చేయబడజాలదు. బ్రాహ్మణులమనువారు చాలకాలమునుంచి రాజుల, గోమటుల, శూద్రుల, చరిత్రలు వ్రాయుచున్నారుగాని వారి సంబంధములు వారి వంశవృక్షములకు పూర్వబ్రాహ్మణ వంశవృక్షముల సంబంధములు. మరియు గోత్రాది సంబంధము లెట్లు గలిగినవి తెల్పు బ్రాహ్మణజాతి చరిత్ర బ్రాహ్మణుల మనువారిలో యెవ్వరును వ్రాయలేదు. అట్లు వ్రాయగలశక్తి నొకరియందును లేక తమజాతిని గొప్పగా నెంతురను భయము ముందుగానే క్షత్రియాది జాతులు సంకరజాతులు లేక శూద్రులు లేక హీనాచారులు అని బ్రాహ్మణుల మనువారు క్షత్రియాదిజాతుల చరిత్రలు వ్రాసిరి. అందుచే యిక యితరులు తమ్ము సంకరులనియు శూద్రులనియు హీనాచారులనియు ననుకొందురని యుద్దేశ్యముతో నిట్లు వ్రాసిరి. యిట్లు వ్రాసినంత బ్రాహ్మణుల మనువారందరు వెన్నేటి రామచంద్రరావుగారు మొదలగువారివంటి వారనిగాదు. యోగ్యవర్తనులగు బ్రాహ్మణులు భారతభూమిని లేకపోలేదు. వారు యీజాతీయవాదము వేదాదిగ్రంథములు చదివి శాంతమూర్తులగుటచే యిది యీజాతియని నిర్ణయించుట కష్టమని తాము చదివిన గ్రంథములవల్ల తెలియుటచే సద్వర్తన ప్రధానముందురు గాని వ్యర్థజాతీయ వాదములు చేయరు.

సభయన నేమి? వేమనశతకము.

పదుగురాడుమాట పాటియైధరజెల్లు, అనగా పదిమంది చెప్పి

నది. ధర్మము. పదిమంది అనగా పండితులయి సద్వర్తనము గలవారు పదిమంది మాత్రము,

మనుస్మృతి:— 12 అధ్యా॥ త్రైవిద్యో హేతుకస్తర్కీ నైరుక్తో ధర్మపాఠకః త్రయశ్చాశ్రమిణః పూర్వే పరిషత్స్యాద్దశావరా॥ వేదాదులు చదివి క్రమశ్రమాదులందిన పదిమందిచేరిన సభయనబడును.

పరాశరస్మృతి:— శ్లో॥ చత్వారోవాత్రయోవాపి వేదవంతోగ్నిహోత్రిణః బ్రాహ్మణానాం సమర్థాయే పరిషత్సాభిధీయతే॥ వేదవంతులు ఆహితాగ్నులు సమర్థులగు బ్రాహ్మణులు నల్గురు లేక ముగ్గురైన సభయనబడును. డిటో॥ శ్లో॥ అనాహితాగ్నయో యేచవేదవేదాంగపారగా పంచత్రయోవా ధర్మజ్ఞా పరిషత్సప్రకీర్తితా॥ ఆహితాగ్నులు కాకున్నను వేదవేదాంగపారగులై ధర్మజ్ఞు లగువారు అయిదుగురు లేక ముగ్గురు సభయనబడును. డిటో॥ శ్లో॥ మునినామాత్మ విద్యానాం ద్విజానాం యజ్ఞయాజినాం వేదవ్రతేషు స్నాతానామే కోపిపరిషత్భవేత్॥ బ్రహ్మజ్ఞానము గల మునియై యజ్ఞములు చేయుచు వేదవ్రతస్నానము చేసినవారిలో నొక్కడయిన సభయనబడును.

డిటో॥ శ్లో॥ పంచపూర్వేమయా ప్రోక్తస్తేషాం చాసంభవేత్రయః స్వవృత్తిపరితుష్టాయే పరిత్సా ప్రకీర్తితా॥ యిట్లయిదు పక్షములు చెప్పబడినవి. వారు దొరకకున్న తమయొక్క స్వజాతి గుణకర్మములు దాల్చి సంతోషముగలవారు ముగ్గురు సభయనబడును. యిట్టి సభవారు తమ కులమెట్లు పుట్టినదో చెప్పగలరు. అడిగినచో శాస్త్రీయముగా మొదటనే తమజాతి సంగతి గ్రంథములు వ్రాసి వెల్లడించగలరు. యెదుటవారి కులనిర్ణయము చేయజాలుదురు. యిట్టి సభావాక్యము సర్వజనాదరణముగా నుండకమానదని నాఅభిప్రాయము. అంతియేకాని,

డిటో॥ శ్లో॥ అతపూర్వంతుయేవి ప్రాః కేవలం నామధారకాః పరిషత్వాం నతేష్వస్తిసహస్రగుణితేష్వపి। పై విధసభవారి వలెగాక బ్రాహ్మణులమని పేరుమాత్రం పొందినవారు వేలకొలదిజేరి ఐక్యముగా నున్నను అది సభకాదు. బ్రాహ్మణులవ్రాతలు యదార్థములుగాని బ్రాహ్మణనామధారకుల వ్రాత లబద్ధపూరితములగాన బ్రాహ్మణుల గౌరవింపదగును. అవమానింపరాదు. బ్రాహ్మణనామధారకులను అగౌరవింపరాదు. సన్మార్గము జెందుడని బోధించవలెగాని వారి వ్రాతలు వారివాక్యములు నమ్మి యితరులట్లు నడిచినా యిహపరకష్టములు జెందుదురు.

యోగ్యమగు సభజరుగుట తటస్థించునా?

కలియుగుటచే ద్విజులనెడివారు పూర్వమువలె సత్కర్మములు చేయుట చాలవరకు మానినారు. శూద్రాచారములు ద్విజులయందు కాన్పించుచున్నవి యోగ్యులగు ద్విజు లుండకపోరుగాని,

పరాశరస్మృతి:— శ్లో॥ అగ్నికార్యపరిభ్రష్టాసంధ్యోపాసన వర్జితాః వేదంచైవ నధీయానా సర్వేతే వృషలాస్మృతాః తస్మాత్ వృషలభీతేన బ్రాహ్మణేన విశేషతః అధ్యేతవ్యోప్యేకదేశో, యదిసర్వం నశక్యతే అగ్నికార్యములేక సంధ్యోపాసనవర్జితులై వేదాధ్యయనము లేనివారు శూద్రులు. అందుచే శూద్రుడను తానగుదునని భీతిచే బ్రాహ్మణుడు వేదమంతయు చదువకున్నను కొంతవరకైన చదువతగినది.

శంఖలిఖితస్మృతి:— శ్లో॥ వైశ్వదేవేనయే హీనా ఆతిథ్యేన వివర్జితాః సర్వేతే వృషలాజ్ఞేయ ప్రాప్తవేదా అపిద్విజాః। వేదజ్ఞులయ్యు ద్విజులయినను ఎవరు వైశ్వదేవము అతిథిపూజచేయరో వారందరిని శూద్రులుగా తెలియదగినది. గాన సభజరిగినచో ఆసభవారు మొదట బ్రాహ్మణుల మనువారిలో వేదాదులు చదువకయు చదివినను వైశ్వదేవాదులు లేనివారి నందరిని శూద్రులుగా జేసిననాడు ఆసభా

వాక్యము తర్వాత నన్నిజాతులవారికి గ్రాహ్యము కాకమానదు.

పూర్వ బ్రహ్మఋషి సభ.

పూర్వమందే అత్రియను బ్రాహ్మణపుంగవుండు బ్రాహ్మణులను విభజించెను.

అత్రిస్మృతి:— శ్లో॥ దేవోమునిర్ద్విజో రాజా వైశ్యశూద్రో నిషాదకః పశుమ్లేచ్ఛోపి చండాలో విప్రాదశవిధాస్మృతాః దేవుడు, ముని, ద్విజ రాజ, వైశ్య శూద్ర బోయ, పశువు మ్లేచ్ఛుడు చండాలుడని బ్రాహ్మణులు పదివిధములుగా విభజించెను. అట్లే నేను మీబోటులు ఒకవేళ పరిషత్తు జరుపుకాలము వచ్చిన క్షత్రియాది జాతులలో దేవ ముని ద్విజాదులవలె విభజింపబడుదురు. గాన బ్రాహ్మణులలో కొందరయ్యు ఆయాగుణకర్మములచే బ్రాహ్మణులని చెప్పబడునాడు మా క్షత్రియతెగలలో కొందరయినను పండితశబ్దము బిరుదముగల క్షత్రియులు కాకమానరు. జాతినామము యెన్ని సభలయినను భారతభూమిని మార్పుజెందదని గ్రహించుడు. ప్రస్తుతము బ్రాహ్మణ క్షత్రియ తెగలు రెండును తారుమారు ధర్మముల నందియున్నవి. గాన ఇట్టిసభలలో జాతీయవాదములు చేయుట విడచి సద్గుణకర్మముల బొందుడని బోధించుచు ఆసభవారాచరించుచున్న కొంతవరకైన రెండు తెగలు బాగుపడును. యీరెండుతెగ లుచ్చస్థితి జెందిననాడు భారతభూమిస్వర్గమువలె ప్రకాశింపచేయగలరు.

—◆ కలియుగము. ◆—

బృహత్పరాశరస్మృతి:— శ్లో॥ శూద్రాశ్చ బ్రాహ్మణాచార శూద్రాచారస్తథాద్విజా అంత్యానుయాయిన శ్చాద్యావర్ణాస్తదుపజీవినః॥ కలిలో శూద్రులు బ్రాహ్మణాచారముగలవా గుదురు. ద్విజులన బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు శూద్రాచారము గలవారగుదురు. చివరకుల

మువారిని పై కులము వారాశ్రయించి జీవింతురని యున్నది.

డిటో॥ శ్లో॥ కలిః శూద్రయుగస్స్మృతం॥ కలియుగము ద్వాపారము వైశ్యయుగము, త్రేతక్షత్రియయుగము కృతయుగము బ్రాహ్మణ యుగముగాన యీయుగమున శూద్రులాధిక్యులగుదురని స్మృతికారుడు చెప్పినాడు.

వారివంశము. 9 ఆశ్వాసము. ఉత్తరభాగము.

కం॥ అమలుగొనియు నృపతులు ప్రజ, నరియ నుపేక్షింతు రుర్వీన క్షత్రియులు, పరిపాలింతురు వారలు పరహితములొనర్ప రాత్మభరణము తక్కన్॥ కలిలో క్షత్రియపాలన తగ్గి క్షత్రియులు కానివారిచే భూపాలన జరుగునని యున్నది.

డిటో॥ తే॥ గీ॥ ఆయుధీయులై బ్రాహ్మణు లాత్మవిభులు, విడచి శూద్రుల గొల్తురు వినుము శూద్రు, లంచిత బ్రాహ్మణాచారులై చరింతు రిరుతెరగువారు భుజియింతు రేకపంక్తి॥ బ్రాహ్మణులు ద్వాపరమున ధర్మరాజాదులతో నేకపంక్తిని భుజించినట్లు భారతాదులగలదు గాని నేడు కలియుగమునను బ్రాహ్మణుల మనువారు శూద్రులతో నేకపంక్తిని భుజింతురని యున్నది.

డిటో॥ సీ॥ అపగతస్వాధ్యాయు లపధూతహవ్యులు పరదారనిరతులు పరధనాపహారులు నిజకార్యనిష్ఠులు నీచులనగ గీ॥ విప్రరాజన్యకులజు లుర్వీతలమున ధర్మమంతయు జెడనేసి తారు జెడుదు॥ రని యున్నది. ప్రస్తుతము బ్రాహ్మణ క్షత్రియులే చాల అధర్మమార్గము నున్నారు. ఈరెండు తెగలవారు ధర్మమార్గమొంద అభ్యాసపడవలెను రఘుపతిరావుగారూ బ్రాహ్మణు లనువారిని రాజులు రాజు లనువారిని బ్రాహ్మణులు ఆక్షేపింపరాదు. ఉభయులకు దోషములు మన శ్రుతి స్మృతిపురాణములు వెదకినను ప్రస్తుత నడవళ్ళు చూచినను కనపడును. గాన కలియుగమిది. శూద్రాచారులయిన వారు బ్రాహ్మణ క్షత్రి

యులలో కొందరుండకమానరు. వారినిజూచి మీరుశూద్రులనిన కాదని చెప్పుదురు గాని అంగీకరింతురా? బ్రాహ్మణుల మనువారు అంగీకరించిన క్షత్రియులమనువారును అంగీకరింతురు.

కలియుగమున ద్విజధర్మము తప్పిన ద్విజుల దూషింపదగునా?

పరాశరస్మృతిః— యుగే యుగేచయే ధర్మాస్తత్ర తత్రచయే ద్విజాః తేషాం నిందాంన కర్తవ్యా యుగరూపా హితేద్విజా॥ ఆయా యుగముల మారుచుండెడి ధర్మముల కాలవశతా ఆచరించు అప్పటప్పటి ద్విజులు అనగా బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు నింద్యులుగారని యున్నది. క్షత్రియులమని చెప్పుకొను రాజులందుగాని, భట్టరాజులందుగాని బ్రాహ్మణులమని చెప్పుకొను ఆచార్యాదులందుగాని వైశ్యులందుగాని ఆయాజాతి ధర్మములు దప్పియున్నను నిందించరాదు. అను ఋషివాక్యము ఆచరణీయము. నిందింపక ధర్మమార్గము నందుండని యొకరికొకరు బోధించుకొన దగినది. కాని ఒకరి నొకరు అవమానింపరాదు. అట్టివ్రాతలు వ్రాయరాదు. ముందొకరు వ్రాయుటకు మొదలిడిన రెండవవారు శక్తియున్న మానుదురే? ఒక జాతి నొకజాతి గౌరవించుకొనుటే మంచిదికాని అగౌరవించుకొనుటవల్ల సర్వజాతుల వారికి కష్టములకు హేతువౌను గాని సుఖమునకు హేతువు కాదని నా యభిప్రాయము.

భట్టుమూర్తిరాజు రామరాజభూషణుడు ఏజాతివారని వాడుకకలదు.

ప్రస్తుతము మూర్తిరాజుని భట్టరాజు లనువారు మాకులస్థుడని చెప్పుకొనుచున్నారు. చెప్పుకొనిరి. చెప్పగలరు. యితరకుల పండితులు కవులును భట్టరాజులలో కవులు పండితులు కనబడినప్పుడు గత కవుల విచారణ వచ్చిననాడు భట్టరాజుగారు మీకులస్థుడగు భట్టుమూర్తి కవిరాజు యెంతచక్కని గ్రంథము వ్రాసినాడండీ? అని సం

తోషపూర్వముగా బల్కి మూర్తిరాజును కొనియాడుదురు. భట్టరాజులు మూర్తిరాజు రామరాజభూషణులు మాకులస్థుడందురు గాని మేము వారి గృనామము కుటుంబములోని వారమని చెప్పరు. గాని ప్రబంధాంకము యింటిపేరుగల భట్టరాజులు కృష్ణా గోదావరిజిల్లాలలో లేరు గాని గుంటూరుజిల్లాలో పల్నాటి తాలూకాలో భట్టరాజుల పురమందు యితరజిల్లాలలో గల నూళ్లయందును గలరు. భట్టరాజు లందరిలో ప్రబంధాంకము యింటిపేరు గలవారు మాత్రము మూర్తిరాజు మాయింటిపేరువాడని మాకుటుంబములోనివాడని చెప్పుదురు. గాన ప్రబంధాంకము యింటిపేరుగల భట్టరాజుల రామరాజభూషణు డెవరని యడుగుడు. వారుజెప్పెడు జవాబుతో తమబోటులకు విశదపడును. రాజులను తెగవారిని వసుచరిత్రాది గ్రంథములు వ్రాసిన రామరాజు తమజాతివాడా అని అడిగిచూడుడు. భట్టరాజుల తెగలోనివా డందురో లేక మాతెగలోనివా డందురో మీకు తెలియును. సర్వకులస్థులలోని పండితులు రామరాజ మూర్తిరాజులు భట్టరాజులనియే చెప్పుచున్నారు. ఒకవేళ మీరెది నమ్మనియెడల యితరకులస్థులలో ప్రబంధాంకమువారు గలరా వారెచ్చోట నున్నారు వుండినచో వారి నామముల తుద రాజు అనుపదమున్నదా వుండినచో వారు భట్టుమూర్తి కవిరాజు రామరాజభూషణుల కుటుంబస్థులకు పుట్టినారా? యనిన అంగీకరింతురా? ఇన్నిటికి అంగీకరించువారు బట్టరాజు లందరిలోను ప్రబంధాంకము అను యింటిపేరు గల బట్టరాజులు మాత్రమే బట్టుమూర్తి కవిరాజు రాజరాజభూషణుని కుటుంబస్థులకు జనించినామని చెప్పుదురు. మీరు లోకవాడుక నమ్మెడువారు గనుక కవులందరిలోను రామరాజభూషణ మూర్తికవిరాజులు బట్టరాజులని గతమునుండి వాడుకకలదు. వారి వంశీకులు నేడు భట్టరాజులలో గలరు గాని వారు బట్టరాజు లనుటకు సందియ ముండదని

గ్రహింపుడు. కలిదిండి అను గృహనామము వారు భట్టరాజులలోను రాజులలోను గలరు. రాజులలో కలిదిండి వారి నొక కుటుంబస్థులు జమీందారులు గలరు. నేడు ఆయింటిపేరుగల బట్టరాజులను జూచి మీకు జమీందారీ గలదా యనిన లేదందురు. నేడు రాజులలోను వారికుటుంబమున జనించిన రాజులుమాత్రమే వారికిజనించిరన్న అంగీకరింతురు. ఇతరులంగీకరింపరు. మరియు యింటిపేరున్నంతమాత్రమున భట్టరాజులు ఆజమీను సంపాదించుటకై వారసత్వపు దావాకొరకుగాని లేక మేముజమీందార్లమేఅను గొప్పనచ్చుననిగాని మీరు మొగలతుర్రు జమీందార్లగు రాజులకు జనించిరాయని ఆయింటిపేరుగల్గి ఆజమీలేని భట్టరాజుల నడిగిచూడుడు. భటశబ్దము బిరుదముగల రాజులయిండ్ల బుట్టి జమీందారీకుటుంబమనే గొప్పకై యింటపేరున్నంతమాత్రమున వారికి పుట్టినారన్న భట్టరాజులంగీకరింతురా? అంగీకరింపరు. ఆట్లే యితరకులస్థులలో ప్రబంధాంకమువా రున్నను బట్టరాజులగు రామరాజభూషణ మూర్తిరాజుల కుటుంబము లోనివారమని చెప్పరు. అట్లు చెప్పువారు భట్టరాజులలో గలరు గాన సర్వవిధముల రామభూషణ మూర్తిరాజులు భట్టరాజులు.

బట్టరాజులను బట్టులనియు శూద్రులనియు వ్రాయుటకు కారణమేమి?

యని మీరుకాని యితరులుగాని అన్నచో బట్టరాజులందుగల అసూయతచేతను బట్టరాజ పండితులకు కవులకు బ్రాహ్మణుల మను వారిలో పండితకవులకు కొందరికి విద్యావాదములు జరిగి నొకరి నొకరు ఆక్షేపించుట తటస్థించియుండుటచేతను సత్కర్మములయందు నిప్పటికి వారును వీరును నొకచోజేరి వారిలో కొందరు వీరిలో కొందరు ఈర్ష్యలచే విద్యావాదములు నేటికిని చేయుచుండుటచేతను బట్టరాజులనువారిని కొందరు బ్రాహ్మణులనువారు గౌరవించుచు మిత్రభావ

మున మెలంగుచున్నారు గాని తమజాతియు యితరజాతు లెట్లు పుట్టినవో యెరుంగనివారును అసూయతగలవారు మాత్రము బట్టరాజులను జూచి జాతీయచర్చలు గల్గుతరి మీారు హీనులనుట గలదు. వీరు వారి వాక్యములు లెక్కచేయకుండుటయు గలదు. అట్టి వాక్యములే నేను పూండ్ల రామకృష్ణయ్యగారు మొదలగువారు వ్రాసిరి గాని అయ్యది సత్యముగాదు. పూండ్ల రామకృష్ణయ్యగారు వెన్నేటి రామచంద్రరావు మొదలగువారు పూర్వసృష్టులలో నేసృష్టిలోనికి తమకు సంబంధము గలదో ఆవాక్యము యేశ్రుతి యేస్మృతి యేపురాణ యేయితిహాసవాక్య ప్రమాణముచే నయినదో ప్రస్తుతము తాను నోట నీజాతివారమని జెప్పుకొను నీజాతివారికి ఏఆచారములు గలవో ఆయాచారములరీత్యా తమ్మేజాతివారని అనదగునో మొదలగు విమర్శలలో తెమకులము నిర్ణయించి తమరువ్రాసిన గ్రంథములయందు మొదట వ్రాసిన తర్వాత బట్టరాజులను యీకారణములచే శూద్రులనివ్రాసిన బాగుండెడిది. అట్లుచేయుట విడిచినను బట్టరాజ పండితకవులను బిలచి ఒకసభచేసి మీారు శూద్రులని వొప్పించిన తర్వాత వారు బట్టరాజులను శూద్రులని వ్రాసిరా లేదా? అట్లు వ్రాసినను కొంతవరకైనను బాగుండెడిది. అట్టివి ఏవియు జరుపక పైవిధముగ వ్రాయలేక వారంతట వారు తమకు చేతనయినట్లు యింట్లో వంటరిగా కూర్చుండి భట్టరాజులు శూద్రులని తామనుకొని అట్లు తామువ్రాయు గ్రంథముల వ్రాసి అచ్చువేయించిరి. నేటికి కొందరు వ్రాసినవి వెల్లడిఅయినవి. మరికొందరు వ్రాసినవి యింకను వెల్లడిగాలేదు. యిక్కాలమున సభాచర్చలలో జాతీయవాదములు తగ్గి పత్రికలలో మాత్రము జరుగుచుండుటచేత కొందరికి తెలియకపోయిన కొందరికైన వాదోపవాదములు తెలియుచున్నవి. గాన తగు సమాధానములు వాదములు గల జాతులవారు చర్చించుటకు కొంతవీలగుచున్నది.

యమ్. యస్. యమ్. ఆర్. అనగా మొద్రాస్ సదర్న్ మహారాటా రైల్వే అని యెల్లా గుర్తో అట్లే బట్టరాజులందసూయగల కొందరు బ్రాహ్మణు లనువారు భట్టరాజ అను సంస్కృతపదమునకు బట్టురాచవాడు యని వ్రాయుట విడిచి బట్టు యనినచో బటురాజున కర్థమగునని గుర్తించుకొని యీ భట్టురాజులను శూద్రులని బట్టులని యీాభై అరవై సంవత్సరములలోపల బయలుదేరిన చరిత్రల నిఘంటువుల పీఠికలను అయిదారు వ్రాసియున్నారు. అట్టి అసూయతగల బ్రాహ్మణుల మనువారు వ్రాసిన చరిత్రాదులు చూడుడు. ఒకరు బట్టువంశజుడనియు ఒకరు బట్టురాజనియు ఒకరు బట్టుకులమువాడనియు ఒకరు బట్టువాడనియు అని బట్టుమూర్తి రాజుని రామరాజభూషణుని వ్రాసిరి. మొత్తము అసూయగలవారు మాత్రము బటు అంటే బట్టురాజని అర్థముజెప్పిరి. బట్టు అని సంస్కృతశబ్దమునకో బ్రాహ్మణులలో పండితులైనవారికి బిరుదమని తమ నిఘంటువులలో వ్రాసిరి. రాజులలో మాత్రము పండితులగువారి కాబిరుద ముండగూడదని ఏగ్రంథమున గలరు. అట్లు లేకుండుటంజేసి తమవ్రాతలే ముందుకాధారమగునని యెంచి రాజులగువారి కాబిరుద ముండగూడదని బట్టు అంటే ఆధిక్యమువచ్చునని బట్టు అంటే నీచతగల్గునని అసూయతచే బట్టు అని వ్రాసిరిగాని,

ఆంధ్రశబ్దచింతామణి:— షట్త్రింశదత్ర తే॥ శుద్ధాంధ్రమనగా అచ్చతెనుగున 36 వర్ణములు. అందు ఖ ఘ ఛ ఝ ఠ థ ధ ఫ భ యీా అక్కరములు లేవు.

సర్వలక్షణసార సంగ్రహము:— సీ॥ అ ఇ వు లు ఏ ఓ లు నదీర్ఘసహితంబులై ఔ లు క గ చ జ ల ర య ట డ ణ । త ద న లు స బ మ లు ద గ య ర ల వ స హ ళ ఱ లును తెనుగున వరలుగాని తక్కిన వర్ణముల్ దగలవు. అని వ్రాసినాడు. తక్కిన తెనుగు లాక్షణికులు నిట్లే చెప్పినారు. గాన బట్టు అనిన సంస్కృతమనియు అదియే

అచ్చతెనుగున బటు అను శబ్దముగా మారినదని వీరు అసూయత గల వారగుటచే గ్రహింపక ఆంధ్రదేశము మొత్తమునను్న బ్రాహ్మణ పండిత కవులలోను చరిత్రలు నిఘంటువు కర్తలు వ్రాయువారిలో 7, 8 గురు బ్రాహ్మణు లనువారు మాత్రం చరిత్రలు వ్రాయువారు. గ్రంథకర్తలు విమర్శనములు చేయువారు నిఘంటువులు వ్రాయువారు బట్టు అనిన బట్టరాజని అర్థమువ్రాసిరి. బట్ట అనిన పండితబ్రాహ్మణులకు బిరుదమని వ్రాసిరి. బట్ట అను బిరుదము బ్రాహ్మణుల కుండవచ్చుననియు రాజుల కుండరాదని శాస్త్రము వీరు చూపించియున్నను బట్ట శబ్దము అచ్చతెనుగున బట్టు యని శబ్దముగా మారదని వీరు చూపించి యున్నను కొంతవరకైన బాగుండెడిది.

చతుర్వేది సంస్కృత హిందీనిఘంటువు:— చతుర్వేదిద్వారకా ప్రసాదశర్మగారిచే రచింపబడి లక్నోలో యచ్చుపడినది. యిది ప్రయాగాది పట్నములలో దొరకును. ఇందు బట్ట యను సంస్కృతమునకు, స్వామిత్వ వేదజ్ఞ పండిత సర్వశాస్త్రజ్ఞ ఏకజాతివిశేష యని వ్రాసియున్నారు. యిందు పండితాది అర్థములు లేక జాతివిశేషమను ఎక్కువర్థమేయున్న ఈ బట్టశబ్దము తెనుగుమారి బట్టు అయినప్పుడు బట్టగా నున్నప్పుడును జాతికే యర్థము చెప్పిన బాగుండెడిది. మరియు బట్టశబ్దమునకు కొన్ని నిఘంటువులలో పండితులగు బ్రాహ్మణులకు బిరుదమని వ్రాయబడియున్నది. యీబిరుదము రాజులకు బ్రాహ్మణులకు బిరుదముగా వాడబడియున్న బట్ట బ్రాహ్మణుడు భట్టరాజు యనియుండును. పండితుడగు బ్రాహ్మణుడనియు పండితుడగు రాజనియు అర్థము అప్పుడు చెప్పబడును. భట్ట యను సంస్కృతశబ్దమునకును దానికి తెనుగుగా మారిన భట్టుశబ్దమునకు శూద్రుడ నర్థము గలదుగాన భట్ట శ్రీహర్షనుడు శ్రీనాథభట్టు పెద్దింబటు నన్నయబట్టు మొదలగువారు బ్రాహ్మణులను తెగకు జెందినవారని వ్రాసిరిగాని బట్టశబ్ద ముండుటచే

వానికి మాత్రము పండితుడగు శ్రీహర్షణుడని యర్థము చెప్పిన భట్టమూర్తిరాజు అప్పుడు పండితుడగు మూర్తిరాజని ఏల యర్థము రాదో పండితులకే విమర్శింప వదలుచున్నాను. మరియు భట్ట భట్టు శబ్దమును సంకరుడగు శూద్రుడని యర్థమున్నది గాన భట్ట శ్రీహర్షనుడను (యోగ్యుడగు సంస్కృత నైషధకర్తయగు శ్రీహర్షుని సంకర శూద్రజాతివాడని అర్థము చెప్పిన అల్లే నన్నయభట్టాదులకు యర్థము చెప్పిన తర్వాత భట్టమూర్తియనిన విద్వత్ యకవియు నరసభూపాలీయ గ్రంథకర్తయగు మూర్తిరాజుని) సంకర శూద్రజాతి వాడని యర్థము చెప్పుట మొదలిడినచో కొంతవరకయిన బాగుండును. అంతటితో భట్టశబ్దము బిరుదముగా ధరించిన బ్రాహ్మణులు సయితము శూద్రులగుచుండగా నితరులుమాత్రము కారా? యని అంగీకరింతురు. మరియు నాంధ్రదేశమున గల భట్టరాజులందరు దస్తావేజులాదియందు తమజాతి భట్రాజులని వ్రాయుచున్నట్లు చాలా రికార్డు చూపింపగలము. ఆంధ్రదేశ భట్లరాజు లందరు భట్టులని దస్తావేజులందు రాజశబ్దము విడిచి వ్రాయుచున్నట్లు ఎక్కువ రికార్డు తమరు సంపాదించిన కొంతవరకయిన బాగుండెడిది. ఒకవేళ భట్టు అని యేకవి రాజు ప్రయోగించినను ఆకవిపేర తుద సామాన్యముగా రాజపదమున్న భట్టరాజనుటకు వీలగుచున్నది. ఉ:— భట్ట అన్నంరాజు సర్వశాస్త్రజ్ఞుడగు అన్నం రాజని అర్థము వచ్చును గాని శూద్రుడని యర్థము చెప్పుటకు వీలులేదు.

భట్టు అను సంస్కృతపదమునకు బట్టు అను తెనుగుశబ్దమునకు పండితులగు బ్రాహ్మణులకు రాజులకు బిరుదమని పండితులయినవారు గ్రహించుచున్నారు. గాని కొందరు జాతియే యని యర్థము చెప్పువారు గలరు. ఆచెప్పువారు. బట్టు అనగా స్తుతించువారి కర్థము గలదు గాన భట్టరాజ బట్టు రాచవారు అని యన్నప్పుడు స్తుతించువారిచే

స్తవము చేయబడెడి రాజులు అని యర్థము చెప్పదురా? చెప్పరు.
అట్లు చెప్పినవారి తెగ కాధిక్యము వచ్చునని రాజపదము తీసివేసి బట్టు
అంటేనే బట్టరాజు అనగా స్తవముచేయువాడని యర్థము చెప్పి
సంతసింతురు. పైగా అట్లు నిఘంటువులాది గ్రంథములు వ్రాసిరి
హరి యనగా విష్ణువునకు కప్పకు అర్థము చెప్పుట దోషమా అట్లే
వారర్థము ప్రకారము బట్టు అను శబ్దమునకు భటరాజు స్తవముచే
యువాడు. బ్రాహ్మణుడు సంకర శూద్రుడు. పండితుడు సర్వశాస్త్రజ్ఞు
డు అని అనేకార్థములు గలవు గాన యన్నర్థములున్నను నీచార్థము
గ్రహించి అసూయతచే బట్టరాజులపై వ్రాయుట మంచిదేమో పండి
తులకు తెలియని సంగతికాదు. భట్ట బట్టు అను శబ్దములకు ఇన్ని
అర్థములు గలిగినట్లు నిఘంటువులే సాక్ష్యము. కొంతమంది నిఘం
టువులు గ్రంథకర్తలు బట్టు యనిన నీచార్థము అధికార్థము వ్రాసిరి
కాని ఆనీచార్థము బట్టరాజులకు కలదని వ్రాయలేదు. గోపాల యను
పదము చంద్రవంశపు రాజులకును క్షత్రియునందు శూద్రికన్యకుపుట్టి
శూద్రునందు గలదు. గ్రంథకర్తలు ఒక్కశబ్దమునకు అనేకార్థము
లు చెప్పుట దోసమా శక్తియున్నవా రెన్నియర్థములయిన్ని చెప్పుదురు.
వ్రాయుదురు. సంస్కృతమున బట్టశబ్దము లేకపోయినను వుండినచో
దాని వేదజ్ఞుడు మొదలగు గౌరవార్థములు లేకపోయినను అది విద్యాధి
కులగు వారికి బిరుదమని గ్రంథములయందు లోకమున వాడుక లేక
పోయినను బట్ట అనుశబ్దమునకు తెనుగు బట్టుగా మారకపోయినను బట్ట
రాజులని పిలువబడక అట్లు వ్యాపారముల వ్రాతమూలముల వ్రాయ
బడక బట్టులని బట్టరాజులు పిల్వబడుచుండి బట్టుశబ్దమునకు శూద్రుడని
ఒక్కర్థమే యున్ననాడును అగౌరవార్థము బట్టు గాచవారికి చెప్పిన
యొకంత బాగుండును. బట్ట సీతారామశాస్త్రి బట్ట సీతారామరాజు
అను పేర్లవారి చరిత్ర వ్రాయవలసి వచ్చినప్పుడు మధ్య మధ్య బట్టు

బట్టు యని చరిత్రలందున్నవు. రాజ పదముచే పండితుడగు రాజనియు
శాస్త్రి పదముచే పండితుడగు బ్రాహ్మణుడనియు యర్థముచేసి వ్రాసిన
సరిపోవును. అట్టి తోవ ఈర్ష్యావాదులును అపండితులు నీచార్థము
లు చెప్పి గ్రంథముల వ్రాసి సంతసించుచుందురు. అది పండితులగు
వారు చూచి నవ్వుచుందురు. ఎట్టి మంచి శబ్దమునకయిన దుష్టార్థ
ములు తీయుటకు చోటు లేకపోలేదు. గాన అసూయతాపరుల కెల్ల
కాలము ఈగ మంచిశరీరము వదలి వ్రణముపై వ్రాలునట్లు దుష్టార్థ
ము తీయుదురు గాన వీరి వ్రాతలు వారి శబ్దార్థములు పండితులు
గ్రహింపరు. రాజులన్న రంజింపజేయువారు. భట్టరాజులన్న వేదా
దిశాస్త్రజ్ఞులై ఏవిధమున జనరంజకము కలుగునో ఆధర్మమార్గమున
రంజింపజేయువారని యర్థము. మరియు స్తవము చేయువారిచే
స్తవము చేయబడుచు రంజింపచేయువారని అర్థముకలదు. ఇట్లుండ
హీనార్థములు చేయుట అసూయతగలవారి లక్షణమని గ్రహించు
డు. మరియు తర్కశాస్త్రమున ప్రత్యక్షము అనుమానము ఉపమా
నము శబ్దము అనునవి నాలుగును ప్రమాణములు యిందు చార్వాకు
[illegible]తస్థ లౌక ప్రత్యక్షము సంగీకరింతురు. బౌద్ధులు వైశేషికు
లు ప్రత్యక్షానుమానముల సాంఖ్యులు ప్రత్యక్షానుమాన శబ్దముల నై
యాయికులు నాలుగింటిని ప్రభాకరు లీనాలుగుగాక అర్థాపత్తియను
5వ దానిని భాట్టులు వేదాంతు లీ 5 టిని అనుపలబ్ధియను ఆరవదా
నంగీకరింతురని యున్నది. యిందు భాట్టమతాభిప్రాయముగలరాజులు
బట్టరాజులనియు బ్రాహ్మణులను బట్ట బ్రాహ్మణులనియు కొందరు
చెప్పుదురు. భాట్టుల అభిప్రాయము నొందిన రాజుల బ్రాహ్మణుల
ను రాజులు బ్రాహ్మణపదము తీసివేసి భాట్టు లని పిలుచుట వాడుక
గలదని కొందరు చెప్పుదురు. ఆభాట్టశబ్దమే తెనుగున బట్టుగా మారిన
దని కొందరందురు గాన బట్టరాజు లనువారు మొదటినుండి విద్వాం
సులుగా నున్న ట్లాంధ్రదేశజులకు తెలియని సంగతికాదు. గాన బట్ట

శబ్దమునకు పండితబిరుదమనుట యెచ్చోట బాగుండెనో హీనుడనివ్రాయుట బాగుండెనో పండితులకే వదలివేయుచున్నాను. ఈర్ష్యాపరులకు మంచి శబ్దమునకు దుష్టార్థము చెప్పుటకు చోటు లేకపోలేదు. చూడుడు.

బ్రాహ్మణః — అనగా షట్కర్మయుక్తుడును జ్ఞానియునై బ్రహ్మసృష్టికి బ్రాహ్మణునియందు జనించినవాడని హారీతాది ఋషులును ప్రస్తుతమున్న యోగ్యపండితులును యర్థము చెప్పుదురు. అసూయాపరులదివిడిచి బ్రాహ్మణః బ్రహ్మను అతని సంబంధము. బ్రాహ్మము అని రాదా యందురు. పైసణగలదు గానణకును భేదము లేదని వ్యాకరణమున గలదుగదా. గాన పరబ్రహ్మముయొక్క సృష్టిలోనివారుగాని పరబ్రహ్మసంబంధము గలవారుగాని బ్రహ్మ యను శబ్దవాచ్యులు పరబ్రహ్మ సృష్టిలోనివారు కారు. వీరెచ్చోటనుండి వచ్చిరో తెలియదు. అని ఈర్ష్యాపరులనేకులు యిచ్చవచ్చినట్లు కొంతవరకు వాదములు చేయుదురు. గ్రంథస్థ యర్థమును చెప్పిన పండితులు సజ్జనులు అంగీకరింపరు. అల్లే బట్టరాజులను వాక్యములో బట్టు యను శబ్దమునకు తారుమారు అర్థములు చెప్పినను జగము మెచ్చదు. పండితులు మెచ్చరు. చెప్పినవారు మాత్రమే తాముపట్టిన కుందేటికి మూడేకాళ్ళని వాదించి సంతసించినట్లు సంతసించుచుందురు. అంతకన్న లాభములేదు. బట్టరాజులు మాత్రము బట్టులని పిలువబడుట లేదు. దస్తావేజులాది యందు బట్టులని వ్రాసుకొనుట లేదు. ఆర్యాః యను సంస్కృతమునకు అయ్యవార్లు అల్లే యను బట్టశబ్దమునకు బట్టివారు యని తెనుగు నన్నుచు. ఆర్యా శబ్దమునకు సత్కర్మయుక్తులనియు బట్టాః శబ్దమునకు పండితులయినవారనియు యర్థముగలదు. హీనార్థములు రెండుశబ్దములకూ గలవు. ఐనను బట్టులనియు ఆంధ్రి

దేశ బట్టరాజులు దస్తావేజులాదియందు వ్రాయుట విడచి భట్టరాజ శబ్దమే వాడుచున్నారు గాన వీరిని బట్టరాజులనుట మంచిదియో కాదో పండితులకే వదలుచున్నాను.

భట్టశబ్దము బిరుదమని కులమని వ్రాసినవారు గలరా?

కులము అని వ్రాసినవారు గలరు. బిరుదమని వ్రాసినవారు గలరు. అందులో గ్రంథవిస్తరభీతిచే నొక విమర్శకునివ్రాత వ్రాయుచున్నాను. వఝల చినసీతారామస్వామిశాస్త్రులుగారు. వీరు వసుచరిత్ర విమర్శ హరిశ్చంద్ర నలోపాఖ్యానవిమర్శనముల వ్రాసినారు. మొదట వ్రాసినది వసుచరిత్ర విమర్శనము. అందు 53 పుటలో నరసభూపాలీయ కృతికర్త పేరందలి గద్యమునుబట్టి మూర్తి యనుట స్పష్టము. దానికి బట్టు మొదలగు పదములు వేరని చేర్చినను అది కులనామములో బిరుదనామములో అయియుండునని గలదు. 143వ పుటలో రట్టడి బట్టుమూర్తి కవిరాయసి మార్గమెరుంగజెప్పితిన్. యని ఉత్పలమాల బట్టుమూర్తి చెప్పినట్లు పేరుండుటచే నరసభూపాలీయ కర్తయగు మూర్తిరాజే యీమాలిక వ్రాసినట్లు వీరంగీకరించి. యిందచ్చువేయించిరి. దానిని మూర్తిరాజు చెప్పినట్లు పేరుండుటచే యందరును నమ్ముచున్నారు. ఇందు బట్టశబ్దముపేరు ముందుగలదు. అనిచూచియు యింకా పండితులగు బట్టరాజుల పేర్లముందట బట్టశబ్ద ముండుట చూచి కాబోలును కొందరివలెగాక బట్టు అనుపదము బిరుదపదమనికూడా వీరు గ్రహించిరి. సందేహముతో రాజులగు వారికిగూడా బ్రాహ్మణులతోపాటు బట్టశబ్దము బిరుదముగా నుండదగునని అంగీకరించిరి. అది కేవలకులనామమే యయినచో రామరాజభూషణుడును దరిమిలా శశిరేఖాదిపరిణయములాది గ్రంథములు వ్రాసిన అప్పప్పకవి మొదలగువారు భట్ట రామరాజు బట్ట అప్పప్పకవి యని యేలవిడిచిరి. అది వేదవేదాంగముల పండితులగు బ్రాహ్మణులకు రాజులకు మాత్రము బిరుదము

గాన సర్వభూపాలీయ గ్రంధకర్త యట్టి విద్వాంసుడగుటచే బట్టశబ్దము బిరుదముగా వాడియున్నాడని పండితులకు తెలియని సంగతికాదు. రామరాజభూషణాదులు మహాపండితులే కాని వేదాదులన్నిట పండితులు కారు. గనుకనే దానిని వదలివేసి రని తెలియుచున్నది.

హరిశ్చంద్ర నలోపాఖ్యాన విమర్శనము.

11వ పుట. బట్టువారికి నుచితమగు రాజపదమును జేర్చి సూరపరాజు యని చెప్పుటకు నోటుచాలక సూరపాత్మజుడని చెప్పుకొన్నారు. బట్టువారికి రాజపదముండుట యుచితమనిరి. అట్లయిన బట్టు—రాజు—బట్టురాజగును. బట్టువారు రాజులని వీరుతలంచిన రాజపద ముండవచ్చును. లేక శూద్రులని తలంచిన రాజపద ముండుటెట్లుచితమో తెలియకున్నది. సదరు పుటలో వెంకటరాయభూషణుడు. యిందు రాయపదము కిరీటధారులకుగాని యితరుల కుండరాదు. అని వ్రాసిరి. ఆహాహా! వీరి జాతీయవిమర్శనాశక్తి రాయపదము తెలుగు రాజపదము సంస్కృతము పాండురాజ, ద్రుపదరాజ, రాజపదము గలవారు మాత్రము కిరీటధారులుగారా? రాజు రాయ పదభేదము తెలియ నంతటివారు కాదు. వీరు పండితశిఖామణులే యయినను భట్టరాజులను తెగవారియందసూయతాభావము గలవారగుట మరచి రనదగియున్నది. మూర్తిరాజుది పై రెండు విమర్శనముల బట్టుకులము అని వీరుకులనిర్ణయము చేసియుండియు ఏమో ముందెట్లు వచ్చునో అని సందేహించి వసుచరిత్ర విమర్శనము 63వ పుటలో కవి యుత్కృష్టకులజుడు గాకుండుట కావలయును తనకులాధికము నెచ్చుటను చేర్కొనలేదు అనిరి. దీనితో మూర్తిరాజుది వీరు నిర్ణయించిన బట్టుకొలముగాదనియే సూచించుచున్నది సందేహపెట్టుచున్నది. కవి కొలమును వ్రాయకపోయినను తాను నిర్ణయించెనుకాదే. యింతకు మూర్తి

రాజు కులమేదైనను. సందేహముతోను సందేహము విడనాడియు వ్రాసినదగియున్నది.

గాని వీరొకటి మరచిరి. ఏమన వారు కులమునకు వైదికులు గదా. పెనుగుటి గ్రంథకర్తను కులవిషయమై చర్చించిరి. గాని తమదీకులమని ఈ రెండు విమర్శనముల నెచ్చటను తమ యుత్కృష్ట కులనామము చేర్కొనలేదు. వీరికముందు గ్రంథముల వ్రాయుదురో లేక యిల్లు మరతురో లేక యేజాతి యేసృష్టిలో జనించినదో తెలియదని వ్రాయక మానుదురో యెవరికెరుక. గాని వీరి జాతీయవిమర్శనలపై విమర్శించువారు బయలుదేరిన వీరికుల మేదియో యన సందేహపడునట్లు వ్రాసిరి. తమ కులనిర్ణయము చేయలేదు. అయితే యీసీతారామస్వామిశాస్త్రి ఈ శాస్త్రినామముచే బ్రాహ్మణులమని చెప్పువారిలో వైదికులని గ్రహింపవచ్చును. విమర్శించువాడసూయతగలవాడయిన శాస్త్రములెవరు చదివిన వారే శాస్త్రిగాన ఏకులము వ్రాయ వ్రాయవలెనని తన యుద్దేశ్యము గలదో ఆకులమే పేర్కొన్నచో సరిపోవునటుల వ్రాసిరి. అట్లే సింగరాజు తిమ్మరాజు సూరపరాజు రామరాజభూషణుడు యిది రామరాజు వంశవృక్షము. యిందు రాజపద మునుబట్టి విమర్శకునికి అసూయతలేకున్న రాజశబ్దము సాధారణముగా రాజులకు భట్టరాజులకు యెక్కుడు వాడుకగా నుండుట సహజము గాన యీరెండు కులములలో నొక కులమని వ్రాయును. లేనిచో అసూయతగలిగిన విమర్శకుడు శూద్రునికి వైశ్యునికి మాలకు బ్రాహ్మణునకు బోయవానికి ప్రస్తుతము రాజశబ్దము అక్కడక్కడనుండుటజూచి శూద్రుడో వైశ్యుడో బ్రాహ్మణుడో బోయవాడోయని వ్రాసిన వ్రాయవచ్చును. వారి వ్రాత మాన్పుట కెవరి తరము. మంచిది చెడ్డయని విమర్శించుట కొందరి తరమగును. జనవాక్యంతు కర్తవ్యం అనగా జనుల

వాక్యముగాని చేయదగినది. అచ్చట సజ్జనులు చెప్పినవాక్యమే గొనదగును. గాని దుర్జనులు చెప్పినట్లు చేయరాదు. భట్టరాజులు బట్టులనియు హైన్యజాతివా రనియు వ్రాసిరి గాని యీశాస్త్రిగారు తామే కులమునకు జెందినది యిందు వ్రాయలేదు. ఎదుటవారిని హేళనచేసి తాము కులము వ్రాయకుండుటకన్న అశక్తి యొకటికలదా ? తాము కులము వ్రాయకుండుట కెట్టికారణమును తెలుపలేదు.

బ్రాహ్మణ వైశ్యాదుల భట్టరాజుల నేమనిపిల్చుట వాడుకకలదు ?

రాజుగారని గాని భట్టరాజుగారనిగాని పిల్చువా రనేకులు గలరు.

రాజకీయమున భట్టరాజుల క్షత్రియులనుట కంగీకరింతురా ?

కోర్టుదావాలు మొదలగు నెన్నికలలోనో క్షత్రియులని జాతి అనేకచోట వ్రాయుటకు కోర్టుమునసబు మొదలగునవా రంగీకరించిరి. అట్లు రికార్డు గలదు.

నియోగి, వైదీకి, ఆచారి.

ఈమూడు కులములలోను భట్టరాజన్న ఎక్కుడు ప్రేమగల వా రనేకులున్నారు. వారు రాజుగారను పదములో నెక్కుడుగా భట్టరాజుల పిల్చుట కలదు. ఆచార్యులనువారు మాత్ర మింతవరకు భట్టరాజులను శూద్రులనిగాని యితరహైన్యకులజులనిగాని వ్రాసినవ్రాత నేనింతవరకు చూడలేదుగాని ఆంధ్రదేశ మొత్తమునగల నియోగి వైదికులను తెగలవారిలో పదేసమందుగురు. జాతీయచర్చ చేయక తమంతట తాము కులనిర్ణయముచేసి తామేకులమునకు జెందినవారో నిర్ణయము చేయుట విడిచి తమకుల మెట్లుపుట్టినదో యేసృష్టిలోనిదో వ్రాయుట విడిచి భట్టరాజులను శూద్రులని వ్రాసినంత నది చెల్లుబడియగునా ? వారి అసూయత మాత్రము వెల్లడియైనది.

నియోగులు వైదికులు ఆచార్యులు రాజులు భట్టరాజులు.

నియోగి పత్రికలో వైదికులను వైదికపత్రికలో నియోగుల నొకతెగవారి నొకతెగవార్లు హేళనజేసికొన్నట్లు ఆపత్రికలు చదివిన వారి కందరకు తెలియునుగదా. శ్రీవైష్ణవులు వైఖానసులు ఒకరి నొకరు ఆక్షేపించుకొన్నట్టు ఆపత్రికలు చదివిన కష్టమునుగదా. బ్రాహ్మణుల మనువారు రాజులను బట్టరాజులను చతుర్థకులజులు శూద్రులని వ్రాసిరి, రాజులును బట్టరాజులు క్షత్రియులమని చెప్పుకొందురు. వీరు రాజులుగాకున్న ఆంధ్రదేశమున యెవ్వరు బ్రాహ్మణులో యెట్లు బ్రాహ్మణులయిరో బ్రాహ్మణు లగుటకు తమకు పూర్వపుబ్రాహ్మణులకు సంబంధ మేమిటో అదియును అట్లే క్షత్రియులెవ్వరో అట్లే వైశ్యులెవ్వరో జాతినిర్ణయవాదము చేయు పండితు లెవరయిన యున్న తెల్పుదురుగాక. నేను సజీవుడనై యుండగా తెల్పినచో అది శాస్త్రీయము ఆచరణీయమునైన నాకు తగిన బహుమానము వ్రాసితెల్పిన వారి కొసంగుచున్నాను. నవీననాగరికు లున్నారన్న పూర్వనాగరికు లున్నారనుట నిశ్చయము. అట్లే నవీనక్షత్రియులు నవీనబ్రాహ్మణు లున్నారన్న సనాతన బ్రాహ్మణ సనాతన క్షత్రియు లుండకపోరు.

భూషణపద మెట్లు వచ్చినది ?

ప్రస్తుతము రాజులలోగాని భట్టరాజులలోగాని ఒక కుటుంబమునగాని యొక యింటిపేరు గలవారిలోగాని ఒకే పేరుగలవారు 4 గురు 3 గురు 10 మంది యున్ననాడు పెదవెంకటరాజు చినవెంకటరాజు బుల్లి వెంకటరాజు చిట్టి వెంకట్రాజు యని పెద చిన మొదలగు పదములు పేరు మొదట చేర్చుట సహజమని అందరెరింగియే యున్నారు. [illegible]ప్లంక ప్రబంధాంకమువారు భట్టరాజులలో పండితకుటుంబవారై యున్నారు. అందుచే వెంకట్రాజులు తమకుటుంబమున నలుగు రయిదుగురు బయలుదేరి యుండవచ్చును. ఆవెంకట్రాజులలో గుర్తు తెలి

యుటకో లేక రాజకీయాది వ్యాపారముల చిక్కులు పడకుండ గుర్తు తెలియుటకో లేక వారిలో యోగ్యపండితుడని గుర్తు తెలియుటకో ప్రబంధాంకమువారు పండితు లగుటచే భూషణపదము వెంకట్రాజుగారి తండ్రియో తాతయో చేర్చి అయనవే వెంకట్రాయభూషణుడని పిలిచిరి. సూర్పరాజుగారు తన కుమారుడగు రామరాజుగారు పుట్టినప్పుడు రామరాజులు తమకుటుంబమున నెక్కుడుగా పుట్టినారో లేక రామరాజు లందరిలో శ్రేష్టుడుగా నుండుననియో ప్రసిద్ధుడగు తన అన్నగారగు వెంకటరాజుగారి భూషణపద మున్నదిగదా? అట్లుంచినచో తన కుమారుడు రామరాజుగూడా ప్రసిద్ధి గలవాడగునని యూహించియో సూరపరాజుగారు కూడా పండితుడగుటచే పేరు ముందలు పెద, చిన బుల్లి చిట్టి శబ్దము లుంచుటమాని భూషణపదము రామరాజుగారికి చేర్చి నామకరణము చేసిరి. ఆయనయే రామరాజభూషణుడు.

—♦ పెద్దాపుర సంస్థానచరిత్రము ♦—

వత్సవాయి జగపతివర్మగారి విరచితము.

యిందు వత్సవాయివారి వంశవృక్షము గలదు. సింగరాజుగారినుండి 8 తరములవరకు రాజుపదము చేరుతుడ గలదు. 9వ తరమున వెంకటరాజు అని పేరు పైకుముందా అను శబ్దముచేర్చి వెంకటరాజకుముందానుగారు అని యున్నది. వీరందరిలోను వీరొక్కరికే రాజశబ్దము పైకుముందా అను శబ్దము చేర్చుట కేదేని హేతువు లేకయుండదు, అట్లే రాజశబ్దముపై భూషణపదము చేర్పబడి రామరాజభూషణులు వెంకటరాయభూషణుడు అని భూషణపదము చేర్పబడియున్నది. యిందులకు నేను జూపిన కారణము కావచ్చునని నాయభిప్రాయము. రామరాజు సభకు భూషణము వంటివాడని భూషణబిరుదమును రామరాజిచ్చెనని కొందరు ఇచ్చినట్లు సాక్ష్యములేదు. భూషణాఖ్య సుకవి యని కవి వాడియున్నాడు. గాన కవివ్రాత నమ్మదగినది.

రామరాజభూషణుడు మూర్తి వారి నిజమగుపేర్లేవి ?

వీరి వంశవృక్షములు మాత్రము రాజపదవిహీన నామములు. తమరు ప్రచురించినట్లు గలవా.

హరిశ్చంద్ర నలోపాఖ్యానము:— గీ॥ శ్రీకర మహాప్రబంధాంక సింగరాజు తిమ్మరాజ ప్రియతనూజ ధీర సూరపాత్మజుడ రామనృప భూషణాఖ్య సుకవి కంకితమొనర్తు నీకావ్యనఘుభక్తి॥

రామరాజభూషణుని వంశవృక్షము.

సింగరాజు
|
తిమ్మరాజు
|
సూరప
|
రామరాజభూషణుడు

అమరంవాగ్వర్గః— ఆఖ్యాహ్వే అభిధానంచ నామధేయం చ నామచ॥ అని యున్నది గాన రామనృపభూషణాఖ్య సుకవిని యని వసుచరిత్రకర్త వ్రాసినాడు. ఆఖ్యాశబ్దము పేరను నర్థమని యెల్లరకు తెలియుచున్నది. అనగా రామరాజభూషణ అనునది తనపేరనియు రామరాజు సభలో నున్నందున భూషణపదము బిరుదనుగా రాలేదనియు సామాన్యులకుగూడా తెలియుచున్నది. ఇట్టి స్థితిలో రామరాజ మూర్తిరాజులు వేరని ఒకటనియు వాదించు పండితప్రకాండులు వారిని శూద్రులని వ్రాసినంత నమ్మనగునా ?

సీతారామస్వామిశాస్త్రిగారు మొదలగువారు వసుచరిత్ర విమర్శనాదులలో రామనృపభూషణాఖ్య యిందున్న ఆఖ్యాశబ్ద విచారణయే చేయలేదు. చాతగాకనా అసూయతచే పేర్లకు పేర్లే మార్చివేసిరి. మొదటి

యిద్దరకు రాజుపదము పేరుతుద గలదు. తండ్రి సూరపరాజుగారు యిందు రాజపదము వేసిన చాందశ్శాస్త్ర విరుద్ధమగునని రాజశబ్దము నకు సమానార్థము నిచ్చుప్రకారముజేర్చెను. ప అన రాజున కర్థము. (ఉ. భూప, నృప, అధిప, క్ష్మార్ పా, లతీతిన్నృప, పాలకుణే యని యున్నది.)

గాన సూరప అనియే దానినే మీరు సూరప్ప అని మీరు ప్రచురించిన పత్రికలో రామరాజ వంశవృక్షమున వ్రాసినారు. అట్లు మీరు వ్రాయుటచే సూరప్ప, సూరప, అని యున్నదో మీరు చూడ లేనట్లు తెలియబడుచున్నది. వావిళ్ళవారి ప్రెస్ 1918 సం॥ వఝ్ఝుల చినసీతారామస్వామి శాస్త్రిగారి విమర్శనముతోనున్న హరిశ్చంద్ర నలోపాఖ్యానము చూడుడు.

సిద్ధాంతకౌముది:— అకస్సవర్ణేదీర్ఘః అక్కునకు సమానవర్ణము దీర్ఘమగును గాన సూరప— ఆత్మజుడ—సూరపాత్మజుడ అని యగును. యిట్లుగాక మీరన్నట్లు సూరప్ప అని, ప్ప ద్విత్వమైనచో ప్పాకు ముందున్న రకారము గురువగును. గురు వయినచో ఛందోభంగమగును. ప్ప కారమున్న గురువుగాదని మీరంనినచో చరణమునకు తుది సమాసమధ్యమై రెండవచరణమున కాదిమిగిలిన సమాసముండి రెండవ చరణమునకాదిని ద్విత్వాక్షరముండినచో మొదటిచరణమున తుదియక్కరముగురువుగాదని కొన్నిలక్ష్యముల చూపించుడు లేదేని యిక్కడ సూరప్ప అని మీరువ్రాయుట అసూయాత వెల్లడియగుచున్నది వసుచరిత్ర గద్యలో సాహిత్యరసపోషణ రామరాజభూషణుయనియున్నది. హరిశ్చంద్ర నలోపాఖ్యానమున గీతమున రాజపదము పడిన ఛందోభంగమగునని తత్సమానార్థమగు నృపశబ్దము వాడెను. దానితో రామనృపభూషణుండయ్యె గాన యీకుటుంబమువారి కందరకు రాజపదము పేరుతుద గలదని ఎట్టిసామాన్యునికయినా తెలియుచున్నది. మరియు హరిశ్చంద్ర నలోపా

ఖ్యాన విమర్శనము 11వ పుటలో వఝ్ఝుల చినసీతారామస్వామిశాస్త్రి గారు సూరపరాజు అని చెప్పుటకు చోటుచాలక సూరపాత్మజుడ నని చెప్పియున్నాడని వ్రాసిరి. వారు తమవలె సూరప్ప యనలేదు, గాని భట్టుమూర్తి జాతి హైన్యజాతి యని సూచించిరి. జాతీయ విమర్శనము తమ యిచ్చవచ్చినట్లు వ్రాసిరి.—

అమరము:— నామధేయంచ నామచ॥ నామధేయము నామము పేరునకర్థము.

నర్సభూపాలీయము:— తే॥ అమితయమకాశుధీ ప్రబంధాంక సింగ రాజసుత తిమ్మరాజ పుత్ర ప్రసిద్ధ సరసవేంకటరాయ భూషణు సుపుత్రునను బుధవిధేయ శుభమూర్తి నామధేయు మూర్తినామము కలవాడనని చెప్పెను.

సింగరాజు
|
తిమ్మరాజు
|
వెంకటరాయ భూషణుడు
|
మూర్తి

ఇట్లు రామరాజభూషణుడు వేరు మూర్తిరాజు వేరయని వారి గ్రంథమునందు గల వ్రాతనుబట్టి పామరులకు తెలియుచున్నది. భూషణుని తండ్రిపేరు వేరనియు మూర్తిరాజు తండ్రి వేరనియు వారివ్రాతలవల్ల గన్పడుచున్నది. గద్యలను రాజుతో పేరుచెప్పనప్పుడు రాజుతన శక్తికొలదియాడి ట్లు చెప్పిన పద్యములు చూచిన యిద్దరు వేరువేరని తెలియుచుండగా రామరాజభూషణుడు మూర్తిరాజు ఒకటేయని వాదించువారు. వెంకట్రాయభూషణుని పేరుకూడా బిరుదమే కాని నిజము కాదని విచిత్ర పండితులు పేరులకు పేర్లే రుద్రాక్షమాలికలు

మార్చినట్లు మార్చివేసిరి. తిమ్మరాజపుత్రి ప్రసిద్ధ అనుచోట తిమ్మరాజుకు కొందరు కుమాళ్ళు గలరనియు వారిలో ప్రసిద్ధుడును సరసుడునగు వెంకటరాజభూషణుడని యర్థము. పైన రామరాజభూషణుడు తిమ్మరాయ ప్రియతనూజ ధీర సూరపపాత్మజుడ అనగా తిమ్మరాజుగారికి చాలామంది పుత్రులుండవచ్చును. అందు ప్రసిద్ధుడు మూర్తిరాజు తండ్రియగు వేంకటరాయ భూషణుడు తిమ్మరాజుగారు రామరాజ భూషణుని తండ్రియగు సూరపరాజుగారియం దెక్కుడు యిష్టముగా నుండువారు కాబోలును. గనుకనే కవి అట్లు ప్రయోగించెను. తనతండ్రి సూరపరాజు పండితుడగుటచే పేరుముందర ధీశబ్ద ప్రయోగము కవి వాడియున్నాడు. వెంకటరాయభూషణుడు రాజపదము సంస్కృతము రాయపదము తెనుగు. రెండును సమానార్థములు. రాయచోట రాజ చేర్చినను చందోభంగము కాదు. మొదట రాజపదమునుంచి కవి వ్రాసిన రాయ అనినను రాజ యనినను దోస ముండదని నేడచ్చువేయువారట్లు అచ్చొత్తించుచున్నారనదగియున్నది. అంతమాత్రమున అచ్చువేయువారిది దోసముగాదు. రాజపదము ముగ్గురకు గలదు. మూర్తికవిరాజు ఆపద్యమున రాజపదముచేర్చిన ఛందోభంగమగునని మానినాడేమో. శుభమూర్తి నామధేయ యను పద్యముక్రింద బాణవేగంబును భవభూతి సుకుమారతయు అను పద్యగీతమున మూర్తికవి చంద్రప్రనుత విఖ్యాతిసాంద్రి అని రాజు అన్నట్లు చెప్పినాడు. ఆగ్రంథములో చక్రబంధమున మూర్తికవి యని వాడినాడు. ఈయన చెప్పిన లొట్ట యిదేటిమాట యను ఉత్పలమాలికలో రట్టడి భట్టుమూర్తి కవిరాయని మార్గమెరుంగ జెప్పితిన్. అని భట్టుమూర్తి కవిరాజని వాడినాడు. మరియు ఈయన సర్వశాస్త్రజ్ఞుడు. వేదవేదాంగముల చదివినాడను వాడుకకలదు. అందుకు తగినట్లు భట్టశబ్దము పేరుముందల ఉత్పలమాలికలో వాడినాడు.

తర్కసంగ్రహము:— తచ్చైంక విభు నిత్యంచ॥ అని గలదు.

న్యాయబోధిని:— విభ్వతి సకలమూర్త ద్రవ్య సంయోగిత్వం విభుత్వం మూర్తత్వం చక్రియాశ్రియత్వం । పృథివ్యప్తేజో వాయుమనాంసి మూర్తాని॥ అని గలదు.

పృథివి, నీరు, తేజస్సు వాయువు మనస్సులు మూర్తములందురు. సకలమూర్తి ద్రవ్యసంయోగిత్వమే విభుత్వగాన మూర్తి అనగా విభునకు జెల్లును. విభుడు రాజు సమానార్థములు గదా. వీరి తండ్రి పండితుడు గాన మూర్తి అంటేనే రాజు అర్థముగదా. అని మూర్తి అను నామముంచెను. యీయనగూడ అంతకన్న పండితుడు. కవియగుటచే మూర్తి అనగా రాజు కర్థమున్న దెరింగి మూర్తి అను తన నామముపై రాజుశబ్దముంచుట మానినాడేమో అని యనదగియున్నది. అని కొందరరందురు. మరియు మూర్తికవిరాజని వాడుట బట్టి రాజపదము అందరికి తెలియునట్లు వాడినాడనదగియున్నది. మూర్తి మూర్తికవిచంద్ర మూర్తికవి మూర్తికవిరాజు యిన్ని తెరగుల యీకవి వాడినాడు. రాజశబ్దము విడువలేదు. మూర్తి యనునదియే తన నామమని వ్రాసినాడు. రాజశబ్దము రెండు వంశవృక్షముల పూర్తిగా గలదు, అని గ్రహింపదగును. రామరాజభూషణు సంస్కృతాంధ్రముల కవిత్వము చెప్పువాడనియు మూర్తిరాజు ఆంధ్రకవిత్వమొక్కటియే చెప్పువాడనియు చెప్పుకొనట్లు వారి గ్రంథములు చదివిన వారికి తెలియపోవు.

ఈకవి సర్వవిధముల స్వతంత్రుడు. భట్టశబ్దబిరుదము గలవాడు.

ఉ॥ లొట్ట! యిదేటిమాట అను మాలికలో పట్టపురాజు బట్టి సరిబల్కి సరాసరి యీయకున్న నేతిట్టకమాన॥ యని వాడియున్నాడు. యీమారిక తాను చెప్పినది కాదందురని రట్టడి బట్టుమూర్తి కవిరాయని మార్గమెరుంగజెప్పితిన్. అని వ్రాసినాడు. యువరాజుతో నెట్టు

మాట్లాడుదురో ఆయన నెట్లు గౌరవింతురో అట్టి గౌరవము దనకీయ కున్న దిట్టెదనని రాజునకు సభవారికి భయము గలుగునట్లు ఆవృత్తము తన ప్రభావము వెల్లడిచేసెను. సాధారణముగా తుద తమరు గ్రంథముయందుగల భట్టరాజులగు రామరాజభూషణ మూర్తిరాజుల వంశవృక్షములో ప్రతివాని పేరుతుద రాజశబ్దము లేదని వ్రాసియున్నారు. నేను రాజశబ్ద మున్నదని వ్రాసినాను. యీరెండు విమర్శనములు విమర్శించుటకు పండితులకే వదలివేయుచున్నాను.

రాజ అనుశబ్దము రాజులకు భట్టరాజులకు ప్రతివాని పేరుతుదనుండదా

నేను గ్రంథములు వ్రాసిన్ని కృతులందిన రాజులకు భట్టరాజులకు ప్రతివాని పేరుతుద రాజశబ్ద ముండునని వ్రాయలేదు. ఆంధ్రదేశమున సాధారణముగా రాజశబ్దము భట్టరాజుల ప్రతివాని పేరుతుద నుండునని వ్రాసినాడను. అట్లు రాజశబ్ద ముండుటందరెరింగినదే. సాధారణముగా ఆచార్యులను తెగవారు మీముత్తాతల పేరేమనిన వెంకటాచార్యులు. ఆయన కుమారుని పేరేమనిన గోపాలాచార్యులు ఆయన కుమారుని పేరేమనిన నరిశింహాచార్యులు. ఆయన కుమారుని పేరేమనిన కేశవాచార్యులని చెప్పుదురు. అట్లే రాజులనుగాని భట్టరాజులనిగాని వారి తాత ముత్తారలపేర్లు వారిపేరు వాని కుమారుని పేరు వాని మనమల పేర్లు మీరడిగి చూడుడు చెప్పెదరు. వెంకట్రాజు కుమారుడు గోపాలరాజు ఆయనకు నరిశింహరాజు ఆయనకు కేశవరాజు కుమారులని ప్రతివాని పేరుతుద రాజపదముంచి చెప్పుదురు. కోమట్లు నియోగులు కాపులు మరి యితర తెగలవారి పేరుతుద ఒకానొకనికి రాజపదమున్నను ప్రతివాని పేర రాజపదముంచి చెప్పుకొనరు.

ఉదహరణార్థము ప్రతివాని పేరుతుద రాజపదమున్నట్లు ఒక రాజకుటుంబ వంశవృక్షము, ఒక భట్టరాజ కుటుంబ వంశవృక్షము మీకును సర్వజనులకును తెలియగలందులకై యిచ్చోట చేయుచు


1 రాజులు, వశిష్ఠగోత్రము, వత్సవాయివారు, పెద్దాపురం పాలించినవారు.

శింగరాజు గారు
|
కోరుకొండ రాజు గారు
|
శింగరాజు గారు
|
నరిశింహ రాజుగారు
|
రామభద్రరాజుగారు
|
నర్సరాజుగారు
|
జగ్గరాజుగారు
|
నర్సరాజు గారు
|
వెంకట్రాజకుముందానుగారు
|
సీతారామ జగపతి రాజుగారు

యింకా వంశవృక్షము గలదు. చూచితిరా ? రాజశబ్ద మెట్లు ప్రతి పేరు తుదనున్నదో పెద్దాపురము సంస్థాన చరిత్రము. వత్సవాయి జగపతి వర్మగారిచే రచింప బడినది యీ గ్రంథమునగల వంశవృక్షము నిందు వేసినాడను. యిట్లనేక వంశవృక్షములు గలవు.

ఆంధ్రదేశమున యీ ఉభయ తెగలకు పేరుతుద రాజు శబ్దము సాధారణముగా అనేక మంది కుండుట పండితులకు తెలియనిదికాదు. పామరులకు తెలియనదికాదు, కువాదములు సల్పువార్కి మాత్రము తెలియదు, ఆంధ్రదేశమున యీ వుభయ తెగలలో ఏ పదిమందియో రాజ శబ్దము పేరు తుద విడిచినను యెక్కుడుగా పేరు తుద రాజశబ్దము మీ తెగలకున్నట్లు యితర తెగలకు లేదని అందరికి తెలియని సంగతి కాదు.

2. భట్టరాజులు, భరద్వాజ గోత్రము, ఆరుమభట్టువారు, మగుటూరు అగ్రహారందార్లు, నర్సాపురం సబ్‌కోర్టులో నెం $\frac{67}{22}$ దావాలో వంశవృక్షము.




ఇట్లనేక వంశవృక్షములు గలవు. చూచితిరా రాజశబ్దమెట్లు ప్రతివారి పేరనున్నదో.

గ్రంథములయందు మాత్రము పేరుతుద రాజశబ్దము రాజులుగానిభట్టరాజులుగాని మానియుండ గూడదా? గ్రంథముల యందు గణములు సరిపోకనో లేక పూర్వము భారతాది గ్రంథములందు పూర్వపు రాజుల పేర్లతుద నందరికి రాజపదము లేకుండు టంజూచియో కొన్నిచోట్ల గ్రంథములయందు రాజులు, భట్టరాజులు, తమవంశీకుల పేర్లతుద రాజశబ్దము వాడకుండు టంగీకారమయి నట్టు యీ క్రిందిదిచూచ్చి తెలియగలదు. పూర్వకాలమున క్షత్రియులకు పేరుతుద రాజ శబ్దమున్నను లేక పోయినను. గుణకర్మములు గలవారగుటచే నిప్పటి వలె సందేహమును కల్గియుండక పోవుటను కొందరు వహించిరి. కొందరు రాజశబ్దము వహింపలేదు.


ఉ॥ పాండు : పాండురాజు । ద్రుపదరాజ । దృష్టద్యుమ్న । దశరధరాజ। రామ । లక్ష్మణ । యిట్లుగలవు పూర్వగ్రంథముల యందిట్లుండుటంబట్టియేగ్రంథములందు క్షత్రియవంశ వృక్షములు వర్ణించునపుడు పేర్లతుద రాజశబ్దము నుంచియు నుంచకయు వ్రాసినట్లు కన్పట్టుచున్నది.

3 భట్టరాజు, అప్పప్ప కవిగారు. శశిరేఖాపరిణయ గ్రంథకర్తగారు, బళ్లారిజిల్లా. బుక్కపట్టణ యిలాకా. నూతన తటాకపురనివాసి.



4

రాజు, వత్సవాయి తిమ్మరాజుగారు, పెద్దాపురం పాలకులు
శేషధర్మకృతి నొందిన వారు, వెణుతురుపల్లి విశ్వనాథకవి గ్రంథకర్త.



అని వంశవృక్షము చాలాకలదు కొద్దిగావేసినాను.

శేషధర్మం 13 వ పుట ఉ॥ సింగనృపాల మౌళికిని శ్రీ తిలకంబగు వెంకమాంబకున్ । గాంగతరంగకీర్తులు జగన్నుతమూర్తులుగల్గిరార్యనీతింగుదు రైనవేంకట పతిక్షితినాథుడు నారశింహుడున్.

అని వంశవృక్షము చాలకలదు. కొద్దిగా వేసినాను.

శేషధర్మం 13వ పుట.

ఉ॥ సింగనృపాలమౌళికిని శ్రీతిలకం బగు వెంకమాంబకున్ । గాంగ తరంగ కీర్తులు జగన్నుమూర్తులు గల్గి రార్యనీతిం గుదురైన వేంకటపతి క్షితినాథుడు నారసింహుడున్.

సదరుపద్యములో నారసింహుడను ప్రయోగముగలదు.

శేషధర్మము:— 15వ పుట. సీ॥ కాయజగురుభక్తిఘనుడు రాయపరాజు గుణనిధానము పెదకొండశౌరి క్ర్రూరవైరి బలాంతకుడు పుట్టకొండయ్య పౌరుషగుణహారి పేర నృపతి మదనసౌందర్యుడు పెదవేంకటఘనుండు విజయతుల్యుడు చినవెంకటాద్రి సదసత్పరిజ్ఞాత పెదయప్పభూపతి యొప్పుకుప్ప చిన్నప్పలన్న॥ అని కలదు. యీపద్యము రాజపదము కొందరికి కవిప్రయోగించుట మానినాడు. తర్వాత పద్యములలో కొందరికి రాజపదము చేర్చినాడు. కొందరికి చేర్చలేదు. ప్రస్తుతకాలమున సాధారణముగా రాజులు భట్టరాజులు తమ తెగవారితో తమ తెగవారు, ఒకరి నొకరు బిల్చుకొన్నప్పుడు కొందరికి రాజశబ్దము పేరుతుద చేర్చియు చేర్చకయు పిల్చుకొందురు. గాని యితర తెగలవారు వీరుభయ తెగలవారిలో నొకని బిల్చునపుడు పేరుతుద రాజశబ్దముంచి బిలుతురుగాన తమతమ తెగలో తమవారి తాము రాజపదము విడచి కొందరి బిలుచుట వాడుక యగుటను పూర్వకాలపు రాజులకు గూడా గ్రంథములయందు కొందర కట్లే యుండుటను భట్టరాజ కవిగారను అప్పప్పకవిగా రిట్లు వ్రాసిరి. జమీందారులు విద్వాంసులు నగు తిమ్మరాజుగారు శేషధర్మమున కవి కొందరికి రాజపదము వాడకుండుట వినియు సంస్కరించిగాని గ్రంథకర్త కృతినొందిన కర్తలగు భట్టరాజ కవిగారు తిమ్మరాజుగారు అంత అజ్ఞానులా?

భట్టరాజులకు రాజులకు ఋషిగోత్రములు గలవా?

అట్లయిన తమగ్రంథములయం దేల వాడలేదు. తమరు కృతి పొందిన గ్రంథములయం దేల వేయమని కోరలేదు.

ఐతరేయ బ్రాహ్మణము:— 34 అధ్యాయం. 7 కాం. 25 శ్లో॥ క్షత్రియులు యజ్ఞాదు లాచరించుటకు పురోహితులగు ఋషులగోత్రములే తమ గోత్రములుగా గైకొనిరి.

గోత్రప్రవరసంగ్రహము:— 12వ పుట. క్షత్రియులకు వైశ్యులకు పురోహితగోత్ర ప్రవరలేగాని స్వంతముగా లేవు. దీనిని బట్టి క్షత్రియులకు పురోహితులు మారుచుండిన గోత్రములు మారుచుండును గాన భట్టశబ్దము బిరుదముగల రాజులలో కవులగు రామరాజభూషణుడుగారు మూర్తిరాజుగారు అప్పప్పకవిగారు గోత్రములు తమ కుటుంబమువారికి ముందుమార్పుజెందిన చెందవచ్చుననియో అట్టి ఋశ్వితగోత్రము లిందుచేర్చరాదనియో లేక భారతాదిగ్రంథములరాజులు తమగోత్రముల నందరు పేర్కొనలేదనియో మానివేసి రనదగియున్నది.

రాజులు కృతికర్తలు రాజకవులు.

శేషధర్మమున పత్సవాయి తిమ్మరాజుగారు తమగోత్రమునం దెక్కించమనికోరలేదు. అందుచేవారిగోత్రమందుగానరాదు కవియొక్క గోత్రము శేషధర్మమున గలదు. పండిత శతావధాని పెన్మెత్స సత్యనారాయణరాజుగారు తాను రచించిన చంపకమాలిని పరిణయమున తన గోత్రము వ్రాయలేదు. ఇంతమాత్రమున భట్టరాజులు రాజులు గోత్రములు లేనివారని నిర్ణయింపదగునా? అంతమాత్రముచే రాజులు చతుర్థకులజులు భట్టరాజులు శూద్రులగుట తటస్థించునా?

భట్టరాజులు రాజులు తమగ్రంథములందు పురోహితులు మారుచుండిన గోత్రములు మారుచుండును. గాన గోత్రములు వ్రాసినను

వ్రాయకున్నను బాధలేదుగాని బ్రాహ్మణు లనువారు మాత్రము గోత్రములు మారక శాశ్వతముగా నుండును గనుక ముఖ్యముగా వారు తమ గ్రంథములందు వ్రాయతగినది. వ్రాయకున్న బ్రాహ్మణేతరుడుగా తెలుసుకొనుటకు కొంత వీలున్నది.

గోత్రముల విషయమై వఝ్ఝుల చినసీతారామస్వామిశాస్త్రిగారి వ్రాత నిజమా? తమరీ పత్రికలో రచించినట్లు శాస్త్రిగారు రచించినదియే నిజమయిన పాపము రాజులకెట్లు గోత్రములు వచ్చినవో వీరెంగరు కాబోలును. అందుచే వారట్లు ప్రశ్న చేసియుందురు. వీరును వీరివంటివారును వేయు ప్రతి ప్రశ్నలకు సమాధానము లివ్వకున్న అంతటితో భట్టరాజులు శూద్రులు కావలసినదేనా? వీరొక్క భట్టరాజకవులను మాత్రమే శ్రద్ధతో విమర్శించిరి గాని బ్రాహ్మణులనువారిలో కవులను విమర్శింపలేదు. అందుచే పాపము గోత్రముల సంగతి వారికంత తెలిసినదిగాదు, బ్రాహ్మణులను కవులు కొందరు గోత్రములు గ్రంథముల వ్రాయలేదు. వారిని గోత్రహీనులు శూద్రులు అని అనదగునా? మీవ్రాత ప్రకార మనవచ్చును. సంస్కృతగ్రంథములు రచించిన కవులు చాలామంది తమ గోత్రముల కులముల వ్రాయలేదు. అట్లే ఆంధ్రకవులు కొందరు తమ గోత్రముల కులముల గ్రంథముల వ్రాయులేదు. వారి నందరిని మీవ్రాతప్రకారము గోత్రహీనులు కులహీనులని యనదగునా? అనవచ్చును.

గోత్రప్రవరసంగ్రహము:— బ్రాహ్మణులకు గోత్రము లేనామమున్న అనామఋషి సంతతివారని అర్థము. లేక ఆఋషి మూలపురుషుడుగా గలవాడని యర్థము. అని యున్నది. గాన బ్రాహ్మణులనువారు ముఖ్యముగా గోత్రము లెన్నియిక్కట్లు వచ్చిన మారవు. గాన తమ గ్రంథముల వ్రాయదగినది. బ్రాహ్మణుల మనువారు మాత్రము నన్నయభట్టాదులు తమగోత్రకులముల తమ గ్రంథముల వ్రాసి

రి. వారినెవ్వరు నేమనలేదు. గాని అటు గోత్రకులములు వేయనివారు చాలామంది కవులుగలరు. వారిలో కొందరిని పేర్కొనుచున్నాను.

అల్లసాని పెద్దనకవి. మనుచరిత్రకర్త. వీరిజాతి ఏది?

పెద్దనకవిని కొందరు నియోగియనియు కొందరు వైదికియనియు కొందరు బ్రాహ్మణుడనియు చరిత్రల పీఠికల వ్రాసిరి. వాదములుచేసిరి. ఏఆధారముల బట్టి యీవిచిత్రపండితులు వాదించిరో పీఠికల చరిత్రలవ్రాసిరో మహాద్భుతముగా నున్నది. ఈకవి నియోగిని కాని వైదికినిగాని ఆచార్యుడనిగాని బ్రాహ్మణుడనిగాని క్షత్రియుడనిగాని గాని లేక తనకుల మిదియని గాని తనగోత్ర మిదియనిగాని తాను వ్రాసిన మనుచరిత్రయందెందును వ్రాసియుండలేదు. తన తాతముత్తాతలనయిన పేర్కొనలేదు. తనతో సమానకవియు సమానవయస్కుడు కృష్ణరాయనికి కృతియిచ్చిన పారిజాతాపహరణ గ్రంధకర్తయగు నంది తిమ్మన్నగారు తనగోత్రాదులు తెల్పియుండ యీమహాకవిగోత్రకులములు తెలుపకుండుట కెట్టి కారణమో వూహింపభరముగానున్నది మనుచరిత్ర గద్యలో నిట్లున్నది. ,,నందవరపుర వంశోత్తంస శఠగోపతాపసప్రసాదాసాదిత చతుర్విధ కవితామతల్లి కల్లసాని చొక్కయామాత్యపుత్ర పెద్దనార్యప్రణీతంబైన యనియున్నది.

నందవరపుర వంశశ్రేష్టుడగు శఠగోపయతిగారి దయచే నాల్గు విధముల కవిత్వము చెప్పువాడననియు చొక్కయామాత్యునకు కుమారుడననియు తన[illegible]ను పెద్దనార్యుడనియు చెప్పినాడు. తండ్రియొక్క పేరుతుద అమాత్య నామముండుటబట్టి ఇది నియోగుల పేరుతుద నుండువాడుకగా నున్నదని పెదన్నగారిని వీరేశలింగము పంతులుగారు మొదలగువారు నియోగియని చరిత్రాదుల వ్రాసిరిగాని జాతివ్రాయకుండుటను ఏజాతియో నిర్ణయింపదగును. శూద్రులిట్టి గ్రంధమువ్రాయ

గలరా అని నియోగి అన్నారు గాని అల్లసానిగృనామము మాత్రమందు చేర్చబడి యున్నది. అల్లసానివారు శూద్రులలో నుండగూడదనియున్నదా? పైన నందవరపుర వంశోత్తముడగు శఠగోపయతి దయచే శూద్రుడను సంస్కృతాంధ్రాదిభాషలునేర్చి కవిత్వశక్తి సంపాదించితినట దోసమా? యతి దయవల్ల శూద్రులాధిఖ్యత గలవారగుదు రనునుట క్రొత్తదియా? యతులు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులలో పూర్వమున్నట్లు గలరు. ఇచ్చట నందవరపుర వంశోత్తముడగు శఠగోప యతి బ్రాహ్మణుడే యలవగును. క్షత్రియుడు వైశ్యుడు అని వాదించి వాదింపవచ్చును. శూద్రుల గ్రంథముల గోత్రములు చేసినను వేయకున్నను అంత బాధయుండదుగదా. అట్లేయున్నది. యింతగ్రంథమువ్రాసిన పెద్దనకవి తన జాతివర్ణన మెచ్చోనయిన యీగ్రంథమున వ్రాసియున్నాడా? తన గోసూత్రములుల వ్రాసినాడా? తన తాతముత్తాతలనయిన వర్ణించినాడా? యేదియులేదు. లేకపోయినను నియోగి యని వ్రాసిరి. అమాత్యశబ్దము. నొకదానినిజూచి నియోగియని నిర్ణయింపవచ్చునా? అమాత్యపదవి పూర్వరాజకీయముల ప్రస్తుతము రాజకీయమున తహస్సిల్‌దారు కలెక్టరు మొదలగు పదవుల వంటిది. యేజాతివారయిన దానికి తగిన విద్య నేర్చినవారి కొసంగబడును. అమాత్యశబ్దము ఒక నియోగుల కున్నదన్నమాటయేమి శూద్రులలో మాత్ర ముండగూడదా? ప్రస్తుతము రెడ్డినాయుడుగారు మొదలగువారు అమాత్యపదవుల నందియుండలేదా? పూర్వము మాత్ర మాపదవి నొందినవారు శూద్రులలో నుండగూడదా? ద్వాపరమున శూద్రులలో మంత్రు లున్నట్లు గలదు.

దేవీభాగవతము ద్వితీయస్కంధము 22 పుట. సీ॥ అంతట భీష్ముని యనుమతి పాండురాజేలె రాష్ట్రంబు నిరీతికముగ॥

వినుడు మేధావియగా విదురుండు మంత్రిత్వ మొనసి మంత్రము

నిర్వహించుచుండె గాన శూద్రులలోను మంత్రిపదవులను రాజులు శూద్రుల కిచ్చుట వాడుకయని దీనివల్ల తెలినది. మనుష్యులకు జాతి భేదము లెట్లు కలిగినవి యనుటలో యీక్రింది గ్రంథ మిట్లు చెప్పచున్నది.

యీగ్రంథము ప్రత్యేకించి పూర్వ రాజకీయపాలన దెల్పునాటిలో శ్రేష్టమయినది.

శుక్రనీతి:— శ్లో॥ నజాత్యా బ్రాహ్మణశ్చాత్ర క్షత్రియో వైశ్యయేవచ నశూద్రోనచ వైమ్లేచ్ఛో భేదితాగుణకర్మభిః॥ జన్మమున బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర మ్లేచ్ఛులని భేదింపబడలేదు. గుణ కర్మములచే భేదమయినది.

శుక్రనీతి:—పుట41. శ్లో॥ దేశకాల ప్రవిజ్ఞాతాహ్యమాత్య యితికద్యతే ॥ దేశకాలజ్ఞాత యగువాని అమాత్యుడనిరి. యిదియొకపదవి. యీ అమాత్యపదవి గలవాడు దేశకాలజ్ఞాతయై యుండుట పనియై యున్నది. ఆ అమాత్యపదవి గలవాడు బ్రాహ్మణుడేనని వ్రాసిరా లేదు. ఏనరుడయినను అట్టి జ్ఞాతయై రాజకీయపదవి నందినవానిని అమాత్యుడనిరి. గాన శూద్రులకును అమాత్యపదము పేరుతుద నుండవచ్చును. అట్లు కాదు. అమాత్యశబ్దము ప్రతినియోగి పేరుతుద నుండుననుదురా? చొక్కయామాత్యపుత్ర పెద్దనార్య తండ్రికి అమాత్యశబ్దముంచి తన కార్యశబ్దము పేరుతుద పెద్దన చేర్చినాడు. ఆకవి వ్రాసిన వ్రాతలే ప్రధానములుగాని యితరులు ఊహ కల్పిత వ్రాతలు ప్రధానములు గావు. తన తండ్రి ఒకరాజువద్ద అమాత్యుడై ఆధిక్యత అమాత్యపాలన ఒక పద్యములోనైన వర్ణింపడా? అట్టి స్థితి లేదు గనుక వర్ణింపలేదు. చొక్కయామాత్య అని తల్లిదండ్రులు చిన్నతనమున నుంచిన పేరేమో! మరియు,

శుక్రనీతి:— 40 పుట. శ్లో॥ పురోధః ప్రథమం శ్రేష్టసర్వేభ్యో రాజ రాష్ట్రభృత్ తదనుస్యా ప్రతినిధిః ప్రధాన స్తదనంతరం సచివస్తత తఃప్రోక్తో మంత్రీతదనువోచ్యతే ప్రాడ్వివక స్తతః ప్రోక్తః పండిత స్తదనంతరం సుమంత్ర స్తత తఖ్యాతో హ్యమాత్యస్తుత తఃపరం దూతి స్తతః క్రమాదేతే పుర్వశ్రేష్టాయ థాగుణాః॥ పురోధసుడు, ప్రతినిధి, ప్రధానుడు సచివుడు, మంత్రి ప్రాడ్వివాక పండిత సుమంత్రి అమాత్య దూత వీరు వకరికన్న వకరు అధికులని పూర్వరాజకీయ పదవులు వర్ణించినాడు. ఇది ప్రస్తుతము మునసబు యిన్‌స్పెక్టరు మేజస్ట్రేటు తహశీలుదారు కలెక్టరు పదవులువలె నున్నది. అమాత్యపదవి వేరు మంత్రిపదవి వేరు.

శుక్రనీతి 43 పుట. శ్లో॥ అధికారేక్షమం దృష్ట్వా హ్యధికారే నియోజయేత్ అధికారమదంపీత్వా కోనముహ్యాత్ పునశ్చిరం దృష్వా తత్కార్యకౌశ లేతత ధాతంపరివర్త యేత్ । నాధికారం చిరందద్యాద్యస్మైకస్మై సదానృపః॥

అధికారమునకు తగినవానిని జూచి అధికారినిగా చేయతగినది. చిరకాలముంచిన అధికారమదము జెంది ఎవడు లంచాదుల జెందకుడనని భావము. గాన ఆ యధికారమునకు కౌశల్యుని కాఅధికారము యివ్వతగినది. అనగా అధికారుల బదిలీ చేయుచుండవలయును. అధికారము చిరకాల మొకనికి రాజొసంగరాదని యున్నది. యీరీతిగానే పూర్వరాజ్యపాలనమును ప్రస్తుతము బ్రిటిష్ పాలన జరుగుచున్నది. మరియు తండ్రికున్న అమాత్యశబ్దము నొక్కదానిని జూచి నియోగి యని నిశ్చయించుటకు తగిన ట్లున్నదేమో పండితు లూహింతురు గాక !

మనుచరిత్ర:— ప్రథమా ఆశ్వాసము॥ కం॥ హితుడవు చతుర వచోనిధి వతుల రాజాగమేతిహాసకదార్థ స్మృతియుతుండ వాంధ్రకవి

పితామహుఁడవు చాతుర్వర్ణ్యాలకు నిధివి।

పురాణములు ఆగమములు యితిహాసములు చదివినవాఁడ వని రాజన్నట్లు చెప్పుకొన్నాఁడు. కాని తాను వేదము చదివినట్లు చెప్పుకొనలేదు. ప్రస్తుతము నియోగుల దక్కుఁగా వేదమార్గ యుక్తులు గాని ఆగమమార్గ యుక్తులు గారు. తిక్కనసోమయాజి వేదము తనవారు చదివినట్లు చెప్పినారు.

ఔశనస్మృతి:— శ్లో॥ శూద్రాయాం విధినా విప్రజ్జాతః పారశవోమతః భద్రకాదీన్ సమాశ్రిత్య జీవేయుః పూతాకాస్స్మృతాః శివాద్యాగమవిద్యాద్యై స్తథాభండల వృత్తిభిః బ్రాహ్మణుడు వివాహమాడిన శూద్రకన్యయందు జనించినవాఁడు పారశవుఁ డనబడును. వీరినే పూతకులందురు. వీరికి శివాద్యాగమ విద్యాదులు చదువుట హక్కుగలదు. దానినిబట్టిచూడ పెద్దన మహాకవి ఆగమాదులు చదివినాననుట యందును గోత్రము వ్రాయకుండిన హేతువునను తాత ముత్తాతలనైన వర్ణింపని కారణమునను జాతియేదో తెల్పని కారణమునను యేజాతివానినిగా పెద్దనను నిర్ణయింపవచ్చునో ? అది పాఠకులకు పండితులకు విమర్శకులకు విడచుచున్నాను. ప్రస్తుతము బ్రాహ్మణులమని చెప్పుకొను వైఖానస పాంచరాత్ర వైష్ణవులలోను శివార్చకులలోను ఆగమాదులు చదువువారు కలరు. వీరికి ఋషిగోత్రములు కులనామములు గలవు. గాన వీరిలో నొకరనియున్న గోత్రకులముల పెద్దన వ్రాసినాఁడా ? తక్కువ జాతివాఁడే యగుటచే తన జాతినామము వ్రాయుట హైన్యమని యెంచి యేజాతినామము వ్రాయుట మానినాఁడని యెల్లరకు తెలియుచున్నది. గాని పూర్వమెందరు హైన్యముగా జన్మించి బ్రాహ్మణులుగా మారలేదా ? గాన పెద్దన యేజాతివాఁడయిన నేమి ?

మహాకవి. శాశ్వతకీర్తి సంపాదించిన యోగ్యుఁడు. కృష్ణదేవరాయలంతటి చక్రవర్తిచే మహాగౌరవము చెందినవాఁడు. ప్రస్తుతము జాతినామధారకుల కన్న అనేకకోట్ల మడుంగులు గొప్పవాఁడనదగియున్నది. వీరేశలింగము పంతులుగారు మొదలగువారు చరిత్రాదుల వీరిని నియోగియని వైదికబ్రాహ్మణుడని వ్రాసియున్నారు. వీరికి400 యేండ్ల క్రిందగతించిన పెద్దన తనచరిత్రాదుల వ్రాయునపుడు గతమునతనజాతి వ్రాయుట మనుచరిత్రలో మరచితినని వెంటనేవచ్చి నాజాతియిదియని స్వప్నమున గన్పడి చెప్పినాఁడేమోగాని పెద్దనమాత్రము తనజాతి మనుచరిత్రమున వ్రాయలేదు.

మార్కండేయ పురాణము, మారనమహాకవి జాతియేది ?

యీ మహాకవి నియోగియని పీఠికల చరిత్రల వ్రాసినారు. అది యథార్థము కానట్లున్నది. ఈకవి మృదుమధుర శైలిగలవాఁడు. మార్కండేయ పురాణము తెలిగించి ఆంధ్రదేశజుల కుపకారముచేసిన ధన్యుఁడు. అంత గ్రంథమువ్రాసిన మహాకవి తన గోత్రసూత్రములు గాని తలిదండ్రులనుగాని తన వంశవృక్షమున తాతముత్తాతలవరకయిన గలిగిన పేర్లుగాని పేర్కొనలేదు. కృతి శూద్రనాయకుఁడు నాగన్నగి విభునకిచ్చినాఁడు. సభవర్ణించుచు అందు వేదవేదాంగపారగులగు బ్రాహ్మణులు పౌరాణికులు కవులు గలరని వ్రాసినారు గాని తనజాతి వంశవృక్షము సంగతి యిసుమంతయు వ్రాయలేదు. కృతిపొందినవాఁడు కృతిరచించినవాఁడు శూద్రులని బాగుండదని కృతికర్త జాతి రచించి తన కులము రచింపక యుండుట ద్విజుఁడుగాఁడని తోచుచున్నది. తిక్కనసోమయాజివద్ద విద్యనేర్చి కవిత్వము చెప్పితినని రచించినాఁడు. అయితే బ్రాహ్మణులవద్ద శూద్రులు చదువగూడదా ?

మార్కండేయపురాణము గద్య యిది శ్రీమదుభయకవిమిత

తిక్కనసోమయాజి ప్రసాదలబ్ధ సరస్వతీపాత్రి తిక్కనామాత్యపుత్ర మారన నామధేయ ప్రణీతమని యున్నది. తండ్రి పేరుతుద అమాత్యశబ్ద ముండుటచే యీమహాకవిని నియోగియని గ్రంథముల పీఠికల చరిత్రల వ్రాసియున్నారు.

శూద్రజాతియందు యిట్టికవు లున్నా రన్నవారి కాధిక్యము గలుగునని అసూయతచే జాతి వ్రాయనివారి నందరిని తా మెరుగునట్లు చరిత్రకారులు నియోగి బ్రాహ్మణుడని బ్రాహ్మణుడని జాతివ్రాయు పట్ల కులము నిర్ణయించినారు. గాని సందేహ మిసుమంతయు జూప రయిరి. కొందరు విమర్శకులు కులము వ్రాయని కవులజాతి నిర్ణయించుటలో నియోగియని యూహింపదగు. యిట్లు సందేహముంచి వ్రాసిరి. కులము వ్రాయనివారిపట్ల యిదియా? అదియా? అని సందేహముంచి వ్రాయుట ధర్మము. గాని యెన్నడో గతించినవారి విషయమై తా మెరింగినట్లు యీజాతి అని నిశ్చయము చేయుట యెంతకష్టమో పండితులకే తెలియును. అల్లసాని వారని పెద్దన్న తన గృహనామము నైన పేర్కొనియె గాని యీమారనకవి తన గృహనామమునైన జాతి గోత్రములతోబాటు పేర్కొనలేదు. శూద్రుల నెంతో అధికత పొగడి వర్ణించియున్నాడు.

క॥ ఆ రాజీవజముఖ బా
హూరుపదంబుల జనించిరా గి బ్రాహ్మణ ధా
త్రీరమణ వైశ్య శూద్రులు
భూరిగుణోన్నతులగణ్య పుణ్యచరిత్రుల్॥

అని నాలుగు వర్ణముల ముందు వర్ణించి, యిట్లావిర్భవించిన చతుర్వర్ణములందు,

మ॥ అమలంబుల్ ద్విజరాజవర్ధనము మర్యాదాన్వితంబుల్ గుణో
త్తమరత్నంబు ననంతభోగ మహిమోదారంబులు గాంభీర్య

ధుర్యము శ్రీజన్మగృహంబునై శుభయుతంబై యాచతుర్థాన్వయం
బమృతాంభోనిధిమాడ్కి నుర్విగనుబొల్పారున్ జనస్తుత్యమై॥

చూడుడు! శూద్రకులము నెంత యెక్కుడుగా వర్ణించియున్నాడో వర్ణనలతోనే జాతి నిర్ణయించువారు వీరిని శూద్రుడనక యుందురా?

యిమ్మహాకవి కులగోత్ర గృహనామములు వ్రాయలేదు. గాన వీనిని యేజాతివానినిగా నెంచదగినదో పాఠకులకు న్యాయ విమర్శకులకు పండితులకు వదలివేయుచున్నాను. యిట్టివారు గతాంధ్రమహాకవులలోను సంస్కృత కవులలోను చాలమంది గలరు. వారి నందరిని చరిత్రకర్తలు బ్రాహ్మణులని వ్రాయుచున్నారు. యిట్టి గోత్ర కుల విహీనకవుల బ్రాహ్మణులని వ్రాసిన్ని యిటీవల చరిత్రకర్తల కెట్లు గోచరమయినదో తెలియకున్నది. వీరేశలింగం పంతులు మొదలగువారు కొంతమంది కవులజాతిని విమర్శించిరి. కొంతమంది కవుల జాతిని విమర్శింపలేదు. కులము వ్రాయనివారినికూడా బ్రాహ్మణులని వ్రాసిరి. తండ్రి పేరుతుద అమాత్యశబ్దమును చూచి నియోగియందురా? కుమారుని కేలలేదు? అట్టి అమాత్యపదవి వహించిన్ని తండ్రిని ఒక పద్యమున నయిన వర్ణింపడా? అది తలిదండ్రులు అమాత్యశబ్దముతో తిక్కనామాత్యయని పెట్టినపేరేమో? గ్రంథవిస్తరభీతిచే యిట్టి కులగోత్రములు విడిచిన మహాకవుల మరికొందర పేర్కొనుట విడచి తమజాతి గోత్ర నామము వర్ణించినవారిని పేర్కొందును.

జాతి వ్రాయనిచో గోత్రము వ్రాయనిచో శూద్రుడనదగునని యు లేక వ్రాసియున్నచో ఆయాజాతికి చెందినవాడనియు వఝుల చిన్నసీతారామస్వామి శాస్త్రిగారియొక్క మీయొక్క మీవంటివారియొక్క అభిప్రాయమై యున్నది. మీ యభిప్రాయప్రకారము బ్రాహ్మణోత్తము లిట్లు వ్రాసిరి.

నన్నయభట్టమహాకవి.

భారతము, ఆదిపర్వము. 2 పుట.

సీ॥ తనకుల బ్రాహ్మణు ననురక్తు నవిరళజపహోమ తత్పర విపుల శబ్దశాసను సంహితాభ్యాసు బ్రహ్మాండాది నానాపురాణ విజ్ఞానిరతు పాత్రు నాపస్తంబు సూత్రు ముద్గల గోత్రజాతు సద్వినుతావదాతచరితు॥ లోకజ్ఞు నుభయభాషాకావ్యరచనాభి శోభితు సత్ప్రతిభాభియోగు ॥ఆ॥ నిత్యసత్యవచన మత్యమరాధిప । చార్యు సుజను నన్నపార్యుజూచి । పరమ ధర్మవిదుడు వరచళుక్యాన్వయ । భరణు డిట్టులనియె గరుణతోడ॥

యీయన కవిత్రయములో మొదటివాడు. బ్రాహ్మణుడు. (తన కుల బ్రాహ్మణుడని ప్రయోగముండుటచే రాజరాజనరేంద్రునకు నన్నయభట్టు పురోహితుడనదగియున్నది.) ముద్గలగోత్రుడు ఆపస్తంభ సూత్రుడు సంస్కృతాంధ్రకావ్యములరచింపగల మహాకవి నారాయణభట్టు తనకు సహాధ్యాయుడును భారతము తాను వ్రాయుపట్ల తోడుగా నున్నాడని నన్నయ వ్రాసినాడు. నారాయణభట్టు ఆది కవి యని శాసనవాదము కలదు. గాని నారాయణభట్టు గ్రంథకర్త కాడని ఆయన రచించిన గ్రంథములు గానరాకుండుటచే మొదట కవిగాడని అనవలసి వచ్చుచున్నది. గాన నన్నయభట్టు ఆంధ్రకవులలో మొదటివాడు. సకలభాషా వాగనుశాసనుడన్న బిరుదు గన్నవాడు. ఆంధ్రకవులకు సంస్కృతమును తెనుగుకు మార్చ దారిజూపిన యోగ్యుడు. ప్రతికవియు తన కులాదుల వ్రాయవలెనని ఆంధ్రకవులకు మొదలనే దారిజూపిన పండితోత్తముడు. యిట్లుండ అల్లసాని పెద్దనమూరనాదులేలనో తమకులాదులవ్రాయలేదు. భారతధర్మము ఆంధ్రులకు వెల్లడిచేసిన లోకోపకారి, యిట్టివానికి కుల గోత్ర సూత్రనామములు లేవనివ్రాయుట కెట్టి మూర్ఖునకయిన చేయాడునే. ఈయన మార్గ మవలంబించిన కవులు కొందరు గలరు.

సరసయ్యమహాకవి. యామినీపూర్ణతిలక విలాసగ్రంథకర్త.

యీకవి బ్రాహ్మణుడు. బహు మృదుమధురశైలిని గ్రంథమును రచించిన మహాకవి. యామినీపూర్ణతిలక విలాసము గద్య.

యిది శ్రీరామచంద్ర గురుకటాక్షవీక్షణసంలబ్ధ సరసశృంగార రస ధారాధారవ[illegible]ధురీధురీణాంధ్రగీర్వాణ కవితవిలాస విచిత్రవిలసితాపస్తంభసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర చక్కపిళ్ళ కులసుధార్ణవరాకానిశాకర యశోదురంధర ధరామరవర్య రామనార్యపౌత్ర కామకవిపుత్ర సకల సజ్జనవిధేయ నరసయనామధేయ ప్రణీతమని యున్నది.

బ్రాహ్మణధర్మపరికారము రాజులవలెగాక తమకు శాశ్వతముగా గోత్రము లుండునని యెంచి గోత్ర సూత్ర జాతినామములువ్రాసిన బ్రాహ్మణ వర్యుడగు నన్నయ ప్రోవ త్రొక్కిన మహాపురుషుడు నన్నయభట్టు కన్న తాతతండ్రి నెక్కుడు వంశము వారిని కూడ కొంతవర్ణింప దగునని దారిజూపిన యోగ్యుడు. యీ మహాకవిది భారద్వాజగోత్రము. ఆపస్తంభసూత్రము చక్కపిళ్ళ గృహనామము బ్రాహ్మణకులము. రామయ్య తాత కామకవితండ్రి నరసయనామము గ్రామము. ఆగ్రంథము 3 పుట కంకణపురమన్నాడు. దానినే కడియమందురు, యిది ధవిళేశ్వరమువద్ద గలదు. యీకంకణపురము మరియొక చోటున్నదని వాదింపవచ్చును. గాని కవిపీఠికాపుర రాజగు రేచర్లగోత్రరావు వెంకటనీలాద్రిరాయ నృపతిచే సత్కారము చెందినాడని వ్రాసినాడు. గాన కడియమని చాలామంది యొప్పుకొనుచున్నారు. యిట్టి మహాకవిని బ్రాహ్మణుడు కాడని వ్రాయుటకు నొట్టికుయుక్తి వ్రాసిన వ్రాయువానికయిన అనగా రావణుడేయోగ్యుడు రాముడు చెడ్డవాడు. ధర్మరాజు అధర్మమార్గస్థుడు, దుర్యోధనుడు ధర్మమార్గస్థుడని వ్రాయగలవారికయిన చేయిఆడునే?

కులము వ్రాయుటమాని గోత్రగృహనామములు వ్రాసినంత వారి జాతి యిదియని నిర్ణయముచేయ వీలగునా? శూద్రులకు మాత్రము ఋషిగోత్రములు లేవా?

ఆంధ్రదేశమున శూద్రులలోను ఋషిగోత్రములు కలవారు గలరు. క్షత్రియవైశ్యులకు ఋషిగోత్రములు గలవు. మొత్తమున ఋషిగోత్రములు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులకు గలవు.

క్షత్రియులలో అమాత్యపదవుల నందినవారు లేరా?

భాగవతము. 5 స్కంధము. 376 పుట.

ఋషభుడను రాజు తనకుమాళ్ళలో 9 గురిని రాజులుచేసి తన కుమాళ్ళ 9 గురను ప్రధానులుగ జేసినట్లు గలదు.

భారతము. ఉద్యోగపర్వము. 1 ఆశ్వా 176 పుట.

కం॥ సత్యసరస్వతి వగు మా
చిత్త్యవిశారదము నీదు చిత్తము నియమా
దాత్యంబు మెరయ నాకు నా
మాత్యుడవై పూనినడుపు మత్సైన్యంబున్॥

అని దుర్యోధనుండన శల్యుం డంగీకరించె. దీనినిం బట్టి పూర్వమందు రాజులలో అమాత్యాది పదవులు వహించినవా రున్నారని తెలియుచున్నది.

పెనుమత్స భూపయ్యగారు లేక భూపతిరాజుగారు మొగలతుర్రిను క్షత్రియసంస్థానమున మంత్రిగానుండినట్లు యెక్కువ వాడుకగలదు. ఎక్కువ విమర్శచేసిన్ని సంస్థానమున యట్టి రికార్డు దొరికవచ్చును.

పెనుమెత్స జగన్నాథరాజుగారు విజయనగరమున దివానుగారైనటు అనగా మంత్రిపదవి నందినట్లు కృష్ణాగోదావరిజిల్లాల రాజపుత్ర

సమాజమునందు భూపతిరాజు బంగార్రాజుగారిచే చదువబడిన అధ్యక్షోపన్యాసమంసా గలదు. ఆచిన్నబుక్కు ఏలూరులో అచ్చుపడినది.

ఆంధ్రపదాకరము అను ఆంధ్రనిఘంటువు యిది శ్రీజాత్యాడ పూసపాటి వీరపరాజు దక్షిణకవాట దుగరాజాబహద్దరుగారిచే రచింపబడినది. అందు, ఉ॥ తమ్ములలో సహోదరప్రధానులలోన ప్రధానమిత్రువ । ర్గమ్ములలో సుహృత్ వర॥ అని వాడబడియున్నది. గ్రంథకర్తగారిది నాగేశ్వగోత్రమని కలదు. నిఘంటువు చాలా మృదుమధురశైల పద్యములలో రచింపబడినది.

వైశ్యులలో అమాత్యాదిపదవులందినవారు లేరా?

విక్రమార్కుని కాలములో భట్టి అను వైశ్యుడు మంత్రిపదవి నొందినట్లు గలదు. గాన వైశ్యులలోను అమాత్యాది పదవులు నొందినవారును గలరు. ప్రస్తుతము తహాశీల్దారు కలెక్టరు మొదలగు పదములు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రు లందరిలోను కొందరు పొందినట్లే పూర్వమును మంత్రి ప్రధాన అమాత్యాది పదవులు అన్ని జాతులు పొందిరి. నేడును పొందుచున్నారు. ముందుగూడ పొందగలరు.

గోత్రము గ్రంథమున వ్రాసినంతనే కులనామము తెలియునా?

జాతినామము వ్రాయనిచో ఋషిగోత్రము లందరికి యుండుటచే ఒక్కగోత్రము వ్రాసినంతనే యేజాతివాడని నిర్ణయింపదగును? బ్రాహ్మణులకు మాత్రము శాశ్వతగోత్రములు క్షత్రియాదులకు అశాశ్వతగోత్రములు గాన వారు గోత్రములు వ్రాసిన్ని వ్రాయవచ్చును. మానిన మానవచ్చును. గాని కులనామము వ్రాయుటచే నందరి కీకులజుడని తెల్పియును. అన్నిజాతులవారు గోత్రములు వ్రాయకపోయినను కులములు వ్రాయుటచే నీజాతివాడని తెలియదగును.

శంభుదాసుడను యఱ్ఱన మహాకవి.

యీమహాకవి భారతారణ్యపర్వశేషమును హరివంశము నృసింహపురాణము వ్రాసి యశస్సుగొన్నాడు. యిట్టివాడు తన గోత్రమే గాని కులవర్ణన నన్నయాదులవలె వ్రాయలేదు. వేమన జననాథునకు హరివంశము కృతియిచ్చి అందు రాజు తన్నిట్లన్నాడని గలదు.

హరివంశము:— కం॥ అంబుజభవ నిభుడును బో । తాంబా విభుడనగు సూరనార్యుని సుతు ॥ నన్నుం బూజిత ధూర్జటిచరణాం బుజు శ్రీవత్సగోత్రు నంచిత చరితున్ ।

ఈగ్రంథ గద్యలో యెఱ్ఱయనామ మని గలదు. యీకవిచే రచింపబడిన నృసింహపురాణమున అపస్తంభసూత్రము చెప్పి గద్యలో యఱ్ఱయనామధేయ మన్నాడు. రెండుగ్రంథముల సూర్యనార్యుని సుతుడనని కలదు గాని హరివంశ గద్యలో సూర్యనారాయణసుకవి సంభవుడనియు నృసింహపురాణ గద్యలో సూర్యసుకవి సంభవుడనియు గలదు. అట్టి తేడానుంచి యోగ్యవిమర్శకులు చర్చచేయరు. గాని పేర్లకుపేర్లు మార్చి బిరుదములుగానో యెవరో క్రొత్తపేరు పెట్టినారని వాదించు విమర్శకులకు మాత్రము సూరనార్య సూర్యనారాయణ అను నామభేద ముండుటచే తమ యిష్టము వచ్చినట్టు వ్రాయుటకు కొద్ది లోటు గలదు. యీయన రామాయణముగూడా రచించినాడందురు. అదిమాత్రము గానరాదు. యీమహాకవిది శ్రీవత్సగోత్రము. ఆపస్తంభసూత్రము. తండ్రి సూరయ. తల్లి పోతాంబ. పేరు యెఱ్ఱయ అని గలదు. గాని జాతికి మాత్రము బ్రాహ్మణుడనిగాని క్షత్రియాదులలోనివాడ ననిగాని వ్రాసియుండలేదు. గృహనామము సహితము వ్రాయలేదు. చరిత్రాదు లీమహాకవి నియోగియని వ్రాసిరి. నియోగియే అయిన నియోగినని యేల యింకొకపద్యములో వ్రాయకుండును ఆంధ్రదేశమున గృహనామములు లేనివారు సర్వజాతులలోను లేరు.

అట్టిది గృహనామము వీరికి లేదనవలసి వచ్చుచున్నది. మరియు ఇన్ని సద్గ్రంథములు వ్రాసి ప్రసిద్ధిచెంది రాజపూజ్యత గొన్న మహాకవి ఏలనో తనజాతి నామము వ్రాయలేదు. గాన యీకవిజాతి నిర్ణయము న్యాయవిమర్శకులకు పండితులకు పాఠకులకు వదలుచున్నాను.

సింగళసూరకవి.

రాఘవపాండవీయము:— సీ॥ శోభితాపస్తంభసూత్రు గౌతమ గోత్రు సుచరితు పింగళి సూరకవి పౌత్రు నన్నపరతిభావ దౌహిత్రు నమరధీమణికి నబ్బమకును బుత్రు ననుజన్ములైనట్టి యమలన యఱ్ఱనార్యులు భక్తి సేవింప నలరువాని సత్కావ్యరచనా విశారదుం డగువాని సూరన నామవిశ్రుతి నన్ను ॥ఆ॥ బ్రియము సంధిలంగ బిలిపించి బహు వస్త్రభూషణాది దానముల కరంబు సంతసంబొనర్చి యంతయు గారవ మెసగ మధురపణితి నిట్టులనియె.

గద్యలో తన తండ్రిపేరు తనపేరు గలదు. ఈగ్రంథమునుబట్టి చూడ యీమహాకవిది గౌతమగోత్రము. ఆపస్తంభసూత్రము పింగళి గృహనామము అమరయార్యుడు తండ్రి సూరన తననామముపై యఱ్ఱనమహాకవివలె గృహనామము వదలలేదుగాని జాతి యేదియో వ్రాయలేదు. గాన వీని జాతినిర్ణయము పాఠక పండిత విమర్శకులకు వదలివేయుచున్నాను.

బమ్మెర పోతరాజమహాకవి.

భాగవతము:— సీ॥ కౌండిన్యసగోత్ర సంకలితు డాపస్తంభసూత్రుండు పుణ్యుండు సుభగుడయిన భీమనమంత్రికి ప్రియపుత్రుడన్నయ కల[illegible]తద్భార్య గౌరమాంబ కమలాప్తవరమున గనియె సోమనమంత్రి వల్లభ మల్లమవారి తనయు డెల్లన యతనికి నిల్లాలు మాచమవారి పుత్రుడు వంశవర్ధనుండు॥

ఆ॥ లలితమూర్తి బహుకళానిధి కేసనదాన మానసీతిధనుడు
ఘనుడు తనకు లక్కమాంబ ధర్మగేహినిగాగ మనియె శైవశాస్త్రమ
తము గనియె॥

ఉ॥ బమ్మెర కేసయ లక్కసానికిన్ . . .

కం॥ ఆమానినికిం బుట్టితి మేమిరువుర మగ్రజాతు డీశ్వరసేవా
కాముడు తిప్పన పోతన । నామవ్యక్తుండ సాధునయయుక్తుండన్॥

ఉ॥ బమ్మెర పోతరాజొకడు భాగవతం జగద్ధితంబుగాన్॥

యీపోతన మహాకవి మహాభక్తుండు భక్తిమార్గమును సంస్కృత భాగవతము దెనిగించి ఆంధ్రలోకమునకు మహోపకార మొనరించిన ఘనుడు. కౌండిన్యసగోత్రుడు. ఆపస్తంభసూత్రుడు తండ్రి కేసన తల్లి లక్కమాంబ. ఆంధ్రకవియు బ్రాహ్మణుడగు నన్నయభట్టు దారి చూపినను అన్నియు వర్ణించి తనజాతి యిదియని యీగ్రంధమున వ్రాయలేదు. వీరి వంశవృక్షమున యిద్దరుపేర్లతుద మాత్రము మంత్రిపద మున్నది. ఇతరులకు లేదు. అవి తల్లిదండ్రులు పెట్టిన పేర్లేమో కాని కేవలము మంత్రులయినవారి ఆధిక్యత యిసుమంతయు ఈ గ్రంధములో వ్రాయకుండునా? యితర జాతులలోను యీగోత్రస్థులు గలరు. మహాభక్తులు గలరు. గోత్రసూత్రములు వ్రాసి జాతివ్రాయనినాడు గోత్రసూత్రము లొక్క బ్రాహ్మణులకు క్షత్రియులకేగాని యితరుల కుండరాదని ధర్మసూత్రము లున్ననాడు బ్రాహ్మణుడనియో రాజనియో చెప్పవచ్చును. బ్రాహ్మణులకే గోత్రాదు లుండదగును. క్షత్రియాదుల కుండరాదను ధర్మసూత్రములు ౨ అట్టితరి జాతివ్రాయ గోత్రాదుల వ్రాసినంత బ్రాహ్మణు డనదగునుగాని అట్టివి లేవు.

1922 సం॥రం వావిళ్ళవారి ప్రెస్‌లో అచ్చుపడిన భాగవతపీఠిక శతావధానులగు శేషాద్రిరమణకవులు వ్రాసిన భాగవతమును విమర్శించినారు. పీఠిక 2వ పుట అమాత్యశబ్ద ముండుటచే నీతడు నియోగి

బ్రాహ్మణుడని యూహింపదగును. అని సందేహముతో చెప్పిరి. న్యాయవిమర్శకులగుట యదార్థమే వ్రాసిరి. గాని భాగవతమున పోతరాజొకడు అని రాజశబ్దప్రయోగమును మరిగొకచోట పోతనామవ్యక్తుండ అనియు గద్యలో పోతనామాత్య అనియు వ్రాసినాడు. పోతనామవ్యక్తుండ అను ప్రయోగముచే పోతన యనియే నామమని నాయభిప్రాయము, అమాత్యశబ్దమునకు మంత్రి చుట్టము స్నేహితుడు అర్థము గలదు. గాన పోతన మహాభక్తిమార్గమును బోధించెడి భాగవతము రచించెను గాన ఆమహనీయుడు ఆంధ్రదేశమునకు బంధువు లేక స్నేహితుడు అని తెలియుటకై అమాత్యశబ్దము పేరుతుద వహించినాడని కొందరందురు. పై నిరువురకు మంత్రిశబ్దముండుట నియోగియందురా? శూద్రులలో మాత్రము మంత్రులు లేరా? యిందరిట్లూహించకుండా నియోగి బ్రాహ్మణుడని వ్రాసిన నీప్రశ్నలువేయుటకు వీలుండదుగదా? ఒకరాజువద్ద అమాత్యపదవి యీయన పొందలేదు. దారిద్ర్యము అనుభవించినాడు. మహాభక్తుడు గాన ఆంధ్రదేశమునకు బంధువనియే అమాత్యశబ్దమున కర్థముచెప్పుట బాగుండునని కొందరందురు. యేజాతివాడయిన నేమి మహాకవి భక్తి గ్రంధమును తెలిగించి ఆంధ్రదేశమునకు మహోపకార మొనరించినాడు. యిట్టివాని జాతి నిర్ణయించుట యోగ్యవిమర్శక పాఠక పండితులకు వదలివేయుచున్నాను.

యీవిధముగా బ్రాహ్మణులను తెగలోని కవులని యెన్నబడిన వారిలో జాతివ్రాయనివారు జాతియు గోత్రములు వ్రాయనివారు, గోత్రములు వ్రాసి జాతి గృహనామములు వ్రాయనివారు జాతిగోత్రములు వ్రాయక గృహనామములు వ్రాసినవారు చాలామంది గలరు, వీరేశలింగం పంతులుగారు మొదలగు చరిత్రకర్తలు వీరినందరి బ్రాహ్మణులనియో నియోగియనియో వ్రాసిరి గాని అవి విమర్శించినచో

యెల్లరికు అందుల న్యాయాన్యాయములు తెలియును. కొందరికి మంత్రి అమాత్యశబ్దములు పేర్లుతుద నున్నంత జాతి వ్రాయకపోయినను నియోగియని వ్రాయవచ్చునా? ఆపదవులు నియోగుల కిమ్మని యే గ్రంథములనైన గలదా?

మంత్రిపదవికి బ్రాహ్మణుడే యర్హుడా?

మంత్రిశబ్దము పేర్లుతుద నున్నవారు బ్రాహ్మణులు గారా?

మనుస్మృతి:— మౌలాంఛాస్త్రవిదః శూరాల్లబ్ధలక్ష్యాన్ కులోద్భవాన్ సచివాన్ సప్తచాష్టౌవా ప్రకుర్వీత పరీక్షితాన్॥ శాస్త్రవిదులు శూరులు మంచికులజులు అగువారిని 7 గురు లేక 8 గురుని సచివ పదవికి నిర్ణయింపదగినది. మనుస్మృతి సచివపదవి బ్రాహ్మణునకే యివ్వమనలేదు. యేజాతివాడయినను అట్టి గుణవంతున కివ్వమని స్మృతి కారుని అభిప్రాయము. శుక్రనీతిలో యిట్లే చెప్పినాడు.

శ్లో॥ తేషాం స్వస్వమభిప్రాయ ముపలభ్య పృథక్ పృథక్ సమస్తానాంచ కార్యేషు విదధ్యాద్ధిత మాత్మనః॥ యిందరి అభిప్రాయము ను నేకీభవించి సర్వకార్యములు చేయదగినది. పైన సచివులు శూరులుగా నుండదగునని యున్నది. ధర్మశాస్త్రవిదులు విశుద్ధాన్వయులు శూద్రులలో కలరుగాని శూరత శూద్రులకు కలదాయన్న ఆత్మశూరత్వము కలవారు బ్రాహ్మణులు ఆత్మశూరత్వము శూరత్వము గలవారు రాజులు గలరు అట్లే శూరత్వము శూద్రులకును చెప్పబడినది.

వ్యాసస్మృతి:— శతేషుజాయతే శూరః సహస్రేషు చపండితః వక్తాశతసహస్రేషు దాతా భవతివానవా। యింద్రియాణాం జయో శూరో ధర్మంచరతిపండితః హితప్రాయోక్తిభిర్వక్తా దాతా సన్మానదానతః నరణేవిజయాచ్ఛూరోऽధ్యయనాన్నచ పండితః నవక్తావాక్పటుత్వేన నదాతా చార్థదానతః॥

యిందు యింద్రియజయముగలవాడే శూరుడనియు యుద్ధవిజయము గలవాడు శూరుడు గాడనియు చెప్పబడినది. మరియు సర్వజాతులవారికి యింద్రియవిజయము ముఖ్యమని స్మృత్యాదులలో గలదు. మరియు నూటికి ఒక శూరుడుబయలుదేరును గాన లోకమున బయలుదేరిన మనుష్యులందరు శూరులు గారు గాన మంత్రికి శూరత్వ ముండవలెననుటయు ఒక ఆధిక్యతయే యైయున్నది.

దక్షస్మృతి:— బలేనపర రాష్ట్రాణి గృహ్ణాచ్ఛూరస్తు నోచ్యతే జితో యేనేంద్రియ గ్రామః సశూర కథ్యతే బుధైః॥ బలముచే పర రాష్ట్రములు జయించువాడు శూరుడనబడడు. తనయందు గల యింద్రియగ్రామమును జయించినవాడు శూరుడనబడును.

అమరము, క్షత్రియవర్గః— ద్రవిణంతరస్సహోబల శౌర్యాణి స్థామశుష్మంచ శక్తిః॥ పరాక్రమ పరాక్రమము బలము శక్తి ద్రవిణాదులు శౌర్యము సమానార్థము శూరునిభావమే శౌర్యము.

శ్లో॥ శూరో వీరశ్చ విక్రాంత॥ శూరుడు వీరుడు విక్రాంతుడు సమానార్థములుగా వాడినాడు. శూరత్వము రాజులకేగాక శూద్రులకు గలదు.

శుక్రనీతి:— ద్విజసేవార్చనరతాః శూరాః శాంతా జితేంద్రియాః సీరకాష్ఠతృణవహాస్తే నీచాః శూద్రసంజ్ఞకాః॥ శూరత్వము శాంతము జితేంద్రియత్వము అనగా పై దక్షస్మృతిలో జెప్పిన ఆత్మశూరత్వము శూద్రులకు గలదు. యిందు నీచాః పదము హీనులని యిచ్చోట అర్థము కాదు. పై వర్ణములకన్న తక్కువవారు అని పండితులకు తెలియని సంగతికాదు. గాన సచివపదవులు వారు వీరని నిర్ణయించక శుక్రనీతిలో నున్నట్లే చెప్పెను. సచివ పదవి శూద్రుని నొసంగిన దోసములేదని అభిప్రాయము.

మనుస్మృతి:—సర్వేషాంతు విశిష్టేన బ్రాహ్మణేనవిపశ్చితా మంత్రయేత్ పరమం మంత్రిం రాజాషాడ్గుణ సంయుతః॥ అందరిలోను మంత్రిపదవి విద్వాంసుడగు బ్రాహ్మణునికి రాజివ్వతగినదని అభిప్రాయము. ఈశ్లోకమున బ్రాహ్మణుడని మనుస్మృతికారుడు ప్రయోగించుట మనుజాలలో విశిష్టబ్రాహ్మణత్వము గలవాడు యోగ్యుడు గాన వానికి మంత్రిపదవి యిమ్మనెను కాని యీ యీస్మృష్టులలో బ్రాహ్మణుడన లేదు. యెట్లు జనించినను గుణకర్మములచే బ్రాహ్మణులనువారికన లేదు. బ్రాహ్మణున కిమ్మనెను. అనేక సృష్టులలో బ్రాహ్మణులు జనించినటు హైన్యముగా జనించి గుణకర్మములచే బ్రాహ్మణులయినట్టు మనుస్మృకర్తకు తెలియని సంగతికాదు.

సృష్టులు బ్రాహ్మణ క్షత్రియాదుల పుట్టుక.

విష్ణుసృష్టి:— బ్రహ్మముఖాదులసృష్టి, బ్రహ్మమనోసృష్టి, కృత్స్నమదుడను రాజర్షిసృష్టి, భార్గవరార్షిసృష్టి, చిత్రసృష్టి, (కప్ప కుండ మొదలగు వాటియందు జన్మించుట) భృగుమహాఋషిసృష్టి, మనుసృష్టి, విశ్వామిత్రుడను రాజర్షి సృష్టి, గార్గ్యుడను రాజర్షిసృష్టి ఋషభరాజర్షిసృష్టి అగ్నివేశుండను రాజర్షిసృష్టి మొదలగు సృష్టులలో బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులు బ్రాహ్మణ క్షత్రియులు బ్రాహ్మణులు జనించినట్లు హిందూముస్లిం పత్రికలో నావ్యాసమును చూపియున్నాను.

విశ్వామిత్రసృష్టి.

యితడు మొదట రాజు. తపముచే బ్రాహ్మణుడై గోత్రకర్తయయ్యె. కౌశకగోత్రము బ్రాహ్మణుల మనువారిలో రాజులలోను గలదు. బ్రాహ్మణులకు గోత్రార్థము వారి కేగోత్రము గలదో ఆగోత్ర నామఋషి సంతతివారని యర్థము. రాజులకు ఆగోత్ర

నామఋషి పురోహితుడని యర్థము. ఆవిశ్వామిత్రునకే రాజుగాను న్నప్పుడు పుత్రులు గలిగిరి. వారందరు క్షత్రియులు. తపముచే బ్రాహ్మణత్వము పొందిన తర్వాత గలిగినవారు ఇద్దొకరికే బ్రాహ్మణులుక్షత్రియులు కాదనువారు కలరా ?

గార్గ్యుడను చంద్రవంశపు రాజర్షి సృష్టి.

బ్రహ్మాండపురాణము:— 692 పుట. వేణిహోత్రుండు గార్గ్యుని కనియె. అతని కులంబున బ్రాహ్మణ క్షత్రియులు గలిగిరి అని యున్నది.

భాగవతము, 5 స్కంధము, 9 స్కంధమున ఋషభరాజర్షికి బ్రాహ్మణ క్షత్రియులు కలిగి టను అగ్నివేశుడను రాజర్షివల్ల అగ్నివేశ్యాయనంబను బ్రాహ్మణకులము గలిగెనని కలదు.

గుణకర్మములచే బ్రాహ్మణత్వము గల్గుట.

తొల్లి రాజులు బ్రాహ్మణులు కాలేదా ? నేడు కాగూడదా ?

బ్రహ్మాండపురాణము:— 686 పుట. గీ॥ తపము బలిమిని క్షత్రియుల్ ధరణిసురత నొందజాలిరి విందు మిట్లొప్పననుచు॥ అని యున్నది. విశ్వామిత్ర, మాంధాతృ, సంకృతి కపి, కాశ్య, పురుకృత్స, శల, కత్సప, శౌనక, శిశిర, రథంతర, కక్షీవంతులు, భారవ్యామ జాజమీడ, దార్ష్టిషే, విష్ణు, వృద్ధాదులు ధరణిసురత్వము తొల్లి తపముచే నొందినారని యున్నది.

శ్లో॥ బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః బ్రహ్మజ్ఞానము కలవాడెవడయినను వాడే బ్రాహ్మణుడు. సామవేదాయవజ్రసూచి వుపనిషత్తు యిందు కులము లుండగూడదని యనలేదు. బ్రాహ్మణ క్షత్రియాదుల కులము లుండదగుననియే చెప్పినాడు, గాని యిందు బ్రాహ్మ

డెట్టివాడో మాత్రము నిశ్చయించెను. బ్రాహ్మ క్షత్రియ వైశ్య శూద్రయితి చత్వారో వర్ణాః స్తేషాం వర్ణానాం బ్రాహ్మణ ఏవప్రధానఇతి వేదవచనాను రూపం స్మృతిభిర్యుక్తం తత్రచోద్యమస్తికోవా బ్రాహ్మణోనామ కింజీవః కిందేహః కింజాతి కింజ్ఞాన కింకర్మ కింధార్మికః జీవుడా దేహమా జాతియా జ్ఞానమా కర్మమా ధార్మికుడా బ్రాహ్మడని 6ప్రశ్నలిచ్చి ఆ 6 ప్రశ్నలకు తగినగుణకర్మములు గలవారు మానవులందరిలో నున్నారని లక్ష్యము చూపుచు వారిలో బ్రాహ్మణు డెట్టి గుణకర్మము గలవాడని నిశ్చయించెను,

మం॥ తర్హి బ్రాహ్మణ నామకోవాయః అద్వితీయజాతి గుణక్రియహీనః షడూర్మి షడ్భావేత్యాది సర్వదోషరహితం సత్యజ్ఞానానందానంత స్వరూపం స్వయం నిర్వికల్పం అశేష కల్పాధారం అనుభవైకవేద్యం అపరోక్ష తయాభాసదత్మానం కరతలామలకవత్ సాక్షాత్ కృతార్థతయాకామరాగాది దోష రహితః సమాధిసంపన్నః మోహాదిరహితః దంభాహః రాకాదిభిః అసంస్పృష్టచేదిహోవర్తా తేఏవముక్తలక్షణంః యఃసఏవ బ్రాహ్మణః ఇతిస్మృతిస్మృతి పురాణేతిహాసా నామభిప్రాయః అన్యథాబ్రాహ్మణత్వసిద్ధిర్నాస్తి అయితే బ్రాహ్మణనామము కలవా డెట్టివాడనిన పై జెప్పినట్టి శక్తివంతుడగు భగవంతుని అరచేత పురికకాయవలె సాక్షాత్కారము చేసికొని కృత కృత్యుడై కామరాగాదులులేక శమాదులు గలిగి దంభాదులు విడిచియున్నవాడే బ్రాహ్మణుడు. ఇతరుడు కాడని చెప్పినాడు.

పంచమవేదమనబడు భారతము 312 అధ్యాయము.

అరణ్యపర్వము, సర్పధర్మరాజసంవాదము. ఎట్టివాడు బ్రాహ్మణుడు ?

శ్లో॥ రాజన్ కులేనవృత్తేన స్వాధ్యాయేన శ్రుతేవా బ్రాహ్మణ్యం కేన భవతి॥ రాజా బ్రాహ్మణత్వముకులముచేతనా? వర్తముచేతనా స్వాధ్యాయస్మృతులవల్లనా? గల్గుట అని యడిగెను.

శ్లో॥ శృణుయక్షకులంతాత నస్వాధ్యాయోనచ శ్రుతంకారణంవాద్విజత్వేచ వృత్తమేన నసంశయః తండ్రీ స్వాధ్యాయాదులు బ్రాహ్మణత్వమునకు కారణములుగావు. శ్లో॥ బ్రాహ్మణః కోభవేద్రాజన్ రాజా యెవడు బ్రాహ్మణుడు చెప్పుము. శ్లో॥ సత్యం దానం క్షమాశీలయానృశంస్యం తపోఘృణాదృశ్యంతే యత్రనాగేంద్రస బ్రాహ్మణ యితి స్మృతః సత్యము దానము, ఓర్పు శీలము అహింస తపస్సు దయ యెవ్వనియందు గలదో అతడే బ్రాహ్మణుడు.

శ్లో॥ శూద్రేతు యద్భవేల్లక్ష్మద్విజే తచ్చ నవిద్యతే నవైశూద్రోభవేచ్ఛూద్రో బ్రాహ్మణే చ బ్రాహ్మణః సత్యాదులు శూద్రులయందుండి బ్రాహ్మణునియందు లేనియెడల ఆశూద్రుడు శూద్రుడు కాడు. ఆబ్రాహ్మణుడు బ్రాహ్మణుడు గాడు. శ్లో॥ యత్రైతల్లక్ష్యతే సర్పవృత్తం సబ్రాహ్మణః స్మృతః యత్రై తదభవేత్ సర్పతం శూద్రమితినిర్దిశేత్॥ ఓసర్పరాజా! పై జెప్పిన సత్యాదు లెవనియందు కన్పడుచున్నవో అతడు బ్రాహ్మణుడు. అవిలేనివాడే శూద్రుడు. అంతవరకు శూద్రుడుగా పిలువబడువా డయినను పై సత్యాదులు కలిగిననాడు అతడే బ్రాహ్మణుడనబడును. అంతవరకు బ్రాహ్మణుడని పిల్వబడువా డయినను పై సత్యాదులు లేనిచో అతడే శూద్రు డనబడునని తెలియబడుచున్నది.

ఋషభ రాజర్షి.

భాగవతము:— 5వ స్కంధము, 376 పుట. ఋషభు డను రాజర్షి భరతుడాది నూర్వురుసుతులను జయంతియను భార్యయందుకనియె. అందు పిప్పలాయకవి కరభాజాది నామములుగల 9గురు కుమాళ్ళకు కుశవర్తాది నామములు గల 9గురు కుమాళ్ళను ప్రధానులజేసె. తక్కిన 82 మహాశ్రోత్రియులు యజ్ఞశీలురు. కర్మనిష్ఠులై బ్రాహ్మణోత్తములైరి యింక రాజులకు క్షత్రియులే మంత్రులయినట్లు రాజ

ఋషివల్ల గుణకర్మయుక్త బ్రాహ్మణత్వము గలవారు జనించినట్లుగలదు.

భాగవతము:— 9 స్కంధము. 83 పుట. అరిష్యంతుడను మనుపుత్రుని వంశమున దేవదత్తుడు పుట్టె. అతనికి అగ్నివేశుండు జనించె. యితనికే జాతకర్ణ మహాఋషి యని పేరుగలదు. యీఅగ్నివేశునివల్ల అగ్నివేశ్యాయనం బను బ్రాహ్మణకులము గలిగెనని కలదు.

క్షత్రియ వైశ్యులు శూద్రులు.

—♦ స్నానమువల్ల బ్రాహ్మణులగుట ♦—

భారతము అరణ్యపర్వము, ద్వితీయాశ్వాసం. 81 పుట. వచనం. బ్రహ్మతీర్థంబాడిన వర్ణాంతరులు బ్రాహ్మణులగుదురు. బ్రాహ్మణులు బ్రహ్మలోకప్రాప్తి నొందుదురు. దర్భనిర్మితంబయిన యర్థకీల తీర్థంబాడిన శూద్రాదులు బ్రాహ్మణులగుదురు. బ్రాహ్మణులు పరమశుద్ధులగుదురు.

తపస్సుచే క్షత్రియ వైశ్య శూద్రులు బ్రాహ్మణులగుట.

భారతము, అనుశాసనికపర్వము, 8 పుట.

ఇత్తెరంగున 10 మనుంగులు తపస్సుచేసి చండాలుడు శూద్రుడగు. నూరుమనుగు లనుష్టించి శూద్రుండు వైశ్యుడగు. వేయిమణుంగు లాచరించి వైశ్యుండు క్షత్రియుండగు. యిందుకు 10 వేమనుంగు లాచరించి క్షత్రియుడు దుర్బ్రాహ్మణుడగు. దానికి లక్షమణుంగులు తపముచేసిన సద్బ్రాహ్మణు డగునని యున్నది.

వాక్యమున యితరజాతి మనుజుడు బ్రాహ్మణుడగుట, విద్యామాత్రిక శ్రేణి వంశము.

భారతము. అనుశాసనికపర్వము, ప్రథమాశ్వాసము 11 పుట.

వీతహవ్యుడను రాజు కాశీరాజు సుతునికి భయపడి పారిపోయి

భృగుమహాఋషిని ఆశ్రయించెను. వెంటనే రాజసుతుడుబోయి మునినడుగ యిక్కడ నున్నవారు బ్రాహ్మణులేగాని యితరులు లేరనెను. అంత నా రాజసుతుడు వెడలిపోయెను.

ఆ॥ వీతహవ్యుడను మహాతపస్సందీప్తు
డైన యమ్మునీంద్రు నప్రతర్క్య
భంగి భాషణముల బ్రాహ్మణుడై కృత్స్న
మదసమాఖ్య గాంచె మహితసుతుని॥

తత్పుత్ర పౌత్రకంబున సుతేజసాది నామములు మహాద్విజులు జన్మించి రిట్లు విద్యామాత్రికశ్రేణి వంశంబగు మునివంశంబునకు మూలంబయి యవ్వీతహవ్యుడు భవ్యమూర్తి వడసెనని గలదు. ఋషివాక్యములనే నిట్లగుట వాడుకుండుటం బట్టియే పూర్వ బ్రహ్మఋషుల రీతిని నేడు బ్రాహ్మణులనువారిచేత పూర్వరాజర్షులవలె నేడు బట్టశబ్దబిరుదముగల రాజులచేత సర్వజాతులవారు సత్కార్యముల ఆశీర్వాదము లందుచున్నారు. యీఉభయులందు తపోశక్తి తగ్గుటచే నేడుభయ తెగలవారిని కొంద రాశీర్వాదములు అక్కరలేదను చున్నారు. తపోశక్తి సంపాదించినచో పూర్వర్షులవలె ప్రకాశింతురు.

పాణి యుపస్థము ఉదరము వాక్కు విజయత్వమున బ్రాహ్మణు డగుట.

శాంతిపర్వము, 5వ ఆశ్వాసము, 202 పుట.

కం॥ పాణి యుపస్థం బుదరము, వాణియనగ మూయరానివాకిళ్ళివి గీ
ర్వాణులకు వీని బుధుడు పురాణపురుషరక్షకై తిరంబుగమూయున్

పరులసొమ్ము తనముందట బంగారము పడియున్న పుచ్చుకొనకుండుట కోపము గల్గియు యితరుని కొట్టకుండుటచే పాణి యను వాకిలి మూయబడును. భార్యావ్రత మూనియుండుటచే యుపస్థవిజయ మేర్పడును. తనకుంగలిగినదానితో భుజించుట లేనిదానిని గోరకుండుటచే యుదరవిజయ మేర్పడును. అసత్యము పల్కకుండుట పరుల నిం

దింపకుండుట దుర్వాదంబులకు జొరకుండుటచే వాగ్విజయత్వముగల్గును యీరీతిగా, తే॥ గీ॥ ద్వారములు నాల్గుమూయంగ దక్షుడై నవాకజున్వె బ్రాహ్మణుడు॥ అనియున్నది. సర్వజాతులలో నిట్టివారు గల్గియుండక మానరు.

ఆత్మజ్ఞులు అనగా తత్వవేత్తలగువారు బ్రాహ్మణులు.

శాంతిపర్వము, 5 ఆశ్వాసము. 184 పుట.

అన్ని జంతువులలోను మనుష్యులు మేలు. వారిలో జాతిధర్మోపధారకు లెక్కుడు. వారిలో విప్రులుత్తములు. విప్రులందు వేదజ్ఞులుత్తములు. వారిలో ప్రవచనశీలు రుత్తములు, వారిలో ఆత్మజ్ఞు లధికులు. వీరు సర్వధర్మవిదులు. సత్యసంకల్పులు.. అధిభూతాది దైవవేదులు నగుదురు. గాన యీ ఆత్మజ్ఞులనే దేవతలు బ్రాహ్మణులందురి యిట్టివారు బ్రాహ్మణక్షత్రియాదులలో అల్పముగా నుందురు.

అంతయు తనస్వరూపముగా జూచువాడే బ్రాహ్మణుడు.

శాంతిపర్వము, 5 ఆశ్వాసము, 187 పుట.

సీ॥ అగ్నియందగ్ని సమారోపణముచేసి యజనమూంతరము గనకృతసంధి। విగ్రహుండగుచు బన్నిగహవిముఖుడై ముందుముందనని కేతనుండు వృక్షమూలవాసియురు గపాలధారుండు నేకాకియు నక్రోధ కామశోకుడను గాగవలయు భిక్షుకను నిందాస్తుతుల్ తనయంద యడగరిగ తాను బరుల॥ గీ॥ దిక్కువలుకక దివిమెల్ల పిక్కటిలగ తానె యున్నట్లు గనుచు నేమేని గుడిచి యెద్దియేనియుగట్టి యొండదేశయించు నతని దేవతల్ బ్రాహ్మణుడందురి పుత్రి।

ఇట్టి మహనీయులు బ్రాహ్మణ క్షత్రియాదులలో అల్పముగా నుందురు.

తాను బ్రహ్మమని నిశ్చయపర్చినవాడే బ్రాహ్మణుడు.

యజుర్వేదము, నిరాలంబోపనిషత్తు:— సర్వధర్మాన్ పరిత్యజ్య నిర్మమో నిరహంకారో భూత్వా బ్రహ్మైకం శరణం ముపగమ్యతత్వమసి సర్వం ఖల్విదం బ్రహ్మం యిత్యాది మహావాక్యార్థాను సంభానుభవజ్ఞానాత్ బ్రహ్మైవాహమస్మీతి నిశ్చిత్య నిర్వికల్ప సమాధినా స్వతంత్రో యతిశ్చరతి ససన్యాసి సయోగి సపరమహంస సబ్రాహ్మణఇతి॥ సర్వధర్మములు వదలి నేను వాడు అనెడు అహంకారము విడచి బ్రహ్మమునే శరణుజొచ్చుటనే ధర్మాచరుడై తదేకధ్యానముతో ఓజీవుడా! ఆ బ్రహ్మము నివైతివి సర్వము బ్రహ్మమే అనే వ్యాక్యార్థానుభవముచే నేబ్రహ్మమునై యున్నానని నిశ్చయించుకొని నిర్వికల్ప సమాధితో స్వతంత్రుడై సంచరించు యింద్రియ విజయుడగు మానవు డెవడో వాడే సన్యాసి. వాడే యోగి. వాడే పరమహంస. వాడేబ్రాహ్మణుడు ఇట్టి స్థితిగలవారు సర్వజాతులలోను అల్పముగానైన నుండకమానరు.

సూర్యమంత్రజపముచే బ్రాహ్మణుడగుట.

అధర్వవేదము. సూర్యోపనిషత్తు:— ఓమిత్యేకాక్షరం బ్రహ్మ ఘృణోరితిద్వే అక్షరే సూర్య ఇత్యక్షరద్వయం ఆదిత్యయితి త్రీణ్యక్షరాణి ఏకస్యైవ సూర్యస్యాష్టాక్షరోమనుః యస్సదాహర హర్జపతి సవై బ్రాహ్మణోభవతి సవై బ్రాహ్మణోభవతి ఓంఘృణి సూర్య ఆదిత్య యీ సూర్యాష్టాక్షరీ మంత్రము ప్రతిదినము జపించినవాడు బ్రాహ్మణుడగును. బ్రాహ్మణనామధారులు క్షత్రియాదు లీమంత్రము జపించిన బ్రాహ్మణులగుదురని తెలియుచున్నది.

బ్రాహ్మణునకు జెప్పిన గుణకర్మము లాచరించిన క్షత్రియాదులు బ్రాహ్మణులగుట.

శుక్రనీతి:— నాల్గవ పుట. శ్లో॥ నజాత్యా బ్రాహ్మణశ్చా

తి క్షత్రియా వైశ్యపవచ, శూద్రోపిచవై మ్లేచ్ఛోభేదితా గుణ కర్మభిః॥ సృష్టివాదమున జన్మముచే బ్రాహ్మణాది నామధారకత్వమే గల్గును. దాన ఇహపరసౌఖ్యములు లేవుగదా. జన్మము నెట్లుపుట్టినను గుణకర్మములచే మానవులు. బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర మ్లేచ్ఛులుగా విభజింపబడుచున్నారని అభిప్రాయము.

ధనస్సు ధరించిన ప్రతిమనుజుడు బ్రాహ్మణుడు.

ధనుర్వేదసంహిత, 4వ పుట. బ్రాహ్మణాయధనుర్దేయం ఖడ్గం వై క్షత్రియాయచ వైశ్యాయ దాపయేత్కుంతం గదాం శూద్రాయ దాపయేత్॥ బ్రాహ్మణుడు ధనుస్సు క్షత్రియుడు ఖడ్గము వైశ్యుడు కుంతము శూద్రుడు గదా పట్టదగినదని అభిప్రాయము. ఇందు యుద్ధ సమయము వచ్చిన అన్నిజాతులవారును పరరాజుపై యుద్ధము చేయదగి నట్లే శ్లోకాభిప్రాయము గన్పట్టుచున్నది. క్షత్రియులలో అనేకులు ధనుర్విద్యాప్రవీణులు గలరు. గదాయుద్ధమున ప్రవీణులు గలరు. శ్రీ రామార్జునాదులు బలరామ భీమాదులు వీరు వేదధర్మము మీరినా రనరా కాదు. జ్ఞానము సద్గుణ కర్మమువల్ల బ్రాహ్మణత్వము గల వారై ధనుస్సుపట్టుటకు అర్హులని తెలియదగినది. సుజ్ఞానగుణకర్మ లే కులస్థు లయినను ధనస్సు పట్టవచ్చును. అట్లుగానిచో బ్రాహ్మణు డగు ద్రోణాచార్యుడేల అర్జునాది సర్వక్షత్రియులచే ధనస్సు పట్టించి నాడు, దదాయుద్ధము చేయువారు దీనిచే శూద్రులని తెలియబడు చున్నది. గాని క్షత్రియులగు భీమాదులు ధనస్సును పట్టిరి. గదావిద్య నుకూడా నేర్చిరి. ఒక్క దదాయుద్ధమే చేతనైనచో శూద్రు లనదగు ను. పైగా విద్యలనేర్చుట దోసమా?

బోయలలో ధనస్సుపట్టిరి.

శాంతిపర్వము 3వ ఆశ్వాసము. 108 పుట. సీ॥ అవనీశ పారి

యాత్రాచలంబున నుండు నొక బోయధర్మ సంయుక్తబుద్ధి వింటలేర్పరి మృగవితతి ప్రకారజ్ఞు డారణ్య దేశసంచారశాలి అనిగలదు. బోయల లో వాల్మీకాదులు బ్రహ్మజ్ఞానులుగలరు గాన బ్రహ్మజ్ఞానము నెరింగిన వారు బోయలందును గలరుగాన వింట నేర్పరత్వము అనగా ధనుర్విద్యా ప్రవీణులు గలిగియున్నారు.

సత్యము ధర్మము శౌచము గలవాడు బ్రాహ్మణుడు.

భారతము. అరణ్యపర్వము. 5వ ఆశ్వాసము.

ఆ॥ పాపవర్తనుండు బ్రాహ్మణుండయ్యును
నిజము శూద్రుకంటె నీచతముడు
సత్యశౌచ ధర్మశాలి శూద్రుండయ్యు
నతడు సద్విజుండె యనిరి మునులు॥

యీధర్మమును బట్టియే, గీ॥ పుణ్యచరితుండ వీవు విప్రుడవు గానె॥ అని కౌశికుడను బ్రాహ్మణుడు ధర్మవ్యాధునివిప్రునిగా నిర్ణయించి వానివల్ల ధర్మోపదేశము జెందె నని కలదు.

సర్వసమత్వము గలవాడు బ్రాహ్మణుడు.

భారతము, శాంతిపర్వము. 5 ఆశ్వాసము.

కం॥ వేదములు తదంగములు సమాదరమున జదివినను సుయజ మానత్వ పాదకుడైనను బ్రాహ్మణతా దశదిక్కనె ప్రశాంతి దక్కదు మారా॥

కం॥ ఒరులకుతా వెరువక తన కొరులు వెరువకుండునట్టి యొప్పెడు సమతందిరమైన నడవడింగల పరిణత చిత్తుండుసూవె బ్రాహ్మణు డనఘా॥

బ్రహ్మర్షి కుమారులు బ్రాహ్మణులు.

భారతము, శాంతిపర్వము 5. ఆశ్వాసము తే॥ గీ॥ పద భవము

ఖబాహూరుపాద సంభవములు గాన భూసురరాజవైశ్యశూద్రి భావములు తారతమ్యసంప్రాప్తి నొందె జననదేశగుణంబుల మనుజనాథ॥ యదుసంతతివారు యాదవులు. మధుసంతతివారు మాధవులని వచ్చునుగదా. అట్లే బ్రహ్మన్‌వల్ల పుట్టినవారందరు బ్రాహ్మణు లనబడరా? యదువను రాజు కొడుకులు వేరు వేరు నామములు గలవారైనను మొత్తమున యాదవులైనట్లే భూసుర రాజ వైశ్య శూద్రి నామముతో బ్రహ్మకు కు నల్గురు పుత్రులు పుట్టిరిగాన వీరందరు బ్రాహ్మణు లనబడుటకు సందియముండదు. యింకయు ననేక తెరగులు బ్రాహ్మణు లగుటకు తార్కాణములు గలవు.

సృష్టిలో బ్రాహ్మణున కాగుణకర్మములచే బ్రాహ్మణుడైనవాని కామంత్రిపదవి యొసంగుట.

అనేకసృష్టులలో బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రులు పుట్టిరి. వారిలో బ్రాహ్మణ వైశ్య శూద్ర వంశవృక్షము లెందును పూర్ణముగా గానరావు. క్షత్రియ వంశవృక్షములు కొన్ని కలియుగములో కొంతవరకు పాలించినట్లు పురాణాదుల గలవు. నేడా బ్రాహ్మణ ఆక్షత్రియ ఆవైశ్య ఆశూద్రులకు ప్రస్తుత బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులకు సంబంధములు చూపుదమన్న వంశవృక్షములు గన్పడవు. లోకమున మాత్రము బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులమని చెప్పువారు పిలిపించుకొనువారుగలరు, బ్రాహ్మణాదుల యాచారములుకొన్ని ప్రస్తుత బ్రాహ్మణాదులయందు గలవని చెప్పగలరు. సృష్టివల్లనా గుణకర్మములవల్లనా తమకీ నామములు గల్గుట యని ప్రస్తుత బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రుల నడిగిన యెట్లు వచ్చినవో మాకు తెలియదు గాని చాలాకాలమునుండి మాకుటుంబములవారికి బ్రాహ్మణ క్షత్రియాదినామములు మాత్రము గలవని చెప్పుదురు. యింతకన్న వేరు జవాబొసంగలేరు. మంత్రిపదవి యొసంగుట యీసృష్టులలో బ్రాహ్మణునకా గుణకర్మములచేనైన బ్రాహ్మణునకా అని ప్రశ్నించినచో మనుస్మృతికారున కీసంగతి తెలియని సంగతికాదు. కాని విశిష్టబ్రాహ్మణ ప్రయోగముచే యేసృష్టులలో బ్రాహ్మణుడయినను బ్రాహ్మణునకు జెప్పిన గుణకర్మము లాచరించి జ్ఞానియైనచో విశిష్టబ్రాహ్మణుడగు. లేక యితర విధముగా పుట్టినను బ్రాహ్మణులకుజెప్పిన గుణకర్మములాచరించుచు జ్ఞానియైనచో విశిష్టబ్రాహ్మణుడగు గాన వీరిద్దరిలో నెవ్వరికైని మంత్రిపదవి యివ్వదగునని మనుస్మృతికారుని యభిప్రాయము గాని వ్యర్థముగా బ్రాహ్మణులమని చెప్పువారిగాదు. గుణకర్మములులేక బ్రాహ్మణులమని చెప్పుకొన్నంత బ్రాహ్మణ నామధారకు లగుదురు. గాని విశిష్టబ్రాహ్మణులు గారుగాన నియోగులు బ్రాహ్మణులమని చెప్పుచున్నారు. వారి యందరికి మంత్రిపదవి యిమ్మనిగాదు. వారిలో విశిష్ట బ్రాహ్మణత్వము గలవారికి గాని విశిష్ట బ్రాహ్మణత్వము గలిగి క్షత్రియ వైశ్య శూద్రులకు గాని మంత్రిపదవి యివ్వదగునని మనుస్మృతి అభిప్రాయము. ఆమనుస్మృతిలో నియోగులు వైదికులు మాత్రమే విశిష్టబ్రాహ్మణులు గాన మంత్రిపదవి వీరికే యివ్వదగునని చెప్పియున్నచో ఆవాక్యము నవాక్యము నమ్మదగియుండెడిదే.

పరాశరస్మృతి:— నకార్యా మానసాథ్యైన నాగ్నిహోత్రేణ వా పునః సభవేత్ కర్మచండాలో యస్తు ధర్మపరాఙ్ముఖః॥ అగ్నిచే అగ్నికార్యములచే లాభములేదని వేదాది ధర్మమార్గము విడిచిన వాడే కర్మచండాలుడు. ఇట్టివారు సర్వజాతులలోను గలరు. వీరికి మంత్రిపదవి నొసంగిన రాజ్యము తల్లక్రిందులగును గాన యేవిధముచేనైన విశిష్ట బ్రాహ్మణత్వము గలవానికే మంత్రిపదవి నొసంగిన రాష్ట్రమునకు మేలుచేయునని తలంపుతో మనుస్మృతికారు డట్లువ్రాసెను. ఆమంత్రిపదవి పూర్వమునుండి బ్రాహ్మణుల మనువారిలోనే పొందుచున్నను క్షత్రియాదు లాపదవి పూర్వమునను యిప్పుడును పొం

దకున్నను మానవులలో నియోగు లనువారికే యీపదవి యివ్వదగునని స్మృతికారులు చెప్పినను మంత్రిపదవి నియోగులదని నిశ్చయపరచవచ్చును. అప్పుడు పేరుతుద మంత్రిపదమున్నవారి నందరిని నియోగులని నిర్ణయింపవచ్చును. గాని పేరుతుద కొందరికి మంత్రిపదము యున్నంతనే నియోగులని నిర్ణయము చేయదగునేమో పండితులాలోచింతురు గాక !

విశిష్టబ్రాహ్మణునకు మంత్రిపదవి యిమ్మనుట మనపూర్వ భారతరాజకీయ ధర్మము ప్రస్తుతము మెవ్వరయిన యీయాపరీక్షల విజయమొంది మంచి గుణములు గలవారైనవారికి మంత్రిపదవి యివ్వవచ్చునను ధర్మము ప్రస్తుత బ్రిటిష్ రాజకీయధర్మము పూర్వమున నిప్పుడును యోగ్యులై ఆయా రాజధర్మశాస్త్ర పండితులై సుజ్ఞానులయిన వారికే మంత్రిపదవి యివ్వమని గలదు. గాని పూర్వము మంత్ర్యాది పదవులును కర్మచండాలుర కిమ్మనలేదు. యిప్పుడు విద్యావిహీనులై సోమరులుగా చరించువారికి మంత్ర్యాది పదవులు బ్రిటిష్‌వారిచ్చుట లేదుగాన మనుస్మృతి విశిష్ట బ్రాహ్మణుడు అని చెప్పినదానికేమియు లోటులేదు. విశిష్టబ్రాహ్మణుడనగా యోగ్యుడయి బ్రాహ్మణునకు జెప్పి గుణకర్మము లాచరించువాడని యర్థముగాని బ్రాహ్మణనామధారకుడని అర్థముగాదు. నేడు సర్వకులస్థులలోను మంత్రిపదవులందినవారు కలరు ఒకజాతికే లోటయినను ముందు పూర్తిగాగలదు. పైనుదహరించిన కవులవంశవృక్షముల నొకరిద్దరికి అమాత్యమంత్రిశబ్దములుపేరుతుద నున్నంతనే జాతి యిదియని వారు వ్రాయనప్పుడు వారిని యోగ్యులగు నియోగిపుంగవ కులజులనుట కేదియాధారము పైన అమాత్యాదిశబ్దములు గలవారు కలియుగమున 6 లేక 7 వందల సంవత్సరములలోనివారు. అమాత్యాది పదవులందినవారితర కులస్థులలోను గలరు. మరియు అమాత్యాది శబ్దములు నామములు తుదజేర్చి వారి

తల్లిదండ్రులు పెట్టిన పేర్లేమో గాన వారిది యేకులమో పండితులే నిర్ణయింతురుగాక.

మరియు నియోగులకు అమాత్య మంత్రిశబ్దములు పేరుతుదనుండవలెనని యేస్మృతియందైన గలదా లేక పూర్వ కృతయుగాదుల నియోగికులజులగు వారినామముల తుద అమాత్యాది శబ్దములుండుట అక్కడక్కడ రాజశబ్దము క్షత్రియుల నామములతుద నున్నట్లుగా వాడుకకలదా, రెండును స్మృత్యాదుల జూపుట చాలా కష్టము. బ్రాహ్మణులకు పేరుతుద శర్మశబ్ద ముండదగునని స్మృతులందు గలదు. అట్లే అమాత్య మంత్రి శబ్దములు పేరుతుద నుండదగునని యేస్మృతిలోను గానరాదు. గుణకర్మములు చేయుటమాని వ్యర్థజాతీయవాదము చేయుట 60 లేక 70 యేండ్లనుండి యెక్కుడుగా నున్నది. ఆమహాకవునకాలములో నింత యభివృద్ధిజెందలేదు. తత్కారణమున తమకుల వర్ణన జేయలేదని నాఅభిప్రాయము. ఒకవేళ కొందరు వారికి కులగోత్రములు లేవన్నను వారి మహాయశోచంద్రికు ప్రకాశింపకమానునే జాతిగోత్రములు వేయుని మహాకవికి కులగోత్రములు లేవను నిప్పటి విమర్శకులు తమకులమేదో యేసృష్టిలో పుట్టినదో ఆసృష్టిలో వారికి తమకుటుంబ మూలపురుషునకు సంబంధమున్న వంశవృక్షము తెచ్చోటగలదో చెప్పగలరా అడిగిన ఆకాశమువంక జూతురు లేనిచో నీకేమి తెలుసునని నిందింతురుగాని అందలి నిజము వారుచ్చువారొక్కరయినను భూలోకమున నుండరనియే నాయభిప్రాయము.

వారిలో సత్యవాదు లున్నచో ఆప్రశ్నలకు జబాబు చెప్పలేకపోవుట నిజమని అంగీకరింపక మానరు. సాధారణముగా కొందరు మాది గొప్పజాతి మీది తక్కువజాతి యని వ్యర్థవాదములు జేతురు. గుణకర్మము లాచరింపరు. ఆచరింపజేయుడనిబోధింపరు. వట్టిదానికి ఒక జాతికి నొకజాతికి వైరము వృద్ధిచేయుటగో లేక ఒకజాతియందు తమ

కసూయతగలిగియో తమజాతివిషయమై యిసుమంత తెలియనివారు ఒకటిరెండుకల్పించినిజమునిజనులునమ్మునట్లుఅభూతకల్పనలతో మహోపన్యాసములు వ్రాసి పత్రికలయందు పుటలకు పుటలు నిండింతురు. గాని న్యాయవిమర్శకులు వీరి వ్రాత నిజమో అబద్ధమో తెలిసికొనలేకపోరు.

వఝుల చినసీతారామస్వామిశాస్త్రిగారు మొదలగువారి అభూతకల్పన.

బ్రాహ్మణుల మనువారివద్ద శిష్యులుగానుండి పూర్వమేమి యిప్పుడేమి చదివిన వారు చదువుచున్నవారు రాజులలోను భట్టరాజులలోను గలరు. బ్రాహ్మణులమగువారిలో యోగ్యులవద్ద శాస్త్రాదులు చదుట కూడదనువారు రాజులలోగాని భట్టరాజులలో గాని లేరని నాఅభిప్రాయము. వారిని గౌరవింపగూడదనువారు యీతెగలలో లేరనియే నాయభిప్రాయము.

రామరాజభూషణుడు బ్రాహ్మణునివద్దగాని తనజాదివారివద్దగాని జదివిన జదివియుండవచ్చును. మనుచరిత్రకారుడగు పెద్దన్నవద్ద చదివినట్లు వారి గ్రంథముల సాక్ష్యములేలేవు. పిట్టకథలు కొన్ని మాత్రము కల్పింపబడియున్నవి. వాని దరిమిలా వారు వీరివలెనే పెద్దన్నగారి శిష్యుడని వ్రాసినవి కొన్నిగలవు. వాటి నాధారముగాగొని వీరు మరికొంత కల్పనలుజేర్చి సాక్ష్యములు లేకున్నను దరిమిలా వారువ్రాసిన వాక్యములు గొన్నిజేర్చి రామరాజు పెద్దన్నగారి శిష్యుడనిరి. యెవరికో ఒకరికి శిష్యుడుగాక యుండునా? పెద్దన్నగారికి మాత్రము శిష్యుడు గాడు. పెద్దన్న బ్రాహ్మణుడైనట్లు వ్రాసిరి. తనజాతి గోత్రీనులు వ్రాయని పెద్దన్నను బ్రాహ్మణుడనిరి. పెద్దన్నగారే గురువైన గురువుగారిపై అంతగ్రంథమున రామరాజు ఒక పద్యమైన చెప్పడా? కవుల స్తుతించుటలో పెద్దన్ననైన చేర్కొనడా? మూర్తి

రాజు నరసభూపాలీయమున రామరాజభూషణుడు వసుచరిత్ర హరిశ్చంద్రనలోపాఖ్యానమున కవిస్తుతులు చూడుడు. పెద్దన్నగారిపై రందేమైనగలదేమో పెద్దన్నగారి కవిత్వముపై వారికి గౌరవమేలేదు. తెలుగుకవుల చేర్కొన లేదంమరా? శ్రీనాథాదుల చేర్కొనిరి. పెద్దన్నగారి శిష్యులేయయిన గురువుగారనిగాని మహాకవియని గౌరవముచేగాని పేరైన చేర్కొనరా? పెద్దన్నగారిపై వారికి గౌరవమేలేదు. తమబుద్ధికి యోగ్యులగు కవులని తోచిన వారినిమాత్ర మాగ్రంథముల చేర్కొనిరి. ప్రబంధాంకమువారి కుటుంబము పండిత కుటుంబము. ధీరసూరపాత్మజుడనని రామరాజభూషణుని ప్రయోగముచేత ప్రసిద్ధ వేంకటరాయభూషణు సుపుత్రు అని మూర్తిరాజు ప్రయోగముచే వారు పండితులయినట్లెల్లరకు తెలియుచున్నది. నేటికి వారి కుటుంబమువారయిన ప్రబంధాంకమువారిలో యెక్కువగా విద్వాంసు లున్నట్లు నావినికి. పెద్దన్న బ్రాహ్మణుడయినట్లు వీరివద్ద రామరాజు చదివినట్లు వారివ్రాతలేమియు లేవు. గాన రెండును నమ్మరాదు. పెద్దన్నగారివద్ద చదువుట దోసమని నాయభిప్రాయముగాదు. ఏజాతివారయినను పండితులయిన వారివద్ద చదువుట దోసములేదని నా యభిప్రాయము. పండితులగు బ్రాహ్మణులకు క్షత్రియులును పండితులగు క్షత్రియులకు బ్రాహ్మణులు శిష్యులయిన దోసమేమియు లేదు. వారిదగ్గర వీరు, వీరి దగ్గరవారు చదువవచ్చును.

పండితులగు రాజులవద్ద బ్రాహ్మణుల మనువారు విద్యనేర్వవచ్చును.

సామవేదే ఛాందోగ్యోపనిషత్తు, పంచమప్రపాఠకే తృతీయఖండః.

గౌతముడు ప్రవాహణుడు అను పాంచాలదేశపు రాజువద్ద పంచప్రశ్నవాక్యవిషయములు విద్యాస్వరూపము తెలియగోరి వానినాశ్రయించి ఆవిద్యోపదేశము నొందెను. యీరాజుని గౌతముని కుమా

రుడగు శ్వేతకేతుడు భగవః భగవంతుడా అని రాజుని పిల్చినట్లు గలదు. గౌతముడు నాకా విద్యోపదేశము చేయుమని రాజుని గోరగా,

మం॥ సహాకృఛ్ఛీబభూవతగ్ం హ్చిరంవ సేత్యాజ్ఞాపయాం చకార తగ్ంహోవాచ యథామాత్వం గౌతమావదో యదేయం నప్రాక్త్వత్తః పురావిద్యాబ్రాహ్మణాన్ గచ్ఛతితస్మాదు సర్వేషు లోకేషుక్షత్రస్యైవ ప్రశాస భూతిది తస్మై సహోవాచ॥ వినయపూర్వముగా విద్యోపదేశము చేయుమని ప్రార్థించు బ్రాహ్మణుడగు గౌతముని జూచి క్షత్రియపరంపరలోనున్న యీవిద్య బ్రాహ్మణునికి చెప్పవలసి వచ్చినందున రాజు వ్యసనముజెంది ఆబ్రాహ్మణుని చిరకాలముండుమని అజ్ఞాపించెను. అట్లున్న బ్రాహ్మణుని గూర్చి రాజిట్లనెను. ఓగౌతమా నీవు రాజస్వాడనయిన నన్ను గూర్చి విద్యోపదేశము చేయుమని యే ప్రకారము సంభాషించితివో ఆప్రకారము నేను అప్పుడు నీకు చెప్పవలసినవాడ నయినను యీవిద్య పూర్వమునుండియు బ్రాహ్మణపరంపరలో లేదు. అందుచే సర్వలోకముల క్షత్రియజాతివానికే యీవిద్యావిషయములు యుపదేశ కర్తృత్వము మొదలయిన అధికారముగలదై క్షత్రియగామియై యున్నది. నీవలన నేను ఉత్తరకాలమందు ఈ విద్య బ్రాహ్మణులగూర్చి పొందగలదు. యని బ్రాహ్మణునికా రాజు విద్యోపదేశము జేసెను. పూర్వమందు బ్రాహ్మణులకు తెలియని విద్యలు రాజులందు గలవు గనుకనే శిష్యుడై గౌతముడను ఆబ్రాహ్మణుడు ఆవిద్య నేర్చెను. యేకాలమునను పండితులగు రాజులవద్ద బ్రాహ్మణులు విద్యనేర్చిన దోసములేదు.

బ్రహ్మాండపురాణము 674 పుట. సూర్యవంశమున రాముడు పుట్టె. అతనికి కుశుడుపుట్టె. ఈకుశవంశమున హిరణ్యనాభుడనురాజుపుట్టె యితను పౌష్యంజియను ముని శిష్యుడని ప్రాచీన సామములందు ప్రసిద్ధంబు ఆసరపతి సామవేద పరిపూర్ణుం డతనివల్ల యాజ్ఞవల్క్యుండు యోగంబు సంగ్రహించె నని కలదు. యాజ్ఞవల్క్యుండు

బ్రాహ్మణుడయినట్లు పండితులకు తెలియని సంగతికాదు. యిట్లు పండితులగు, రాజులవద్ద బ్రాహ్మలు శిష్యులై విద్యలు నేర్చిన ట్లనేక కథలు కలవు.

పండితులగు రాజులు, రాజులకు విద్యోపదేశము సేయవచ్చును.

పండితుడగు కృష్ణుడు అర్జునకు వేదాంత శాస్త్రోపదేశముజేసెను పండితుడగు అర్జునునకు సాత్యకి శిష్యుడై ధనుర్వేదములు నేర్చెను. పండితుడగు భీష్ముని వద్ద ధర్మరాజు అనేక ధర్మశాస్త్ర రహస్యములు నేర్చెను. ఇట్లనేక కథలు గలవు. నేను గోదావరి జిల్లా రాజోలుతాలూకా లూటికుర్రు గ్రామవాసియును పండితుడగు గోళ్ళ బుచ్చిరాజావధూతగారివద్ద బ్రాహ్మణ క్షత్రియాదు లనేకులు వేదాంత శాస్త్రోపదేశములు పొందుటకై శిష్యులయినారు. ఆశిష్యుల నడిగిన బుచ్చిరాజుగారి శిష్యుల మందురు.

విద్యగలవా రేజాతివారయినను బ్రాహ్మణులు వారివద్ద ధర్మసూత్రాదులు నేర్వవచ్చును.

భారతము, అరణ్యపర్వము, 5 ఆశ్వాసము. ధర్మవ్యాధుడను బోయవద్ద కౌశికుడను బ్రాహ్మణుడు ధర్మశాస్త్రరహస్యముల నెరింగి అతనిని జూచి,

ఆ॥ యింక జన్మాంతరముదాక నేల యిపుడ పుణ్యచరితుడ వీవు విప్రుడవుగావె ॥ అని కొనియాడి వానికి ప్రదక్షిణజేసి బోయచెప్పిన ప్రకారము జననీజనక శుశ్రూషజేసి కృతార్థుడైనట్లు గలదు. యిట్లనేకములు గలవు. గనుకనే నేడును బ్రాహ్మణుల మనువారిలో పండితులగువారు సయితము తమపిల్లల క్రిష్టియనులు మొదలగువారు ఉపాధ్యాయులుగా నున్న స్కూళ్ళయందు వారికి శిష్యులగా జేసి చదివించుచున్నారనుట యెల్లరకు తెలిసియేయున్నది. ప్రస్తుత మీనడవడి

బ్రాహ్మణు లనువారిలోని పండితులకు సయితము తెలిసియెన్నట్లుందరికి విశదమే అయియున్నది. యిక నేను యెక్కువగా వ్రాయ నక్కరలేదు.

గృహనామవిషయము.

తమరు ప్రబంధాంకమువారు భట్టరాజులందును యితరులందుగలరుగాన యింటిపేర్లుతో రామరాజభూషణ మూర్తిరాజులు భట్టరాజులెట్లగుదురని కొంతవరకు నిజమే కాని అయినను లోకవ్యవహారము విడిచి పల్కుటచే లోకవ్యవహారమువంక నిసుమంతయైన పరీక్షింపనివారని తెలియుచున్నది శ్రీపాదముయింటి పేరువారు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులనుందురు. అప్పు డెట్లు లోకప్రసిద్ధముగా నున్నదో జూతుము. వీరందరికి యింటిపేరు ఒకటయినను పేరుభేదముతో జనులు వీరిజాతి యిదియని చాలవరకు తెలుసుకొనుచున్నారు.

ఉ॥ శ్రీపాదము వెంకటశాస్త్రిగారు శ్రీపాదము వెంకటాద్రి జుగారు, శ్రీపాదము సుబ్బయ్యగారు, శ్రీపాదము గోపాలనాయుడుగారు వీర్లందరికి యింటిపేరు ఒకటయినను పేరునుబట్టి మూడువంతులన్నర వరకు యీయీ జాతివారని కనిపెట్ట వీలగుచున్నది. ప్రస్తుతము మాప్రాంతమున కలిదిండి అని యింటిపేరువారు గలరు. యీ యింటిపేరువారు రాజులలో భట్టరాజులలో మంగళ్ళలోను గలరు. రాజులు భట్టరాజులు కలిదిండి రాజమరాజు అని రాశబ్దము పేరుతుద నుంచి చెప్పుకొందురు. వారిని అట్లు జనులు పిల్చుట సహజము. రాజులగాని భట్టరాజులగాని రామిగా లేక రామా అని పిల్వగా వినుచు పట్టుదురేమో అట్లయిన కొంతవరకు పిల్చినవారికి విన్నవారికి తెలియును. మంగళ్ళు కలిదిండి రామన్న రాముం అని చెప్పుదురు. జనులు పిలురు. తక్కువజాతులలో వున్నతజాతి యింటిపేరు లున్నను

ఎవరి గౌరవము వారిది. యింటిపేర్లతో ఆధిక్యము తగ్గుట హెచ్చుట కలదు. పూసపాటి యింటిపేరు. రాజులలోను యితరులలోను కల దంటిరి. దానిని యిదేవిధముగా గ్రహించుట మంచిది. లేనిచో విమర్శకు తగినట్లు తన యిచ్చవచ్చిన జాతిగా వ్రాసి తలక్రిందు జేయవచ్చును. మాగ్రామమున ఖండవల్లి యింటిపేరు వారు ఆచార్యులలోను మాదిగెలలోను గలరు. జనులు ఖండవల్లి గోపాలాచార్యులుగారు అని ఆచార్యులుగారని మన్ననతో పిల్తురు. ఖండవల్లి వెంక, గోపిగా అని మాదిగలను జనులుపిల్తురు. వారుభయులు పలుకుదురు. లోకవ్యవహారమున చాలవరకు చిక్కుండదుగాని యింటిపేరు ఒకటై వెంకటాచార్య లేక వెంకటాయర్యుడు అని మాదిగలలోను ఆచార్యులలో పేరుకూడా ఒకటైనవారు చనిపోయినచో విమర్శకులు తమ చిత్తమువచ్చినట్లు వ్రాయగలవారనేకులు బయలుదేరుదురు. వెంకటాచార్యులుగారు వెంకటాచార్యుడను మాదిగయు జీవించియున్న తల్లక్రిందు విమర్శలుజేయువారికి బుద్ధిజెప్పి యిదిగో మే ముభయులమున్నాము. వారు ఆచార్యులుగారు నేను మాదిగెను. యీచరిత్రి నాదికాదు. ఆచార్యులుగారిది. ఆచరిత్ర ఆచార్యులుగారిది గాదు నాది. గాన యిట్టి తలక్రిందు విమర్శనములుజేయుట కూడదని మాదిగ జెప్పగలడు. ఆచార్యులుగారును చెప్పగలరు. గాన కొంతవరకు పేళ్ళనుబట్టి చరిత్రనుబట్టి యీజాతి మానవుడని నిర్ణయింప వచ్చును. అది కొంద రంగీకరింతురు. కొంద రంగీకరింపరు. నేను శూద్రిజాతుడనని జెప్పుకొనినచో రామరాజభూషణుని మూర్తిరాజుని శూద్రులనదగినదే. వారిద్దరు వారిగ్రంథముల శూద్రులమని వ్రాయనిదేవారిని శూద్రులుగా నిర్ణయించుట జూడ వారిపైగాని వారిజాతివారిపైగాని అసూయతయని తెల్లమగుట లేదా? వారిజాతిని వ్రాయనితరి వారిపేళ్ళతుద రాజశబ్దముల జూచి రాజులని గాని భట్టరాజులనిగాని గ్రహింప వీలగుచున్నది. ప్రబంధాంకమువారు

రాజులలో లేరుగాన నిశ్చయముగా రామరాజభూషణ మూర్తిరాజులు భట్టరాజకులస్థులని తెలియబడుచున్నది. పైగా చాలకాలమునుండి ఈ కవులిద్దరు భట్టరాజ కులస్థులని వ్రాయబడియే యున్నది. లోకవ్యవహారముగాని పేళ్ళతుద రాజశబ్ద ముండియు ప్రబంధాంకమువారు భట్టరాజులలో నుండుటంబట్టిగాని రామరాజభూషణ మూర్తిరాజులు భట్టరాజ కులస్థు లనుటకు సందేహమున్నదేమో పండితులు విమర్శింతురు గాక!

వందిశబ్దప్రయోగము.

వెంకటగిరి ఆస్థానాధికవి యున్న బిరుదరాజు శేషాద్రిరాజుగారు భట్టరాజులు వీరిని వెంకటగిరి సంస్థాన సభయందొక బ్రాహ్మణ విద్వాంసు డిట్లడిగెనట. వందికులమని మీజాతివారి ప్రయోగము లొకటి, రెండు గలవు. అచ్చట వంద్య యనియూ లేక వంది యనియూ యుండదగినది. వందిశబ్దమేమైన మీజాతి యేది అని అడిగిరట. రెంటిలో నేప్రయోగమయినను ప్రయోగింపవచ్చునని రాజుగారనిరట. వాటి,యర్థమేమియని విద్వాంసు డడిగెనట. వాటికి ఉన్నతార్థమేగాని నీచార్థము కాదనిరట. మరియు ఆ రెండుశబ్దములకు గల నీచార్థ జాతివారమని వారు అర్థమువ్రాసి ప్రయోగించిరా? లేక మేము హైన్య జాతివారమని ప్రయోగించిరా? ఆ రెండు శబ్దములకు ఉన్నతార్థము లేక నీచార్థమొక్కటే యున్ననాడు నీచార్థము గ్రహించుట యుక్తమనిరట. అంతట విద్వాంసుడు,

భారతము, అరణ్యపర్వము. 3 అశ్వాసము. అష్టావక్రునిచరిత్ర.

సీ॥ సభయందు భూసురసంఘు మధ్యంబున వరుణపుత్రుండైన వందితోడ అనియున్నది. మరియు వంది అనగా హైన్యజాతివాని కర్థముగలదు. వంది అనగా నమస్కారమునకు అర్థముగలదు గాన మీ జాతి వరుణదేవుని సంతతివారా హైన్యజాతివారా లేక నమస్కరింపద

గిన జాతివారా అని అడుగ నవ్వి మేము భట్టరాజులమని చెప్పుచున్నాము. ఇతరులు పిల్చుచున్నారు. సహజముగా భట్టరాజు లందరు లోకవ్యాపారముల భట్టరాజులనియే వ్రాయుచున్నారుగదా. యెవరో ఒకరిద్దరు వందికుల మన్నంత హీనార్థము జాతికంతకు జెప్పదగునా? గాక భట్టరాజశబ్దమునకు హైన్యజాతియని అర్థముచెప్పదగు. వందిశబ్దమునకు శ్రుతిస్మృతి పురాణేతిహాసముల తుల్యముగా ప్రయోగములు కలవా? లేవు. వంది అనిన మీరుచెప్పిన అర్థములేగాక యింకా అనేకార్థములు కలవు. ఇచ్చట నాఅభిప్రాయము నమస్కరింపదగిన కులమువారమని. అర్థము చెప్పెనట. యితరులు మీకు నమస్కరింపదగిన కులమువారని అర్థముచెప్పెనట. యితరులు మీకు నమస్కరించుటకు హక్కుగలదా యని అడిగెనట. రాజఋషి యనినను నిజము యిక పండిత క్షత్రియుడనినను బట్టరాజనినను సమానార్థములు గావా యోగ్యజాతివారుగనుకనే సర్వజాతులవారిని ఆశీర్వాదముచేయుచుండుట మీరెరుంగరా? బ్రాహ్మణులచే దక్క పండితులగు క్షత్రియు లితరులచే నమస్కరింపబడుట దోసమా? యజ్ఞోపవీతధారణ రాజు అను శబ్దము పేరుతుద నుండుట సర్వజాతులవారు వీరిని రాజుగారని గాని భట్టరాజుగారని గాని పిల్చుట వీరట్లు దస్తావేజు లాదియందు భట్టరాజులని వ్రాయుటం బట్టియు బట్టరాజులది తమకేకులమని తెలియుచున్నది. అని రాజుగారు తిరుగా ప్రశ్నించిరట అంతట బ్రాహ్మణ విద్వాంసుడు మీది పండితులైన క్షత్రియజాతియని తెలియుచున్నదని బల్కి యిక జాతియవాదము కట్టిపెట్టుడని వినయపూర్వకముగా బల్కెనట. అంతట రాజుగారు ఆసభలోనున్న బ్రాహ్మణవిద్వాంసులవంక జూచి ఓవిద్వాంసులారా! ఒకరిద్దరు భట్టరాజులు వందికులమని ప్రయోగించిరి. అది వంద్యకులమా వందికులమా అని నన్ను వాదుగుటజూడ అద్భుతమైనది. రెండిటికి ఉన్నతార్థములు గలవు. వంది అన్నచోట వం

ద్యలన్నను యతిదోషము గణదోషము గాని లేదుగదా. మీ రసూయతచే ఒకరిద్దరు ప్రయోగించిన వంద్యకుల లేక వందికుల శబ్దప్రయోగమును బట్టి హీనార్థము భట్టరాజజాతి వారికి చెప్పి భట్టరాజులు హైన్యజాతివారని మీరు నిర్ణయించినచో మీకుమాత్రము మాతోపాటు మీజాతిశబ్ద ప్రయోగములకు ఉన్నతార్థములున్నను మీవలె అసూయతచే మేమును వాటిని విడచి నీచార్థ మీజాతి శబ్దప్రయోగములకు మేము మాత్రము చెప్పలేమా? అని రాజుగారినిరట అంతట జాతీయవాదము కట్టిపెట్టుడని బ్రాహ్మణులందరు బల్కి యితరశాస్త్రచర్చలు చేసిరని చెప్పుకొందురు. ఈసభావాదము నిజమయినను అబద్ధమయినను వరుణ పుత్రుడగు వందియు వంద్య వందిశబ్దములకు పూజనీయార్థము నమస్కారార్థములు యింకా యితరార్థములు లేకపోలేదు. గాన వందశబ్దప్రయోగముచే భట్టరాజులు హైనులనబడుదురేమో పండితులు విమర్శింతురుగాక.

బట్టరాజుల వందిమాగధత్వము.

భట్టరాజు లొకరిద్దరు తమగ్రంథములలో వంద్యమాగధులమని వ్రాసినారనిరి నిజముగా అట్లు వ్రాసినంతనే వీరిని శూద్రులనుట న్యాయమా? వారు పండితులును కవులగుటవల్లగదా గ్రంథములు వ్రాయగల్గుట. సామాన్యులయిన పండిత పామరులకు తెలిసియే యున్నది. అట్టి పండితులు తాము హైన్యజాతివారమని వ్రాసిరా? వారు ప్రయోగించిన శబ్దములకు ఉన్నతజాత్యర్థముకాని హైన్యార్థము కాదు.

శూద్రులగు మాగధులకు రాజపదము పేరుతుద పూర్వమున్నట్లు భారతాది గ్రంథములలోగాని పురాణములగాని జూపించగలరా? పూర్వమందు రాజులకు పేరుతుద రాజశబ్దము కొందరికయిన గలదు.

నేడు కలిలో ఆరాజశబ్దము పేరుతుద భట్టరాజులు రాజుతెక్కుడుగా వహించుచున్నారు. లోకవ్యవహారముల దస్తావేజులు మొదలగువాటిలో భట్టరాజులు భట్టరాజులనిగాని క్షత్రియులనిగాని వ్రాయుట వాడుకయైనట్టు చూపించగలము. నిజముగా వీరు శూద్రులగు మాగధులే యైన చాకలి మొదలగువారును మాలలు మొదలగువారు తమది హైన్యజాతియని యితరులనుచున్నను తాము చదివియున్నను వారు చాకలి మొదలగు తమజాతినామము యితరులకు చెప్పుచున్నారు. జనులు సహజముగా వారిని పిల్చుచున్నారు. వారును జనులు సహజముగా అట్లు వ్రాయుచున్నారు.

అట్లే ఆంధ్రదేశమునగల భట్టరాజులందరు దస్తావేజు మొదలగు వ్యవహారముల వ్రాయబడుట విడిచి యేల భట్టరాజులని వ్రాయుచున్నారు. దేశమున అంతటను భట్టరాజులనిగాని క్షత్రియులనిగాని దస్తావేజు మొదలగు కాగితముల భట్టరాజులందరు వ్రాయుచున్నట్లు చూపించగలము. సర్వజనులు అనగా బ్రాహ్మణ వైశ్య శూద్ర చండాలురు భట్టరాజులతో వ్యవహారము లున్నప్పుడుగాని వారలయింటికి భట్టరాజులు వెళ్ళునప్పుడుగాని సత్కారములయందుగాని రాజసభలందుగాని చాలకాలమునుండి నేటికి నీరాజుగారనిగాని భట్టరాజుగారనిగాని యెంత బీద భట్టరాజునయిన పిల్చుట జగత్ప్రసిద్ధముగదా. భట్టరాజులను యెవరయిన మీరెవరనిన భట్టరాజులమనియో లేక క్షత్రియులమనియో చెప్పుట జగత్ప్రసిద్ధముగదా.

భట్టశబ్దము పండితులయినవారికే యుండదగునని యెంచి సామాన్యవిద్యాపరులగు భట్టరాజులు భట్టశబ్దము విడచిపెట్టి రాజులమని చెప్పుట లోకప్రసిద్ధముగదా. మరియు సర్వజనులను చాకలి, మంగలి, గొల్ల, కమ్మ, కాపు, వెలమ, రెడ్డి, ఈడిగ, మాల, కోమటి,

రాజు, ఆచార్య, నియోగి, వైదికులని భేదముగా వారివారిని నామములతో జనులు పిలుతురు. వారు చెప్పుదురు. అట్లే భట్టరాజశబ్దము వినని వారు ఆంధ్రదేశమున లేరనుట పండిత పామరులకు తెలియని సంగతియా? మరియు భట్టరాజశబ్దము సంస్కృత శబ్దం. ఇది అనేక తరములనుంచి ఆంధ్రదేశమున వాడుకయైనట్లు సర్వజనులెరింగియున్నారుగదా. యీభట్టరాజశబ్దము పురాణములగాని స్మృతిశ్రుతులయందుగాని భారతాది యితిహాసములగాని వందిమాగధశబ్దములకు శూద్రశబ్దమునకుగాని తుల్యముగా ఋష్యాదులు సంస్కృతభాషను వాడియున్నట్లు చూపించగలరా? భట్టరాజులను తెగవారిలో నేటికిని సర్వవిద్యలందు విద్వాంసులై బ్రాహ్మల మనువారిలో బోటీగా వాదింపగలవారును సఖ్యతమైన గౌరవముచేసి గౌరవము పొందువారును గలిగియున్నట్లు సర్వజనులకు విదితమేగదా. ప్రస్తుతము బ్రాహ్మణుల మనువారిలోను యోగ్యులనేకులు గలరు. వారు భట్టరాజులతో సఖ్యముగా నుండుటయు పేరునబిల్చుట మాని రాజుగారనిగాని భట్టరాజుగారనిగాని బిల్చుటయు గలదు.

భట్టరాజులను క్షత్రియులని అంగీకరించువారు ఆచార్యులలోను నియోగులలోను వైదికులలోను నేటికిని చాలామంది గలరు కాని కొలదికాలముక్రిందట భట్టరాజ విద్వాంసులలో కొందరితో కొందరు బ్రాహ్మణుల మనువారిలో విద్వాంసులు రాజాస్థానముల సత్కారముల పురాణాదులు చెప్పుటయందు శాస్త్రవాదములుచేసి అప్పుడు భట్టరాజ విద్వాంసులు వారితో బోటీగ వాదించి గెల్వనియ్యలేదను యీర్ష్యచే కొందరు బ్రాహ్మణులనువారు మాత్రము తాము వ్రాసిన విమర్శనలందు భట్టరాజులు శూద్రులని వ్రాసినారు. అట్టి యీర్ష్యా విద్వాంసులు వ్రాసిన వ్రాత జాతియననేమో తెలియనివారికి మాత్రము గౌరవముగా కనపడును. పండితులైన వారు జూచినను వినినను నవ్వుదురు. యిట్టివ్రాతలు చదివిన వితండవాదులకు మాత్రము రాజులు చతుర్థకులులనుటకు భట్టరాజులు శూద్రులనుటకు కోమటులు లేరనుటకును చండాలురు బలిజెలనుటకు నుపయోగింపక మానవు. సత్పండితవాదముల మాత్రము యీవ్రాతలు ధాన్యములో జేరినపొల్లు గింజవలె నెగిరిపోక మానవు. అవునయ్యా! బ్రాహ్మణుల మనువారిలో నీర్ష్యాపండితులు వ్రాసిన వ్రాతలంటివి. ఆంధ్రమహాకవులు వ్రాసిన గ్రంథములలో వంది మాగధ శూద్రశబ్దములు భట్టరాజ శబ్దమునకు తుల్యముగా వాడియుంటే యేమందురనినచో బ్రాహ్మణుడగు నన్నయభట్టు మొదలిన తిక్కనసోమయాజి మహాభారతము తెనిగించినపట్ల అనేకచోట్ల శూద్రశబ్దము వందిశబ్దము మాగధశబ్దము వాడినారుగాని భట్టరాజశబ్దమునకు తుల్యముగా ఆశబ్దములలో వేటినైన పదునెనిమిది పర్వముల భారతమందు వాడియున్నారేమో వెతకుడు. మరియు పోతన భారతము భాస్కర ఉత్తరరామాయణములందంతటను శ్రీనాథుడు బాణమయూరమురారి భవభూతి దండి మొదలగు సంస్కృత పండితులును తమగ్రంథములయందు పైవిధముగా వాడియున్నారేమో వెతకుడు. మీబోటులకు తెలియును.

అమరసింహుడు తన నిఘంటువును శూద్రశబ్దమునకు వదింశబ్దమునకు మాగధశబ్దమునకు తుల్యముగా భట్టరాజశబ్దము వాడనేలేదు. గత మహాకవులు చండాల అని సంస్కృతశబ్దమునకు మాల మాదిగ యనియు రజక అనుపదమునకు చాకలియనియు నాపిత సంస్కృతశబ్దమునకు మంగలి యనియు యిట్లువాడినారు. గాని భట్టరాజశబ్దమునకు హీనజాతి శబ్దము ఆంధ్రభారతాదుల వాడలేదు. కారణము భట్టరాజులు శూద్రులు కారనియే వారియభిప్రాయమగుటచే వారట్లు వ్రాయుట విడచిరి.

ఆమహాకవులకన్న భట్టరాజులు శూద్రులని వ్రాసిన యీ యీశ్వరపండితులు లెక్కువ పాండిత్యము కలవారనిన. పండితులు మెచ్చుదురా? మెచ్చినట్లు అల్పవిద్వాంసులకయినను తెలియక మానదు. యెవరేమని వ్రాసినను భట్టరాజశబ్దము ప్రాముఖ్యమగుటచే అది ఈ తెగ క్షత్రియులను వీడదు. యీ భట్టరాజశబ్దము సంకరజాతికి అర్థమైనను మంచికులమున కర్థమైనను బట్టరాజులు తమ్ము బట్టరాజులని చెప్పుట వ్రాయుటయు ఒరులు పిల్చిన పల్కుటయు నెన్నటికి మానరని నాయభిప్రాయము. యీజాతియందసూయపరు లెవరయిన నుండినచో యీబట్టరాజశబ్దమునకే సంకరజాతి యనిగాని శూద్రుడనిగాని యర్థము చెప్పిన కొంతవరకయిన పండిత పామరులు హర్షింతురు. నమ్మదురు. యీబట్టరాజులు యీమధ్యకాలమునుంచి రాజులమనుచున్నారా రాజపదము పేరుతుద యీమధ్యకాలమునుండి తగిలించుకొన్నారా జనులు బట్టరాజుగారు లేక రాజుగారని పిల్చుట యీమధ్యకాలపు వాడుకయేనా? బట్టరాజశబ్దము లేటిన్ అరవము ఉరుదు ఇంగ్లీషు ప్రాకృతము మొదలగుభాషలలో మారిమారి యిప్పటికి బట్టరాజశబ్దమైనది గాన మేము క్షత్రియులమనుచున్నారా? సనాతనమునుండి ఆచార్యులు నియోగులు వైదికులు తక్కిన యితర జాతులు వీరిని రాజుగారనుట సహజముగా నున్నదా? క్రొత్తఅలవాటా? క్రొత్త అలవాటని సర్వజాతులలోను యీజాతియందసూయపరు లందురేమోగాని యితరులనరు.

యీజాతివారు బట్టశబ్దము బ్రాహ్మణుల మనువారిలో నిరుతే గలవారికని క్షత్రియ తెగలలో మాకును బిరుదముగా నున్నదని చెప్పుచున్నారు. బట్టశబ్దమున్నచో వేదవేదాంగములు చదివిన పండితుడని గుర్తు ప్రస్తుతము ఇంగ్లీషున బి. యే. యమ్. ఏ. బిరుదములవంటి పూర్వబిరుదము.

శుక్రనీతి:— ప్రేర్యమాప్యసద్వృత్తైః నాకార్యేషుప్రవర్తతే శ్రుత్యాస్మృత్యా లోకతశ్చ మానసా సాధునిశ్చితం యత్కర్మధర్మసంజ్ఞంతద్వ్యవస్యతిచ పండితః ఆదదాన ప్రతిదాన కలాసమ్యక్ మహీపతిః॥ శ్రుతి స్మృతులు చదివి మంచినడవడి గొని మంచి మనస్సున ధర్మమార్గమున నుండునో ఆరాజు పండితుడు అతడే పండితశబ్దము బిరుదముగల రాజు. యిదియే బ్రాహ్మణునకన్న పండితబ్రాహ్మణు డనబడును. నేటికిని భట్టరాజులలో కొందరు విద్వాంసులు భట్టశబ్దమునకు తుల్యముగా పండితశబ్దముంచి పండితరాజులమని పండిత క్షత్రియులమని చెప్పుకొనువారు గలరు.

రత్నాకరం అప్పప్పకవి.

రత్నాకరంవారు భట్టరాజులలో కలరు. వారిలో నేటికిని విద్వాంసులు గలరు. యీ అప్పప్పకవి బళ్ళారిజిల్లా బుక్కపట్నం తాలూకా నూతనతటాకపురి నివాసుడనియు భట్టరాజ కవిశ్రేష్ఠుడనియు 1900 సం॥రం అచ్చుపడిన శశిరేఖాపరిణయము మొదట వంకాయల కృష్ణస్వామిశెట్టిగారు వ్రాసిరి. గ్రంథకర్త భట్టరాజునని జెప్పకొనలేదు గాని పేరుతుద వంశవృక్షమున రాజశబ్దము తత్తుల్యశబ్దములుండుటను భట్టరాజని వాడుకయుండుటను రత్నాకరంవారు భట్టరాజులలో నుండుటను కృష్ణస్వామిశెట్టివారు తెలిసికొని భట్టరాజు కవియనియు గ్రామము వగయిరా సంతయు అచ్చువేయించిరి.

శశిరేఖాపరిణయము:—

సీ॥ బ్రాహ్మణార్చనయందు బహుశ్రద్ధతోనుండు
 రవనిలో రత్నాకరంబువారు
ఆంధ్ర సంస్కృతభాషల తిలకించి
 కృతిజేతు రవనిలో రత్నాకరంబువారు

సంస్థానముల రాజసభలయందు
నుతికెక్కి రవనిలో రత్నాకరంబువారు
వందిబృందంబులో వర్ణింపదగు ధీరు
లవనిలో రత్నాకరంబువారు

గీ॥ వసుధ రత్నాకరంబను వంశజలధి
కరయ రాకాసుధాకరు డతడటంచు
కవులు వినుతింపగా చాలఘనత కెక్కె
రాజితంబగు సంజీవరాజ ఘనుడు॥

మరియు సీసంజీవరాజుగారికె,

కం॥ హోన్నూరురాజు వసుధలో సన్నుతికెక్కిన ఘనుండు అని యున్నది. యీపద్యముక్రింద సీసమున ఈహోన్నూరు రాజుగారి నిట్లు వ్రాసినాడు.

సీ॥ అధికు సభమునిజేయ యల్పు నధికునిజేయ ఘనమైన వాక్సిద్ధి గల్గునతడు. భట్టుమూర్తికి సరియన బాగునతడు॥ అనియున్నది. ఇంక భట్టుమూర్తిరాజు తనజాతివాడు గాన వానితో అప్పటి భట్టరాజులలో హోన్నూరు రాజుగారు సముడని వ్రాసినాడు. భట్టరాజులలో నేటికిని నిప్పటి పండితుని కవిని చూచినప్పుడు అన్నిజాతుల వారిలోను అచ్చటచ్చట కొందరు వానిపేరు విడచి భట్టుమూర్తి యని పిల్చుట వాడుకకలదు. కారణము పూర్వము భట్టుమూర్తి రాజు భట్టరాజులలో విద్వత్కవియగుటయు నేమను మీరు కూడా మూర్తి రాజుగారివలె విద్వాంసులని భావించి వారట్లు పిలుతురు. కొందరట్లు పిల్చిని పుక్కుదురు. చుందరు భట్టరాజవిద్వాంసులు మూర్తిరాజుతో మము ఉపమా యని అట్లునన్న ఆమహానియునితో బోల్చరాదు. నా పేరిడియని పేరువిడచి మూర్తిరాజని పిల్చువారికి సమాధానము చెప్పుదురు. యీకవిభట్టరాజు తనకుటుంబమువారు పూర్వమునుండియు క్షత్రియధర్మమునుగలవారని చెప్పినాడు చూడుడు. యీర్ష్యవిమర్శకు లెట్లువ్రా

సినను చెప్పినను లెక్కయేమి? బ్రాహ్మణార్చనయందు బహుశ్రద్ధతో నుండు రవనిలో రత్నాకరంబువారు. అన్నాడు.

విష్ణుస్మృతి:— శ్లో॥ కుర్యాచ్ఛూద్రస్తు శుశ్రూషాం బ్రాహ్మక్షత్రం విశాలకర్మాత్ కుర్యాదుత్తరయో వైశ్యః క్షత్రియో బ్రాహ్మణస్య చ॥ శూద్రుడు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యుల నర్చింపదగినది. గోమటి బ్రాహ్మణ క్షత్రియుల నర్చింపదగినది. క్షత్రియుడు బ్రాహ్మణార్చన చేయదగినది అనియున్నది. గనుక తన జాతివారు పండితశబ్దము బిరుదముగల క్షత్రియులగుటను తన కుటుంబమువారు కూడ పండిత క్షత్రియులగుటను క్షత్రియునికు బ్రాహ్మణార్చన ముఖ్యము. యితరుల నర్చింపరాదు. (శూద్రుడైనచో మిగిలిన రాజ వైశ్య శుశ్రూష గలవాడనియే చెప్పియుండును) తాను పండితుడైన క్షత్రియుడు గనుకనే బ్రాహ్మణార్చనచేయువారు మా రత్నాకరంవారు అని చెప్పినాడు. తప్పేమి? ఒక్క బ్రాహ్మణార్చన వంది మాగధ సూతకరణాది శూద్రుల కున్నదా? బ్రాహ్మణ సత్కవులవలె పే మాకుటుంబమువారును సంస్కృతాంధ్రముల కవిత్వము చెప్పగల వార మన్నాడు. క్షత్రియునకు యిది వృత్తి అన్న భర్తృహరి.

చం॥ క్షమకవచంబు క్రోధమది శత్రువు జ్ఞాతి హుతాశనుండు మిత్రమదగుమందు దుర్జనులు దారుణ పన్నగముల్॥ సువిద్యవిత్తముచితలజ్జ భూషణము దాతకవిత్వము రాజ్యము భర్తృహరి కవిత్వమును రాజ్యము తుల్యమన్నాడు. రాజ్యములేని పండితులగురాజులగు విశ్వామిత్రాదులు అధ్యాత్మరామాయణాదుల సంస్కృతములో రచించినట్లుండ రెరింగినదేకదా. అప్పకవి.

మ॥ జననాథం గ్రణినాత్మరాజ్యమున నిచ్చల్ పూజ్యుడా సీమబాసిన దాగవ్వయుజేయడన్నికడలన్ శ్రేష్ఠుండు విద్వాంసు డాయనకన్నన్ కవి మేటిసుకవితా యద్యస్తిరాజ్యేన కిమ్మను వాక్యంబు నిజంబు దీనిగని కావ్యంబుల్ రచింపందగున్.

అని యున్నది. నేను తమకు రాజ్యము లేకపోవుటచే సుకవిత్వము రాజ్యముతో తుల్యముగాన ఉభయభాషల గ్రంథములు రచించి లోకోపకారము చేయువారు మారత్నాకరంవా రన్నాను. మరియు ఆంధ్రశబ్దచింతామణి, ఆద్యాంధ్రకవియగు నన్నయభట్టు,

విశ్వశ్రేయః కావ్యం యీప్రపంచమున కంతటికి శ్రేయస్కరము కావ్యమన్నాను. గతయుగములలో క్షత్రియులలో కవులుండుటచేతను రాజ్యము లేదనుటకు బదులు రాజ్యోపమయమగు సుకవిత్వము గలవారమన్నాను. తప్పేమి? సంస్థానముల రాజసభలందు నుతికెక్కి రవనిలో రత్నాకరంబువారు అన్నాను. అమరము॥ స్తవః స్తోత్రం స్తుతిర్నుతిః స్తవము, స్తోత్రము స్తుతి నుతి సమానార్థములు చూడుడు. యీసంస్కృతశబ్దములకు పూర్వకవులు తెనుగు శబ్దము లెట్లు జేసిరో చూడుడు.

ఆంధ్రభాషార్ణవము:-సీ॥ అగ్గింపన్ గొనియాడుట యనగను కైవారమనఁగ పొగడ్తయనఁగ పొగడితయనంగ బొగడునా బొగడికయన మెప్పునా మెచ్చునా గనుమీరు వినుతి॥ ఆంధ్రనామ సంగ్రహము:= కం॥ వినుతియొనరించెననుటకు దశరన్ నామంబులగుచు ధరపై నగ్గించెను గైవారచేసెన్ గొనియాడెను పొగడెననఁగ గొండాడె నవన్॥

యీభట్టరాజ మహాకవి సంస్థానమున రాజసభల తమకై కైవారము జరుగుచున్నదని చెప్పెను. అది విడచి తామే స్తుతించు జాతివారైన తమ్ము స్తుతించువారెవరు. సంకరులే స్తుతించు తెగయొకటి లోకమున గలిగియుండగా వారిని స్తుతించు తెగవారొక రున్నారన్న పండితలోకము హర్షించునా? పామరులకు తెలియకపోవుటచే యేఅల్పవిద్వాంసుడు చెప్పినవాక్యమైన నమ్మియున్నారందురు. అది యొక లెక్కగాదు. మరియు తన మూలపురుషుడగు సంజీవరాజుగారు కవులు వినుతింపగా చాల ఘనకెక్కె అనగా కవులచే సంజీవరాజుగారు

స్తవార్హు లయిరని చెప్పినాడు. దీనినిబట్టి యేవోకొన్ని కృతులందినాడని తెలియుచున్నది. హసన్నూరు రాజుగారు సన్నుతి కెక్కిన ఘనుండు అనియు అధికుని అల్లునిగా అల్లుని అధికునిగా జేయగలవాడని కవి ప్రయోగించెను యిట్టి నిగ్రహానుగ్రహ శక్తి పండిత బ్రాహ్మణులకు అనగా బ్రహ్మర్షులకు పండిత క్షత్రియులకు అనగా రాజర్షులకు దక్క శూద్రులకుగాని స్తుతిపాఠ జాతివారికిగాని యున్నట్లు గ్రంథములందు గలదా? వందిన స్తుతిపాఠకః వందులు లేక స్తుతిపాఠకులు తామైన తమ్ము స్తవముజేయు స్తుతిపాఠకు లొకరుందురా? యీపద్యమందు పండితుడగు క్షత్రియుని ధర్మము జూపినాడు. యీపద్యమంతయు నింత అధిక్యార్థము గన్పించుచుండ ఒకానొకశబ్దమునకు నిచార్థము గ్రహించుట మీబోటి ఉత్తములకు తగునా? ఆశబ్దమునకు మాత్ర మాధిక్యార్థములేదా? లేనిచో చెప్పదగినదే. వందిబృందంబులో వర్ణింపదగు ధీరులవనిలో రత్నాకరంబువారు అని అన్నాడు. అది వందిబృందముతో అనియుండును. లో అక్షరముతో అక్షరమునకు కొద్దిభేదము గలదుగాన తోగాని లోగాదు. లేక వంద్యబృందంబులో అని మీరన్నట్లు లో చేర్చి వందిపోట దీనికి యకారము కవిచేర్చినాడేమో. అంతటితో వంద్యబృందంబులో అయ్యెనేమో అక్షర పొరపాటుగాని చరణములకు చరణములు పేర్లకు పేర్లు పొరపాటని యనలేదు. పురాతన గ్రంథము అట్టి అక్షరములు ముద్రించుటలో అచ్చువారి దోషములుండగూడదా! ఆచరణములోనే వర్ణింపదగుధీరులు. అనగా వర్ణనసేయుటకు దగిన పండితులని అర్థము,

అమరము:—బ్రహ్మవర్గః:— ధీరోమనీషజ్ఞః ప్రాజ్ఞస్సంఖ్యావాన్ పండితః కవి అని ధీరశబ్దమునకు యితరార్థము లున్నను యిచ్చట వారికుటుంబమువారు పండితులు కవులగుటచే పండితులని లేక కవులని అర్థముగ్రహింపదగును.

కారణము పై చరణములో కవిత్వము చెప్పువారు రత్నాకరం వారనియె. గాన పండితులగు క్షత్రియులుగాని కవులగు క్షత్రియులు గాని స్వవాస్తవ్యులు గారా? కాదయ్యా! అప్పప్పకవిగారు యీగ్రంథము వ్రాయుచున్న కాలమందు మాజాతివారిలో కొందరుపుట్టి పెద్దవాళ్లయినవారు ప్రత్యేకించి అక్కడికి వెళ్ళి యీపద్యమును రచించుట చూచినట్లు మాతో చెప్పినారు. విన్నాము. గాన అది అచ్చుదోసముగాదు. అది వందిబృంబులోగాదు. వంద్యబృందంబులో గాదు. వందిబృందంబులో యని వ్రాసినాటంటూరా? వంది మాగధ సూతుల ప్రస్తావన క్షత్రియులగువారికే యుండునుగదా. గనుక క్షత్రియకవి యగుటచే వందిబృందంబులో అనియుండునని ప్రస్తుత పండితులకు తెలియుచున్నది. కాదన్నారు గాన,

సంస్కృత హిందీనిఘంటువు:— చతుర్వేది ద్వారకాప్రసాదశర్మ కృతము. యిది లక్నోలోను ప్రయాగలో దొరకును. యిందు వంది అనిన నమస్కారమునకు యర్థముగలదు. మీరన్నట్లు వందిబృందంబులో వర్ణింపదగుధీరులు నమస్కరింపదగిన సమూహములో వర్ణనసేయదగిన క్షత్రియ విద్వాంసులని అర్థము గ్రహించుము. రాజులు రాజ్యమున్నను లేకున్నను సద్వృత్తి గలవారిని రాజర్షు లందరుగాన ఈ పండితులైన క్షత్రియులు నమస్కరింపదగిన వారు కారా? అట్టి మహాకవి తన్ను శూద్రుడని సంకరజాతివాడని వ్రాసుకున్నాడనుట కేవలము యీర్ష్యావాక్యము. రాజుగారూ! అక్కడ వందిశబ్దము జాతిగాదని మీరు చెప్పితిరి. సరిసముగానే యున్నది. గాని ఈసరసములలో మాకుబనిలేదు. శశిరేఖాపరిణయ గ్రంథకర్తగారి జాతి ఏదందురు అని మీరన్న భట్టరాజులు వంది మాగధత్వము యని మీరు వ్రాసిన వ్యాసమున పత్రికలో అప్పప్పకవి కులనిర్ణయము వద్ద గలదు చూడుము. మీరు వీరిని భట్టరాజకవియని యొప్పుకొని వ్రాసినది

గాదా. నామాట కాదయ్యా! లోకమునకేమి చెప్పుము అని మీరన్నచో నేనుమాత్రము భట్టరాజ కవియని యొప్పితిని రత్నాకరము వారు భట్టరాజులలో నేటికిని గలరు. ఆభట్టరాజు లందరిలోను రత్నాకరమువారు మాత్రము అప్పప్పకవి మావంశజు డందురు. తక్కిన భట్టరాజులు మాజాతివాడందురు. యింతకన్న యెక్కువ విచారణ చేయరాదు. చేసిన మనజాతి కవులకు కొందరికి మోసము వచ్చును. గాన అప్పప్పకవి భట్టరాజ కవియని వాక్రుచ్చుము. దీనితో సంపూర్ణముగా సందేహము తీరినదికాదయ్యా. అందురా కులాది విచారణ యిప్పటివారికి మారిపోవుదుమని భయముచే విచారణ చేయుచున్నారు. ఆకాలమునాటికి కులధర్మము లింత చెడని కారణముచే వారికంత బాధయుండెడిదిగాదు. గనుకనే చాలామంది ఆంధ్రకవులు సంస్కృతకవులు తమకుల మిదియని తమతమ గ్రంథముల వ్రాయలేదు. ఇప్పటివలెనయిన కులాదుల గురించి యింతింత గ్రంథములు వ్రాసిన కవులు ఒకపద్యమున ఒక శ్లోకమున వ్రాయకుందురా? అని సమాధానము చెప్పుము. అప్పప్పకవి వందికులుడన్న నమస్కరింపదగిన కులమువాడు. అని యర్థము చెప్పుటమాని సంకరుడని శూద్రుడని యర్థముచెప్పిన తనకు సందేహము సంపూర్ణముగా తీరునా? మీరు చెప్పినదివిన్న తర్వాత యేదియనుటకు వీలులేకున్నది. రావుగారూ! యింతసందేహము మీకెందుకు? కులగోత్రాదులు వ్రాయక అందు ముఖ్యముగా కులమేదియో వ్రాయక మనుచరిత్రాది గ్రంథములు వ్రాసిన పెద్దన్న మారనాదుల కేకులమని నిర్ణయింతురో అట్టులే ఈ కవికికూడా యీకులమని నిర్ణయించుము. అవును. వీరితోపాటు వారున్నారు. చాలా చిక్కుగా నున్నది గాన సందేహము దీరినది. అయితే మేము పూర్వమునుంచి వచ్చిన జనశ్రుతియం దెక్కుడు నమ్మకము గలవారము గాన పెద్దనాదులు బ్రాహ్మణులు. రామరాజభూషణ

మూర్తిరాజు అప్పప్పకవులు భట్టరాజులని వ్రాయబడియున్నది. గాన వారిని బ్రాహ్మణులుగాను వీరిని పండితులగు క్షత్రియులుగాను నమ్మినాము. రావుగారూ! తమచిత్తమండి! నాయభిప్రాయము నమ్మినను మంచిదే. నమ్మకున్నను మంచిదే.

కాసుల పురుషోత్తమకవి, భట్టరాజు.

ఆంధ్రనాయికశతకము:— రట్టుచేయుదు చూడునా బట్టుతనము నాభట్టుతనము అనగా నాకు వేదవేదాంగాదులయందు గలిగిన పాండిత్యశక్తి చూడుము అని యర్థముకాని అది జాతివాచకముకాదు. వేదాదిశాస్త్రజ్ఞుడగు పండితుడే త్వరలో భగవంతుని ధర్మములు లోకమునకు రట్టు జేయశక్తిగలవాడు గాడా? యీయన వంశజులు భట్టరాజులలో నేటికిని గలరు. యీయన వేదాదిశాస్త్రములు చదివిన విద్వత్కవియని ఆయన కుటుంబమువారు నేడు చెప్పెదరు. భట్టశబ్దము బ్రాహ్మణ పండితులకు క్షత్రియ పండితులకు నున్న పూర్వబిరుదశబ్దము.

ముప్పైయిద్దరు మంత్రులచరిత్ర.

యిది భల్లం అమ్మిరాజుగారిచే నివ్వబడినది అని వ్రాయబడియున్నది. వీరిది తెనాలితాలూకాలో మోదుకూరు గ్రామము. కాంపురము యీయన గొప్పవిద్వాంసుడు. యీయన మైసూరు గద్వాల పిఠాపురమాది రాజస్థానములలో పేరెన్నికగన్నవాడు. రాజాస్థానముల యీయన పొందిన అనేకబహుమానములలో కలికితురాయి అనునది వజ్రాదులతో సమర్చియుండుటచే యెక్కువ వెలగలది. అది ఇప్పటికిని వారిపుత్రులవద్ద గలదు. యీగ్రంథము అమ్మిరాజుగారు వ్రాసిరో నియోగి కవులు వ్రాసిరో మరి యితరతెగవారు అనగా వైదికాదిజాతుల కవులు వ్రాసిరో తెలియదు. ప్రస్తుతమందు నియోగిపుంగవులపై భట్టరాజకవులు చెప్పిన పద్యములు కలవు. యిందు యింటిపేరు

లు గలవారు భట్టరాజులలో నేటికిని గలరు. పూర్వము భట్టరాజకవులు నియోగివర్యులపై చెప్పిన పద్యముల ప్రస్తుతము భట్టరాజులలో కొందరు కొన్నికొన్ని పద్యములును యీగ్రంథములో లేనిపద్యములు చదువుట వాడుకకలదు.

యిందెక్కడను యీగ్రంథమున చెప్పబడ్డ భట్టరాజకవులు తాము శూద్రులమనిగాని లేక హైన్యజాతివారమని గాని చెప్పి కొన్ని పద్యము లీగ్రంథమంతయు వెతకినను గానరావు. యిందున బట్టరాచవారి నామములు మాకరాజు మల్లరాజు సరస్వతి రామరాజ మహాకవి మలయమారుతము కృష్ణంరాజకవి యేనుధాటి సుబ్బరాజు యినపకుతికి రామరాజు మొగసాటిరామభద్రిరాజకవిభట్టు కప్పాసూరపరాజు …క్కని పద్మరాజు మహాశిబట్టు మల్లపరాజు ఖండభట్టు నృసింహారాజకవి క్రొత్తచెర్వు నృసింహారాజ ప్రబంధాంకము రామరాజు గుండభట్టు నారాయణరాజు మొగసాటి సీతారామరాజకవి. వీరందరు పేరుతుద రాజశబ్దము గలదు. యీయింటిపేర్లు భట్టరాజులలో గలవు. వీరివీరి కుటుంబములవారు పూర్వుల సంగతి వచ్చినప్పుడు తమ తమ యింటిపేర్లయందు జనించి వారిగొప్ప చెప్పుటకలదు. వీరిని భట్టరాజులు మాకులస్థులని జెప్పుటకలదు. యితరులును భట్టరాజకవు లనుట గలదు. యిందు గ్రంథకర్తగారు మాత్రము వీరిలో కొందరిది వందికులమనియు కొందరిది మాగధకులమనియు వ్రాసినారు. యింతమాత్రముచే భట్టరాజులు శూద్రులగుదురా? యీగ్రంథకర్త భట్టరాజయినను నియోగిపుంగవుడైనను వైదిక విద్వత్కవియైనను, ఆచార్యోత్తముడైనను లేక మరియు యితరపండితుడయినను అయియుండును. యోగ్యాచారులగు నియోగిమంత్రులకు కృతులిచ్చువారు శూద్రులయినచో నియోగు లంగీకరింతురే. కృతికర్త కృతీశ్వరుడు యోగ్యులులగుట మంచిదని పూర్వధర్మము శూద్రకవుల కృతులు గైకొ

నరాదని అప్పకవి మొదలగువారు వ్రాసిరి చూడుము.

అప్పకవీయము:— 14 పుట. గీ॥ ఉపమగలిగిన శయ్యలన్నెనొప్పియున్న నంధ్రభవుని కావ్యంబు గ్రాహ్యంబుగా దుపాయసంబైన సంస్కారపక్వమైన గాకస్పృష్టంబు హవ్యంబు గానియట్లు।

మేము శూద్రులమని చెప్పుకొనువారిలో గల కవులచే యెంత యోగ్యముగా కృతిచేయబడినను ఆకృతి గైకొనరాదనియు. దీనినిం బట్టి బట్టుపాచవారు శూద్రులైన బ్రాహ్మణులమని చెప్పుకొను నియోగిపుంగవులు భట్టరాజ కవికృతీశ్వరు లగుదురే. కారని యభిప్రాయము. శంభురహస్యము:— 12 శ్లో॥ ఆత్మాసమం కీతం కావ్యం యః కవిపరికల్పయేత్ సుగుణాఢ్యాపి నశ్రావ్యా శూద్రాద్యైః కల్పితాకృతిః నూనూపాప్య హగ్రాన్య బుద్ధైర్య నవకిన్యకా నశూద్రకల్పితం గ్రాహ్యమతి కావ్యం గుణైర్యుతం హవిః శునేక సంస్పృష్టమపి సర్వరసాన్వితం॥ యవనకన్యకను విడిచినట్లు శూద్రకృతుం యెంత రసవంతముగా నున్నను విడువ దగినది. అని యిట్లనుట బ్రాహ్మణ క్షత్రియ వైశ్యకవులు ద్విజులు గాన వారికృతులు మాత్రము గైకొనదగునని యీగ్రంథాభిప్రాయము.

బ్రాహ్మణులమని చెప్పుకొను నియోగివర్యులకీసంగతులు తెలియకపోవు గాన పండితులగు క్షత్రియులు వీరగుటచే వీరుకృతులందు బహుమానము లొసంగి విశేషగౌరవము యీకవులచేసిరి. రఘుపతి రావుగార్కి యింతవు వందికులుము మాగధకులుము అని కవులచెప్పిన పద్యము లేవియు లేకున్నను వారివారి చరిత్రలు వ్రాయు గ్రంథకర్త మాత్రము వ్రాయుటకు కారణమేమని సందేహము గలిగినది.. ఆసందేహము సరియైనదిగాదు. యీ ముప్పైయిద్దరు మంత్రుల చరిత్రలో గల పైననే వ్రాసిన వారిని భట్టరాజులని నమ్మి రావుగారు పత్రికలో ప్రచురించిరిగాదే. యితరులకు వీరు భట్టరాజులా కాదా అను సందే

హము కలిగినను కల్గనచ్చును. గాని రఘుపతిరావుగార్కి మాత్ర మాసందేహము లేనట్లాపత్రిక చదివినవారికి తెలియకపోదు. ఆంధ్రదేశమందున్న భట్టరాజు లనుజాతివారు భట్టరాజులమనిగాని క్షత్రియులమనిగాని చెప్పుచున్నారు. అట్లు దస్తావేజులాదులందు వ్రాయుచున్నారు. వారిని నియోగి వైదిక ఆచార్యాదులు రాజుగారు భట్టరాజుగారు అని పిల్చుచున్నట్లు ఆంధ్రదేశమునంగల అన్నిజాతులవారికి అనుభవమే. అయియున్నది. వంది యనిగాని మాగధ యనిగాని శశిరేఖాపరిణయాది గ్రంథముల భట్టరాజు లయిదారుగురు ప్రయోగించుటను బ్రాహ్మణాదు లెవరయిన లేక భట్టరాజకవి వ్రాసిన ముప్పైయిద్దరు మంత్రుల చరిత్రలో వందికులము మాగధకులము అని వ్రాయుటయు వీరికి భట్టరాజులు క్షత్రియులా అను అనుమానము కలిగియుండవచ్చును. యీశబ్ద ప్రయోగములచే యీజాతిపై యీర్ష్య గలవారికి మాత్రము నీచార్థము గలుగకమానదు. అధిక్యార్థమందు లేకపోలేదు. ప్రతిశబ్దమునకు నీచార్థము గౌరవార్థము లేకపోదు. కొన్నికొన్ని శబ్దములకు మాత్రము ఒకేఅర్థముండవచ్చును. గాని యీ శబ్దములకు ఆగ్రంథకర్తలయొక్క కోశాదిగ్రంథములు వ్రాసిన బ్రాహ్మణుల నను వారలో గ్రంథకర్తలయొక్క వంది మాగధ శబ్దములకు వారి అభిప్రాయము వేరని తోచుచున్నది. లోకములో నియోగి ఆచార్యాదులు బ్రాహ్మణుల మనుచున్నారు. భట్టరాజులు రాజులు పూర్వక్షత్రియ తెగలలో సూర్యచంద్ర వంశముల క్షత్రియుల మనుచున్నారు. యిట్లుండగ గ్రంథకర్తలగు బ్రాహ్మణులుగాని భట్టరాజులుగాని పండితులు లేక కవులగుటచే వీరనేక గ్రంథములు చదివియుందురు. అందనేకవిధములుగా క్షత్రియవంశములు సృజింపబడుటజూచియు భట్టరాజకవియగు ప్రబంధాంకము రామరాజభూషణుడు ముందుగా మాగధవంశ క్షత్రియమూలపురుషుడగు వసురాజు చరిత్ర ప్రబంధ

ముగా వ్రాసి తర్వాత హరిశ్చంద్ర నళోపాఖ్యానమున సూర్యచంద్రవంశరాజుల చరిత్ర ప్రబంధముగా వ్రాయుటయు చూచియు యిందు మూడు క్షత్రియవంశము లున్నట్లు రామరాజభూషణుడు తెలియపరచెను. మొదట వర్ణించినది మాగధ క్షత్రియవంశ కర్తయొక్క చరిత్ర యగుటచేతను వీరొక క్రొత్తతెగవ దొరికినట్టు పండితులకు తెలియకపోదు. క్షత్రియులగు కుశలవులు రాజ్యము లేనితరి రామాయణము చదివి సంగీతముతో గూడా తనవంశపు వారి చరిత్రయగుటచే సభయందు గానముచేసినట్టు వాల్మీకాది రామాయణాదుల గలదు. అట్లే నేను క్షత్రియుడగు ప్రబంధాంకము రామరాజు మూడువంశములలో మొదట వసుచరిత్రవ్రాసి గానముచేసి యున్నాడు. గానదరిమిలా భట్టరాజకవులు వీరియందు ప్రేమగలయితరజాతి పండితులును మహాకవి మొదట తన వంశపు మహాపురుషచరిత్ర వ్రాసెనుగాన వీరు మాగధ క్షత్రియులని వీరిపై ప్రేమగలవారును తాము మాగధ క్షత్రియుల మగుట నిజమని భట్టరాజులను అభిప్రాయపడి అట్లువ్రాసిరనదగియున్నది. పై వందికులము అనగా నమస్కరింపదగిన కులము మాగధకుల మన మాగధదేశ క్షత్రియకులమని వారి అభిప్రాయమని నాయభిప్రాయము. యీజాతిపై యీర్ష్యగలవారి అభిప్రాయమా వేరుగా నుండకమానదు. అంతమాత్రమున యీజాతికి న్యూనత గలుగదు. మాగధవంశము స్వాయంభువమను సృష్టిలోనిది సూర్యవంశము. వైవస్వతమను సృష్టిలోనిది చంద్రవంశము. అత్రి సృష్టిలోనిది వసురాజకుమారుడను జరాసంధుని తండ్రియగు బృహద్రదునివద్ద నుంచి యీతెగవారికి మాగధనామము ప్రసిద్ధమైనది. యీతెగవారు కూడా యెక్కుడుగా ప్రబలి కలియుగములో కొంతవరకును మాగధులచే భారతవర్షము పాలింపబడినట్లు బ్రహ్మాండాది పురాణములవల్ల తెలియబడుచున్నది. యీయభిప్రాయము భట్టరాజులలో కొందరికి

మాత్రమే గలదు. భట్టరాజకవి గోళ్ళ బుచ్చిరాజావధూత గోదావరి జిల్లా లూటకుర్రు గ్రామవాసుడు. యీయన వ్రాసిన గ్రంథములు చాలాగలవు. యీయన వ్రాసి స్వర్గస్థులగుటచే అక్కడక్కడ శబ్దములు విడిచి లాక్షణికాది దోషములలో వారిశిష్యు లచ్చువేసినారు. గాని విద్వత్కవి యీయన తన వంశవర్ణన యిట్లు వ్రాసినాడు.

అంతరంగశతకము:— సీ॥ కాశ్యపఋషిగోత్ర కలితులౌ యజ్ఞసంభవులు ముప్పేరిలోన భద్రగుణులు, పూజ్యులు మాగధుల్ రాజ్యాధికారులు వారలు యిరుశాఖవారలందు నిగ్రహానుగ్రహాకాగ్రహారకు లనే ప్రథమశాఖాన్విత భవ్యగోళ్ళవంశజు డని యున్నది.

పైన యజ్ఞసంభవు లయిదుగురిలోన అనియుండును. ఒకనాడు భట్టరాజ సభామధ్యమున భట్లమగుటూరులో భట్టరాజులు మాగధ క్షత్రియులనియు అందు ప్రథమశాఖవారమనియు ఆయన చెప్పినట్లు కొందరు నేటికిని చెప్పుట వాడుకగలదు. మాగధుల్ రాజ్యాధికారులనియు ఋషిగోత్రజులనియు నిగ్రహానుగ్రహముగ అగ్రహారశాఖలో తనవంశముజేరినది వ్రాసినాడు. యీ అభిప్రాయము ఆంధ్రదేశమొత్తమున భట్టరాజ పండితులలో యేడెనమండ్రుగురి కున్నదనవచ్చును. గాని భట్టరాజులందరు తమది సూర్యవంశమనియో చంద్రవంశమనియే చెప్పుకొనుటవాడుకగలదు. తాము పండితులగుటచే యేది నిర్ధారణ చేయుటకు వీలులేక యేదయినను క్షత్రియవంశమేకదా అని పైవారు అట్లు చెప్పిరి.

వందిశబ్దమునకు మాగధశబ్దమునకు యిచ్చోట యర్థమెట్లు చెప్పదగును. భట్టరాజులు క్షత్రియులమని చెప్పుటగలదు. ఇట్లుండ వీరిలో నలుగు రైదుగురు భట్టరాజకవులు వంద్యకులమనియు వందిననియు మాగధకులమనియు మాగధుడననియు వ్రాసినారని వీరిని

హైన్యు లనదగినదేనా? వందిచోట వంద్య యనినను క్షణము దోషములేదు. యతిదోషములేదు. ఆశబ్దములకు నీచార్థములేగాని యోగ్యార్థములులేవా? వారు నీచార్థము వెల్లడించి వ్రాసినచో నిజమే. వారియర్థ మిదియని వ్రాసినారు. మరియొక యర్థము ఇచ్చోట చెప్పరాదని మీవంటివా రనినను యనవచ్చును. అట్లు నీచార్థము ఆధిక్యార్థము రెండును ఆశబ్దములకు చెప్పక వంద్య మాగధ శబ్దముల మాత్రము ప్రయోగించిరి. యిచ్చట క్షత్రియ పక్షార్థముగాన వంద్యకులము యన్నప్పుడు నమస్కరింపదగిన కులమని అర్థముచేయదగును. మాగధుడ అన్నప్పుడు మగధదేశ క్షత్రియకులమని యర్థము చేయదగును. ఇట్లే బ్రాహ్మణులు ప్రయోగించిన వందికులము అనగా సర్వజనులు నమస్కరింపదగిన కులము. మాగధుడ అన్నప్పుడు మగధదేశ బ్రాహ్మణుడని యర్థము చేయదగును. గాని హీనార్థములు చెప్పరాదు. క్షత్రియాచారములు గాని మగధదేశ క్షత్రియులు గాని లేనప్పుడు బ్రాహ్మణాచారములుగాని మగధదేశ బ్రాహ్మణులుగాని లేనప్పుడు యీ యర్థములు చెప్పవచ్చును. గౌరవకులము ఉభయులది కానప్పుడు వందిశబ్దమున హీనార్థమే చెప్పదగును. అప్పుడు ఉభయులను శూద్రులనిగాని సంకరులనిగాని చెప్పిన చెప్పవచ్చును. బ్రాహ్మణపక్షము అర్థము.

అత్రిస్మృతి:— శ్లో॥ మాగధో మాథురా శ్చైవకాపటః కీటకానజౌ పంచవిప్రాన పూజ్యంతే బృహస్పతి సమా అపి॥ మగధదేశవాసి మథురవాసి కపటదేశవాసి కీటదేశవాసి కానదేశవాసి యగు విప్రులు అయిదుగురు బృహస్పతితుల్యులయిన పూజింప గూడదని అభిప్రాయము. శ్లోకములో విప్రశబ్దమును బట్టి మాగధశబ్దమునకు మగధదేశవాసియగు బ్రాహ్మణుడని అర్థము చెప్పదగినది. అది విడచి సంకరుడగు శూద్రుడు బ్రాహ్మణుడని యిచ్చోట యర్థ

ము చెప్పినచో యోగ్యముగా నుండునేమో ఆలోచించుడు.

అట్లే మాగధశబ్ద ప్రయోగము భట్టరాజులు చేసియున్నను భట్టరాజులు మాగధులని యితరులు వ్రాసియున్నను భట్టరాజులు క్షత్రియు లగుటచే ఇచ్చట క్షత్రియ పక్షార్థము చేయదగును గాన మగధదేశ క్షత్రియులని యర్థము చేయదగును. మేము శూద్రులమగు మాగధులమని భట్టరాజులు వ్రాసినవో క్షత్రియ పక్షార్థము చేయుటకు వీలుండదు గాని యట్లు వ్రాయనినాడు క్షత్రియ పక్షార్థము చెప్పుటకు వీలు లేదేమో పండితు లాలోచింతురు గాక!

కలిదిండి యింటిపేరున్న మనుష్యు లందరు శూద్రులని భావింపదగునా? కలిదిండి యింటిపేరు క్షత్రియులలో శూద్రులలో యితరులలో గలదు. కలిదిండి సోమరాజు రాజశబ్దముబట్టి క్షత్రియుడని యర్థము చెప్పక తప్పదు. కలిదిండి సోమన్న సోమనాయుడు అని యున్న శూద్రుడని యర్థము చెప్పదగును. యితరులకు యితర విధముగా నున్న యితరజాతియని తెలియదగును. అట్లే భట్టరాజులు మాగధులన్న మగధదేశ క్షత్రియులని అర్థము చేయుటకు వీలులేదా? భట్టరాజులు వంద్యులన్న నమస్కరింప దగినవారని అర్థము చేయుటకు వీలులేదా? వీరియందసూయాపరులు మాత్రము నీచార్థము చేయుదురు. చేసినంతనే వీరికున్న ఆధిక్యత పోవునే! సూర్యచంద్రవంశములకు వేరుగా మగధదేశ క్షత్రియవంశము లేకయున్ననాడు భట్టరాజులు మాగధులమని వ్రాసినను యితరులు భట్టరాజులు మాగధులని వ్రాసినను శూద్రులని భావించుట యుక్తముగానే యున్నది.

తర్కకౌముది:— అలక్ష్యే లక్షణగమనమతివ్యాప్తిః॥ అలక్ష్యమందు లక్షణముగ గనపడుట అతివ్యాప్తి యనబడును. మను

ష్యః అన్నంత బ్రాహ్మణుడనదగునా? శూద్రుడు మాత్రము మనుష్యుడు గాడా? అప్పు డేమనవలె నన్నాడంటే విశుద్ధ మాతాపితృజన్మత్వాదా బ్రాహ్మణః॥ విశుద్ధార్థము షట్కర్మాధికారి యని అర్థము చెప్పక తప్పదు. లేనిచో విశుద్ధశబ్దమునకు యోగ్యులగు తల్లిదండ్రులకు జనించినవాడు బ్రాహ్మణుడని చెప్పినచో క్షత్రియాదులు మాత్రము అట్టి తలిదండ్రులు గలవారు గారా? షట్కర్మాధికారి యనిగాని లేక బ్రహ్మసంబంధకర్మమునకు నొకదానికి గాని విశుద్ధ శబ్దార్థము చెప్పినచో క్షత్రియాదుల కవి యుండవు గనుక అప్పుడు బ్రాహ్మణుడని యర్థము చెప్పదగును.

బృహత్ పరాశరస్మృతి:— విశుద్ధాన్వయ సంభూతో అని సచ్ఛూద్ర లక్షణము చెప్పినాడు. యిచ్చట విశుద్ధ శబ్దార్థము షట్కర్మాధికారి యని చెప్పిన సచ్ఛూద్ర లక్షణమగునా. బ్రాహ్మణలక్షణమయి యర్థము విరుద్ధముగా నుండును. అట్లే భట్టరాజులకు మాగధశబ్దప్రయోగమునకు వందనకుల శబ్దములకు మగధదేశ క్షత్రియులు నమస్కరింపదగిన లేక పూజింపదగిన కులము అని యర్థము చెప్పకున్న భట్టరాజులు క్షత్రియులు గాన క్షత్రియ లక్షణము విడచి విరుద్ధార్థములోకి చేరును.

భట్టరాజులలో ప్రస్తుతము ఆగ్రంధకర్తలు వ్రాసిన ప్రకారం రత్నాకరము మొదలగు యింటిపేర్లుగల భట్టరాజులైనను దస్తావేజు మొదలగు వాటియందు భట్టరాజులమని వ్రాయుచున్నారు. భట్టరాజులమని చెప్పుచున్నారు. మేము మాగధులమనుచు శూద్రులమనుటలేదు. యితరులను చెప్పుటలేదు. బ్రాహ్మణులనువారు వందిఅన్న భట్టరాజు అర్థము మాగధ యన్న శూద్రుడని యర్థము వ్రాసినవారు గలరు. ఆప్రకారము బ్రాహ్మణుల మనువారు భట్టరాజుల భట్టరాజులని పిలుచుచున్నారు గాని వంద్యులని మాగధులని పిలుచుట వాడుకలేదు. భట్టరాజులలో పండితు లెవరయిన నిప్పుడు మగధ

దేశ క్షత్రియులు మాత్రము రాజులుగారా యని పూర్వపువారివలెనే మేము మాగధులమనినను వంద్యులమని అనవచ్చును. అనినంతనే శూద్రులని అర్థము చేయదగునా? అది శబ్దార్థ మెచ్చోట యెట్లు చెప్పవలెనో తెలియనివారికి మాత్రము తగును. సైంధవము తీసుకొనిరా అని భోజనము చేయువాడు గుఱ్ఱమెక్కువాడు బల్కును. భోజనము చేయువాడికి గుర్రమును గుఱ్ఱమెక్కువానికి ఉప్పును దెచ్చియిచ్చిన యెట్లు సరిపోవునో అట్లే అనేకతరములనుండి క్షత్రియులము లేక భట్టరాజులము అని భట్టరాజు లందరు చెప్పుకొనుచుండ వారిలో నేనలుగురైదుగురు మాగధులమన్న వంద్యులన్నను బ్రాహ్మణులనువారే నల్గురైదుగురు వారిని మాగధులని వంద్యులని వ్రాసినను చెప్పినను యిచ్చట క్షత్రియ పక్షార్థమునే చెప్పదగినదియో లేక శూద్రులని చెప్పదగునో పండితులు లూహింతురుగాక.

బ్రాహ్మణుల మనువారును మాగధుడన్న ఫలానా ఫలానా పురుషులకు పుట్టి వాడే భట్టరాజని యెవ్వరును వ్రాయలేదు. మాగధుడు శూద్రభేదమనియు మాగధదేశ క్షత్రియుడనియు భట్టరాజనియు యిట్లనేకార్థములు వ్రాసియున్నారు. తమరు బట్టరాచవారికి వంది మాగధత్వమని వ్రాయుట హైన్యార్థము పొందినాదో ఆధిక్యార్థము పొందినాదో ఊహించుటకు వీలులేకున్నది. తమరు వ్రాసిన బ్రాహ్మణు లనువారిలో కొందరు వ్రాసినారు గాని ఆధిక్యార్థము హైన్యార్థమని నిరూపించలేదు. గాన భట్టరాజులలో కొందరు బ్రాహ్మణులనువారిలో కొందరు వ్రాసిన మాగధ వంద్య శబ్దములకు ఆధిక్యార్థమనియే నాయభిప్రాయము గాదని నిరూపించుటకు వీలున్నదా?

శబ్దముయొక్క శక్తి గ్రహణ మెట్లు చేయదగినది.

న్యాయసిద్ధాంతముక్తావళి॥ శక్తిగ్రహం వ్యాకరణోపమానకోశాప్తవాక్యాద్వ్యవహారతశ్చ వాక్యస్య శేషాద్వివృతే ర్వదంతి సాన్నిధ

తః సిద్ధపదస్య వృద్ధాః॥ వ్యాకరణముచే ఉపమానముచే కోశముచే ఆప్తవాక్యముచే వ్యవహారముచే వాక్యశేషముచే వివరణచే ప్రసిద్ధ పదముయొక్క సాన్నిధ్యముచే పండితులు శబ్దశక్తిగ్రహణము చేయదగునని చెప్పుచున్నారు. భట్టరాజు దీనికి యిన్నివిధములు చూచినను క్షత్రియులని తేలగలరు. భట్టి ధాతువునకు పాలించుటలేక [జ్ఞానము] బోధించుట యర్థముగాన పాలించు రాజులు లేక జ్ఞానము బోధించు రాజులు కోశముచే భట్ట అనగా పండితుడు వేదజ్ఞుడు సర్వశాస్త్రజ్ఞుడు అని యర్థము పైన రాజుచేర్చిన పండితరాజు ఆప్తవాక్యముచే అనగా యదార్థము పల్కువారు ఆప్తులు. రాజులను తెగలలో పండితులని చెప్పుదురు. లోకవ్యవహారము భట్టరాజులు లేక క్షత్రియులు యని వాడబడుచున్నది. మిగిలినవి కూడా యిట్లే ఊహించిన భట్టరాజులు క్షత్రియులనిగాని పండితులయిన క్షత్రియులనిగాని తేలగలదు.

భట్టరాజులు వంద్యమాగధులు ఎట్లర్థము చేయదగును.

న్యాయసిద్ధాంత ముక్తావళి:—ప్రసిద్ధ పదస్య సాన్నిధ్యాదపి శక్తిగ్రహః॥ యథేహసహకారతరౌమధురం పికోరౌతీత్యాదౌపిక పదస్యకోకిలే శక్తిగ్రహ ఇతి॥ తియ్యమామిడి చెట్టుపై పికము మధురముగా కూయుచున్నది. యిందు మామిడిచెట్టుపై మధురము కూయునది కోకిల పక్షియే గాన పికమునకు యితరార్థములున్న ప్రసిద్ధిపదమగు సహకారతరుశబ్ద సాన్నిధ్యమున మధురం పికప్రయోగమున కోకిలయే అని గ్రహింప వీలగును. ఒకవేళ ఆచెట్టుపై కాకి మధురముగా కూసినను మామిడిచెట్టు వాసము. దీనికి ప్రసిద్ధముగాదు. గాన యిచ్చట కోకిల పక్షికే యర్థము చెప్పవలెను. అట్లే భట్టరాజులు అను ప్రసిద్ధ పదసాన్నిధ్యమున కొందరు వంద్యులని కొందరు మాగధులని చెర్చిన దో

భట్టరాజ శబ్దమునకు పండితుడగు క్షత్రియుడని సనాతనము నుండి అందరికీ తెలియుచున్నది. దానినిం బట్టి యిచ్చట వంద్య మాగధ శబ్దముల కెన్నియర్థము లున్నను వంద్య అన్న వందనీయులనియు మాగధులన్న మగధదేశ క్షత్రియులనియు భట్టరాజ అను ప్రసిద్ధ పదసాన్నిధ్య మందుంటుటబట్టి యర్థము గ్రహించతగినది.

న్యాయసిద్ధాంతముక్తావళి:— వాక్యశేషాదపి శక్తిగ్రహః యవమయశ్చరుర్భవతీత్యత్రయవపదస్య దీర్ఘశూకవిశేషే ఆర్యాణాం ప్రయోగం కంగౌ మ్లేచ్ఛానాం అన్యథా ఓషధయో మ్లాయంతే యథాః కణిశశాలిన॥ ఇదివాక్యశేషాత్ దీర్ఘశూకే శక్తి భ్రమాత్ ప్రయోగో నానాశక్తి కల్పనే గౌరవాత్॥

యవమయశ్చరుర్భవతి అగ్ని వేల్చబడినది యవపక్వాన్న మయమగుచున్నది. యవపదమున కనేకార్థములు గలవు. అందు ఆర్యులు అనగా యజ్ఞములు చేయువారు దీర్ఘశూక విశేషగ్రహణము చేసిరి. అనగా పొడుగైన ముండ్లుగలిగి యేవి యవలనబడు చున్నవో వాటినే గ్రహించిరి. మ్లేచ్ఛుటకంగు లనగా కొఱ్ఱలని యవ శబ్దమునకు యర్థము గ్రహించిరి. యిచ్చట ఆర్యులకు గావలసినవి కొఱ్ఱలుగావు కొఱ్ఱలకు దీర్ఘశూకనామము లేదు.

ఇచ్చట యవపదమును దీర్ఘశూకవిశేషమందు ఆర్యభాషాప్రకారము యర్థము నిర్ధారణ చేయబడినది. కొఱ్ఱల కర్థముచేయుట భ్రమయని తెలియదగినది. అట్లే మాగధ వంద్యశబ్దముల కనేకార్థములున్నను భట్టరాజ విశేషముచేత క్షత్రియులనియు వంద్యులనగా వందనీయులనియు అర్థగ్రహణము చేయదగినది భట్టరాజులను వైదికోత్తములు నియోగిపుంగవులు ఆచార్యోత్తములు యితరులును రాజుగారని భట్టరాజుగారని పిల్చుటందరెరింగినదే గాన భట్టరాజపద ముంబట్టి మాగధశబ్దమునకు క్షత్రియులనియు వంద్యశబ్దమునకు వం

దనియులనియు అర్థగ్రహణము చేయుట అర్యసమ్మతము నేను భట్టరాజులను క్షత్రియులని యొప్పుకొనువారు వైదికి నియోగి ఆచార్య వైశ్య శూద్రాదులలో చాలామంది గలరు. యవపదమునకు ఆర్యులు చరువుచేయు చోట కొర్రలని యర్థము చెప్ప మ్లేచ్ఛులవలె యెవరో కొందరు మాత్రము భట్టరాజులను మాగధ వంద్యశబ్ద ప్రయోగములబట్టి శూద్రులనినంత శూద్రులగుదురా ? కారు.

శబ్దములకు అర్థము సమయానుకూలముగా చేయదగదా ?

సంస్కృతభారతము, ఆదిపర్వము, ఆది వంశావతారపర్వణి
త్రిషష్టితమోధ్యాయః. వసురాజ సంతతివర్ణన.

శ్లో॥ పుత్రాశ్చాస్య మహావీర్యాః పంచాసన్నమితౌజసః నానా రాజ్యేషుచ సుతాన్ సమ్రాడభ్యషేచయత్ మహారథో మాగధానాం విశ్రుతో యో బృహద్రథః॥ అని కలదు. మాగధులలో మహారథుడను ప్రసిద్ధిజెందిన బృహద్రథుడు. యిచ్చట మాగధశబ్దమునకు శూద్రుడని సంకరుడని స్తుతించువాడని హైన్యుడని యర్థము చేయదగునా ? యిచ్చట క్షత్రియపరార్థము గాన మాగధానాం అనగా మగధదేశ క్షత్రియులలో అని యర్థముచేయక తప్పదు.

సంస్కృతభారతము, సభాపర్వము చతుర్వింశోధ్యాయము,

శ్లో॥ చతుర్థశ్యాం నిశాయాంతు నివృత్తో మాగధః క్రమాత్ ॥

డిటో. ఏకవింశతి అధ్యాయము. శ్లో॥ మాగధం సాధయిష్యామి ఇష్టిం త్రయఇవాగ్నయః॥ ఇచ్చట మాగధ శబ్దార్థము శూద్రుడని హీనుడని అర్థము చేయదగునా ? మగధదేశ క్షత్రియుడని యర్థము చేయదగునా? యిచ్చట క్షత్రియుడగు జరాసంధునికి మారుగా మాగధశబ్దము ప్రయోగింపబడినది. క్షత్రియపరార్థమిచ్చట జరాసంధునిం బట్టి చెప్పకతప్పదు. గనుక మగధదేశ క్షత్రియుడని అర్థముచెప్పక తప్పదు. కొందరు అర్థజ్ఞానహీనులు జరాసంధుని

శూద్రుడని సంకరకులుడని స్తవవృత్తి గలవాడని హీనజాతివాడని అర్థము చెప్పినను సత్పండితులు మెచ్చుదురా ?

రఘువంశము ప్రథమసర్గః— శ్లో॥ తస్యదాక్షిణ్య రూఢేననామ్నా మగధవంశజా పత్నీ సదక్షిణేత్యాసీదధ్వరస్యేవ దక్షిణా॥ ఆదిలీపమహారాజునకు మగధదేశాధీశ్వరునియొక్క కులమందు పుట్టిన పరాభిప్రాయానువర్తనముచేత ప్రసిద్ధమయిన సుదక్షిణ యనునట్టి నామముగల ఆమె యజ్ఞమునకు దక్షిణాఖ్యపత్నివలె ఆయెను. ఆమెను యిచ్చిన మగధవంశజా ప్రయోగమునుబట్టి శూద్రవాతి స్త్రీయని గాని హైన్యజాతి స్త్రీయనిగాని యిచ్చట చెప్పదగునా ? ఇట్లు సంస్కృతకవులేగాక తెల్గు మహాకవులును వాడినారు చూడుడు.

హరివంశము:— ఉత్తరభాగము, 1 ఆశ్వాసము, 16 పుట.

యెఱ్ఱాప్రగ్గడకృతము, జరాసంధుడు, బలరామ వాసుదేవులతో యుద్ధముచేయుట.

ఉ॥ దానికి సైపకుద్ధతగదా ముసలంబులు రెండుచేతులం
బూని హలాయుధుం డదరి భూవరు వక్షము ఫాలముల్ బరి
గానముగా నొనర్చుటయు గాఢత దక్షతదూలి నేలపై
జానులు మోపి మాగధుడు సత్వమఱంబడి సొమ్మవోయినన్

మాగధుడు యిచ్చట శూద్రుడని యర్థము చెప్పిన బాగుండునో లేక క్షత్రియుడు మగధదేశపాలకుడగు జరాసంధుడని అర్థము చెప్పిన బాగుండునో చదువరు లూహింతురుగాక.

భారతము, సభాపర్వము, 1 ఆశ్వాసము. వచనము.

గౌతమానుగ్రహంబునను నీదుర్గబలంబుననుం చేసి యిమ్మాగధుల నెవ్వరున్ జయింపనోపరు, మూడుభేరులం జూపి తొల్లింటి మాగధులు మహావృషాదంబను వృషభంబును వధియించి దాని చర్మంబున వీని నిర్మించిరి. మాగధులు తొల్లింటి మాగధులు యని బహువచన

ప్రయోగముచే జరాసంధుని కన్నను పూర్వపు క్షత్రియులను గూడా మాగధు లనుట కలదని తెలియుచున్నది. యీకథయందు జరాసంధ భీమార్జున కృష్ణులు మాటలలో జరాసంధుడు ఉత్తమక్షత్రియుడను టయు కృష్ణుడు నీనడనడి ఉత్తమక్షత్రియ ధర్మము గాదని భీముని బనిచి జరాసంధుని సంహారింపజేసె. యిందు ఉత్తమక్షత్రియుడని జరాసంధుడనుట జూడ క్షత్రియవంశములలో తన వంశమే ఉత్తమ వంశమని తక్కిన క్షత్రియవంశములు హైన్యములని గేలిసేయుటం బట్టి మాగధవంశ క్షత్రియుల కన్న క్షత్రియవంశములు చాలకలవని తెలియుచున్నది. మాగధశబ్దము జరాసంధున కుండుటంజూచి కృష్ణార్జున భీములు జరాసంధునిం జూచి నీవు శూద్రుడవని సంకరుడవని యనలేదు. క్షత్రియుడవే కాని ఉత్తమక్షత్రియధర్మము నీయందు లేదనిరి. గాని మాగధశబ్ద మున్నంతనే వారు హీనార్థము చేయ లేదు. అట్లే భట్టరాజులు మాగధులని కొందరనిరను పండితులకు మాత్రము మాగధవంశ క్షత్రియులని తెలియకపోదు. గాని హరి యన్న విష్ణువన్నకు కప్పకు యర్థముకలదు. అందు యీర్ష్యవిమర్శ కులు హరియన్న కప్పకుమాత్రము మాధ్యార్థమని వాదింతురు. ఆవాదము పండిత విమర్శకుల బారిని నిల్చునే. విద్వత్కపు లంగీకరింతురే. సత్పాత్రకు లొప్పుకుందురే. మాగధ వంశవృక్షము గలదు. చూడుడు.

స్వాయంభువమనువు.

ఉత్తానపాదుడు:— భాగవతమున యితను స్వాయంభువమ నువునకు పుట్టినట్లు గలదు. బ్రహ్మాండపురాణము. 320 పుటలో యీఉత్తానపాదుడే చంద్రుని తండ్రియగు అత్రి పెంచుకున్నట్లుగలదు. ధృవుడు వసువు యీయిద్దరును ఉత్తానపాదుని కుమారులయినట్లు బ్రహ్మాండపురాణము 320 పుటలోనే గలదు.

మత్స్యగంధి. వసురాజరుషి. కుమార్తె. సౌబలయందు రాజన్య బృహద్రథాదులు వసురాజు కుమారులు. యిందు బృహద్రథునకు.

జరాసంధుడు
|
సహదేవుడు
|
సోమాపి
|
శ్రుతశ్రవసుడు
|
ఆయుతాయువు
|
నిరామిత్రుడు
|
బృహత్కర్మ
|
సేనాజిత్తు
|
శత్రుంజయుడు
|
రిపుంజయుడు

యింకను చాలమంది కలరు.

మాగధుండగు బృహద్రథుని లగాయితు వారి వంశవృక్షము 764 పుట బ్రహ్మాండ పురాణమున గలదు కలియుగములో కూడా మాగధులుపాలించి నాట్లు పురాణము గలదు కొత్త తోవ దొక్కిన భట్టరాజ కవుల యొక్క బ్రాహ్మణ కవుల యొక్క ముప్పె యిద్దరు మంత్రుల చరిత్ర మొదలగు గ్రంథములు వ్రాసిన గ్రంథకర్తల యొక్క అభిప్రాయము మాగధులను మగధదేశ క్షత్రియ వంశజులు భట్టరాజులని అందరికిని తెలియుచున్నది. మాగధ శబ్దమున్నను జరాసంధుడు క్షత్రియుడు గాక పోలేదు అట్లే మాగధ శబ్దమున్నను భట్టరాజులు క్షత్రియులు గాకపోరు.

భట్టరాజులను క్షత్రియులుగా బ్రాహ్మణ వైశ్య శూద్రాదు లంగీకరించుటచే గదా భట్టరాజుగారు లేక రాజుగారు అని పిల్చుట వాడుక యగుట భట్టరాజులు క్షత్రియులని గాని భట్టరాజులనిగాని దస్తావేజులాదియందు వ్రాయుటజూడ భట్టరాజులను క్షత్రియులనుటకు సందేహ మున్నదేమో పండితు లూహింతురు గాక యీర్ష్యవిమర్శకు లెట్లు వ్రాసినను లెక్కయేమి వంద్యులన్న నమస్కరింపదగిన వారు మాగధు లన్న మగధ దేశ క్షత్రియులని క్షత్రియ పక్షార్థ మచ్చుటచేయదగును. అది విడిచిన హైన్యార్థము చెప్పవచ్చును గాని సమయానుకూలార్థము విడిచి చెప్పిన వారిని జూచి పండితులు నవ్వుదురు.

—♦ చంద్ర వంశపు రాజులు. ♦—

యాదవ, అంధక వృష్ణివంశజులనగు చంద్రవంశపు రాజులు ద్వాపరమున గోరక్షణము చేయుట మంచిదని గోరక్షణ చేయుటకు

—♦ శూద్రులు, ♦—

పరాశరస్మృతి ॥ క్షత్రియ చ్ఛూద్రకన్యాయాం సుతో జాయేత నామతః । సగోపాల ఇతి జ్ఞేయః అనియున్నది క్షత్రియుడు

మొదలిడిరి అందు కృష్ణుడు పుట్టి అతనుకూడా గోరక్షకుడై గోపాలుడన నామము చెందెను గోపాల అనగా రాజునకు గోవుల కాపరి కి యిందున్న కర్థముగలదు. మరి యునింకను అనేకార్థములుగలవు

సంస్కృతము గోపాలశబ్దము తెన్గు – గొల్ల శబ్దము.

చంద్ర వంశపు రాజులకు ప్రయోగించినట్లు గలవు.

పెండ్లాడిన శూద్రకన్యయందు పుట్టిన వాడు గోపాలుడన బడును.

అమరము ॥ శ్లో ॥ గోపె గోపాల గోసంఖ్య గోధుగాభీర వల్లవాః యిందుగోపాల గోపాలి పదములకు గొల్లని చెప్పబడియె ॥

సంస్కృతము గోపాల శబ్దము తెన్గు గొల్ల శబ్దము శూద్రునకు ప్రయోగించి నట్లు గలదు.

యీగోపాల గొల్లశబ్ద ప్రయోగములం బట్టి చంద్రవంశపు రాజులగు వసుదేవ కృష్ణాదులను శూద్రులలోనుంచు గోపాల గొల్ల శబ్దవాచ్యులను ఒకటిగా చేర్చి శూద్రు లనదగినదేనా ? లేక అందరిని క్షత్రియు లనదగినదేనా ? పామరజనులు కొందరేమనినను అందురుగాక. పండితలోకము క్షత్రియులగు కృష్ణాదుల శూద్రులని బల్కుదురా. శూద్రులగు గోపాలుర క్షత్రియులని బల్కుదురా. హంస పాలు నీరు కలిసియున్న వేరుచేసినట్లు వారల ఉభయులను వేరుచేసి చెప్పగలరు. అట్లే నలుగురు ముగ్గురు గ్రంధకర్తలు భట్టరాజులను మాగధులని వ్రాసినంతవారు శూద్రులని సామాన్యులు యర్థముచేసి చెప్పినను కృష్ణాదులు శూద్రులనిన నిజమని అంగీకరించు సామాన్యులవలె భట్టరాజులను శూద్రులని సామాన్యులు తెలియక పల్కినను వ్రాసినను పండితలోకము హర్షించదని గ్రహించుడు.

గోపాలశబ్దమునకు రాజపరార్థము చెప్పవలసిన సమయమయినప్పుడు రాజనియు శూద్రపరార్థము చెప్పుసమయమున శూద్రుడని గ్రహింపదగును. గోరక్షణ రాజులు చేసిరి. శూద్రులు చేసిరి. అంతమాత్రమున జాతిమారి వారు వీరగుదురా ? వీరువారగుదురా కానేరరు. అట్లే కాలానుసారముగా భట్టరాజులలో కొందరియందు బ్రాహ్మ

ణులలో కొందరియందు హైన్యాచారములు కానవచ్చినను జాతి మారిపోవునా ? యితరజాతి పండితులు ఆహైన్యాచారములగు బ్రాహ్మణ భట్టరాజులను శూద్రులని వ్రాయదగినదేనా పిల్వదగినదేనా? అట్లుజరుగదు గాని సర్వజాతులలోను హైన్యాచారులు యిహపర సౌఖ్యములు బొందక తాము పుట్టిన జాతినామధారకత్వము మాత్రము వహించి చెప్పుకొందురు.

శూద్రులగు మాగధ సూతవైదేహులు తృత్తి.

మనుస్మృతి:— క్షత్రియాద్విప్రకన్యాయాం సూతో భవతి జాతితః । వైశ్యాన్మాగధదేహౌ రాజవిప్రాంగనాసుతౌ ॥ బ్రాహ్మణ స్త్రీయందు క్షత్రియునికి బుట్టినవాడు సూతుడు. క్షత్రియ స్త్రీకి వైశ్యునికి పుట్టినవాడు మాగధుడు. బ్రాహ్మణస్త్రీకి వైశ్యునికి పుట్టినవాడు వైదేహుడు. యిందు మాగధునకు స్తుతివృత్తి కొన్ని స్మృతులందు గలదు. కవిత్వము చెప్పువారు అగుటచే కృతికర్తను ఆధిక్యముగా వ్రాయవలసివచ్చును. ఆరీతిగాగాని మరియొక కార్యములగాని స్తవముచేయువారు బ్రాహ్మణుల మనువారిలో నున్నట్టే యీతెగవారియందు యట్లే మరికొన్ని తెగలవారియందు కొందరే కాలమందున నుండకమానరు.

మనుస్మృతి:— సూతానామశ్వసారథ్య మంబష్ఠానాం చికిత్సనం । వైదేహకానాం స్త్రీకార్యం మాగధానాం వణిక్ప్రథః ॥ సూతునకు అశ్వసారథ్యము అంబష్ఠునకు చికిత్సచేయుట వైదేహునకు అంతఃపుర స్త్రీరక్ష మాగధునకు వర్తకము చేయుట అనియున్నది. మనుస్మృతి ప్రకారము భట్టరాజులందు వర్తకము చేయుట అలవాటులేనట్లందరెరింగినదే. ఒకస్మృతి యట్లావున్నది. ఒకస్మృతి యిట్లున్నది. యిది యెట్లందురా ?

మనుస్మృతి:— శ్రుతిద్వైధంతు యత్రస్యాత్ తత్రధర్మా వుభౌస్మృతౌ॥ ఒకవేదమునకు ఒకవేదమునకు ఒకవిషయ మెచ్చట విరోధమైనను ఏవేదమునకు ఆవేదము చెప్పినవాక్యము ధర్మముగా తీసుకొన తగినది. అట్లు రెండు స్మృతులకు ఒకవిషయమై విరోధమైన యప్పుడు మనుస్మృతి వాక్యము గ్రాహ్యమని గౌతమర్షి అంగీకరించెను. యిచ్చట మనుస్మృలో చెప్పిన మాగధ ధర్మము భట్టరాజులందు లేదని పండితులకు పామరులకు తెలియని సంగతికాదు. మాగధునియొక్క వృత్తివిషయమై స్మృతికి స్మృతికి విరోధమయినది. ఒక విషయమై స్మృతికి పురాణమునకు విరోధమయిన స్మృతివాక్యము గ్రాహ్యమని వ్యాసస్మృతిలో గలదు. గాని స్మృతికి స్మృతికి విరోధమయిన రెండుస్మృతులు గ్రాహ్యములనలేదు.

మనుస్మృతి:— ధర్మజిజ్ఞాస మానానాం ప్రమాణం పరమంశ్రుతిః వేదవాక్యమే పరమధర్మమైనది గాన ఒకస్మృతిలో ఒకవిధముగాను ఒక స్మృతిలో ఒకవిధముగా నుండుటచే పై వేదములవలె భేదవృత్తులు దెల్పు రెండు స్మృతులవాక్యములు గౌరవింపదగునని యేశ్రుతిస్మృతులగలవో చూపించుము. లేనిచో మాగధునకు స్తవముచేయుట వృత్తియని వేదములో చూపించుము. అట్లయిన కొందరు పండితులయినను అంగీకరింతురు. మాగధులు క్షత్రియులమని చెప్పుకొనుట జనులట్లు పిల్చుట లేదుగనుక యీమాగధులను మాత్రము క్షత్రియులనరాదు. వైదేహ ఆచార్య కరణ శబ్దములకు అర్థము చూపుదుము.

మనుస్మృతి:— వైశ్యాత్తు జాయతే వ్రాత్యాత సుధన్వాచార్య ఏవచ॥ వ్రాత్య వైశ్యునివల్ల సవర్ణస్త్రీయందు జనించినవాడు సుధన్వుడు, ఆచార్యు డనబడును.

గౌతమస్మృతి:— అనులోమ ప్రతిలోమజులు ఆచార్యః ఆచార్యులనబడుదురని యున్నది.

ఆచార్యులను తెగవారు బ్రాహ్మణులమని చెప్పుచున్నారు. చాలా జాతులవారికి గురువులుగా నున్నారు. చాలా తెగలవారు వారినిజూచిన నమస్కరింతురు. ఇట్లు కనబడుచున్నారు. పైన స్మృతులలో ఆచార్యశబ్దము జూచి ఆచార్యులనువారు శూద్రులు కొందరున్నట్లు తెలియుచున్నది. ఆచార్యులనువారు బ్రాహ్మణుల మనువారిలో వున్న ట్లందరెరింగినదే కదా! విమర్శించక వారేవీరు వీరేవారు అని యీర్ష్యకలవారు దక్క యితరులు నిజమేనని యనగలరా!

—♦ వైదేహులు. ♦—

దేవీభాగవతము:— సూర్యవంశపురాజగు నిమి వశిష్ఠునిచే శపింపబడి విదేహుడయినట్లు గలదు. మరియు విదేహ దేశపాలకులు రాజులు గలరు. వారియొక్క నిమియొక్క సంబంధులు వైదేహు లనబడుదురు. అనగా సూర్యవంశజు డయిన జనకాది రాజపుంగవులు విదేహ దేశపాలకులగు క్షత్రియులును అంతఃపుర కావలివాండ్ర జాతిలోనివారు వారి యదృష్టవశమున సింహాసనమెక్కుట సంప్రాప్తమయినదని యనదగినదేనా?

—♦ కరణశబ్దము ♦—

గౌతమస్మృతి:— అమరము. శూద్రావిశోస్తు కరణాః॥ శూద్రస్త్రీకి వైశ్యునికి బుట్టిన లేఖనవృత్తి గలవాడు కరణాఖ్యుడు. ప్రస్తుతము నియోగులు బ్రాహ్మణులమని చెప్పుకొనుచున్న ట్లందరికి తెలియును. సద్వర్తన గలవారనేకులు ఆ తెగయందునను గలరు.

ముప్పైయిద్దరు మంత్రులచరిత్ర 18వ పుట, మల్లమంత్రి:—

యీమంత్రి నియోగిపుంగముడని నేటివారు చెప్పుచుందురు, తమరు పత్రికలో వ్రాసిన యేనుధాటి సుబ్బరాజుగారు మల్లమంత్రి పై చెప్పిన బద్యము —

కం॥ కరణము గ్రామాభరణము కరణము తమవంకవారి కాభ

రణంబౌకరణము నృపు నుపకరణము కరణము కులవార్ధిచంద్ర కర
ణము మల్లా...

సాళువంచెంచు భూపాలుని మంత్రియగు యీమల్లమంత్రిని యీ భట్టరాజకవిగారు మల్లా అన్నాడు. మరియు కరణము కులవార్ధిచంద్ర యన్నాడు. అంతటితో మహాకవి వాక్యమని ఆనియోగిపుంగవునిది కరణకులమనవచ్చునా కలియుగమున, కాలానుసారముగ వైదికమార్గము సాగకపోవుటచే దారసుతాది రక్షణకై హెచ్చు జాతులవారును సంకరజాతుల వృత్తులకొన్ని యవలంబించినంత వారి ఉన్నత కులగౌరవము పోవునే.

ఆచరిత్రము:— 11—10వ మంత్రి కోట సింగరాజుపై భట్టరాజుమహాకవి చెప్పిన పద్యము:— కం॥ నరజన్మంబున పుట్టిన కరణీకమే యుత్తమంబు కరణంబైనన్ పురుషార్థపరుడుగావలె శిరసెత్తిన ఫలము కోట సింగనవర్యా.

ఆచరిత్రమున 31వ మంత్రి. మోటుపల్లి శరభరాజుగారిపై భట్టరాజు మహాకవి చెప్పిన పద్యము కరణశబ్దమునకు తుల్యముగా నియోగిశబ్దము వ్రాసినాడు.

గీ॥ నీతివాంఛహీను నియోగి నెవ్వరు కరణమనరు వాని కరణమనరు॥ జాణ మోటుపల్లి శరభన్న వంటివరు కరణమనిరి వాని కరణమనిరి॥ యీభట్టరాజకవులు వ్రాసినట్లు చాలామంది జనులు నియోగులను కరణాలని పిల్చుటకద్దు. వ్రాతవృత్తికరణాఖ్య శూద్రులకును గలదు. ఆవ్రాతవృత్తి ప్రస్తుతము కరణము ఉద్యోగముచేయు నియోగులందును ఆఉద్యోగముచేయు యితరులందు గలదుగాని యెక్కువగా నియోగులందు నుండుటచే వారినిమాత్రమే కరణాలని పిల్చుట వాడుకయైనది. పైకవుల అభిప్రాయమేదియో తెలుసుకొనకయు జనులెందుకు వారిని కరణాలని పిల్తురో అది తెలిసికొనకయు కరణశబ్దమును,

జూచి వారిని నీచజాతివారని యీర్ష్యా వాదులకు మాత్రము చోటు గలదుగాని యితరులకు గ్రాహ్యముకాదు. యిది కలియుగము ప్రతిజాతివారియందు వెతకిన ఏదో కొన్నిలోపము లుండకమానవు దారాపుత్రులను హైన్యవృత్తిచేతనో ఉన్నతవృత్తిచేతనో బ్రాహ్మణ క్షత్రియాదులు జరుపక తప్పదు. ఒకవేళ జరుగక కొందరు బ్రాహ్మణులుగాని క్షత్రియులు గాని నీచజాతివృత్తి నున్నంత వారిని నీచజాతివారనిన అంగీకరింతురే పండితులు మెచ్చుదురే. ఇట్టి అనుమానము పూర్వమందే గల్గినట్టు ముపై యిద్దరు మంత్రులచరిత్రలో గలదు చూడుడు. నియోగికులుడగు గోపరాజు రామప్రధానిని జూచి ఆరాజు నియోగి దానార్హుడు గాడనిన,

ఉ॥ వ్రాయుట దోసమా వికృతి వైదికమాసుతదార రక్షణో
పాయముకై నియోగినై పార్థివసేవ యొనర్చినంతనే బా
యునె వంశశీలములు బాగుగమున్నల చిత్రగుప్తులే
వ్రాయరె యెల్లలోకముల వారలు జేసిన పుణ్యపాపముల్

లేఖనావృత్తి నియోగుల కున్నది. యిది శూద్రుడగు కరణశబ్దవాచ్యుని వృత్తిగాన అది మీయం దున్నదిగాన నీవు దానార్హుడగావు అని రాజయనిన భార్యాబిడ్డల పోషణార్థము రాజసేవజేసి మారువృత్తిలోనున్నను వంశశీలములు పోవునా? మేము బ్రాహ్మణులముగాన దానమిమ్మనెను. ఆరాజు నిజమని నమ్మి మారువల్కలేక దాన మిచ్చెనని కలదు. అట్లే భట్టరాజులయందు యితరజాతి వృత్తులు గాన్పించినను అంతనే వారిని శూద్రులని వ్రాయదగునా? వ్రాసినంతనే వారికిగల కులగౌరవము పోవునా? పూండ్ల రామకృష్ణయ్యగారు మొదలగు నిద్దరు ముగ్గురు భట్టరాజుల శూద్రులని వ్రాసినంతను భట్టరాజకవులు నలుగురు ముగ్గురు నియోగిపుంగవుల కరణములని వ్రాసినంతను యీతెగవారిని హీను లనదగునా?

కళింగ దేశస్థులగు రాజులు.

భారతము, అనుశాసనికపర్వము, 2 అశ్వాసము.

కం॥ ద్రవిడ కళింగౌశానర యవన శక పులింద నృపతుల లవ
నీసురపరాభవమునగాదె ధరణీధవపొందిరి తొల్లి శూద్రత్వాదైన్యంబుల్

పూర్వమందే ద్రవిడ కళింగాది దేశరాజులు శూద్రత్వము పొందిరని యీభారతలక్ష్యము జూచి విజయనగరము విశాఖపట్నాది ప్రసిద్ధనగరముల కొంతభూమికి కళింగదేశమందురు. రామేశ్వరాది ప్రాంత కొంతప్రదేశమునకు ద్రవిడదేశ మందురు. యీ దేశములయందు రాజులను తెగవా రెక్కువగా వసించుచున్నట్లు చెప్పుకొందురు. యీరాజులను తెగవారి నందరిని శూద్రులని యనదగినదేనా?

గోత్రశబ్దవిచారణము.

గోత్రప్రవర సంగ్రహము:— 6 పుట. బ్రాహ్మణులకు మాత్రము గోత్రమనగా మూలపురుషుడని యర్థము. భారద్వాజగోత్రమనగా భారద్వాజ మహాఋషి కూటస్థుడుగా గలవాడు. అని బహువ్రీహిసమాసముచే నేర్పడిన యర్థము. గోత్రమనగా తనసంతతివల్ల గలిగిన పుత్రపౌత్రాదికపరంపర యొకయర్థము. భారద్వాజ గోత్రమనగా భారద్వాజ సంతతికి జేరినవాడని సత్పురుష సమాసార్థము యని ఆగ్రంథకర్తయైన విద్యారణ్య పంచానన విద్యావాచస్పతి శ్రీమాన్ విక్రాల రామచంద్రాచార్యులుగారు వ్రాసిరి. యీయన బిరుదములబట్టి గొప్ప పండితుడని తెలియుచున్నది. క్షత్రియాదులకు మాత్రము భారద్వాజగోత్రుడన భరద్వాజుడు పురోహితుడుగా గలవాడని యర్థముగలదు. యీగ్రంథవాక్యముల బట్టి,—

పురుషసూక్తము:— బ్రాహ్మణోస్య ముఖమాసీత బ్రాహ్మణులు ఆపురుషుని ముఖమాయెను. అనగా ముఖమునుండి పుట్టిరని

కొన్ని భాష్యములందు గలదు. యీసృష్టి విష్ణుసృష్టిగాన యీసృష్టిలోని బ్రాహ్మణులకు ఋషిగోత్రము లక్కరయేలేదు. బ్రహ్మముఖమున బుట్టిన బ్రాహ్మణులకును గోత్రము లక్కరలేదు. ఒకవేళ యున్న ఋషులనామ ముండక విష్ణుగోత్రము బ్రహ్మగోత్రమని యుండ నగును. బ్రహ్మ మనోసృష్టిలోను కుండ కప్ప కుందేలు మొదలగు వాటియందున ఋషులు పుట్టిరి. వారియందు జనియించిన బ్రాహ్మణులు మాత్రము ఆయా ఋషిసంతతివారని వారికున్న ఋషిగోత్రము తెలియబడుచున్నది. ఋషిగోత్రములు ప్రస్తుతము బ్రాహ్మణుల మనువారి కందరికి యుండుటచే యీ ఋషిగోత్రము లుండుటబట్టి బ్రహ్మ విష్ణు ముఖసృష్టిలోని బ్రాహ్మణులు యీఋషిగోత్రములు గలిగి బ్రాహ్మణులమని చెప్పువారు మాత్రము కారని పండితపామరుల కెల్లరకు తెలియుచునేయున్నది. ప్రస్తుతము బ్రాహ్మణులమని చెప్పువారిలో ఋషిగోత్రములు మాని బ్రహ్మగోత్రము విష్ణుగోత్రము చెప్పువారున్నవారా? ముఖసృష్టులలోని వారని అనదగియుండును. ఒకవేళ ఋషిగోత్రము లీబ్రాహ్మణులమని చెప్పుకొను వారికున్నను ఆగోత్రఋషి సంతతివాడని యర్థము చేయుటయేగాని ఆఋషినుండి నేడు కలియుగముగాన ఋషిగోత్రములు గలవాని మూలపురుషుని వరకు గల వంశవృక్షములు వున్నవా? లేనేలేవు. దీనినింబట్టి వీరేయే సృష్టులలోవారని నిర్ణయించుటకు యిక్కడ గ్రంథవిస్తరభీతిచే వ్రాయుట మాని పండితులకును విమర్శకులకును వదలుచున్నాడను.

విశ్వామిత్ర లేక కౌశికగోత్రము.

హరివంశము. 60 పుట. విశ్వామిత్రుడు చంద్రవంశమున బుట్టిన రాజు. అతనికి దేవరాత ప్రముఖు లనేకులు గల్గినారు. బ్రహ్మక్షత్ర గోత్రకర్తలయిరి అనియున్నది. విశ్వామిత్రుడు రాజు

గానున్నప్పుడు పుట్టినవారు రాజులు. విశ్వామిత్రుడు తపమున బ్రాహ్మణుండయి గోత్రకర్తయయ్యె. బ్రాహ్మణుడైనతర్వాత వానికొడుకులు బ్రాహ్మణులయిరి. విశ్వామిత్రుడు రాజుగదా. వీనికుమారులు రాజులుగాక గుణకర్మములచే బ్రాహ్మణులయిరి. నేడుమాత్రమంత సద్గుణకర్మలుగల వారలు బ్రాహ్మణత్వము నొందకుందురా. పై గోత్రప్రవర సంగ్రహవాక్యమునుబట్టి బ్రాహ్మణుల మనువారిలో విశ్వామిత్ర గోత్రీకులు లేవిశ్వామిత్రసంతతిలోని వారని తేలనది.

భార్గవ గోత్రము.

హరివంశము:— 59 పుట, భార్గవుండను రాజఋషి కనేకులు గలిగిరి. వారు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర వంశంబులకు గర్తలయిరి యని యున్నది. మరియు భృగుమహర్షి సంతతివారు భార్గవులనబడుదురు. ఋచీక జమదగ్ని పరశురాముడు లీసృష్టిలోని వారు బ్రాహ్మణ పురుషునకు క్షత్రియ స్త్రీలకు వీరు జనించి బ్రాహ్మణులనబడిరి. ఆభార్గవగోత్రమువేరు యీభార్గవఋషిగోత్రము వేరని యెందరందురు. ఆయనవల్ల యీయనవల్ల బ్రాహ్మణాదులు జనించిరి. యీరాజర్షి సంబంధము కాదనినగాని భృగుమహర్షి సంబంధమేనని గాని యిప్పటి ఆగోత్రస్థుల వారి వంశవృక్షములు చూపుట చాలా కష్టము. గాన వారిద్దరు ఋషులే యెవరయినను దోషలేదనదగ్గది.

శౌనక గోత్రము,

బ్రహ్మాండపురాణము:— **687 పుట.** శౌనకునకు బ్రాహ్మణ క్షత్రియాదులు గలిగిరి. యీశౌనకుడు రాజఋషి. గోత్రప్రవర సంగ్రహము:— **43 పుట,** కార్త్స్నమదాః కృత్స్నమదః శబ్దప్రయోగములచే కృత్స్నమఘుడు చంద్రవంశము. రాజర్షియని తెలియదగినది.

గార్గ్య గోత్రము.

బ్రహ్మాండపురాణము:—692. పురాణము గర్గునివల్ల బ్రాహ్మణక్షత్రియులు గలిగిరి. గార్గ్యగోత్రస్థు లీసృష్టిలోనివారు.

అగస్త్య గోత్రము.

భారతము. అరణ్యపర్వము. పితరు లగస్త్యుని పెండ్లాడుమని చెప్పిన విని తన తపఃప్రభావముచే విదర్భరాజున కొకకూమార్తెను బుట్టించె. ఆమెయే లోపాముద్ర. యీయామెను అగస్త్యుడు పెండ్లాడు ననుట బట్టి రాజులు భయమున ఆమెను పెండ్లాడుట మానిరి. అంత అగస్త్యుడు ఆకన్యను విధ్యుక్తముగా పెండ్లాడెను. ఆమెకు అగస్త్యునిచే ధృఢాస్యుడు పుట్టి వానికి యిధ్మవాహుడు పుట్టె. ఇట్లు అగస్త్యుడు పుత్రపౌత్రవంతుడై పితరుల పుణ్యలోకగతులు జేసెననియున్నది.

హారీతస్మృతి:— బ్రాహ్మణ్యాం బ్రాహ్మణే నైవముత్పన్నో బ్రాహ్మణః స్మృతః॥ బ్రాహ్మణస్త్రీయందు బ్రాహ్మణునకు జనించిన వాడు బ్రాహ్మణు డనదగియున్నది. గాని కుండయందు జనించి బ్రాహ్మణుడైన అగస్త్యునకు క్షత్రియస్త్రీకి జనించిన వారు పుట్టుక బ్రాహ్మణులుగాక గుణకర్మచే బ్రాహ్మణులై రనదగియున్నది.

యాజ్ఞవల్క్యస్మృతి:— విప్రాన్మూర్ధవసిక్తోహి క్షత్రియాయాం విప్రునియందు క్షత్రియస్త్రీకి బుట్టినవాడు మూర్ధావసిక్తుడు. ఇతనికి యేనుగులు గుర్రముల శిక్ష రథముతోలుట శస్త్రబంధనము వృత్తియనిరి. ఇట్టి వృత్తిలో అగస్త్యుని కొడుకులుండక బ్రాహ్మణవృత్తిలో నుండి బ్రాహ్మణులనిపించుకొనిరి.

అత్రిగోత్రము, ఆత్రేయులు.

అత్రికి అనసూయకు దత్తాత్రేయ దుర్వాస చంద్రులు పుట్టిర, అందు దత్తాత్రేయ దూర్వాసులు బ్రాహ్మణవృత్తిచే బ్రాహ్మణులయిరి. చంద్రుడు క్షత్రియవృత్తి నవలంబించి ముల్లోకములనేలి రాజనిపించుకొనియె. యీచంద్రునికి జనించినవారి సంతతివా రందరు చంద్రవంశము రాజులయిరి.

హరివంశము. 57వ పుట. యెర్రాప్రగ్గడకృతము.

చంద్రవంశములో యయాతి సంతతివారికి రౌద్రాశ్వుడు జనించె. వానికి ఋచేయువాదులు పదుండ్రు కొడుకులు రుద్ర భద్రా మలహాదులు పదుండ్రు కూతుండ్రును పుట్టిరి. ఆకన్యలను అత్రివంశోద్భవుండయిన ప్రభాకరుండను ముని పెండ్లాడెను. ఆస్త్రీలయందు స్వస్త్యాత్రేయు లనువా రనేకపుత్రులు గలిగిరి. వారు విప్రవంశంబులకు కర్తలయిరి అని యున్నది. పై యాజ్ఞవల్క్య స్మృతి ప్రకారం వీరు ప్రతిలోమజు లనిపించుకొనక అగస్త్యుని సంతతివారివలె బ్రాహ్మణవృత్తిచే బ్రాహ్మణులయిరి.

గౌతమ గోత్రము.

వజ్రసూచిలోపనిషత్తు:— శశస్పృష్టాద్గౌతమః॥ కుందేటి వెనుక భాగమునుండి గౌతమఋషి జనించెనని కలదు. గాన యీగౌతమ గోత్రస్థులగు బ్రాహ్మణులు బ్రహ్మముఖ మనోసృష్టులలోనివారు కారు గాని గుణకర్మములచే బ్రాహ్మణులయిరి. యిట్టివిధముగ మరికొన్ని గోత్రములును గలవు. ఋషిగోత్రములు బ్రాహ్మణ క్షత్రియాదులకు గలవు. గాన ఋషిగోత్రములబట్టి వీరు వీరికులస్థులనుటకు సంపూర్ణాధారములు లేవు. గాని సూచనమాత్రము చేయవచ్చును.

వంశవృక్షములు.

నేడు బ్రాహ్మణుల మనువారు ఋషిగోత్రము గలవారనుటకు సందియము లేదు గాని ఆఋషినుంచి నేడు తమ మూలపురుషుని వరకు క్షత్రియులలో చంద్రసూర్య వంశవృక్షములవలె వంశవృక్షములు యేశ్రుతి స్మృతి పురాణేతిహాసముల గానరాకున్నవి. గాన సంపూర్ణముగా ఆఋషిగోత్రస్థులే వీరనుటకు కొంతసందేహము జనించకపోదు. యీమధ్యకాలస్థులు కొందరు బ్రాహ్మణులమని ఆఋషిగోత్రములు తగిలించుకొనినను అంతకు పూర్వమువారితో తుల్యులు గాకపోరు. పూర్వమువారికి వంశవృక్షములు లేవు. మధ్యకూటస్థులకు వంశవృక్షములులేవు. యేది నిజమో తెలుసుకొనుట చాలా కష్టముగానుండును. క్షత్రియులకు మాత్రము ఋషిగోత్రము లున్నవన్న చిక్కులేదు. వారికి పురోహితులని యర్థముగాన గోత్రములు మారినను మార్పు చెందును. ఋషిగోత్రములు నిల్పుటకై బ్రాహ్మణులవలె వంశవృక్షలక్కరలేదు.

స్తుతి సంస్కృతశబ్దముకై వారము కొనియాడుట తెల్గుపదములు.

బ్రాహ్మణులకు రాజులకు స్తుతించుట పూర్వములేదా?

వాల్మీకిరామాయణము:— ఇది ఆదికవియగు వాల్మీకిమహర్షిచే రచింపబడినది. ఆనాటికే బ్రాహ్మణులు స్తవము చేయుట కలదని వ్రాసినాడు.

బాలకాండ, 12వ సర్గ. దశరథుడు యాగముచేయుట అంతము గురించును విడిచిన తర్వాత. శ్లో॥ తతోద్విజాస్తే ధర్మజ్ఞ మస్తువన్ పార్థివర్షభం అనుజ్ఞాతాస్తత సర్వే పునర్జగ్ముర్యథాగతం॥ ధర్మజ్ఞులగు బ్రాహ్మణులు నృపోత్తముడగు దశరథుని స్తోత్రముచేసి అతని యాజ్ఞపొంది వారి స్థానములకు బోయిరి. అని కలదు. బ్రాహ్మణులు ఆపత్తులేనితరిని గూడా స్తవముచేయుట కలదు అని దీని అభిప్రాయము. మరియు బ్రాహ్మణులు లేమితరి కొనియాడుట కలదు. అత్రి తన భార్యతో నేను తపంబునకు పోయెదను. పుత్రులవద్ద నుందువా? నావెంట వత్తువా? అని యడుగ కొడుకులకు కుటుంబ భావనవృత్తి జేయక వెళ్ళుట న్యాయము కాదుగాన వైన్యుడను రాజు అర్థులకు చాలా ధనమిచ్చును గాన అతని వేడుమనియె. అంత భార్యమాటలు ధర్మయుక్తంబులగుటకు సంతసించి అశ్వమేధయాగము చేయుచున్న

వైన్యునిజూచి ఆశీర్వాదముచేసి తర్వాత యిట్లనికొనియాడె. హేరాజ!

భారతము:— అరణ్యపర్వము. చతుర్థ ఆశ్వాసము.

ఉ॥ నీవు విధాత విందు్రడవు నీవు సమస్తజనేశ్వరుండవుర్
నీవ యశేషధర్మములు నీవ యెరుంగుదు నిన్నుబోలగా యీ
వసుధాతలంబున మహేశ్వర యెవ్వరులేరు సన్మునీంద్రా
వళి యెప్డునిన్ను గొనియాడు పరిస్ఫుటవాక్య భంగులర్.

అనిన గౌతముండు, ఉ॥ విని కలుషించి యేలయిటు లిక
ను నోరరువంగ బ్రేలెదీ జనపతియే విధాతయును శక్రుడు నిశ్చను సర్వ
కాంక్షువై మనమున శంకలేక యొక మానవు నింత నుతింప నేటికిర్

అనియె. అంతట సభలో చర్చజరిగి రాజును బ్రాహ్మణుడు
స్తవనముచేయ దగునని నిర్ణయింపబడెను. అప్పుడు వైన్యుడు అత్రి
నిజూచి, కం॥ నను నెల్లజనులకంటెను ఘనుడని కొనియాడితీవు కవుం
నిజముగ గావున నీదెస భ్రాంతుడనై కొనుమిచ్చెద నీకు ధనియకోటి
ధనంబుల్॥ ఇట్టి వనేకములు భారతాదుల బ్రాహ్మణులు స్తవముచేసి
నట్లు గలదు.

రాజర్షియగు జనకుడు క్షత్రియుడగు రాముని వివాహ
కాలమున స్తోత్రము జేసెను.

అధ్యాత్మరామాయణము, బాలకాండ:— ఇతిస్తుత్వా ప్రసః
ప్రాదాద్రఘువాయ మహాత్మనే॥ జనకుడు యీవిధముగా పొగడి మ
హాత్ముడగు రామునికొరకు రథాదులనిచ్చెను.

రాముని పుత్రులగు కుశలవుల ఋషులు కొనియాడుట,

వాల్మీకరామాయణము:— బాలకాండ, నాల్గవసర్గ. శ్లో॥ తేప్రీతమ
నస స్సర్వేమునయో ధర్మవత్సలాః ప్రశశస్తుః ప్రశస్తవ్యాగాయమానే
కుశీలవౌ॥ ధర్మవత్సలులగు మునులందరు సంతోషించి గానము చేయు

టచే స్తోత్రమునకు బాగుగా దగియుండిన రాజపుత్రులగు కుశలవుల
కొనియాడిరి. వారికి రాజ్యము లేదుగాని పండితులు గానవిద్యాప్రవీణు
లు. ఇట్టివారు సభలో కొనియాడబడిరి. బ్రాహ్మణులు రాజులు శక్తిలే
నిజేసి కైవారము జేయుటగలదు.

ద్రోణపర్వము:— 3 ఆశ్వాసము. దృష్టద్యుమ్న ద్రోణయుద్ధ
ము ఆచార్యునితో దృష్టద్యుమ్నుడు యుద్ధమునుండి తొలగిన సాత్యకి
ఆచార్యుని మాన్యుని చేతయెత్తిన ధనస్సుల నన్నిటిని ఖండించెను.
అదిచూచి ద్రోణుడాత్మగతంబున...

తే॥ రామునందును గాంతవీర్య క్షితీశునందు నరునందు భీష్మని
యందుదక్క గలుగునే యెందు నీయస్త్రబలము వీని యాశువిక్రమ మ
ద్భుతంబయ్యెనాడ. అని యగ్గించెననికలదు. అదిచూచిరాజపుత్రులు.

కం॥ ఏవీరునికైనను నిది భావాయూథంబుగాని పనియే యను
చుర్ నీవారెల్లరు పెలుచర్ కైవారము చేసిరతని కౌరవనాథా॥ హే
కౌరవనాథా ! నీపక్షపురాజులందరు సాత్యకిని స్థవముజేసిరిసుమా అని
యర్థము యిట్లు భారతాది గ్రంథముల దనేకచోట్ల రాజులు స్థవముచేసి
నట్లు కలదు.

శేషధర్మము॥ యిది పెద్దాపురపురాజులచరిత్ర యిందు 9పుట.

కం॥ ఏతాదృశసంతతి బ్రఖ్యాతంబుగ నుద్భవించె గర్వితవిమత
క్ష్మాతలపతి మహిమర్ ।రాజై తిరుమలరాజు రాజు లందరు పొగడర్
అని కలదు.

యిందు రాజులను రాజులు పొగడినట్లు కలదు. స్థవముచేయుట
ప్రతిలోమజు లగువారికి కలదు. అక్కడక్కడ బ్రాహ్మణ క్షత్రియు
లకు గలదు. జరుగనినాడు శక్తిలేనినాడు యితరుల వృత్తులందిన గాని
కాలము జరుగదు. అంతమాత్రమున బ్రాహ్మణ క్షత్రియుల సంక
లనదగునా ?

బ్రాహ్మణుడని చెప్పబడు శ్రీనాథమహాకవి. స్థవముచేయుట.

ముప్పైయిద్దరు మంత్రులచరిత్ర. 43 పుట. మామిడి సింగన మంత్రిని నాలుగు పద్యములతో స్తుతించెనని కలదు. అందొకటి వ్రాసెదను. కం॥ శ్రీపాదాంభోరుహ సంస్థాపిత మణిఘటిత। కటకరుచిఖ నిచదాటోపలికంపిత విమలత క్ష్మాపాల కులాంతరంగ మామిడి సింగా॥ యీగ్రంథము భజకవులు మంత్రుల। స్థవముచేసినట్లు కలదు. అని స్థవముచేసినట్టు గలదు. యియ్యది స్థవముకాదు. అట్లు వ్రాయుట గ్రంథకర్తల లోపమందగును. బ్రాహ్మణులలోను రాజులలోను సమయానుకూలముగా స్థవముచేయుట గలిగి యున్నను యీ గ్రంథమున శ్రీనాథుడు భట్టరాజ కవులు మహాకవులు మంత్రుల స్థవయుచేయుటగాదు. శ్రీనాథుడు భట్టరాజకవులు కహాకవులు గనుక యోగ్యులగుమంత్రుల వర్ణించిరనిచెప్పుట సమంజసము. భట్టరాజకవులు వంశావళులు వ్రాయుటలేదా? చదువుటలేదా? అని సంకరజాతి లక్షణము కాదా యన్న బ్రాహ్మణులనువారిలోని కవులు వంశావళులు వ్రాయుటలేదా? చదువుటలేదా? అది మాత్రము సంకరలక్షణమేలకాదు- భట్టుమూర్తి రామభూషణుడు వసుచరిత్రాదులు వ్రాసినప్పుడు వంశావళులు వ్రాసి రాజు నెదుట చదువలేదా? అట్లయిన నంది తిమ్మన్న నన్నయభట్టు మొదలగువారు రాజెదుట వారివంశావళులు చదువలేదా? అంతమాత్రమున సంకరులనరాదు. కవులట్లు పూర్వముకూడా రాజవంశావళులు వ్రాయుట కలదు. అది కలియుగుటచే గలిగినదని గ్రహింపదగు.

భట్టరాజులు కవులయి చక్కని వర్ణనలు చేయుటజూచి బ్రాహ్మణకవు లెందరో సంసించుచుందుగాని కొందరు బ్రాహ్మణులనువారు మాత్రము వీరును మనవలె కవిత్వము చెప్పనా అను యీర్ష్యభావముచే వారిని శూద్రులచేసిన బాగుండునని తమ తమ గ్రంథము

ల భట్టరాజులు శూద్రులని వ్రాసిరి. కారణము శూద్రకావ్యము కృతి పొందరాదని యొక నియమము గలదు. భట్టరాజులు శూద్రులయిన యిక తమరేకదా. కృతులిచ్చువారు యిక బ్రాహ్మణులతో పోటీగా కవిత్వము చెప్పువారు ఒరులుండరు. ఉండినచో వారినికూడ శూద్రులేయందురు. భట్టరాజులు స్వయముగా పద్యముళ్జేసి కృతికర్తల వర్ణించిరి. వర్ణించుచున్నారు. అది కవిలక్షణముగాని సంకరులగువారి లక్షణముగాదు.

రాజసభలలో సత్కార్యములయందు కృతులు చదివిగాని తాము కృతులిచ్చిగాని బహుమానముల పండితులగు క్షత్రియులుపొందదగునా?

వాల్మీకిరామాయణము:—బాలకాండ 4 సర్గ. రాముని యజ్ఞమున పండితులును క్షత్రియులగు గానశాస్త్రజ్ఞులగు కుశలవులకు ఒక ఋషి జలపాత్రి నిచ్చెను. వారి గానమునకు మెచ్చి గానశాస్త్రప్రవీణుడగు యొకఋషి నారబట్ట బహుమానముగా నిచ్చెను. మరియొక ఋషి కృష్ణాజినము నిచ్చెను. ఇంకొకఋషి మౌంజి ఒకరుషి కమండలవు ఒకరుషి యజ్ఞసూత్రము ఒకరుషి పీట ఒక ఋషి జపమాలయు నిచ్చిరి.

అట్లే రాజసభలలో భట్టరాజ పండిత కవులుగా విశేషగౌరవము పొంది తగిన బహుమానము పొందిరి. ప్రబంధాంకముమూర్తి ప్రబంధాంకము రామరాజభూషణుడు భల్లం అమ్మిరాజు మొగసాటి మూర్తిరాజు మొదలగువారు అనేకులు భట్టరాజులు లేక క్షత్రియులు అను తెగవారిలో గలరు.

అట్లే జయపూరు మహారాజావారి మంత్రిగారును కమ్మకులస్తులగు దివాన్ వి. రామకృష్ణయ్యె కేస్వర్ ఇ. సి. యస్ గార్కి రాజులు లేక క్షత్రియులను తెగవారిలో పండితుడును. కవియునగు

పెన్మెత్స సత్యనారాయణరాజుగారు పతిభక్తి యను గ్రంథము కృతి యిచ్చి తగిన బహుమానము పొందిరని చెప్పుదురు.

ప్రస్తుతభట్టరాజుల వృత్తులు క్షత్రియాచారములుగావా ?

ఆంధ్రదేశ మొత్తమున భట్టరాజులలో అగ్రహారందార్లు గలరు, భూస్థితిగలవారు వ్యవసాయముచే జీవించువారు చాలామంది గలరు. భాగవతము సప్తమస్కంధమున చెప్పబడు క్షత్రియాపత్ వృత్తివహించిన వారును చాలామంది గలరు. యీ తెగవారిలో పండితులెక్కువగా నుండుటచే పూర్వాచారములు చాలవరకు ఆచరించుచున్నారు.

దుఃఖస్వ్యః వ్యసనః ప్రీతికారార్థం కుటుంబార్థంచ యాచతే॥ దుఃఖనివృత్తికై కుటుంబముకొరకు యాచింపదగినది. అని యున్నది గాన పండితులును బీదలగు కొందరు భట్టరాజులు వ్యవసాయము ప్రమృతమనియు యాచనమ్మృతమనియు భాగవతము 7 స్కంధమున గలదు. వ్యవసాయవృత్తికన్న యాచన మంచిదని దానిచే జీవించుటగలదు. కొందరు వ్యవసాయవృత్తిచే జీవించుటగలదు. కొంద రాయవారముచే జీవించుట గలదు. కొందరు ఉంఛశిలావృత్తులచే జీవించుట కలదు. ప్రస్తుతము రాజసేవచే జీవించువారును పెక్కండ్రుగలరు.

పరాశరస్మృతిః— ద్వితీయాధ్యాయము॥ శ్లో॥ యోపదద్యాద్ద్విజాతిభ్యోరాశి మూలము పాగతః సచోరస్సచ పాపిష్ఠో బ్రహ్మఘ్నంతం విసర్జయేత్॥ ద్విజజాతివారికి కళ్ళమున ధాన్యము పెట్టనివానిని దొంగ అతిపాపి బ్రహ్మఘ్నుడని చెప్పబడెను. ఇందు ద్విజాతి యనుటచేత భట్టరాజులు తాము క్షత్రియులు గాను పండితులగుటచే తమ్మును ఆ ద్విజాతివారమని గ్రహించి క్షత్రియులు కళ్ళమువద్దకుపోయి ధాన్యము తెచ్చుకొనిన దోషము లేదని కళ్ళముల ధాన్యము గ్రహించి కొందరు జీవించుట గలదు. ఇది క్షత్రియవృత్తియని వారు చెప్పుదురు. ఇప్పుడును జరుగుచున్నది.

భట్టరాజులందరు క్షత్రియాపత్ వృత్తిలో నున్నారుగాని యితరమగు దుష్టవృత్తులలో లేరు. ప్రస్తుతము రాజకీయోద్యోగి యగు కలెక్టరు మొదలగువారి జూచి రైతులు మొదలగువారు గుడ్‌మార్నింగు మొదలగు మంచిమాటలచే వారిని గౌరవించి తాము గౌరవము పొందునట్లు బీదవారగు భట్టరాజులు కొందరు బీదవారగు బ్రాహ్మణులనువారు కొందరును ధనవంతుల జూచి మంచిమాటలచే గౌరవించి తామును గౌరవముపొంది వారిచ్చిన ధనము గైకొనుట గలదు. అంతియేగాని ఇట్లు భట్టరాజులను తెగవారందరును బ్రాహ్మణులమను తెగవారందరును ఆచరించుచున్నారనుట సర్వాబద్ధము. స్థితిమంతులగు భట్టరాజులు స్థితిమంతులగు బ్రాహ్మణులమనువారును క్షత్రియాపత్ వృత్తికి బ్రాహ్మణాపత్ వృత్తికి బోవుటలేదు. భట్టరాజులలో కవులు చాలామంది గలరు. వారు రాజస్థానముల బ్రాహ్మణకవులతోబాటు గౌరవము పొందుచు సుతదార పోషణను చేయుచు కాలము గడుపుచున్నారు. యిందరిలో సత్కవియన్న అందరును గౌరవింతురు.

ఆంధ్రశబ్దచింతామణి॥ సార్థ్యోహిరసం యథాతథం కవిభిః॥ కవులచేతనే రసము సాధింప బడుచున్నది గాన కవులురసవంతులనియు,

శంభురహస్యము:— సాక్షాత్సరస్వతీదేవీ కవిరేవ మహామతే॥ నాస్పృషికురుతేకావ్యం కవినా సదృశో రాజాజ్ఞోపి సదృశఃకవే॥ కవియే సరస్వతీదేవి యనియు కవియే ఋషియనియు కవియే రాజుతో సమానుడనియు యుండుటవల్లను,

భర్తృహరి॥ సువిద్యవిత్తము దాతృకవిత్వము రాజ్యము సత్కవిత్వము రాజ్యమువంటిదనియు సత్కవియైన రాజ్యముగల రాజులతో సమానుడని యెంచి విశేషగౌరవము చేయుదురు. అట్టి మహాకవులలో కొందరు దారసుతాది పోషణార్థమై యోగ్యులపై కృతులిచ్చి

వర్ణించుటచే జూచియు వివాహాది సత్కార్యములయందు భట్టరాజులలో కవిరాజులు విశేషగౌరవముల బహుమానముల బొందుట గాంచి యీర్ష్యాపరులు కొందరు భట్టరాజులను స్తవముజేయుదురని అర్థము చేయుచున్నారు. అది కేవలము యీర్ష్యావాక్యము వర్ణించుటవల్లనే హీనులయినచో బ్రాహ్మణుల మనువారిలో నెందరో కవులు పరులకు కృతులిచ్చుట గలదు. వారందరిని యేతెగవారనదగినది. వివాహాది సత్కార్యములయందు బ్రాహ్మణుల మనువారితో కవిరాజులము పండితులమని చెప్పి ఆకార్యకర్తలచే గౌరవింపబడుచున్నారు. వధూవరుల పూర్వ బ్రహ్మర్షులవలె బ్రాహ్మణు లాశీర్వాదము చేయుచుండ పూర్వ రాజర్షులవలె భట్టరాజు లాశీర్వాదము చేయుచున్నారు.

రాజులాశీర్వాదము చేయవచ్చునా?

అధ్యాత్మరామాయణము. బాలకాండము॥ దశథుడు రామలక్ష్మణుల విశ్వామిత్రునకు అప్పగించెను.

శ్లో॥ తతోతిహృష్టో భగవాన్ విశ్వామిత్రః ప్రతాపవాన్। ఆశీర్భిరభినన్ద్యాథ రాజానం॥ తర్వాత అధికశక్తియుతుడు ప్రభావముగలవాడును రాజఋషియగు విశ్వామిత్రుడు మిక్కిలి సంతోషించి దశరథుని దీవెనలచే సంతోషపరచి అని యున్నది. గాన రాజఋషియైన ఆశీర్వాదము చేయదగును. యీవిశ్వామిత్రుడు కవియై అధ్యాత్మరామాయణము రచించెను. కవియే ఋషిగాన రాజులలో కవులున్న రాజఋషు లనబడుదురు. గనుక భట్టరాజులలో కవులెక్కుడుండుటచే వారితరుల నాశీర్వాదము చేయుచున్నారు.

సత్కార్యముల రాజులున్న పూజింపదగునా?

అధ్యాత్మ రామాయణము॥ రాముని పెండ్లివద్ద॥ శ్లో॥ వసిష్టం

కౌశికంచైవ శతానంద పురోహితః యథాక్రమం పూజయిత్వా॥ జనకపురోహితుడయిన శతానందుడు వశిష్టుని కౌశికుని పూజించి అగ్ని నిస్థాపించెను. యీపెండ్లివద్ద బ్రహ్మఋషులతో బాటు రాజఋషియగు విశ్వామిత్రుడు యుండుటంబట్టియును అనేక స్వయంవరముల రాజులు బ్రాహ్మణు లుండుటంబట్టియు అనగా పూర్వము రాజుల బ్రాహ్మణుల యెదుట జరిగిన వివాహమే సత్యము యుండెడిదని తోచుచున్నది. అన్ని తరగతుల వివాహములు వీర్లయెదుట జరిగినచో అవి నిజమయిన వివాహములుగా భావింపబడుచుండెడివి. గాన అట్లే నేడు పండితులగు బ్రాహ్మణుల పండితులగు యీరాజులయెదుట నెన్నియో వివాహములు జరుగుచుండుట యందరెరింగినదే కదా. నేడు అమెరికా యింగ్లాండాది పశ్చిమదేశముల పాదిరి. బిషప్ పోప్ గార్ల యెదుటనుగాని వీరిలో నొకనియెదుటనుగాని రాజకీయోద్యోగియెదుట జరిగిన వివాహము నిజమయినదట. అట్లు రిజష్టరీకూడాజేయబడునని వినియున్నాను. యిది మన పూర్వనాగరికతకు దగ్గరగా నున్నది. అనగా, పాధిరాదులే బ్రాహ్మణులు. రాజకీయోద్యోగియే రాజులుగా యెంచిన మన నాగరికతకు దగ్గరకాదా. మరియు రాజుల కున్న బ్రాహ్మణరక్షణ ముఖ్యముగాన భట్టశబ్దము బిరుదుగల రాజులలో శూరులనేకులు గలరు. అసత్కార్యముల బ్రాహ్మణుల కెవ్వరేని అవమానము చేయబోయిన వారి నణంచుచు అసత్కార్యముల నెట్టి కలహములు గలిగినను వాటి నణంచుచు ప్రస్తుతము రాజకీయోద్యోగులు వివాహాది సత్కార్యముల గౌరవముగా వచ్చి యెట్టికలహములు లేకుండాజేసి తామెట్లు గౌరవము చెందుచుండిరో అట్లే రాజులలో నీతెగవారును వివాహాది సత్కార్యముల గౌరవము పొందుచుండెడివారు. వివాహాది సత్కార్యముల బ్రాహ్మణుల విద్యల పరీక్షించువా రితరతెగవారు లేరు. వారిని బరీక్షించి వారిని మహాగౌరవ

ముగా పూజించేసి తర్వాత తాము గౌరవము పొందెడివారు. రాను రాను నేటికాలమున వివాహాది సత్కార్యములజేరు బ్రాహ్మణ్యుల మనువారిని భట్టరాజులను అగౌరవముగా జూచుట తటస్థించినది. నేడా కారణముచేతనే కాబోలు పండితులగు బ్రాహ్మణులు పండితులగు భట్టరాజులు చాలామంది వివాహాదిసత్కార్యములకు పోవుట మానిరి. చాలాకాలమునుండి యెన్నమును వివాహాది సత్కార్యములకు బోవుట మానిన కుటుంబములు బ్రాహ్మణుల మనువారిలోను భట్టరాజులలోను పురాతనమునుండియు చాలాకలవు. సత్కార్యముల రాజులు బ్రాహ్మణుల మనువారుందురు గాని శ్రాద్ధాది అపరకర్మల యందు బ్రాహ్మణులమనువారొక్కరే పాల్గొనుచున్నారు. పైన నేనుజూపిన వివాహాదుల కలహములు జరుగుటయు బ్రాహ్మణావమానములు చేయుట గలిగియుండెడిది. గనుకనే ఉభయులతెగలు చేరుచున్నవి. అట్టి కారణము కానిచో శ్రాద్ధాములందు భట్టరాజులేల జేరగూడదు. అది క్షత్రియులకుగాని రాజర్షులకుగాని పూర్వాచారము గాదు. గాన మానిరి. నేడు బ్రాహ్మణులు భట్టరాజులు విద్యాతపోబలముల నన్నగించినవారగుటచే పూర్వమంత గౌరవము సత్కార్యముల వీరందుటలేదు.

భట్టరాకవులు నియోగిమంత్రుల నెట్లువర్ణించిరో చూతుము.

—♦ ముప్పైయిద్దరు మంత్రులచరిత్ర. ♦—

2 పుట. యేరారాసిబాసా యేరా నీకీర్తికాంత కేగర్వముగా అని చెప్పినట్లు గలదు.

18 పుట. వీడెపోకవిరాజు గాఢదారిద్ర్యాంధకారంబు లణంగించు కమలహితుడు...

52 పుట. తనయున్నయూరుపేరును వినుకలిగా బ్రతుకవలయునీర్ఘలవెర్రా

55 పుట. నాచక్కని గుంటుపల్లి నరసింగన్నా...

57 పుట. కరుణారసధామ తిరగాయలరామా...

ఈమంత్రిపుంగవులు పరాపీను మొదలగు ప్రయోగములలో ద్విజకవులగుట సంతోషించి బహుమానము లొసంగిరికాని శూద్రకవులయిన యంగీకరింతురే.

రాజులను నియోగులను భట్టరాజులాశీర్వాదించుట మహిమ.

పైగ్రంథమున 20 పుటలో యినకులతిలక రామరాజు నోట కృష్ణదేవరాయలు స్తుతించెనని యన్నందుకు సీసము కరిగించి నోటపోసెనట. ఆమహాకవి రామోపాసనుడగుటచే కరిగిన సీసము త్రాగెనట. అదిచూచి కృష్ణదేవరాయలు మూఢుడ నట్లుచేసితి నీమహాత్మ్యమెరుగనని కొనియాడినన్నాశీర్వదించు మన్నట్లుకలదు. పూర్వరాజర్షితో సమానుడగుటచేగదా రామరాజుగారిని రాజు పూజించెను.

పైగ్రంథము 47 పుట. భట్టమూర్తి తిమ్మరుసుమంత్రి నాశీర్వాదముజేసె.

శా॥ తిత్తుల్ మోసి పదస్థులయిన ఘనులం దీవింప దీవించెదన్ మత్తారాతి యయాతి నాగమసుతుల్ మంత్రీశ్వరున్ తిమ్మరున్. అని తిమ్మరుసుని దీవించె.

భట్టుమూర్తి లొట్ట యిదేటిమాట యను వృత్తములో తన ప్రభావమును వర్ణించెను.

తిట్టితినా మహాగ్రహమునన్ ...జర్ఝరకీలలు రాలగావలెన్ ...
చుట్టరికంబునన్ పొగడజూచితినా...సుధాతరంగముల్ చుట్టు
కొనన్ వలెన్... చోద్యముగా భయదంబుగా మరెన్ తిట్టితినా...
ఘుట్టవిజృంభమాణగతిగావలె... దీవనపద్య మిచ్చి చేపట్టితినా...
గట్టిగ తోనలో వెలయగావలె...

అని తన నిగ్రహానుగ్రహ శక్తి వెల్లడించెను. కృష్ణదేవరాయ

లు తర్వాతను నిగ్రహానుగ్రహశక్తి గలవారు అనేకపండితులు యీపం
డితరాచకొలమువారిలో బయలుదేరలేకపోలేదు ఆరుషభట్ట గంగరాజు
గారు భట్లమగుటూరు మొగసాటి మూర్తిరాజుగారు మోదుకూరు గ్రా
మం బాలగోప భాస్కరరాజుగారు వరిఘాషుగ్రామం భల్లం భోగరాజు
గారు అరుళ్ళఅగ్రహారం మొదలగువా రనేకులు తపోవంతులు పండితు
లునగువారు బయలుదేరి విశేషయశస్సుసంపాదించిరి మొగసాటి వెంక
టరాజ భట్టర్ లేక వెంకటభట్టరాజుగారు మోదుకూరు. ఈయన విజ
యనగరము పూసపాటి విజయరామరాజుగారిచే తపశ్శక్తి విద్యాశక్తి
జూచివిశేషబహుమానములుపొందినట్లుయిప్పటివారుచెప్పుకొందురు.

సాధారణముగా క్షత్రియులమనువా రందరు సూర్యవంశమున
కో చంద్రవంశమునకో చెందినవారమని వారియూహ. యీరెండువం
శములు జగత్ ప్రసిద్ధముగదా. ఇట్లుండ రాజులు భట్టరాజులు సహజ
ముగా రాజులమని లేక క్షత్రియులమని చెప్పుకొనుచుండగా రాజుల
లో కొందరు చతుర్థకులజులమనియు భట్టరాజులలో యిద్దరుముగ్గురు
మాగధులమని వ్రాసినంత యీరెండుతెగలవారి శూద్రులనదగినదేనా
నవీనముగా కొందరు మేము క్షత్రియులమని వాదించుతెగలు భారత
దేశమున గలవుగాని భట్టరాజులు రాజులు సనాతనమునుండి రాజుల
మని చెప్పుకొనుట భట్టరాజులము రాజులమనిచెప్పుకొనుట యితరులు
వారినిపిల్చుట అందరెరింగినదేకదా? యిద్దరుముగ్గురు భట్టరాజులు నలు
గురైదుగురు బ్రాహ్మణులమనువారు మాగధులు భట్టరాజులనుటకు
వారు క్షత్రియులుకారనిగాదు వారి యభిప్రాయము మాగధులుమా
త్రము క్షత్రియులుగారా సూర్యచంద్ర వంశములుగాక మాగధవంశ
క్షత్రియులుగలరని క్రొత్తమార్గము చూపినవారని పేరుపొందుటకువారు
వ్రాసియుందురు.సూర్యచంద్ర వంశములనిన యందరికి తెలియును. మా
ధవంశమునినపండితులకుతక్క యితరులు ఆవంశము కలదా యనువారు

మంది కలరు. మాగధవంశము క్షత్రియులలో లేక భట్టరాజులు శూ
ద్రులని వాదించినచో కొంతవరకయిన బాగుండెడిది. వంద్యకులమని
యు మాగధవంశమని ప్రయోగములు ముప్పైయిద్దరుమంత్రుల చరి
త్రలో ఒక భట్టరాజకవులకే చెందియున్నవి. ఆవ్రాతలు ఆగ్రంథ
ములోనున్న భట్టరాజ మహాకవులు వ్రాయలేదు. గాని గ్రంథము
రచించినది భట్టరాజో లేక బ్రాహ్మణుడో మరి యితరకులస్థుడో చేర్చి
యున్నాడు. వంద్యకులమన్న వందనీయకులము. మాగధులమన్న మ
గధదేశ క్షత్రియులు మొత్తమున భట్టరాజులు వందనీయులగు మాగ
ధక్షత్రియులని గ్రంథకర్త అభిప్రాయమని నాయభిప్రాయము. ఈ
జాతియందు యీర్ష్యగలవారు నీచార్థములు యీశబ్దములకు చెప్పవ
చ్చును. అట్టివారు యేతెగయందు వారికీర్ష్యగలదో ఆతెగశబ్దము
నకు నీచార్థము చెప్పుటకు చోటులేకపోలేదు. చూడుడు. సూర్యవంశ
ము సూర్య అనగా జిల్లేడుచెట్టు సూర్యుడు. ఒకరాక్షసునకు యర్థము
గలదు. యిందు సూర్యునివల్ల జనించిరన్న వాక్యము విడిచి ఆసూర్య
వంశరాజులు వేరు. యీసూర్యవంశరాజుల మనువారు సూర్యుడను
రాక్షసుడు గలడుగాన వానిసంతతివారని యర్థముచెప్పినను చెప్పవచ్చు
ను. లేక జిల్లేడుచెట్టునుంచి బయలుదేరిన రాజులనవచ్చును. నక్కలకు
కుండలకు బుట్టి పురుషులున్నప్పుడు చెట్లయందు మాత్రము మాన
వులు జనించిరన్న సమ్మదగియుండదా? చంద్రవంశము, చంద్రఅనగా
నీళ్లు నెమలి పులికన్ను యింకాయర్థములు గలవు. చంద్రునివల్ల జనిం
చిరన్న మాట విడిచి నీళ్ళయందో లేక నెమలి పిట్లవల్లనో జనించిరని
యీర్ష్యావాదులు సమ్మదగినట్లుండదా? యీ అర్థములు యీర్ష్యా
వాదులకు మాత్ర ముపయోగించును. యోగ్యులకు మాత్ర ముప
యోగించవు. యోగ్యులు అయోగ్యులు భూలోకమున నెప్పుడుండక
మానరు. నీచార్థముచెప్పువారేకాలమున నుందురు గాన వారివ్రాత

లాధారరహితములు. ఆధారములున్నను అవి హీనాధారము లయి యుండును. అవి జనసంఘ మొక్కడాచారము కలవిగానుండవు. పైగా శ్రుతి స్మృత్యాదులకు ననుసరించి యుండవు.

భట్లరాజులందరు యితరులు తమ్మేమని పిల్చిన అంగీకరింతురు.

భట్టరాజులమని లేక క్షత్రియులమని చెప్పుదురు. వ్రాయునపుడు యితరనామము లేవియు నెక్కుడుగా వ్రాసుకొనుటలేదు. దస్తావేజులాది యందు వ్రాయుటలేదు. ఏలుగురు ముగ్గురు భట్టరాజులు గోత్రతో పత్రోక్కనను మతము గొప్పకులస్థులము. యీయీపేర్లు మనకుండ దగునని బోధించినను తెగమొత్తంమీద అంగీకారము పొందుదురా తమ పూర్వనామములు విడుతురా? క్షాత్రిగా పేరని బ్రాహ్మణులని, యితరుల పిల్వమన్న పిల్తురా? వీరు చెప్పుకొందురా? పండితులంగీక రింతురా? భట్టరాజులలో నలుగు రైదుగురు క్షాత్రనామము లుంచుకొని చెప్పినను యిద్దరు ముగ్గురు యితరులు వారని పిల్చినను అది లెక్కలోనిది గాదు.

— భట్టరాజు —

భట్ట సంస్కృతము, వేదజ్ఞుడు వేదవేదాంగములు చదివినవాడయని అర్థము. అట్టి శాస్త్రముల పండితుడయిన బ్రాహ్మణులకు రాజులకు బిరుదశబ్దము భట్టబ్రాహ్మణుడు అనిన బ్రాహ్మణులలో వేదవేదాంగములు చదివినవాడని యర్థము. భట్టరాజులలో వేదవేదాంగములు చదివినవాడని యర్థము. ఉభయులకు భట్టశబ్దబిరుదపదము భట్టశబ్దము తెనుగున బట్టుగా మారినది. బట్టు అనిన స్తుతిచేయువానికని గలదు పై యర్థములు చెప్పవచ్చును. భట్టశబ్దము బ్రాహ్మణులకు రాజులకు బిరుదముగా పండితు లర్థము చెప్పుచున్నారు. కొందరు భట్ట బట్టుశబ్దములకు జాతి యర్థము చెప్పుచున్నారు. భట్టరాజుల బట్టురాచవారు

బట్టురాజు అన్నప్పుడు స్తవము చేయువారిచే కొనియాడబడెడి రాజులని యర్థము చెప్పుదురా? అట్లర్థము చెప్పిన దోషములేదని వారికి తెలియకపోదు గాని యీర్ష్యగలవారగుటచే ఆ ఆధిక్యార్థము చెప్పిన భట్టరాజుల కాధిక్యత గల్గునని రాజపదము తీసివేసి భట్టు అనిన భట్టరాజు స్తవముచేయువాడు అని వ్రాసియు చెప్పియు సంతసింతురు. అట్లయిన నన్నయభట్టు భట్టహర్షునుడు స్తవముచేయువారని యిద్దరినీ వీరిపై యీర్ష్యగలవారు నీచార్థము చెప్పకమానరు గాని పండితులు మాత్ర మంగీకరింపరు. శబ్దమున కనేకార్థములు సంస్కృతమున నున్నట్లే తెనుగున కూడా గలవు. భట్టు అనిన వేదజ్ఞుడు పండితుడు అర్థముగలదు తెనుగున మారిన భట్టుశబ్దమునకు స్తవముచేయువాడు భట్టరాజు అని కలదు. నిఘంటు కర్తలు చరిత్ర గ్రంథకర్తలు ఒకశబ్దమునకు రెండుమూడర్థములు చెప్పుట దోసమా? గోపాల సంస్కృతము గొల్ల తెనుగు. దీని చంద్రవంశపు రాజులకు శూద్రుల కర్థముగలదు. అంతమాత్రమున వారు వీరగుదురని వాదింపవచ్చునా? సంస్కృతమున భట్టుశబ్దము లేకపోయినను అది విద్యాకుల బిరుదమని వ్రాసుక లేకపోయినను ఆభట్టశబ్దము తెనుగున బట్ట అను శబ్దముగా మారకపోయినను అప్పుడు బట్టు అను శబ్దమునకు స్తవము చేయువాడని ఒక్కర్థమే నిల్చును. భట్ట అను శబ్దము బట్ట అను | తెనుగుశబ్దమయ్యె. అదియే బట్టు అనుట యలవాటుపడినది. గాన బట్టు అన్న పై అర్థము లన్నియు కలదయ్యెను. మరి భట్టరామరాజు లేక బట్టు రామరాజు అనిన పండితుడగు రామరాజనియు రాజనియు సాధారము తెలియబడును. భట్ట రామశాస్త్రి బట్టురామశాస్త్రినామముచే బ్రాహ్మణుడని చెప్ప తెగవారికి జెందినవాడని గ్రహింపవలెను. భట్ట భట్టుశబ్దములు పేళ్ళ మొదటనుండుటంబట్టి వారిపై యీర్ష్యగలవారు రామరాజు రామశాస్త్రిని శూద్రులని వ్రాసి సంతసింతురుగాని పండితులు మాత్రము న

వ్వదురు. ఒక్కొక్క పండితులు యీర్ష్యావాదులజూచి మీకిది మంచిదికాదని బోధించినను వారు వినరు. యెట్టి యోగ్యార్థముగల శబ్దములకైన నీచార్థము చెప్పుటకు యీర్ష్యావాదుల కేకాలముల చోటుండక మానదు గాన వారి నీచార్థములు యితరులు నమ్మి వాదములకు దిగరాదు.

బ్రాహ్మణః షట్కర్మ యుక్తుడును జ్ఞానియయినవాని కర్థము బ్రాహ్మణస్త్రీకి బ్రాహ్మణునందు జనించినవాడని పండితు లర్థము చెప్పుదురు. యిక యీర్ష్యావాదులు బ్రహ్మ అతని సంబంధము బ్రహ్మంపైనగలవాడునకు నాకు భేదములేదు గాన అన్నకాదు. అని అర్థము బ్రాహ్మణ అన్న బ్రాహ్మణనామముగలవారు పరబ్రహ్మ సృష్టిలో నివారుగారసిగాని అతని సంబంధులుగారనిగాని యర్థము చెప్పుదురు. యిదియు చక్కగానే కనబడుచున్నది యిది నమ్మదగునా? బ్రాహ్మణ శబ్దమునకు బాహాటముగా యోగ్యార్థముండ యీనీచార్థము గొనదగునేమో పాఠకు లూహింతురుగాక!

వంశవృక్షములు వ్రాయగలనా?

వైతిక పండితశిఖామణులగు బ్రహ్మయ్యశాస్త్రిగారిని వంశవృక్షములు చూపుమంటిని. యిదినేను మొదటవేసిన ప్రశ్నయే అయియున్నది. దానినిజూచి ప్రబంధాంకము మూర్తి రామరాజుల వంశవృక్షము వేయమంటిరి. మీరు కోరినట్లు రామరాజుగారి వంశవృక్ష మెట్లాగైన సంపాదించవచ్చును గాని పూర్వసృష్టి బ్రాహ్మణులకు యిప్పుడు బ్రాహ్మణుల మనువారికి సంబంధముగల వంశవృక్షములు జూపినగదా నేను చూపుట. తమ రావంశవృక్షములు శాస్త్రీయముగ చూపిననాడు దీనిని సంపాదించి ప్రకటింతుము. మీపత్రిక చూచిన నాడే ఆప్రబంధాంకమువారికి వంశవృక్షమునకై వ్రాసినాము. వారు పంపవలెను. పంపిన తర్వాత అవసరమయిన ప్రకటింతుము.

జయత్వము పొందుటొకరియిందు గలదా
అది పరమేశ్వరుని దయచే గల్గునది.

కవిరాజు వత్సవాయి నీలాద్రిరాజుగారితో సన్నువాదించి జయత్వము పొందమంటిరి. కవిరాజుగారు భట్టరాజులకు ఋషిగోత్రములు లేవని బుర్రా శేషగిరిరావుగారిక్కి లేఖవ్రాసెనట. అది ఆంధ్రరాష్ట్రములో ప్రకటింపబడినది. దానిపై ఋషిగోత్రములు భట్టరాజులకున్నట్లు వకీల్ చక్రహరి సరసరాజుగారు సిద్ధాంతం ఆర్యమూర్తి గారు తిరుగ జబాబొసంగిరి. మరియు కంఠస్ఫూర్తి సత్యనారాయణరాజుగారికి కవిరాజుగారు వత్సకులగోత్రమని వాకబువల్ల తెలిసికొంటి ననిరి. అది సరిగాదనియు బుర్రా శేషగిరిరావుగారు సత్యనారాయణ రాజుగారిని కనుగొనగా వారిది వశిష్టగోత్రమన్నారని మరల ప్రకటించిరి యిందుచే కవిరాజుగారి వ్రాత నిజానిజములు బయటబడినవి మరియు నీలాద్రిరాజుగారు భట్టరాజులు క్షత్రియులు కాదనలేదు. వారికి ఇది వరకు తెలియలేదు కాబోలును. అందుచే వారు ఋషిగోత్రములు భట్టరాజులకు లేవన్నారు మరియు ఈఋషిగోత్రములు బ్రాహ్మణక్షత్రియులు దక్క యితరులకు లేవని కవిరాజుగారు వ్రాసిరి. నేను భట్టరాజులకు ఋషిగోత్రములు కలవని వారు తెలిసికొనిరి. అంతటితో వారి వ్రాతప్రకారము భట్టరాజు క్షత్రియులనియే అంగీకరించియున్నారు. అట్లుగాక భట్టరాజులు క్షత్రియులుగారని మరల వారువాదములకు బయలుదేరినచో కవిరాజుగారితో వాదించుటకు నావంటివాని చేతగాకపోయినను పూర్వకాలమునుండి కవిరాజు లెక్కుడుగా నున్న యీభట్టరాజుల తెగవారిలో విద్వత్ కవిరాజు లనేకులు వారితో వాదించుటకు సిద్ధముగానుండకపోరని నాఅభిప్రాయము. భట్టరాజ కవులు యితరులు వాదములకు దిగిన యెవరి ఆధిక్యత వారికే యుండును గదా. యిప్పుడీ వాదములతో బనిలేదు. సన్మార్గమున చరించుడని

నుభ్య మీబోటి యోగ్యులు వాదించుటమాని ఉభయజాతి విద్వాంసులకు వాదములకు పురికొల్పుట మీబోటి యోగ్యులకు తగునా ? మేమెక్కువ వారెక్కువ యని వ్రాతవ్రాసినంత లాభములేదు. ఆవ్రాసిన జాతికిగలిగిన గుణకర్మములాచరించుట మంచిదని యిహపరసౌఖ్యమిచ్చునని మీవంటియోగ్యులు బోధించిన యీవర్ణ జాతీయవాదములు తగ్గగలవని నాఅభిప్రాయము.

మహారాజశ్రీ బుఱ్ఱా శేషగిరిరావుగారు.

వీరు యింతవరకు భట్టరాజులను శూద్రుల వ్రాసినట్టు నేనూడలేదు. పూండ్ల రామకృష్ణయ్య మొదలగువారు తమ గ్రంధముల భట్టుమూర్తి రామరాజులు శూద్రులని వ్రాసినారు. అవి గ్రంధములగుటచే ఒకటొకటి నేటికి వెల్లడికి వచ్చుచున్నవి. యింకా కొన్ని రాగల్గియుండును. రావుగారట్లు గ్రంధము ముందు వ్రాయక ఓభట్టరాజపుత్రసంఘమా ! మీకు ఋషిగోత్రములు గలవా ? అవి యెట్లు వచ్చెననీ ప్రశ్నించి పత్రికాముఖమున ప్రకటించుచు దానికి బదులు వ్రాయమనిగోరిరి దానికై యిదివరకే కొందరు భట్టరాజపండితులు ఋషిగోత్రములుగలవని పత్రికలో ప్రకటించిరి. నాచేతనయినంతవరకు భట్టరాజపుత్రులు ఋషిగోత్రములు అని చిన్నగ్రంధమునొకదానినివ్రాసితిని. కొలదికాలములో ప్రకటింపబడును శేషగిరిరావుగారు భట్టరాజులు క్షత్రియులు కారను సందేహము పడలేదు.

27—4—27 ఆంధ్రరాష్ట్రపత్రిక జూడుడు. చక్రహరి నరసరాజుగారు భట్టరాజకులస్థులు. వారికి రావుగారు వ్రాసిన లేఖలో తమ తమ కులగోత్రముల స్పష్టముగా నెరుగవలసిన రాజులలోనే ఇట్టి అభిప్రాయభేదము కలుగుచుండగా క్షత్రియేతరులమగు అస్మదాదుల రిచ లో క్రమప్రమాదము లుండుననుటలో ఆశ్చర్యమేమున్నది. అని వ్రాసియున్నారు. యీవ్రాతలో రాజులలో అను ప్రయోగము

క్షత్రియేతరులమను ప్రయోగముంచి భట్టరాజకులస్థుడగు నరసరాజుగార్కి రావుగారు వ్రాయుటజూడ భట్టరాజులు రాజులు లేక క్షత్రియులు అను తెగలలో నొకతెగవారని అంగీకరించుట కాదా ? ఎవరును భట్టరాజులు క్షత్రియులు కాదందురు. అట్టివారితో వాదించుటయే నాపనియూ కాదు. నేను శేషగిరిరావుగారివంటి యోగ్యులతో వాదింప సమకట్టనుగాని మేమే బ్రాహ్మణులము మేమే రాజులము మేమే వైశ్యులము మేమే శూద్రులము అని చెప్పుచు తమ కులమునకు జెప్పిన సత్కర్మాచరణము లేక యొరుల నిందించు అన్యాయవిమర్శనముచేయుచు అహంభావముతో చరించుచుండు బ్రాహ్మణాదులతో కొంతవరకు జాతీయవాదములు లోకక్షేమముకై మాత్రము వ్రాయుదునేమో. జయాపజయములు దైవాధీనములు. జయమనునది భగవంతు డొసంగవలెను. మరియు సజ్జనులు పండితులు సత్పాత్రకులు ఫలానివాని వాదము యోగ్యముగా నున్నదనిన జాలును. వాదములన్న నాకిష్టములేదు. వాదముచేయుటయే నాపనిగాదు. ఈ ష్యాలో నామాట జయించవలెనని పాటుపడువాడను గాదు. న్యాయముకై ధర్మముకై పాటుపడువాడను. న్యాయవిమర్శకులకు నాచేతనయినంత సహాయము చేయదలచువాడను.

భట్టరాజులను క్షత్రియులని అంగీకరించుట లోకమున వాడుక కలదా ?

150 రూ॥లకు వ్రాయించియిచ్చిన స్థిరాస్తి హక్కు విడుదల దస్తావేజు 22—8—27 పశ్చిమగోదావరిజిల్లా నరసాపురం తాలూకా వీరవాసరం సబ్ రిజిష్ట్రారులో చేరిన దగ్గులూరు కాపరస్తులు క్షత్రియులు వ్యవసాయదార్లు సామంతపూడి బంగార్రాజుగారి కుమారుళ్ళు సుబ్బరాజుగార్కి...

తణుకుతాలూకా పెనుగొండ సబ్ రిజిష్ట్రారులో చేరిన (సదరు

జిల్లా) భట్లమగుటూరు అగ్రహారం కాపరస్తులు క్షత్రియులు యినాముదార్లు ఆరుమభట్టు లక్ష్మీపతిరాజుగారి కుమాళ్లు, 1 పెదవెంకటాద్రిరాజు, 2 చిన వెంకటాద్రిరాజుగార్లు సంరక్షకుడు ఈ పెదవెంకట్రాజు వ్రాయించియిచ్చినది. యిది రిజష్టిరీ దస్తావేజు.

యిందు దగ్గులూరు సామంతపూడి సుబ్బరాజుగారు రాజులు యిందు భట్లమగుటూరు ఆరుమభట్టు పెందవెంకట్రాజుగారు భట్రాజులు వీరుభయులు క్షత్రియులని యిందు వ్రాసికొన్నట్లు గలదు. అందుకే సబ్ రిజిష్ట్రారువా రంగీకరించి రిజిష్టరీ చేసెను.

పెనుగొండ సెకండ్‌క్లాసు మేజస్ట్రేటుకోర్టులో [నెం 247 రు కేసులో ది 25_9_1915 సంవత్సరము సదరు పోష్టులో సాక్షులు ఆరుమభట్లు రామరాజు తండ్రి వెంకట్రాజు భట్లమగుటూరు అగ్రహారము తణుకుతాలూకా వర్ణము క్షత్రియులు వయస్సు 40 అని కలదు. కొంతం కొండ్రాజు తండ్రి గంగరాజు భట్లమగుటూరు. తణుకు తాలూకా జాతి క్షత్రియులు. వయస్సు 30 అని గలదు. మేజస్ట్రేటుగారు బ్రాహ్మణులను కులమునకు జెందినవారు. భట్లమగుటూరు. భట్రాజులు గలరుగాని రాజులమను తెగవారు లేరు. వీరు మేజస్ట్రేటుగారి యెదుట క్షత్రియులమని చెప్పుటను వారంగీకరించి వ్రాసినట్లు తెల్లమగును.

పెనుగొండ సెకండుక్లాసు మేజస్ట్రేటు కోర్టులో
161 నెంబరు 1917.

సాక్షి :— నాగరాజు పద్మరాజు. తండ్రి వెంకటాద్రిజు. గ్రామము భట్లమగుటూరు. జాతి క్షత్రియులు. నాగరాజు పద్మరాజుగారు భట్టరాజకులస్థులు క్షత్రియజాతి. అని చెప్పిన మేజస్ట్రేటుగారు అంగీకరించి వ్రాసినారు.

తణుకు అడిషనల్ డిస్ట్రిక్టుమునసిఫ్ కె. జీ. బాబురావుగారు

(వైశ్యకులస్థులు) ఒరిజినల్ సూట్ నెం 406. 1925 (ప్రిన్సిపల్ కోర్టు ఆఫ్ తణుకులో 284 నెం 1933 సం॥రం (జినపనీని వెంకటాద్రిరామరాజు క్షత్రియవాది)...

ప్రతివాదులు :— జినపనీని పేర్రాజు 2 యీ పద్మరాజు 3 యీ సుబ్బరాజు 4 ముదుండి రామరాజు (5, 6, 7 యీ రామరాజు కుమాళ్ళు) యీ చిన బంగార్రాజు. 9 యేగేసిన పెదబంగార్రాజు 10 యీ పుల్లంరాజు బంగార్రాజు కుమార్డు 11 యేగేసిన చంద్రరాజు 12 నరిసింహరాజు యీ చంద్రరాజు కుమార్డు యీ 12 గురు క్షత్రియులని వ్రాయబడియున్నది. యిందు 1 2 3 ప్రతివాదులు భట్టరాజులు భట్లమగుటూరు. 4 లగాయతు 12 వరకు ఒడూరుగ్రామం రాజులు 13 కటికితల తాతిగాడు మాల. 14 యీ తాతిగాడి కొడుకు 15 యీ అత్రిగాడు మాల. మాలలుగాన మాలలని చెప్పిరి. మాలలని కోర్టువా రంగీకరించి వ్రాసిరి. 16 దాట్ల చిన నీలాద్రిరాజు బంగార్రాజు కుమార్డు క్షత్రియ పెనుమంట్ర. 17 దాట్ల అచ్యుతరామరాజు క్షత్రియ పెనుమంట్ర. 18 కొంతం కొండ్రాజు క్షత్రియ. భట్లమగుటూరు.

19

20

21

22 పెన్మెత్స వెంకటపతిరాజు క్షత్రియ ఆలమూరు. 23 వత్సవాయి కొండ్రాజు క్షత్రియ భట్లమగుటూరు. 24 ద్వారంపూడి వెంకటాచలంరెడ్డి పెనుమంట్ర. 25 జినపనీని సత్యనారాయణరాజు క్షత్రియ భట్లమగుటూరు. 26 పెన్మెత్స సీతారామరాజు క్షత్రియ ఆలమూరు (తండ్రి వెంకటపతిరాజు) 27 పెన్మెత్స పెద్దిరాజు క్షత్రియ ఆలమూరు 28 యీ వెంకటపతిరాజు క్షత్రియ ఆలమూరు.

వాది ప్లీడరు:— పి. అన్నోజీరావుగారు.

ప్రతివాదుల ప్లీడర్లు:— ఆర్. నాగభూషణం, యస్. సుబ్బారావు, వి. దీక్షితులు, యమ్. అప్పారావు, సి. హేచ్ అన్నప్ప, యీదావాలో భట్లమగుటూరు రాజు పేరు తుదగలవారు భట్టరాజులు.

ఆలమూరు పెనుమంత్ర ఒడూరు రాజు పేరు తుదగలవారు రాజులు. ఉభయులు క్షత్రియులని చెప్పిరి. కోర్టువారంగీకరించిరి. మునసబుగారు వైశ్యులు ప్లీడర్లు బ్రాహ్మణులమను తెగలను చెందినవారు. వైశ్యులనువారు బ్రాహ్మణులమనువారు రాజులమనువారు రెడ్లమనువారు మాలలమనువారు చేరినకోర్టులో భట్టరాజులమనువారు క్షత్రియులమని చెప్పిరి అందుల కందరంగీకరించిరి. వాదిప్రతివాదులలో భట్టరాజులు రాజులు గలరు. యిచ్చోట పెన్మెత్స వెంకటపతిరాజుగారు ఆలమూరు రాజులు సమర్థులు ధనవంతులు గ్రామమునసబు వుద్యోగము చేసినవారు. పెన్మెత్స సీతారామరాజుగారు రాజులు రాజవిద్యనేర్చినవారు. రాజకీయవ్యాపారాదుల మంచినేర్పరులు. ఆలమూరు మునసబుగారై యున్నారు. పెన్మెత్స పెద్దిరాజుగారు రాజులు బి. ఏ. బి. యల్. వకీల్ గారును. ప్రస్తుతము పశ్చిమగోదావరి జిల్లా బోర్డు ప్రెసిడెంటు పదవి నొందియున్నారు. గతమున ప్రెసిడెన్సీలో కౌన్సిల్ మెంబరుగా పనిచేసి సమర్థులనిపించుకొన్నవారు.

16 దాట్ల చినసీలాద్రిరాజుగారు. పెనుమంత్ర. ధనవంతులు. తణుకు తాలూకా బోర్డు మెంబరుగా పనిచేసియున్నారు.

17 దాట్ల అచ్యుతరామరాజుగారు. పెనుమంత్ర మునసబుగారు. ధనవంతులు రాజకీయవ్యాపారాదుల మంచినేర్పరులు.

4 ముదుండి రామరాజుగారు ధనవంతులు } లౌకిక వ్యాపారాదుల నేర్పరులు.
8 ముదుండి బంగార్రాజుగారు ధనవంతులు }

ప్రతివాదులలో వృద్ధరాజులు వారివారి సంబంధులైయున్నారు.

ప్రతివాదులు భట్టరాజులు క్షత్రియజాతివారు గాదని తోచియున్నయెడల యిందున్న భట్టరాజులది క్షత్రియజాతి కాదనియు జాతిమార్చి చెప్పిరనియు వాదముచేసియుందురు. యిందు బ్రాహ్మణులను తెగకు చెందినవారు ప్లీడర్లు అయియున్నారు. భట్టరాజులు క్షత్రియ జాతివారు గనుకనే వారు అంగీకరించిరి. కోర్టు మునసబుగారు వైశ్యులయి యున్నారు. యిందు భట్టరాజులు క్షత్రియులని చెప్పిన క్షత్రియులని వారంగీకరించి వ్రాసిరి. 13, 15 ప్రతివాదులు కటికెతల తాతిగారును, అంత్రిగారు క్షత్రియులు గారు గనుకనే మాలలని తమ్మెతరులు పిల్చుటను తాము చెప్పకొనుట వాడుక యగుటచే మాలలని చెప్పిరి. అట్లు వాదియు ప్లీడరు మునసబుగారు అంగీకరించిరి.

యిందున్న వాది జినపనీని వెంకట్రామరాజుగారు భట్లమగుటూరు. భట్టరాజులు విద్వత్కవియు రాజకీయవ్యాపారాదుల నేర్పరులు భూస్వామియు నయియున్నారు. 4వ ప్రతివాది జినపనీని సుబ్బరాజుగారు భట్టరాజులు భట్లమగుటూరు. ధనవంతులు సీనియర్ ప్రెసిడెంటు. రాజకీయవ్యాపారాదుల కడునేర్పరులు. 2వ ప్రతివాది జినపనీని పద్మరాజు, ఆంధ్రపండితులు, భూస్వామియునైయున్నారు.

ఆలమూరు ఓడూరు పెనుమంత్ర రాజులు, చిలుకూరి వీరభద్రరావుగారి వ్రాత ప్రకారం క్షత్రియులు గారని వీరికితోచినచో వీరు జాతి మార్చివేసిరనియు వీరిది క్షత్రియజాతి గాదనియు వాదముచేసియుందురు. భట్టరాజులు క్షత్రియులు వీరు రాజులు క్షత్రియులు వారు యని వాడుకగా నుండుటచే ఉభయతెగలవారంగీకరించిరి. రాజులనిగాని క్షత్రియులనిగాని చెప్పటయు వ్రాయుటయు రాజులను తెగవారికి గలదు. భట్టరాజులని గాని క్షత్రియులనిగాని చెప్పటయు వ్రాయుటయు భట్టరాజులను తెగవారికి గలదు. యిందున్నరాజులు

భట్టరాజులు జాతి వైరములు లేనివారగుటను యోగ్యులగుటను నాదముచేయలేదు. ఒకవేళ యీవాద్యాగలవా రయినచో మీరెట్టి క్షత్రియులో యేసృష్టిలో పుట్టిరో ఆసృష్టి క్షత్రియులకు మీకుటుంబ వంశవృక్షముల మూలపురుషునికి సంబంధమేమిటి యని ఒకరి నొకరు ప్రశ్నించినచో వుభయులు ఆకాశమునంకనో భూమినంకనో చూడవలయును. లేక కలహములకు దీకొనవలసియుండును. గాని సమాధానము చెప్పుట దుర్లభము. లేక యోగ్యులయినచో పూర్వమునుండియు భాగవతములో సప్తమస్కంధమున చెప్పబడినట్టి యితర గ్రంథముల చెప్పబడినట్టియు క్షత్రియాపత్ ధర్మములు భట్టరాజులందు రాజులందు గలిగియున్నవి. రాజు పేరు నామముతుద వుభయులకు గలదు. ఋషిగోత్రములు వుభయులకు గలవు. భట్టరాజులని క్షత్రియులని రాజులనిక్షత్రియులని మీతెగను మాతెగనుపిల్చుటవాడుకగలదు, భట్టరాజుగారనిగాని రాజుగారనిగాని మిమ్ములనురాజుగారని మమ్ము బ్రాహ్మణవైశ్యాదులు పిల్చుటగలదు, అని ఎమయ్యా? అనుమర్యాద వాక్యములతో వుభయులు పిల్చుకొనుచు కలహములు విడిచి సఖ్యభావమునొందుదురు. మా గ్రామమునకు తూర్పు ఆలమూరు ఒడూరు గలవు. యీరెండు గ్రామములలో రాజులు క్షత్రియులను తెగవారు గలరు.

మాగ్రామమునకు దక్షిణమున నెలమూరు గలదు. అవూరిలో రాజులు క్షత్రియులను తెగవారు గలరు. మాగ్రామమునకు పడమర నేలపోగులు పెనుమంట్ర గలవు. అవూళ్ళలో రాజులు క్షత్రియులను తెగవారు గలరు. భట్టరాజులు రాజులు ఒకరి నొకరు కలిసికొన్నప్పుడుగాని వారివూరు వీరు వీరివూరు వారు వెళ్ళినప్పుడుగాని ప్రేమభావముతో ఒకరి నొజరు ఏమయ్యా! ఏమండి! అను గౌరవవాక్యములతో మాట్లాడుట గలదు. మొత్తమున సఖ్యభావముగా మెలంగుచున్నారు. భట్టరాజులలో గాని రాజులలోగాని అహంభావము గల్గినను విద్యాశూన్యులయినవారలేకొందరో ఒకరి నొకరు ఏమయ్యా! ఏమండి! అను మర్యాదవాక్యములు విడచి మాట్లాడువా రున్నారన్నను అది లెక్కింప తగినదిగాదు. అట్టిమర్యాద వాక్యములు విడచుటలోనే జాతినిర్ణయము చేయబడదు. యిందు నెలమూరు రాజులు, ఒడూరు ఆలమూరాది రాజులలో సంబంధములులేవు. వారికిని వీరికిని పూర్వమందేదియో పార్టీ గల్గియుండవచ్చును గాని వీరితో వారికి వారితో వీరికి సంబంధములు లేనంతనే వారుభయులు క్షత్రియులు గాకపోరు. ఉభయులకు ఋషిగోత్రము లున్నవి. రాజుపదము పేరు తుద వున్నది. ఉభయులు రాజులని క్షత్రియులని చెప్పుదురు. వ్రాయుదురు. బ్రాహ్మణాదులు వారిని వీరిని రాజుగారని గౌరవముగా పిల్చుట గలదు. వారిని వీరిని క్షత్రియులు గారని యేబ్రాహ్మణాది యేతెగలవారునుగాని యీతెగవారు వారికన్న మేమెక్కువ అనుట గలదని కొందరందురు. యీ నెలమూరునున్న రాజులను తెగవారు ఆరాజులను తెగవారికన్న మేమెక్కువని అందురని కొందరందురు. గాని వుభయుల యెక్కువతక్కువ యేశాస్త్రమందునగానరాదు. గాని వుభయులును క్షత్రియ తెగకు చెందినవారు కారని వీరినివారు వారినివీరు లోకవాడుకచేగాని శాస్త్రముచేగాని ఒప్పించుట దుర్లభమని నాయభిప్రాయము. వీరినివారు వారినివీరు చూచిన ఏమయ్యా! ఏమండి! అను గౌరవవాక్యములతోనే మాట్లాడుకొందురు. మొత్తమున యీ నెలమూరునున్న రాజులలో ఆలమూరాది గ్రామములలోనున్న రాజులలో భట్లమగుటూరులోనున్న భట్టరాజులలో దుష్టమైనట్టియు వ్యర్థమైనట్టియు జాతిమత్సరవాదములు చేయువారు లేరనియే నాయభిప్రాయము. మొత్తమున ఒకరిపై నొకరు ప్రేమతో మెలగుచున్నట్లు అందరికి విశదమే! జాతీయ వాదములు లేవుగాని ధనమునకై దావాలు

చేసుకొనువారు మాత్ర మున్నారనక తప్పదు. సాధ్యమయినంతవరకు వారిలో వారే తకరలు తీర్చుకొనుచుందురు.

భట్టరాజులను క్షత్రియులని తెల్పునట్టి పైవిధపు దస్తావేజు ప్లయింటులాదివి చాలాగలవు. గాని గ్రంథవిస్తరభీతిచే వాటిని చేర్చలేదు. రు 200 లకు అస్వాధీనపు తనఖా దస్తావేజు:- రిజష్టరీఅయ్యినది.

ది 8 మార్చి ఆర 1918 సం॥తో సరియయిన్న తణుకు తాలూకా నెలమూరు గ్రామకాపరస్తులు క్షత్రియులు యీనాందార్లు కొచ్చెర్లపాటి వెంకట్రాజుగారి కుమాళ్ళు చినపద్మరాజుగార్కు:—

సదరు తాలూకా భట్లమగుటూరు అగ్రహారం కాపరస్తులు భట్టరాజు యీనాందార్లు చిరంజీవి సోమరాజుగారి కుమాళ్ళు 1 నరశింహరాజు 2 కామరాజుగార్లు వ్రాసియిచ్చినది యిందు నెలమూరు కొచ్చెర్లపాటి వెంకట్రాజుగారు రాజులు క్షత్రియులు యిందు భట్లమగుటూరు చిరంజీవి నరశింహరాజుగారు కామరాజుగారు భట్టరాజులు క్షత్రియులు భట్టరాజులు భట్రాజులని వ్రాసినారు. యిట్టివి చాలాగలవు. గ్రంథవిస్తరభీతిచే చేర్చలేదు గాని మొత్తమున యీరికార్డుచూచిన భట్టరాజులు భట్రాజులనుట క్షత్రియులనుట వాడుకయైనట్టుకన్పట్టెడిని.

పురుషుడని యెరింగియు ఏమయ్యా! అని పుల్లింగము ప్రయోగించెడిచోట యేమమ్మా! అని స్త్రీలింగము ప్రయోగించు విద్యావిహీనుని విధమున అనగా స్త్రీని పురుషునిగా పురుషుని స్త్రీగాపిల్చు అజ్ఞానివలె మేము యీజాతివారము. మేము యీజాతివారమని చెప్పుకొనుచున్నను వ్రాసుకొనుచున్నను అది సనాతనమునుండి వాడుకగానుండు టెరింగియును ఒకజాతివారిని ఒకజాతివారినిగా వ్రాయువిద్వాంసులు బయలుదేరుట కలిమహిమ యనదగును.

సద్గుణకర్మాచరణవల్ల లాభమా?

ఒక తెగవారొక్క తెగవారిని వెక్కిరింప నవసరములేదు. సద్గుణ

కర్మములవల్లనే ఆధిక్యము యిహాపర సౌఖ్యము గల్గును. యితరమార్గమున ఇహమున కష్టము జన్మాంతరముల నరకము గలుగును. మన పూర్వఋషులు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులకు వ్రాసినధర్మముల కాంగ్రెస్ జస్టిస్ స్వరాజ్యస్వతంత్ర పార్టీలవారు పూర్వనాల్గు జాతులధర్మములు ఒక్కొక్కపార్టి ఒక్కొక్క జాతిధర్మము సంపూర్ణముగా అవలంబించవలెను. అట్లు ఋషిధర్మములు ఆచరణలోనికి వచ్చిన మనభారతపూర్వఋషి ధర్మాధిక్యత లోకమునకు వెల్లడియౌట యేగాక భారతదేశమును భూలోకస్వర్గమువలె ప్రకాశింపజేయును. అట్లుగానిచో బ్రాహ్మణులనువారు బ్రాహ్మణ ధర్మములు క్షత్రియులనువారు క్షత్రియ ధర్మములు వైశ్యులనువారు వైశ్యధర్మములు శూద్రులనువారు శూద్రధర్మములు ఆచరణలోకి దెచ్చినను మనపూర్వఋషుల ధర్మసౌఖ్యము లోకమునకు బోధపడును. ప్రస్తుతము భారతదేశము జార్జిప్రభువుచే పాలనచేయబడుచున్నది. యితర దేశపురాజుల నీదేశముపైకి దండెత్తి రానీయకుండా దొంగలవల్ల బాధలేకుండా శత్రువుల జనములకు భయములేకుండా మనపూర్వఋషులు వ్రాసిన రాజధర్మము లవలంబించి పాలించుచున్నట్లు భారతదేశ పండితులకు తెలియనిసంగతికాదు. ఎచ్చోటనైన మన పూర్వరాజధర్మములకు యీషత్ భేదము కనిపించినను అదియొక లెక్కలోనిది గాదు. భారతదేశపు ప్రజలు యోగ్యుడును సద్గుణకర్మాచరణుడగు జార్జిప్రభువుతో విరోధము గైకొనక రాజకీయ కుట్రలు పన్నక బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రులనువారు తమకుపూర్వఋషులుచెప్పిన సద్గుణకర్మ లాచరించుటచే ఇహపరసౌఖ్యములు పొందగలరని చేయియెత్తి చెప్పుచున్నాను. జనుల కింతకన్న సౌఖ్యపాలన కలియుగుటచే ముందు గలగదనియు భూతహింస లేక యితరులకు కష్టములేని తమ తమ ధర్మాచరణ గయికొనుట మంచిదని మరల చెప్పుచున్నాను.

బ్రాహ్మణులందరు పూజనీయులుగాన బ్రాహ్మణుల మను
వారిలో నెవరిమాట గైకొనదగును?

శంఖస్మృతి:— జననే మరణేచైవ సపిండానాం ద్విజోత్తమః । త్ర్యహాచ్ఛుద్ధి మనాప్నోతియో౽గ్నివేద సమాయన్వితః॥ అగ్నివేదములు గల బ్రాహ్మణునకు జాతాశౌచమృతాశౌచములందు 3 రోజులలో శుద్ధి.

డిటో॥ శ్లో॥ సపిండతాతు పురుషే సప్తమేవినివర్తతే॥ ఏడు పురుషాంతరములలోనివారు సపిండులనబడుదురు.

శ్లో॥ నామధారకవిప్రస్తుదశాహేన విశుధ్యతి॥ బ్రాహ్మణ నామధారకులకు మాత్రము పదిరోజులలో శుద్ధి. పూర్వమే బ్రాహ్మణులని బ్రాహ్మణ నామధారకులని విడదీయుటచే ఆకాలమున కూడా జాతినామధారకులు యోగ్యులు కలరని తెలియుచున్నది.

కలౌపరాశస్మృతః యని ప్రత్యేకించి కలియుగమునకు పరాశరధర్మములు ఆచరణీయములని అందరెరుంగుదురుగదా.

పరాశరస్మృతి॥ దినత్రయేణ శుధ్యంతి బ్రాహ్మణః ప్రేతసూతకే। మరణసూతకమున బ్రాహ్మణులు 3 రోజులలో శుద్ధి అనెను.

డిటో॥ శ్లో॥ జన్మకర్మ పరిభ్రష్టా సంధ్యోపాసన వర్జితాః నామధారకవిప్రస్తుదశ సూతకీభవేత్॥ జన్మకర్మభ్రష్టులును సంధ్యోపాసన వర్జితులగు నామధారక బ్రాహ్మణులకు పదిరోజులలో శుద్ధియని పై శంఖర్షికి సరివచ్చునట్లు వ్రాసెను.

డిటో॥ శ్లో॥ సంపర్కాద్దూష్యతే విప్రోజననే మరణేతథా॥ సంపర్కాచ్చనివృత్తస్య నప్రేతం నైవసూతకం॥ బ్రాహ్మణుడు పుట్టుక చావుల సంపర్కము వల్ల దూష్యము జెందును. సంపర్కలేని వారికి మైలలేదనెను.

డిటో:— ఏకాహాచ్ఛుద్ధ్యతే విప్రోయో౽గ్ని వేదసమన్వితః। త్ర్యహాత్కేవల వేదస్తుద్విహీనో దశభిర్దినైః। అగ్ని వేదముల గల

బ్రాహ్మణుడు ఒక్కరోజునను వేదముగల బ్రాహ్మణుడు 3 రోజులలోను, రెండు లేని విప్రుడు 10 రోజులలో శుద్ధి జెందుననెను.

డిటో:— సావిత్ర్యాశ్చాపిగాయత్ర్యాః సంధ్యోపాస్త్యగ్నికార్యయోః। అజ్ఞానాత్ కృషికర్తారో బ్రాహ్మణా నామధారకాః। గాయత్రీ జపము సంధ్యోపాసనాదులు లేక అజ్ఞాన మార్గమున వ్యవసాయముచేసి జీవించు బ్రాహ్మణులు నామధారకులని పరాశరుడు వ్రాక్కుచ్చెను.

బ్రాహ్మణ నామధారకు లెందరుండినను సభగాదనియు నిజమైన బ్రాహ్మణుడు ఒకరు నిల్చినను అది సభయనియు ఆసభ వారు చెప్పినదే ధర్మ మనియు పరాశరుడు వ్రాసి యున్నాడు అట్టి యోగ్య బ్రాహ్మణుని వాక్యమెవ్వరును కాదన జాలరని నాయభిప్రాయము. పరాశరాది పూర్వర్షులు మైల పట్టుటలోనే బ్రాహ్మణ నామధారకుల వేరు జేసిరిగాన 10 రోజులు మైలశుద్ధి నొందు వారును వేదాధ్యయన విహీనులు గాయత్రీజపాదులు లేని వారునగు బ్రాహ్మణ నామధారకులెందరుగూడి యిది ధర్మమని సిద్ధాంతము చేసినను ఆవాక్యము ధర్మముగాదు వానిని బ్రాహ్మణ క్షత్రియాదులు నమ్మరాదు.

హారీతస్మృతి ॥ శ్రుతిస్మృతీచ విప్రాణాంచక్షుషీ దేవనిర్మితే కాణాస్తత్రైకయాహీనో ద్వాభ్యామంధః ప్రకీర్తితః॥ వేదములు ధర్మశాస్త్రములు బ్రాహ్మణులకు రెండునేత్రములుగా పరమేశ్వరుడు సృజించెను. యిందు ఒకటినేర్చిన బ్రాహ్మణుడు ఒంటికంటివాడు రెండు నేర్చిన విప్రుడు రెండు నేత్రములు గలవాడు. వేదములు ధర్మశాస్త్రముల రెంటిని నేర్వని విప్రుడు గ్రుడ్డివాడు. గాన బ్రాహ్మణులమనువారిలో ఈ యంధులమాట గైకొనిన ఇహపర సౌఖ్యములేదు. యిట్టివారు బ్రాహ్మణులమనువారిలో నున్న వారిని నిజమగు బ్రాహ్మణ ధర్మమవలంబించుమని బోధించదగును. గాని యెవ్వరును అవమానము చేయరాదు.

విష్ణుధర్మప్రకాశః॥ కృతేతు దానవాఃప్రోక్తాస్త్రేతాయాం రాక్షసా స్మృతాః। ద్వాపరే దుష్టరాజానాః కలౌదైత్యాస్య బ్రాహ్మణాః॥ కృతమున దానవులు త్రేతలో రాక్షసులు ద్వాపరమున రాజులిండ్లను కలియుగమున బ్రాహ్మణుల మనువారి యిండ్ల జనింతురని అభిప్రాయము. ద్వాపరమున దేవాంశసంభూతులు రాజులిండ్ల భీష్మధర్మజాదులు పుట్టినట్లే కలియుగమున బ్రాహ్మణుల మనువారి యిండ్ల యోగ్యులగు బ్రాహ్మణులు జనింతురనదగినది గాని బ్రాహ్మణులమనువారందరు రాక్షసులని గ్రహింపరాదని నాఅభిప్రాయము గాన ప్రస్తుతము బ్రాహ్మణులమను జాతివారియందు కలియగుటచే తప్పక రాక్షసులు జనింతురని పైశ్లోకము బోధించుచున్నది.

దేవీభాగవతము 6 స్కంధము 30 పుట. దాసు శ్రీరామకవి కృతము. ॥ సత్యయుగమున నెవరు రాక్షసులనంగబడిరి వారలె కలిని బ్రాహ్మణులజుమ్ము పాపములకు మూటలబద్ధమునకు కోటలన్యాయములకును బీటలుగ్రవత్తులకు మృత్యుదేవత వేటలధిప॥ దానినింబట్టియు కలియుగమున బ్రాహ్మణుల యిండ్ల రాక్షసులు జనింతురని యున్నది.

గణేశగీత॥ నిష్ఠురత్వం మదోమోహోహంకారో గర్వఏవ చ ద్వేషోహింసాదయాక్రోధ ఔద్ధత్య దుర్నీతతా । అభిచారిక కర్తృత్వం క్రూరకర్మ రతిస్తదా। అవిశ్వాసః సతాంవాక్యే శుచిత్వం కర్మహీనతా నిందకత్వంచ వేదానాం భక్తనామ సురద్విషాం మునిశ్రోతియ విప్రాణాం తథా స్మృతిపురాణయో పాఖండవాక్యే విశ్వాససంగతిర్మతినాత్మనాం సదంధకర్మ కర్తృత్వం స్పృహాచపరవస్తుషు అనేకకామనాసక్త్వం సర్వదానృతభాషణం పరోత్కర్షసహిష్ణుత్వం పరకృత్యాపహాతిః ఇత్యాద్యా బహావశ్చాన్యే రాక్షస్యాః ప్రకృతేర్గుణాః నిష్ఠురత్వ మద గర్వ అహంకార ద్వేష హింస ఆదయలు కల్గియుండుట అభి

చారిక కర్మలుచేయుట వేదముల వేదము జదువు బ్రాహ్మణుల మునులస్మృత్యాదులను దూషించుట అబద్ధాదులు గలవారు రాక్షసులు గాన యిట్టి గుణములు బ్రాహ్మణులమనువారిలో నెవరియందు గన్పడునో వారు మాత్రము రాక్షసు లనబడుదురని తెలియదగినది. గాన బ్రాహ్మణులమనువారిలో బ్రాహ్మణ నామధారకులయొక్క స్మృతిశ్రుతులు తెలియని అంధులయొక్క రాక్షసులయొక్క వాక్యములు జనములు నమ్మరాదు. వారి నిర్ణయములు అంగీకరింపరాదు. యిట్టివారేజాతివారినైన యీజాతివారని నిర్ణయించినను నమ్మరాదు. అట్టివారి వాక్యమునమ్మి వారు నిర్ణయించిన జాతిధర్మము యితరులు వహింపరాదు. బ్రాహ్మణులమనువారిలో యోగ్యులు దేవాంశసంభూతులు జనింపకపోరు. వారిని కొందరు పూజింపవద్దనినను యితరులు పూజింపకమానరు. వారు యోగ్యమగు ధర్మాచరణ వహించి యితరుల వహింపచేయుదురు. వానికి వ్యర్థమగు అనగా గుణకర్మాచరణ లేని దుష్టజాతీయవాదము లక్కరలేదు. యితరులతో కలహములు గోనరు. తమ ధర్మము విడనాడరు. వారివాక్యములు విన్నవారికి ఇహపరసౌఖ్యములు మోక్షము గల్గకమానదు. వారిని దూషించినవారికి నరకము గల్గకమానదు. వారే నిజమైన భూదేవతలు. బ్రాహ్మణులను వారిలో కొందరు తల్లకిందు మార్గమున నడచుచున్నారని ఆజాతివారినందరిని దూషించుటగాని అవమానము చేయుటగాని నరకమునకు హేతువు. ఆజాతిలోను యోగ్యులు గలరు. వారిని పూజించి దుష్టులకు అవమానము చేయకయు వారి వాక్యములప్రకారము నడువకయు తిరిగి వారిని మీరు నిజమైన బ్రాహ్మణత్వముకై పాటుపడుడని గౌరవముగా బోధింపదగినది.

బ్రాహ్మణనామధారకులు బ్రాహ్మణుల మనువారిలో స్మృతిస్మృతులు నేర్వనివారు రాక్షసగుణులు జాతీయవాదముల పురాతనము

నుంచి హెచ్చుజాతులని లోకమున వాడబడువారిని నేను హీనులని వ్రాసినను లేక పురాతనమునుంచి తక్కువజాతియని లోకమున వాడబడువారిని నేను హెచ్చుజాతులని వ్రాసినను ఆవ్రాతలు నమ్మరాదు. వారట్లువ్రాయుట జాతులకు జాతులకు వైరముగల్గి నశించుటకని గ్రహించి యితరులు తిరుగ జవాబు చెప్పదగినది గాని యితరులతోగాని వారితోగాని కలహింపరాదు. వారినికూడా యోగ్యమార్గమున నుంచుడని బోధింపదగినది.

భూలోకముననున్న బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులకు నాఅభిప్రాయము :—

విష్ణుసృష్టి, బ్రహ్మ ముఖాదుల సృష్టి, బ్రహ్మమనోసృష్టి, స్వ త్సన్నమదుజను రాజర్షి సృష్టి, మనుసృష్టి, భార్గవుడను రాజర్షిసృష్టి, భృగుమహర్షి సృష్టి, చిత్రసృష్టి, (కుండ నక్క మొదలగువాటికి బ్రాహ్మణాదులు జనించుట,) విశ్వామిత్రసృష్టి, గార్గ్యరాజసృష్టి, అగ్నివేశరాజర్షి సృష్టి, ఋషభగార్షిసృష్టి, యింకను కొన్నిసృష్టులు గలవు. యిన్నిసృష్టులలో కొన్నిటిని బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులు కొన్నిటిలో బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు కొన్నిటిలో బ్రాహ్మణ క్షత్రియులు కొన్నిటిలో బ్రాహ్మణులు పుట్టినట్టు గలదు. యివిగాక గుణకర్మములచే బ్రాహ్మణ క్షత్రియాదులగుటయు యీగ్రంథమున మొదట వ్రాసినాడను. ఆసృష్టులలో బ్రాహ్మణ క్షత్రియాదులకు నేను కలియుగమున మేము బ్రాహ్మణులము మేము క్షత్రియులము మేము వైశ్యులము మేము శూద్రులము అనువారి కెట్టిసంబంధము స్పష్టు వంశవృక్షము లేపురాణమునను లేవు. సూర్య చంద్ర మాగధ వంశ క్షత్రియవంశవృక్షములు మాత్రము ఆసృష్టుల లగాయితు కలియుగమున కొంతవరకు ఆరాజసంబంధులు పాలించినట్లు గలవు. మిగిలిన బ్రాహ్మణ వైశ్య శూద్రులకు సూర్యవంశవృక్షమువలె విపుల

మైన వంశవృక్షములున్నట్టు గాన్పింపవు. గాన ప్రస్తుత బ్రాహ్మణ క్షత్రియాదు లేసృష్టులలో బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర సంబంధులో కారో నావంటి సామాన్యునకేగాదు, భారతదేశమునకున్న యెట్టి విద్వాంసునకుగాని భూలోకముననున్న యెట్టి పండితునకుగాని యిది సత్యమని చెప్పుటకు సాధ్యముగాదని నొక్కిచెప్పగలను. గాని ఆయా ఆచారము తమతమ తెగలయందు కొన్నిగలవని బ్రాహ్మణ క్షత్రియాదులు కొంతవరకు ఋజువుచేయగలరు. అందుపై ఆయా ఆచారములు సంపూర్ణముగా మీయందు లేవని కొంద రెదురుతిరిగి వాదించుటకు చోటులేక యుండదు గాన ఓ బ్రాహ్మణ క్షత్రియవైశ్య శూద్రులారా! మీరు జాతీయవాదములకు దిగి మేమెక్కువ మేమెక్కువయని వాదించుట వ్యర్థముగా కాలముపోవుటయు యీర్ష్యాదులు పెరిగి స్నేహముల నెలబాయుటయు గల్గును. ఇంతకన్న లాభములేదు. ప్రతితెగయందు ఏవోకొన్ని లోట్లుండకమానవు. గాన వ్యర్థముజాతీయవాదములు చేయక మీరేజాతివారమని జెప్పికొందురో వ్రాయుదురో ఆజాతిధర్మములేవో అవి మనుస్మృత్యాదులు చదివి ఆప్రకారమాచరించుడు. ఆచరించిననాడు దానిసుఖము మీకు గల్గుటయే గాక లోకమునకు దెలిసి యితరు లట్లాచరించుటకు త్రోవజూపినవారగుదురు. అట్లాచరించిన భారతదేశము పూర్వమువలె ప్రకాశించును మునుఋషులు జాతియన్న యెక్కుడుదని వ్రాయలేదు. సద్గుణకర్మాచరణమే గొప్పదనిరి. పుట్టుకవాదమునగాని గుణకర్మవాదమునగాని జాతి కలదను వాదించు నిరుతెగలవారును తుదకు సద్గుణకర్మ లాచరింపక తప్పదని యొప్పకమానరు. గాన యీవ్యర్థ జాతీయవాదములు మాని మీ రేజాతివారని, చెప్పుదురో ఆజాతి గుణకర్మ లాచరించిన మీకు బహుశ్రేయము గల్గును. బ్రాహ్మణ క్షత్రియాది ధర్మములు వ్రాసిన ఋషులు నానావిధముల పుట్టిరిగాని వారు సద్గుణకర్మములగొని బ్రా

హ్మలనిపించుకొని రాజులచే పూజింపబడిరి. పరమేశ్వరైశ్వర్యము నొందిరి. వారివాక్యము లాదరించినవారికి వారివలెనే సర్వవిధసౌఖ్యములు కల్గకమానవు. ప్రస్తుత బ్రాహ్మణ క్షత్రియాదులు గుణకర్మలచే బ్రాహ్మణ క్షత్రియాది నామముల చెందిరో లేక పైస్వష్టులలో వారి సంబంధులలో లేక యీమధ్యకాలమున నెవరైన జనులసంఘములుచేసి బ్రాహ్మణ క్షత్రియ వైశ్యాది నామములు చెప్పుటకు భూలోకస్థులలో నెట్టి పండితులకు వీలులేదు. ఒకవేళ నేపండితుడైన చెప్పినను అది పండితులవారి నిల్వదు. గాన ఆవాదములపొంతకు మీరు చేరక సద్గుణకర్మములనొంది ఒకరితో నొకరు ప్రేమభావమున మెలగిన ఇహపరసౌఖ్యములు చెందకమానరు.

భారతదేశ పూర్వపాలనము.

ఏసృష్టిలోని బ్రాహ్మణులైనను గుణకర్మములచే బ్రాహ్మణులయినవారైనను బ్రాహ్మణులమనువారు ధర్మశాస్త్రముల సృష్టించుట అందు బ్రాహ్మణధర్మముల తాము వహించుచు దేశము లోకము సుఖముగా నుండుటకై నిరంతర జపయజ్ఞాదు లాచరించుట.

యేసృష్టిలోని రాజులయినను లేక గుణకర్మములచే క్షత్రియత్వము సంపాదించినవారైనను క్షత్రియుల మనువారు ఆధర్మశాస్త్రములు తమకు చెప్పినధర్మము లాచరించుట ఆధర్మముల బ్రాహ్మణ వైశ్యశూద్రాదుల వహింపజేయుచు శత్రురాజులకు దొంగలకు లోనుగాకుండా తమ ప్రజలకు తమదేశమునవున్న యితరరాజ్య ప్రజలకు సుఖముగా రాజ్యము పాలించుట.

యేసృష్టిలోని వైశ్యులైనను లేక సద్గుణకర్మములచే వైశ్యులైనవారైనను తమకు చెప్పిన ధర్మములాచరించుచు గోరక్షణము వర్తకాదులు చేయుట, యేసృష్టిలోని శూద్రులైనను లేక గుణకర్మములచే శూద్రులైనవారైనను తమధర్మములాచరించుచు వ్యవసాయాదులు చేయుట.

వ్యవసాయాదులు లేనిచో వర్తకాదులు సాగవు. వ్యవసాయ వర్తకాదులు లేనిచో రాజరాజ్యము సాగదు. వ్యవసాయ వర్తక రాజ్యములు లేనిచో ధర్మశాస్త్రముల నడవడిసాగవు. ఒక సంఘమునకొక సంఘసహాయమున్నట్లు ప్రతివానికి తెలియుచున్నది. బలవత్తరమగు యీబ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రులను నాల్గుపార్టీలలోనే యిహపరసౌఖ్యమార్గములు ఋషులుంచినట్లు చక్కగా చదివిన ప్రతి భారతీయునకు తెలియకమానదు ఇందింక పార్టీలేనిచో అన్నిపార్టీలకు భంగముగల్గును గాన ఒకరి యెక్కువతక్కువ గుణకర్మలబట్టియే యున్నది. గాని పుట్టుకచేగాదని నాయభిప్రాయము. మన ఋషులు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులని నాలుగు భాగములుగా దేవతలను రాక్షసులను మనుష్యులను పక్షులను చెట్లను భూముల పాదరసమును మేఘముల గ్రహముల వజ్రాదులయందును విభజించియున్నారు. యివి గుణకర్మములంబట్టయే విభజింపబడియున్నవి. అనులోమ ప్రతిలోమజులకు కూడా యేకొన్ని సద్గుణకర్మములు వహించునట్లు చేసి ఋషులు ఉత్కృష్టమగు మోక్షమార్గము లన్ని తెరగుల జాతులవారికి హక్కుగల్గజేసినట్లు శృతిస్మృతి పురాణేతిహాసములు శ్రద్ధతో యీర్ష్యాదులు విడనాడి చదివిన ప్రతివానికి తెలియకపోదు.

భారతదేశమున వైదికులలో ఆచార్యులలో నియోగులలో యోగ్యవర్తనులు గలరు. వారికి వ్యర్థజాతీయవాదములతో బనిలేదు. మరియు సద్గుణకర్మము లవలంబించి యితరుల నవలంబింపజేయుదురు. గాన వారి కనేకవేల నమస్కారములు.

క్షత్రియ వైశ్యశూద్రులలోను అహంభావము విడచి సద్గుణకర్మ లాచరించువారును వ్యర్థజాతీయవాదములు చేయనివారు చాల మందిగలరు. వారు లోకముల గౌరవసుఖ మొందకమానరు.

రు 1116 లు బహుమాన మిచ్చుట.

:o:

తాము నోటచెప్పుకొను జాతిధర్మములు తమయందు సంపూర్ణముగాలేని వైదిక నియోగులలో కొందరసూయతచే భట్టరాజులు శూద్రులనియు రాజులు చతుర్థకులజులనియు కాపులు క్షత్రియులనియు చండాలురు బలిజెలనియు వ్రాసిరి. ఇంకను ముందుముందు చిత్రవిచిత్రములుగా వ్రాయగలరు. గాని వీరు తమజాతియేదో వారిజాతియేనాడుపుట్టినదో పుట్టినవారి పేర్లేమో అప్పటినుండి కలియుగమున తమకుటుంబ మూలపురుషుని వరకు గలవంశవృక్షము యేవేద యేపురాణ ఋషికృత యేయితిహాసమున గలదో వ్రాయుచు తాము నోటజెప్పు జాతిధర్మములు పూర్ణముగా తమయందు గలవని ఋజువుచేసినవానికి పై బహుమాన మివ్వబడును. భూలోకమందు తామే గొప్పజాతివారమని అహంకారముచే పరజాతిని హేయముగా జూచు ఆచార్య క్షత్రియ వైశ్యశూద్రాదులు తమజాతి సృష్టినాటినుండి పుట్టినవారి పేర్లతో అట్లు వరుసగా కలియుగమున ప్రస్తుత తమకుటుంబ మూలపురుషునివరకు గల వంశవృక్షము పైగ్రంథముల జూపుచు తాను నోటజెప్పు జాతిధర్మములు శృత్యాదిహితపూర్ణముగా తనయందు గలవని ఋజువుచేసిన వారికి బహుమాన మివ్వబడును. హారీతస్మృతి: బ్రాహ్మణ్యాం బ్రాహ్మణేనైవ ముత్పన్నో బ్రాహ్మణః స్మృతః॥ బ్రాహ్మణునికి బ్రాహ్మణస్త్రీయందు పుట్టినవాడు బ్రాహ్మణుడు. ఇట్లే క్షత్రియునికి క్షత్రియజాతి స్త్రీయందు పుట్టినవాడు క్షత్రియుడనబడుచుగదా. వైశ్యాదు లిట్లే యగుదురు. అట్లు తొల్లి సృష్టిజెంది ఆవిధముగా వృద్ధిగాంచిన వారి పేర్లతోసహా కలిలో తమ కుటుంబ మూలపురుషునివరకు వచ్చిన వంశవృక్షములు చూపింపవలయును. వైదిక నియోగి ఆచార్య క్షత్రియాదులలోగాని భూలోకమునన్న

యితరతెగలవారిలోగాని గ్రంథమువ్రాసి మాకుబంపినవా రందరిలో శ్రుతిస్మృతి పురాణేతిహాస సహితముగా వ్రాయబడినదియును సత్యమైనదియు అని నాకుతోచినవానికే యీబహుమానము పశ్చిమగోదావరి జిల్లాలో నొకచోట సభచేసి అచ్చోట యివ్వబడును. అహంకారయుత జాతీయవాదములు నశించి లోకకళ్యాణమగుననే తలంపుతో యీ బహుమాన మివ్వదలచితిని. సృష్టివాదము గుణకర్మవాదము అని రెండుతెరగులు. అందు సృష్టివాదజ్ఞులే లోకమున కొందరిని హేయముగా జూచుట గలదు. గాన వారావిధమున వ్రాసి సంతోషముచే యీబహుమాన మందగోరుచున్నాను. బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర సంఘము లుండరాదని నా యభిప్రాయముగాదు.

—♦ నా అభిప్రాయము ♦—

యేవాదజ్ఞులయిన భూలోకమున సర్వజాతులవారు సద్గుణకర్మలుగలిగి ఒకరిపై నొకరు ప్రేమభావమున మెలగిన ఇహపరసౌఖ్యము లందుట నిజము. భూలోకమందు,

చ॥ సగటున మానవాళి తమజాతి యిదంచు విచింత్రుగాని యీ
జగముల సృష్టులందు తమజాతి దలంపగ నెట్టిసృష్టిలో
దగ జనియించెనో తనుకు దానికిగల్గిన బంధ మెట్టిదో
ఒగివచియింపుడన్న గగనోర్వులు జూతురు మారువల్కకే॥

యిది సత్యమని తలంచి మానవులు వ్యర్థజాతీయవాదములుసేయక తాము చెప్పుకొనుజాతి సద్గుణకర్మము లాచరింపదగును. పరమేశ్వరుడు సర్వజాతి మానవులందు సద్గుణకర్మాభివృద్ధి జేయుగాక!

తప్పొప్పుల పట్టిక.

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.	పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.
1	20	కార్య	కార్య	46	13	జేషి	జేసిరి
2	7	ధావి	ధాన	47	14	జౌన	జౌళన
...	16	సూద్రు	శూద్రు	48	22	జ్ఞాన	జ్ఞాపక
...	20	రాజ	రాజు	52	2	కతా	కతా
4	19	తమరడు	తమరనడు	...	17	స్మృత్రి	స్మృతి
5	21	కారు	కారా	...	25	నైశ్య	నైఖ్య
...	25	ఘ్యా	ఘూణ	53	12	సన్మార్గముజను	సన్మార్గము బోధించినను ఎక్కువ ఆసన్మార్గముజను
...	26	కులు	కుల				
7	7	ధ్వ	ద్వి				
8	20	కలియుట	కలియగుట	54	9	షి	షల
9	2	నోటి	నాటి	...	15	వృల	వృషల
16	2,3	రఘుపతి - గాక		...	17	తెగది	తగినది
26	15	బట్టుకుల	బట్టరాజకుల	...	21	విపాదేశ	విప్రాద
...	17	కవి	కవి భట్టరాజకవి	55	20	యాదు	యాదులు
...	28	వాసియు	వ్రాసినార	60	1	కులని	కులజులని
30	1	ప్రో	ప్రో	66	2	ను-ద్వా	శూద్రయుగము
...	17	ప్రో	ప్రో	...	6	వారి	హరి
31	16	గారు	గారు మరికొంద	68	22	లోక	లోక
33	14	బిరు	బిరుద [రు	70	16	లేదా	లేదు
35	7	యున్నది		72	1	బట్టు	బటు
...	...	రన	రేమో ఆ	74	24	బటు	భటు
...	18	కూరేడు	రేకూడు	75	...	దెనున	దెన్గన
...	28	వ	వ	76	8	గా	గాన
37	13	జా	జ్యో	...	20	బట్ట	భట్టా
...	16	ది	సి	82	12	చేసిర	చేసిగనదగినది
39	13	క్తో	తుక్తో	.	24	రుఇ	రందురుఇ
41	3	దని	దగి	86	2	ఒకసి	ప్రిసి
...	12	తో	తు	...	20	మూరి	మూతి
...	18	కుండ		88	12	వాడి	వాసి
43	14	కలుక	పలుక	...	25	చే	వే
...	15	గృపణ	గప్పణ	94	13	టిణు	టిఅభా
...	24	క్రా	ఖ్రో	95	12	గోసూత్రిత్ర	గోత్రిసూత్రి

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.	పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.
95	21	ఆధిఖ్య	న అధిఖ్యత	156	7	బాహ్మా	బాహ్మా
101	5	కిబా	కియనిబా	157	18	సిన	సినశ్లే
102	7	నియోగి	నియోగియని	159	6	శేహ	శేషా
113	18	శూతర్వ	శూకర్వ	...	7	శ్చదు	శ్చరు
114	1	విబాహ్మణేన	బాహ్మణేనవి	...	9	శక్తిభ	శక్తినిర్ణయతే కం [గాతుశక్తిభ
115	3	వారు ఇ	నారు బ్రాహ్మణులు ఇ	163	1	యాందు	యదు
...	4	యులుకా	యులుకలిగిరికా	165	9	దేహు	నైదేపహా
116	10	షడు	షడూర్మి	169	20	లయం	లలోకొందరియం
117	9	బ్రాహ్మచ్ఛత్రణేన	బ్రాహ్మణోనచ	170	17	సత్పురుభ	తత్పురుష
118	11	వాదులు	దులు	174	11	ప్పష్ట	పృష్ట
123	1	టకే	టనే	176	7	లికను	వీకను
125	16	నవాక్యము		178	6	భజ	భట్టరాజ
129	21	నుబా	నుప్రిపా		23	సంసించుచుందు [గాని	సంతసించుచుం [దుగాని
133	2	కల	కల్ల				
136	6	ధాణమి	ధ్యానములయి	179	...	ఇ	ఐ
...	18	నపం	నగ్రంధములు వ్రా శక్తియుండనిపం	180	10	స్మృహు	స్మృతి
				181	19	రాజాజో	రాజ్ఞో రాజ్ఞో
137	19	కతి	కక్షతి	187	22	లన	లు చెప్పిన ని
139	14	భార	భాగవ	188	19	ముగా	ముభట్టరాజు రా
142	1	లయం	లందు	189	15	నుకుల	ను దీనికి వేదజ్ఞుడు పండితుడని ఆరము లేకపో యినను అది ని ద్యాధికుల
145	16	దీనికి	దీకి				
147	17	తనకు	తమకు				
149	6	చెప్పికొన్ని	చెప్పుకొన్న				
152	16	చివా	చినవా				
156	6	కుక	కుళ	190	9	నఅన్న	నన అన్న

భవాణ ముద్రాక్షరశాల, పాలకొల్లు.

సీ॥ ఆంధ్రదేశమునందు నవతరించినవాడ।
చంద్రశేఖర పూజనల్పు...।
భవనాశరాజ సద్భామిని శాంతమాం।
బకుతనూభవుని... బరగువాడ।
బ్రాహ్మణదయ భట్టపదమును బిరుదమున్।
గలిగియుండిన రాచకొలపువాడ।
దగనైషదాది గ్రంథంబులురచియించి।
యీశునకేకృతు లిచ్చినాడ।
గీ॥ బ్రాహ్మణామరవేదగో భక్తియుతుడ।
కుంభినందు నాంగీరస గోత్రజుండ।
జిన్నలీన్ గృహనామముల్ జెలగువాడ।
సూర్యనారాయణ నృపుండ। సుజనహితుడ.

యీ కవి గారిచే వ్రాయబడి అచ్చు పడనున్న

గ్రంథములు

భట్ట రాజపుత్రులు ఋషి గోత్రములు.

బ్రాహ్మణేతర విజయైకాంశ విమర్శము.

1.	భట్ట రాజపుత్ర సూర్యోదయము.	రు1-0-0
2	హిందీ తెలుగువ్యాకర్ణము.	1-0-0
3.	రాజభక్తి యోగిభక్తి.	0-8-0
4.	అసహాయుడన నెవడు.	0-4-0

వలయువారు చిరంజీవి కామరాజు గారి పేర వ్రాసిన బడయగలరు.

పోష్టుఖర్చులు కొనువారే భరించ వలయును.

భట్టమగుటూరు,

పెనుమంట్ర పోష్టు.

పశ్చిమ గోదావరి జిల్లా.

END OF
TITLE